

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం
: fb.com/vaartha Digital
Published from Visakhapatnam, Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
29-7-2025 మంగళవారం సంపుటి: 31 సంచిక: 178 పేజీలు: 16 వెల: 6.50

## పహల్గాం బాధితులకు 'సిందూర్'తో న్యాయం
## బ్యాంకాక్‌లో కాల్పులు: ఆరుగురి మృతి
5లో

# సరికొత్త హంగులతో అమరావతి

### ఉత్తమ విధానాలతో భవిష్యత్ నగరాన్ని నిర్మిస్తున్నాం
### సింగపూర్, ఏపి మధ్య సహకారం కొనసాగాలి
### 250 ఎకరాల్లో విస్తరించిన బిడదారి హౌసింగ్ ప్రాజెక్టు పరిశీలించిన సిఎం చంద్రబాబు
### పర్యావరణ హితంగా నివాస సముదాయ నిర్మాణానికి ప్రశంసలు



కాలినడకన బిడదారి హౌసింగ్ ప్రాజెక్టును పరిశీలిస్తున్న సిఎం చంద్రబాబు

**విజయవాడ, జూలై 28,ప్రభాతవార్తప్రతినిధి:** రెండో రోజు సింగపూర్ పర్యటనలో భాగంగా క్షేత్ర స్థాయి పర్యటనలకు వెళ్లారు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు. సోమవారం సింగపూర్‌లో 10 వేల కుటుంబాలు నివాసం ఉండే బిడదారి ఎస్టేట్‌ను సిఎం బృందం సందర్శించింది. ఎపిలో భారీ ఎత్తున అర్బన్ హౌసింగ్ ప్రాజెక్టులు చేపట్టాలని ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధంచేస్తోంది. ఈ క్రమంలో సింగపూర్ దేశంలో అర్బన్ హౌస్ ప్లానింగ్ ఏ విధంగా ఉందనే అంశాన్ని పరిశీలించేందుకు బిడదారి ఎస్టేటును సిఎం చంద్రబాబు సందర్శించారు. సిటీ ఇన్ ఎ గార్డెన్ పేరుతో ఏర్పాటైన హౌసింగ్ ప్రాజెక్ట్ విశిష్టతలను ముఖ్యమంత్రికి సింగపూర్ అధికారులు వివరించారు. మొత్తం 250 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఈ హౌసింగ్ ప్రాజెక్టు ప్రాంతంలో సుమారు రెండు గంటల >>2



సోమవారం సింగపూర్ మంత్రి టాన్ సీ లాంగ్‌కు జ్ఞాపికను బహూకరిస్తున్న సిఎం చంద్రబాబు తదితరులు

## మాది పెట్టుబడుల ఫ్రెండ్లీ ప్రభుత్వం

### విశాఖ పెట్టుబడుల సదస్సుకు సింగపూర్ మంత్రికి ఆహ్వానం
### సింగపూర్ మంత్రి టాన్ సీ లాంగ్‌తో ముఖ్యమంత్రి చంద్రబాబు బృందం భేటీ
### ఎపిలో హౌసింగ్, సబ్ సీ కేబుల్ రంగంలో పని చేసేందుకు సిద్ధమన్న సింగపూర్

**గుంటూరు,జులై 28,ప్రభాతవార్త ప్రతినిధి :** గ్రీన్ ఎనర్జీ రంగంలో ఆంధ్రప్రదేశ్ భారీ ప్రాజెక్టులను చేపట్టిందని ఇందులో సింగపూర్ నుంచి మరింత సహకారాన్ని ఆశిస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. సింగపూర్‌లో రెండో రోజు పర్యటనలో భాగంగా ఆ దేశ వాణిజ్య పరిశ్రమల శాఖలోని మానవవనరులు, శాస్త్ర సాంకేతిక విభాగం మంత్రి టాన్ సీలాంగ్‌తో >>2



## ప్రపంచ చెస్ ఛాంపియన్‌గా
# దివ్య దేశ్‌ముఖ్

### ఫిడే మహిళల వరల్డ్‌కప్-25లో 'గ్రాండ్ మాస్టర్' హంపి ఓటమి
### ఇది ఆరంభం మాత్రమే: దివ్య

**న్యూఢిల్లీ:** ఫిడే మహిళల వరల్డ్ కప్-2025, ఫైనల్‌లో భారత్‌కు చెందిన 19 ఏళ్ల అమ్మాయి దివ్య దేశ్‌ముఖ్ సంచలనం సృష్టించింది. తనకంటే సీనియర్, భారత్ గ్రాండ్ మాస్టర్ 38 ఏళ్ల కోనేరు హంపిని చిత్తుగా ఓడించింది. ఫిడే వరల్డ్ కప్ కైవసం చేసుకున్న తొలి భారతీయ మహిళగా రికార్డు నమోదు చేసింది. జార్జియాలోని బతూమీ వేదికగా సోమవారం >>2



సోమవారం హైకోర్టు న్యాయమూర్తిగా జస్టిస్ బట్టు దేవానంద్‌చే ప్రమాణ స్వీకారం చేయిస్తున్న ప్రధానన్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్ 2లో

## హైకోర్టు న్యాయమూర్తిగా జస్టిస్ బట్టు దేవానంద్

## విజయవాడ మెట్రోకు గ్రీన్ సిగ్నల్

### రూ.4150 కోట్లతో మెట్రో రైలు కార్పొరేషన్ టెండర్లు
### 30 నెలల్లో పూర్తి చేయాలని టెండర్ షరతు

**రాజంపేట,జూలై28 ప్రభాతవార్త:** ఎట్టకేలకు విజయవాడ మెట్రో రైలుకు గ్రీన్ సిగ్నల్ పడింది. ఎపి మెట్రో రైల్ కార్పొరేషన్ సోమవారం విజయవాడ మెట్రో నిర్మాణానికి అంతర్జాతీయ కాంపిటీటివ్ బిడ్డింగ్‌ను ఆహ్వానించింది. 4150 కోట్ల అంచనా వ్యయంతో ఇపిసి మోడల్లో మెట్రో రైల్ నిర్మాణాన్ని ప్రభుత్వం చేపట్టనుంది.32 మెట్రో స్టేషన్లను నిర్మించనున్నారు. ఒకభూగర్భ మెట్రో స్టేషన్ కూడా ఈ పనుల్లో భాగంగా నిర్మిస్తారు. >>2



సోమవారం సింగపూర్‌లో ప్రతిష్ఠాత్మక టువాస్ పోర్టును సందర్శించిన సిఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ తదితరులు

## సింగపూర్ మోడల్‌తో
# పోర్టుల అభివృద్ధి

### ● పోర్టు ఆధారిత పరిశ్రమలూ కీలకమే ● ఎఐ టెక్నాలజీని వినియోగిస్తున్న సింగపూర్ ● టువాస్ పోర్టును సందర్శించిన సిఎం చంద్రబాబు

**విజయవాడ,జూలై 28,ప్రభాతవార్తప్రతినిధి:** సింగపూర్ పర్యటనలో భాగంగా సోమవారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆ దేశం నిర్మిస్తున్న ప్రతిష్టాత్మక టువాస్ పోర్టును సందర్శించారు. ఆసియాలోనే రెండో అతి పెద్ద కంటైనర్ టెర్మినల్ పోర్టుగా టువాస్ పోర్టును సింగపూర్ ప్రభుత్వం నిర్మిస్తోంది. రాష్ట్రంలో పెద్ద ఎత్తున తీర ప్రాంతం ఉందని.. తీర ప్రాంతం ఆధారంగా పెద్ద ఎత్తున పెట్టుబడులు ఆకర్షించాలని కూటమి ప్రభుత్వం ఆలోచన చేస్తోంది. దీంట్లో భాగంగా రాష్ట్రంలో పోర్టుల అభివృద్ధికి. పోర్టు ఆధారిత పరిశ్రమల ఏర్పాటుకు ప్రభుత్వం పెద్ద పీట వేస్తోంది. ఈ క్రమంలో సింగపూర్ ప్రభుత్వం నిర్మిస్తున్న అతిపెద్ద టువాస్ పోర్టును సిఎం బృందం సందర్శించి అధ్యయనం చేసింది. టువాస్ పోర్టు సందర్శనలో భాగంగా పోర్ట్ ఆఫ్ సింగపూర్ అథార్టీ రీజనల్ సిఇఒ విన్సెంట్‌తో సిఎం చంద్రబాబు భేటీ అయ్యారు. పోర్టు నిర్మాణం మొదలుకుని పోర్టు నిర్వహణ, కార్యాకలాపాలు వంటి >>2

## సరోగసీ కేంద్రాల పనితీరుపై నిఘా

### సమగ్ర నివేదిక ఇవ్వాలని అధికారులను ఆదేశించిన మంత్రి సత్యకుమార్

**విజయవాడ,జూలై 28,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో సంతానోత్పత్తి సేవలందిస్తున్న పలు కేంద్రాల(ఫిర్టిలిటీ సెంటర్స్) పనితీరును క్షుణ్ణంగా పరిశీలించి వివిధ అంశాలకు సంబంధించి ఒక సమగ్ర నివేదికను అందించాలని వైద్యారోగ్య శాఖ మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ అధికారులను ఆదేశించారు. హైదరాబాద్ కేంద్రంగా సంతానోత్పత్తి సేవలందిస్తున్న ఒక ఫర్టిలిటీ సెంటర్ అక్రమాలకు పాల్పడుతున్నట్లు వార్తలువస్తున్న నేపథ్యంలో మంత్రి ఈ ఆదేశాలిచ్చారు. జిల్లా స్థాయిలో ఆసుపత్రుల స్థాపనకు డిఎమ్ హెచ్ఓలు (డిస్ట్రిక్ట్ హెల్త్ అండ్ మెడికల్ ఆఫీసర్స్ అనుమతులు మంజూరు చేస్తారు) తదనంతరం నిర్వహణ నియమాల మేరకు పనిచేసే విషయాన్ని కూడా డిఎమ్‌హెచ్‌ఓలు పర్యవేక్షించి, నియమాలను ఉల్లంఘించే ఆసుపత్రులపై తగు చర్యలు చేపట్టాల్సి ఉంటుంది. అధికారక సమాచారం మేరకు రాష్ట్రంలో పనిచేస్తున్న సంతానోత్పత్తి కేంద్రాల సంఖ్య , గూగుల్ ద్వారా వెదికినపుడు వచ్చిన ఫిర్టిలిటీ సెంటర్ల సంఖ్యలో వ్యత్యాసమున్నట్లు తెలిసింది. ఈ నేపథ్యంలో.. రాష్ట్రంలో డిఎమ్‌హెచ్‌ఓలు మొత్తం ఎన్ని కేంద్రాలకు అనుమతులిచ్చారు, అనుమతులు లేకుండా ఎన్ని పనిచేస్తున్నాయి, 202425లో ఆయా జిల్లాల్లో ఎన్ని కేంద్రాలను పరిశీలించారు, లైసెన్స్ లేకుండా పని చేస్తున్న కేంద్రాలు ఎన్ని తేలాయి, ఆయా ఫిర్టిలిటీ సెంటర్ల పనితీరుపై ఎన్ని ఫిర్యా >>2

## ఇంకా పనులు మొదలుకాని బనకచర్ల

**విజయవాడ,జూలై28,ప్రభాతవార్తప్రతినిధి:** పోలవరం - బనకచర్ల ప్రాజెక్టు పనులను ఎపి ప్రభుత్వం ఇంకా చేపట్టలేదు.ఈ విషయాన్ని రాజ్యసభలో కేంద్రం వెల్లడించింది. రాజ్యసభలో కాంగ్రెస్ సభ్యుడు అనిల్‌కుమార్ యాదవ్ ప్రశ్నకు కేంద్ర జల్‌శక్తి శాఖ లిఖిత పూర్వకంగా సమాధానం ఇచ్చింది. సాంకేతిక, ఆర్థిక అంచనా కోసం ఎపి ప్రభుత్వం ప్రీఫీజిబిలిటీ రిపోర్టును కేంద్ర జలసంఘానికి అందించినట్లు తెలిపింది. ఈ ప్రాజెక్టుపై తెలంగాణా ప్రభుత్వం అభ్యంతరాలు లేవనెత్తుతూ లేఖ రాసిందని చెప్పింది. ప్రాజెక్టుపై సంబంధిత అధికారులు పరివాహక ప్రాంత రాష్ట్రాలతో సంప్రదింపులు జరుపుతున్నట్లు పేర్కొంది. ఈ మేరకు రాజ్యసభలో జల్‌శక్తి శాఖ సహాయ మంత్రి రాజ్‌భూషణ్ చౌదరి లిఖిత పూర్వక సమాధానం ఇచ్చారు.

## ఆగస్టు 10న సర్పంచ్ 12న ఎంపిటిసి, జడ్పిటిసి ఎన్నికలు

### ఖాళీగా ఉన్న స్థానాల ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల

**విజయవాడ,జూలై, 28,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 3 ఎంపిటిసి, 2 జడ్పీటిసి, 2 సర్పంచ్ స్థానాల ఎన్నికలకు సోమవారం నోటిఫికేషన్ జారీ అయింది. దీంతో రామకుప్పం, >>2

# ఆ ముగ్గురు 'ఎన్‌కౌంటర్'

### ఉగ్ర ముష్కరులను మట్టుబెట్టిన భద్రతా దళాలు
### దాడి సూత్రధారి సులేమాన్ షా కూడా మృతి



**న్యూఢిల్లీ, జూలై 28:** జమ్ముకాశ్మీర్‌లోని పహల్గాంవ్‌లో పర్యాటకులపై జరిగిన ముష్కరదాడికి ప్రతీకారంగా పాక్‌కు గుణపాఠం చెప్పేందుకు నిర్వహించిన ఆపరేషన్ సిందూర్‌పై పార్లమెంటులోచర్చజరుగుతున్న సమయంలోనే ఆదాడికి సూత్రదారులుగా భావిస్తున్న ముగ్గురు ఉగ్రవాదులను మన భద్రతా దళాలు మట్టుబెట్టాయి. విశ్వసనీయమైన సమాచారం అందుకున్న బలగాలు ఒక్కసారిగా భారీ సంఖ్యలో వారిని చుట్టుముట్టి అంతమొందించాయి. పహల్గాంవ్ దాడికి సూత్రధారిగా భావిస్తున్న సులేమాన్‌షా అలియాస్ మూసా ఈ ఎన్‌కౌంటర్‌లో హతం అయ్యాడు. శ్రీనగర్‌కు సమీపంలో దట్టమైన అటవీప్రాంతంలో ముగ్గురు పాకిస్తానీ ఉగ్రవాదులను మట్టుబెట్టారు.

వీరిలో ఇద్దరు పహల్గాం దాడిలోపాల్గొని 26 మంది అమాయక పర్యాటకులను కాల్చివేసినసంఘటలో పాల్గొన్నట్లు గుర్తించారు. సులేమాన్‌షా నిజానికి లష్కరే తాయిబా ఉగ్రవాదిగా ఉన్నాడు. ఏప్రిల్ 22న జరిగిన దాడికి ఆతడే సూత్రధారి అనికూడా అధికారులు నిర్ధారించారు. సోమవారంనాటి కీలక ఆపరేషన్‌కు మన అధికారులు ఆపరేషన్ మహాదేవ్ అని పేరుపెట్టారు. సులేమాన్‌తోపాటు మరో ఇద్దరిపేర్లను కూడా గుర్తించారు. అబూ హంజా, యాసిర్‌లుగా చెపుతున్నారు. యాసిర్‌కూడా పహల్గాంవ్‌దాడిలో పాల్గొన్న ఉగ్రవాదేనని సైన్యం ప్రకటించింది. సెక్యూరిటీ పరంగా ఆర్మీ, సిఆర్‌పిఎఫ్, జమ్ము కాశ్మీర్‌పోలీసులు సంయుక్తంగా ఈఆపరేషన్ నిర్వహించారు. సులేమాన్ గతంలో పాకిస్తాన్ ఆర్మీలో పనిచేసాడు. ఆసమయంలో హాషీమ్ మూసాగా పిలువబడేవాడు. పహల్గాంవ్‌లోని బైసారన్‌లోయలో జరిగిన ముష్కర దాడికి ఆతడుకూడా కీలకమే. వీరు ఒక్కొక్కరిపైనా జమ్ముకాశ్మీర్‌పోలీసులు రూ.20 లక్షల రివార్డు చొప్పున ప్రకటించారు. కాశ్మీర్‌లోని ఆర్మీచినార్‌కార్ప్స్ అధికారికంగా ఈఎన్‌కౌంటర్‌పై ప్రకటన చేసింది. లద్వాస్‌లో ఆపరేషన్ మహాదేవ్ కొనసాగించామని, ముగ్గురు ఉగ్రవాదులను హతమార్చినట్లుతెలిపింది. చనిపోయిన ముగ్గురు కూడా >>2

## మన సైనిక సత్తాకు 'సిందూర్' నిదర్శనం

### లోక్‌సభ చర్చలో రక్షణమంత్రి రాజ్‌నాథ్
### 22 నిముషాల్లోనే ఆపరేషన్ పూర్తి
2లో



సోమవారం గవర్నర్ జస్టిస్ సయ్యద్ అబ్దుల్ నజీర్‌ను రాజ్‌భవన్‌లో కలిసిన మాజీ సిఎం జగన్

## గవర్నర్‌తో జగన్ భేటీ

### సతీ సమేతంగా వెళ్లి అబ్దుల్ నజీర్‌ను పరామర్శించిన మాజీ సిఎం

**విజయవాడ,జూలై28,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి గవర్నర్ జస్టిస్ సయ్యద్ అబ్దుల్ నజీర్‌ను మాజీ ముఖ్యమంత్రి జగన్ సతీసమేతంగా కలిసారు. ఇటీవల అస్వస్థతకుగురైన గవర్నర్‌ను జగన్, భారతీ పరామర్శించినట్లు సమాచారం. తాడేపల్లి నుంచి బయలుదేరి రాజ్‌భవన్‌కు మాజీ సిఎం జగన్, ఆయన సతీమణి చేరుకున్నారు. గవర్నర్ జస్టిస్ సయ్యద్ అబ్దుల్ నజీర్ వారిని మర్యాద పూర్వకంగా ఆహ్వానించారు. జగన్ గవర్నర్ అస్వస్థతకు గురైన అంశంపై పరామర్శించారు. ఆయన త్వరగా కొలుకోవాలని ఆకాంక్షించారు. మరో పక్క ఇదే సందర్భంలో రాష్ట్రంలో లిక్కర్ కుంభకోణం పేరిట తమ నేతలు, తాము అధికారంలో ఉన్నప్పటి సమయంలో అధికారులపై కక్షసా >>2

## మరో 48గంటలు వర్ష సూచన

**విజయవాడ,జూలై 28,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో మరో రెండు రోజులు వర్షాలు కురిసే అవకాశాలున్నట్లు వాతావరణ శాఖ ప్రకటించింది. సోమవారం పలు ప్రాంతాల్లో మేఘావృతమై సన్నపాటి జల్లులు పడ్డాయి. విజయవాడ ప్రకాశం బ్యారేజీ వద్ద వరద ఉధృత్తి క్రమంగా తగ్గుముఖం పడుతుంది.ఎగవ నుంచి వరద నీరు వస్తున్నా, బ్యారేజీ కెనాల్స్‌కు నీరు వదులుతున్నారు,బ్యారేజీ గేట్లు కొంత మేరకు ఎత్తి ఉంచారు.ఇక రాష్ట్రంలోని శ్రీకాకుళం, విజయనగరం, మన్యం, అల్లూరి, విశాఖ, అనకాపల్లి, కాకినాడ జిల్లాల్లో రాగల 48గంటల పాటు అక్కడక్కడ తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ పేర్కొంది.

మిగతా జిల్లాలో చెదురుమదురుగా తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. మరోవైపు ధవళేశ్వరం వద్ద గోదావరి వరద నిలకడగా ఉందని ఇన్ ఫ్లో, అవుట్ ఫ్లో 5.57 లక్షల క్యూసెక్కులు ఉందని తెలిపింది. గోదావరి, తుంగభద్ర, కృష్ణా నది వరద ప్రవాహం పూర్తి స్థాయిలో వరద తగ్గేవరకు లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది.

29-7pg2exHMNWJQE.qxd:29-7pg2exHMNWJQE.qxd 1/1/02 7:08 AM Page 1





సోమవారం పార్లమెంటువద్ద డిఎంకె ఎంపి తిరుచిశివ, ఎంఎన్ఎం ఎంపి కమల్ హాసన్‌తో మాట్లాడుతున్న కేంద్ర మంత్రి పీయూష్ గోయల్

# ఆ ముగ్గురు 'ఎన్‌కౌంటర్'

>> అత్యంత కీలకమైన కమాండర్ల హోదాలో ఉన్నవారేనని భావిస్తున్నారు. నిఘా వేగుల సమాచారం పరిసరాల్లోని నివాసితులు, గొర్రెల కాపరుల నుంచి సమాచారం సేకరిస్తున్న సైన్యం నెలరోజుల ముందునుంచే గట్టిప్రణాళికతో నడుస్తోంది. హర్వాన్‌లోని ముల్నార్‌ప్రాంతంలో ఈ ఆపరేషన్‌ను ముందుప్రారంభించింది. ఆ తర్వాత ఉగ్రవాదులున్న ప్రాంతాలకు వెళ్లింది. ఆపరేషన్ మహదేవ్‌లో సైన్యం ఉగ్రవాదులు ముగ్గురు గొయ్యిని తవ్వి వాటిపై షామియానాను వేసుకుని అక్కడినుంచే కార్యకలాపాలు సాగిస్తున్నారు. దట్టమైన అటవీప్రాంతంలో ఈ టెంట్ శిబిరాన్ని గుర్తించిన పోలీసులు వెంటనే ఆప్రాంతాన్ని చుట్టుముట్టడంతో ఉగ్రవాదులు కాల్పులు ప్రారంభించారు. శిబిరంలో ఎకె47 రైఫిళ్లు, 17 రైపిల్ గ్రేనేడ్లు, ఇతర ఆయుధాలు, ఆయుధ సామగ్రిని అక్కడినుంచి స్వాధీనంచేసుకుఆన్నరు. జమ్ముకాశ్మీర్‌లో ఈ ఉగ్రవాదులు భారీ పేలుళ్లకే పథకరచన చేసినట్లు జాయింట్ ఆపరేషన్ అధికారులు పేర్కొంటున్నారు. శ్రీనగర్ సమీపంలోని హర్వాన్, దాచిగమ్ అటవీప్రాంతాల్లో జరిపిన గాలింపు చర్యలతోనే ఉగ్రవాదులు కాల్పులు ప్రారంభించడంతో సైన్యం ఎదురుకాల్పులు జరిపింది. హర్వాన్‌లో ఇప్పటికీ ఆపరేషన్ కొనసాగుతూనే ఉందని కాశ్మీర్ ఐజిపి వికె బిర్ది చెప్పారు. పహల్గాం దాడికి నిరసనగా ఆపరేషన్ సింధూర్‌పేరిట రక్షణమంత్రిత్వశాఖ మెరుపుదాడులు నిర్వహించి పాక్ ఉగ్రస్థావరాలన్నింటినీ ధ్వంసంచేసిన సంగతి తెలిసిందే. మొత్తం మౌలిక వనరులపై దెబ్బకొట్టి తన సత్తానుచూపించింది.



సోమవారం సింగపూర్‌లో స్పోర్ట్స్ స్కూల్‌లో అధికారులతో సిఎం చంద్రబాబు భేటీ అయిన దృశ్యం

# సింగపూర్ స్పోర్ట్స్ స్కూల్ సందర్శించిన సిఎం చంద్రబాబు

**విజయవాడ,జూలై28,ప్రభాతవార్తప్రతినిధి:** క్రీడలతోనూ పర్యాటకవాణిజ్య రంగాల్లో వృద్ధి సాధ్యమని.. అందుకే ఆంధ్రప్రదేశ్‌లో క్రీడలకు అత్యధిక ప్రాధానత్య ఇస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. అత్యుత్తమ క్రీడాకారుల్ని తయారు చేయటంతో పాటు క్రీడా సదుపాయాలు, పెట్టుబడులను ఆకర్షించేలా ఎపి స్పోర్ట్స్ పాలసీ తీసుకువచ్చామని ముఖ్యమం అన్నారు. సోమవారం సింగపూర్ పర్యటనలో రెండో రోజు ప్రముఖ బ్యాడ్మింటన్ కోచ్ పుల్లెల గోపిచంద్, మంత్రులు, అధికారులతో కలిసి సింగపూర్ స్పోర్ట్స్ స్కూలును ముఖ్యమంత్రి సందర్శించారు. అత్యుత్తమ క్రీడాకారులను తయారు చేయటంతో పాటు వినోదం, పర్యాటకం, వాణిజ్య కార్యకలాపాలకు కేంద్రాలుగా స్పోర్ట్స్ స్కూళ్లు ఉండాలని సింగపూర్ స్పోర్ట్స్ స్కూల్ ప్రిన్సిపాల్ ఓంగ్ కిమ్ సూన్‌తో ముఖ్యమంత్రి అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో అంతర్జాతీయ క్రీడాకారులను తయారు చేయాలన్న సంకల్పంతో పెద్దఎత్తున ప్రోత్సాహకాలు ఇస్తున్నట్టు చెప్పారు. ఎపీలో ప్రభుత్వ ఉద్యోగాల్లో ఉన్న క్రీడా రిజర్వేషన్లను 2 నుంచి 3శాతానికి పెంచామని, అలాగే ఒలంపిక్స్, ఏషియన్ గేమ్స్, వరల్డ్ చాంపియన్, నేషనల్ గేమ్స్ లో పతకాలు సాధించిన వారికి ఇచ్చే ప్రోత్సాహకాన్ని భారీగా పెంచామన్నారు. ఒలంపిక్స్‌లో బంగారు పతకం సాధించిన వారికి రూ.7 కోట్లు, రజతం సాధిస్తే రూ.5 కోట్లు, కాంస్య పతకం పొందిన వారికి రూ.3 కోట్లు ఇస్తున్నట్టు చెప్పారు. ఒలింపిక్, ఏషియన్ గేమ్స్‌లో పతకాలు సాధించిన వారికి గ్రూప్1 ఉద్యోగాలు ఇస్తున్నట్టు ముఖ్యమంత్రి పేర్కొన్నారు. దీంతో పాటు క్రీడలకు ప్రాధాన్యత కల్పించేలా అమరావతిలో స్పోర్ట్స్ సిటీ నిర్మాణం చేపడుతున్నట్టు వెల్లడించారు. తిరుపతి, వైజాగ్, అమరావతిలో ఇంటిగ్రేటెడ్ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లు నిర్మిస్తామని వివరించారు. సింగపూర్ స్పోర్ట్స్ స్కూల్ తరహాలోనే కడప, విజయవాడ, విజయనగరంలో క్రీడా పాఠశాలలు ఏర్పాటు చేయాలని భావిస్తున్నట్టు చెప్పారు.

**12వ యేట నుంచే క్రీడల్లో శిక్షణ..**

ప్రపంచ స్థాయి క్రీడా కేంద్రంగా సింగపూర్‌ని తీర్చిదిద్దేందుకు సింగపూర్ స్పోర్ట్స్ స్కూల్ ప్రయత్నిస్తున్నట్టు ఆ సంస్థ ప్రిన్సిపల్ ఓంగ్ కిమ్ సూన్ సిఎం చంద్రబాబుకు వివరించారు. సింగపూర్ స్పోర్ట్స్ స్కూల్ లో హైపెర్ఫార్మన్స్ స్పోర్ట్స్ సిస్టంను అమలు చేస్తున్నామని వెల్లడించారు. ఇందుకు ఉన్నత ప్రమాణాలు, అత్యున్నత పనితీరు కలిగిన వ్యవస్థలను రూపొందించుకున్నామని అన్నారు. క్రీడలపై ఆసక్తి ఉన్న విద్యార్థులకు స్పోర్ట్స్ స్కూల్లో అడ్మిషన్ ఇచ్చేలా నిబంధనలు రూపొందించామని చెప్పారు. విద్యార్థులకు 12 ఏళ్లు వచ్చిన తర్వాతే అడ్మిషన్లు ఇచ్చి క్రీడల్లో తర్ఫీదు ఇస్తున్నట్టు.. అలాగే జాతీయ క్రీడా అసోసియేషన్లు, అకాడమీలతో స్పోర్ట్స్ స్కూల్‌ని అనుసంధానించామని ఓంగ్ కిమ్ సూన్ సీఎం చంద్రబాబుకు తెలిపారు.

# మెట్రోకు గ్రీన్ సిగ్నల్

>> గన్నవరం నుంచి నెహ్రూ బస్ స్టేషన్‌వరకు ఒక కారిడారిగా నిర్మిస్తారు. నెహ్రు బస్ స్టేషన్ నుంచి పెనమలూరు వరకు మరో కారిడార్‌గా నిర్మిస్తారు.డబుల్ డెక్కర్ నాలుగు వరసల ఫ్లైఓవర్ నిర్మాణంకూడా మెట్రో రైలు నిర్మాణంలో భాగంగా చేపడతారు. ఫస్ట్ పేజ్ కింద ఈ నిర్మాణం పనులను చేపడుతున్నట్లు టెండర్లలో ఎపి మెట్రో రైల్ కార్పొరేషన్ వెల్లడించింది. మొత్తం ప్రాజెక్టును 30 నెలల్లో పూర్తి చేయాలని టెండర్ షరతు విధించింది. 24 నెలల లోపే డబల్ డెక్కర్ నాలుగు వరసల ఫ్లైఓవర్ నిర్మాణాన్ని పూర్తి చేయాల్సి ఉంటుంది. ఈ మేరకు ఎపి మెట్రో రైల్ కార్పొరేషన్ సోమవారం టెండర్లను ఆహ్వానించింది. ఆగస్టు 4 నుంచి టెండర్ల ప్రక్రియ ప్రారంభమవుతుంది.

# చెవిరెడ్డి బెయిల్ పిటిషన్ కొట్టివేసిన ఎసిబి కోర్టు

## పరారీలో ఉన్న 12మందికి అరెస్ట్ వారెంట్

**విజయవాడ,జూలై28,ప్రభాతవార్తప్రతినిధి:** వైకాంగ్రెస్ పార్టీ నేత,మాజీ ఎంఎల్ఎకు విజయవాడ ఎసిబి కోర్టులోచుక్కెదురయింది.మద్యం కేసులో ఆయన వేసిన బెయిల్ పిటిషన్‌ను విజయవాడలోని ఎసిబి కోర్టు కొట్టివేసింది. ఇక మద్యం ముడుపుల కేసులో పరారీలో ఉన్న నిందితులపై నాన్‌బెయిల్‌బుల్ అరెస్ట్ వారెంట్లు జారీ అయ్యాయి., పరారీలో ఉన్న 12 మంది అరెస్ట్‌కు వారెంట్ జారీ చేయాలని సిట్ అధికారులు కోర్టులో పిటిషన్ దాఖలు చేసారు.విచారణ చేపట్టిన న్యాయస్థానం వారి అరెస్ట్ అనుమతినిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.ఈ కేసులో అవినాష్‌రెడ్డి, పురుపోత్తం, అనిరుద్‌రెడ్డి,షేక్ సైఫ్, ఈశ్వర్, కిరణ్‌కుమార్‌రెడ్డి, బొల్లారం శివ, రాజీవ్ ప్రతాప్ సహా పలువురు నిందితులుగా ఉన్నారు.

# జడ్పీటిసి ఎన్నికలు

>> కారంపూడి, విడవలూరు ఎంపిటిసి ఎన్నికలు జరుగుతాయి. పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటిసి స్థానాలకు కూడా ఎన్నికలు జరుగబోతున్నాయి. ఇక, ఇదే క్రమంలో కొండపూడి, కడియపులంక గ్రామాల్లో సర్పంచ్ ఎన్నికలు కూడా జరుగుతాయి. జూలై 30 నుండి ఆగస్టు 1 వరకూ నామినేషన్ల స్వీకరణకు అనుమతిస్తారు. ఆగస్టు 12న ఎంపిటిసి, జడ్పీటిసి ఎన్నికలు జరుగనుండగా, ఆగస్టు 14న ఎంపిటిసి, జడ్పీటిసి ఎన్నికల ఫలితాలు వస్తాయి. ఆగస్టు 10న సర్పంచ్ ఎన్నికలు .. ఉండగా, అదే రోజున ఫలితాలు విడుదల చేస్తారు.

# గవర్నర్‌తో జగన్ భేటీ

>> ధింపు చర్యలు,శాంతి భద్రతల క్షీణత తదితరంశాలపై జగన్ గవర్నర్ దగ్గర ప్రస్తావించినట్లు చెబుతున్నారు.జగన్ ఇంచుమించు గంటవరకు గవర్నర్‌తో సంభాషించి నట్లు సమాచారం.ఈ అంశంపై వైఎస్సార్సీ అధికారికంగా ప్రకటన చేయలేదు.జగన్ గవర్నర్ జస్టిస్ సయ్యద్ అబ్దుల్ నజీర్‌ను మర్యాదపూర్వకంగానే కలిసారని,ఆయన ఎటువంటి రాజకీయ ప్రస్తావ నలు తీసుకుని వచ్చివుండరంటున్నారు.

# పనితీరుపై నిఘా

>> దులు వచ్చాయి, వాటిపై ఏమి చర్యలు తీసుకున్నారు , ఎన్ని కేంద్రాలకు అనుమతులు నిరాకరించారు, నియమాలమేరకు ఈ ఫెర్టిలిటీ సెంటర్లు పనిచేసేలా చూడటానికి ఏమి చేపట్టారు అనే అంశంపై సమగ్ర నివేదికను అందించాలని మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ ఆదేశించారు సోమవారం నాడు ఎన్‌టీఆర్‌జిల్లా డిఎమ్‌హెచ్ఒ విజయవాడలో పనిచేస్తున్న యూనివర్సల్ హెల్త్ కేర్ సెంటర్‌పై తమ బృందంతో కలసి తనిఖీకి వెళ్లగా ఆ కేంద్రం మూసి ఉన్నట్లు డిఎమ్‌హెచ్ఓ డా. సుహాసిని మంత్రి కార్యాలయానికి తెలిపారు. అక్రమాల ఆరోపణలతో అరెస్ట్ అయిన డా.నమ్రత పేరిటనే యూనివర్సల్ ఫెర్టిలిటీ సెంటర్ మంజూరు అయిందని, తనిఖీ సమయానికి ఈసెంటర్ సిబ్బంది ఎవరు లేకుండా మూసి ఉండటం అనుమానాలకు దారి తీస్తోందని, ఈ అంశాన్ని సమగ్రంగా పరిశీలించి తగు చర్యలు చేపడతారని డిఎమ్‌హెచ్ఒ డా. సుహాసిని తెలిపారు.

# సాధారణసగటుకంటే 7% ఎక్కువ వర్షపాతం

## వాతావరణశాఖ అంచనా

**న్యూఢిల్లీ,జూలై 28:** దేశంలో రుతుపవనాలు ప్రారంభమైనప్పటి నుంచి సాధారణం కంటే 7 శాతం ఎక్కువగా వర్షపాతం నమోదు అయినట్లు భారత వాతావరణ శాఖ (ఐఎండీ) తెలిపింది. అయితే కొన్ని రాష్ట్రాల్లో ఎక్కువగా వర్షాలు పడితే, మరికొన్ని రాష్ట్రాల్లో సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదు అయ్యిందని పేర్కొంది. రుతుపవనాలు మొదలైనప్పటి నుంచి దేశంలో 447.8 మి.మీ వర్షం కురిసిందని చెప్పింది. వాస్తవానికి మన దేశంలో సాధారణ వర్షపాతం 418.9 మి.మీ ఉంటుంది. రాజస్థాన్, లద్ధాఖ్, నాగాలాండ్, మణిపూర్, సిక్కింలలో చాలా ఎక్కువగా వర్షాలు పడ్డాయి.సాధారణంగా రాజస్థాన్‌లో 220.4 మి.మీ వర్షపాతం ఉంటుంది. కానీ ఈసారి 92 శాతం అధికంగా 384.7 మి.మీ మేర వర్షపాతం నమోదు అయ్యింది.

సాధారణంగా తక్కువ వర్షపాతం నమోదయ్యే లద్ధాఖ్‌లో ఈసారి 10.7 మి.మీకి బదులుగా 30మి.మీ వర్షపాతం నమోదైంది. అంటే 181 శాతం ఎక్కువ ఇక్కడ వర్షాలు పడ్డాయి. నాగాలాండ్‌లో 514.5 మి.మీ, మణిపూర్‌లో 557.9 మి.మీ వర్షపాతం నమోదైంది. సాధారణంగానూ ఇక్కడ ఇదే రేంజ్‌లో వర్షం పడుతూ ఉంటుంది. అయితే సిక్కింలో 598.4 మి.మీ వర్షం పడింది. ఇది సాధారణం కంటే 78 శాతం ఎక్కువ. అధిక వర్షపాతం (2059 శాతం ఎక్కువగా) వర్షపాతం నమోదైన రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో మధ్యప్రదేశ్, గుజరాత్, దాద్రా నగర్ హవేలీ, దమన్ దీవులు, ఝార్ఖండ్, అసోంలు ఉన్నాయి. మధ్యప్రదేశ్‌లో 418.4 మి.మీలకు బదులుగా 645.8 మి.మీ వర్షపాతం నమోదైంది. ఇది సాధారణం కంటే 54 శాతం ఎక్కువ.గుజరాత్‌లో 463.2 మి.మీ వర్షాలుపడ్డాయి. కేంద్రపాలిత ప్రాంతాలైన దాద్రా నగర్ హవేలీ, దమన్ దీవుల్లో 1153.8 మి.మీలకు బదులుగా 1466.1 మి.మీ వర్షం కురిసింది.

# మన సైనిక సత్తాకు 'సిందూర్' నిదర్శనం

**న్యూఢిల్లీ,జూలై 28:** భారత సైన్యం సత్తాకు ఆపరేషన్ సిందూర్ నిదర్శనమని, మన వీరజవాన్ల పాత్ర వెలకట్ట లేనిదని కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. ఆపరేషన్ సిందూర్‌తో ప్రపంచానికి మన సత్తా చాటామని తెలిపారు. పహల్గాం ఉగ్రదాడి, ఆపరే షన్ సిందూర్‌పై లోక్‌సభలో సోమవారంనాడు ప్రత్యేక చర్చను రాజ్‌నాథ్ సింగ్ ప్రారంభించారు. ఏప్రిల్ 22న పహల్గాం ఉగ్రదాడికి ప్రతిగా ఆపరేషన్ సిందూర్ పేరుతో మిలటరీ యాక్షన్ చేపట్టింది. దీనిపై ప్రత్యేక చర్చలో రాజ్‌నాథ్ సింగ్ పాల్గొంటూ, కేవలం 22 నిమిషాల్లో ఆపరేషన్ సిందూర్ పూర్తి చేశామని చెప్పారు. పహల్గాం దాడిలో అమాయకులు ప్రాణాలు కోల్పోయారని రాజ్‌నాథ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఇందుకు ప్రతిగా పాక్ ఉగ్రవాద స్థావరాలపై వ్యూహాత్మకంగా దాడి చేశామని, 9 ఉగ్ర శిబిరాలను భారత సైన్యం ధ్వంసంచేసిందని, 100 మందికి పైగా ఉగ్రవాదులను మట్టుబెట్టిందని సభకు తెలిపారు. పాక్‌లో సామాన్యులకు ఇబ్బంది లేకుండా దాడులు చేశామన్నారు. సిందూర్ అనేది వీరత్వం, శౌర్యానికి ప్రతీక అని అభివర్ణించారు. ఉగ్రవాద శిబిరాలు, వారి మద్దతుదారులను లక్ష్యంగా చేసుకుని వారిని మట్టుబెట్టడమే లక్ష్యంగా ఆపరేషన్ సిందూర్ చేపట్టామని అన్నారు. ఆత్మరక్షణ కోసమే సైనిక చర్య తీసుకున్నామని, రెచ్చగొట్టడానికో, విస్తరణవాదంతోనే కాదన్నారు. 2025 మే 10వ తేదీన మధ్యాహ్నం సుమారు 1.30 గంటలకు కూడా ఇండియాపై క్షిపణలు, డ్రోన్లు, రాకెట్లు, ఇతర సుదీర్ఘ శ్రేణి ఆయుధాలపై దాడులకు పాక్ తెగబడిందని చెప్పారు ఎస్ 400, ఆకాశ్ మిజైల్ సిస్టమ్ పూర్తిగా పాక్ దాడులను విఫలం చేశాయని అన్నారు. పాకిస్థాన్‌లోని పలు వైమానిక కేంద్రాలపై భారత వాయిసేన భీకరంగా విరుచుకుపడటంతో పాకిస్థాన్ ఓటమిని అంగీకరించి కాల్పుల విరమణ ప్రతిపాదన చేసిందని రాజ్‌నాథ్ సింగ్ చెప్పారు. ఆపరేషన్ సిందూర్‌కు విరామంఇచ్చేందుకు కేవియట్‌తో ఆమోదించామనితెలిపారు. భవిష్యత్తులో పాక్ ఎలాంటి దుస్సాహసాటనికి పాల్పడినా ఆపరేషన్ తిరిగి ప్రారంభిస్తామని చెప్పారు.

ఎలాంటి ఒత్తిడి లేదు, ముందుగా నిర్ణయించిన రాజకీయ, మిలటరీ లక్ష్యాలు నెరవేరడంతో ఆపరేషన్ సింధూర్‌కు విరామం ఇచ్చిందని, ఒత్తిళ్ల కారణంగా ఈ నిర్ణయం తీసుకున్నామనేదే పూర్తిగా తప్పని వివరించారు. తనరాజకీయ జీవితంలో ఎప్పుడూ అబద్ధం చెప్పకుండా ఉండేందుకే తాను ప్రయత్నించానని చెప్పారు. విమానాల కూల్చివేతపై ఆపరేషన్ సిందూర్‌లో ఎన్ని విమానాలు కూలిపోయాయంటూ కొందరు విపక్ష సభ్యులు ప్రశ్నించారని, అయితే ఆ ప్రశ్న మన జాతీయ భావోద్వేగాలకు ప్రతిబింబించేదిగా లేదని తాను భావిస్తున్నానని రాజ్‌నాథ్ చెప్పారు. ఎన్ని శత్రువిమానాలను కూల్చేశారని మాత్రం విపక్షాలు ప్రశ్నించ లేదన్నారు. ఉగ్రవాద శిబిరాలను కూల్చేశారా అని తప్పనిసరిగా వాళ్ల ప్రశ్నించి ఉంటే దానికి అవునన్నదే తన సమాధానమని చెప్పారు. ఆపరేషన్ సిందూర్ విజయవంతమైందా అని అడగవచ్చని, అందుకు అవునన్నదే తన సమధానమని అన్నారు. మన సాహస జవాన్లు ఎవరైనా మరణించారా అని అడిగితే లేదన్నదే తన సమాధానమని అన్నారు. మన సైనికులెవ్వరికీ ఎలాంటి హాని జరగలేదని రాజ్‌నాథ్ స్పష్టం చేశారు.

# సరికొత్త హంగులతో అమరావతి

>> పాటు సిఎం చంద్రబాబు కాలి నడకన సందర్శించారు. ఈ క్రమంలో ఎపికి సింగపూర్ దేశానికి ఉన్న అనుబంధాన్ని ఆ దేశ అధికారుల వద్ద సిఎం చంద్రబాబు ప్రస్తావించారు. అలాగే అమరావతి రాజధాని నిర్మాణానికి సంబంధించిన ఆలోచనలను వారితో పంచుకున్నారు. కొత్త ఆలోచనలతో, ఆధునిక వసతులతో ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి నగరాన్ని నిర్మిస్తున్నామని చంద్రబాబు అన్నారు. ఇందుకోసం ఉత్తమ విధానాలు అనుసరిస్తూ భవిష్యత్ నగరాన్ని తీర్చిదిద్దుతున్నట్టు చెప్పారు. అమరావతి కోసం సింగపూర్ ప్రభుత్వం ఇప్పటికే మాస్టర్ ప్లాన్ ఇచ్చిందని, రాజధాని నిర్మాణంలో ప్రపంచ బ్యాంకు కూడా భాగస్వామి అవుతోందని పేర్కొన్నారు. గతంలో జరిగిన కొన్ని ఘటనల కారణంగా సింగపూర్ ఎపి ప్రభుత్వాల మధ్య కొంత అంతరం వచ్చిందన్న అంశాన్ని సిఎం గుర్తు చేసుకున్నారు. గతంలో జరిగిన తప్పులను సరిదిద్దడంతో పాటు.. ఉన్న గ్యాప్ ను తగ్గించేందుకు ప్రస్తుతం తాను సింగపూర్ వచ్చానని తెలిపారు. భవిష్యత్‌లోనూ సింగపూర్-ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాల మధ్య సహకారం కొనసాగాలని ఆకాంక్షించారు. ప్రకృతితో మమేకమవుతూ.. బిడదారి ఎస్టేటులో గృహ సముదాయాల నిర్మాణం చేపట్టిన విధానాన్ని సింగపూర్ అధికా రులు చంద్రబాబుకు వివరించారు. చెట్లు తొలగించకుండా, సహజ నీటి వనరులు దెబ్బతినకుండా... ఇళ్ల నిర్మాణం చేపట్టామని చెప్పారు. ప్రకృతితో మమేకమయ్యేలా చేపట్టిన ఈ నిర్మాణాల వల్ల పర్యావరణానికి హాని కలగకుండా చూసుకోవడంతో పాటు.. ఆహ్లాదాన్ని పంచే విధంగా నిర్మాణాలు చేపట్టామని ఆ దేశ అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. గృహ సముదాయాల నిర్మాణం ఖర్చు ఏ మేరకు ఉందనే అంశం పైనా చంద్రబాబు వారితో చర్చించారు. పట్టణ, నగర ప్రాంతాల్లో అందుబాటు ధరల్లో ఉండేలా చూడడంతో పాటు.. నాణ్యమైన నివాస గృహాల నిర్మాణాల చేపట్టామని చంద్రబాబుకు సింగపూర్ అధికారులు చెప్పారు. బిడదారి హౌసింగ్ ప్రాజెక్టును సింగపూర్ హౌసింగ్ డెవలప్‌మెంట్ బోర్డు తీర్చిదిద్దిన తీరును ముఖ్యమంత్రి ఈ సందర్భంగా ప్రశంసించారు. సింగపూర్ ప్రభుత్వం చేపట్టిన ఈ హౌసింగ్ ప్రాజెక్టు అన్ని వసతులతో పర్యావరణ హితంగా అద్భుతంగా నిర్మించారని చంద్రబాబు కితాబిచ్చారు. స్మశాన ప్రాంతాన్ని సుందరమైన పార్క్‌గా సింగపూర్ అర్బన్ రీడెవలప్మెంట్ అథారిటీ మార్చడం ఆకట్టుకుందని చంద్రబాబు అన్నారు.

బిడదారి హౌసింగ్ ప్రాజెక్టు సందర్శన అనంతరం సింగపూర్ హౌసింగ్ డెవలప్‌మెంట్ బోర్డు, సింగపూర్ అర్బన్ రీడెవలప్‌మెంట్ అథారిటీ, సింగపూర్ కార్పోరేషన్ ఎంటర్ ప్రైజ్ సహా ప్రపంచ బ్యాంకు అధికారులతో ముఖ్యమంత్రి సమావేశమయ్యారు. ఎపిలో చేపట్టనున్న అర్బన్ హౌసింగ్ ప్రాజెక్టుల్లో సింగపూర్ సహకారంపై ఈ భేటీలో చర్చించారు.

# హైకోర్టు న్యాయమూర్తిగా జస్టిస్ బట్టు దేవానంద్

**విజయవాడ, జులై 28,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం న్యాయమూర్తిగా జస్టిస్ బట్టు దేవానంద్ సోమవారం ప్రమాణస్వీకారం చేశారు. మద్రాసు హైకోర్టు నుండి బదిలీపై రాష్ట్ర హైకోర్టుకు వచ్చిన ఆయనచే రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్ ప్రమాణం చేయించారు. హైకోర్టు మొదటి కోర్టు హాల్లో జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు న్యాయమూర్తులు, అడ్వకేట్ జనరల్ దమ్మాలపాటి శ్రీనివాస్, ఎపి బార్ కౌన్సిల్ అధ్యక్షులు ద్వారకానాథ్ రెడ్డి, హైకోర్టు న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు కె.చిదంబరం, అదనపు సొలిసిటర్ జనరల్ ధనంజయ అదనపు అడ్వకేట్ జనరల్ పి.సాంబశివ ప్రతాప్,పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎం.లక్ష్మీనారాయణ, హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్ పార్థసారథి, పలువురు ఇతర రిజిస్ట్రార్లు,సీనియర్ న్యాయవాదులు, బార్ అసోసియేషన్, బార్ కౌన్సిల్ సభ్యులు,ఎపి లీగల్ సర్వీసెస్ అథారిటీ,ఎపి జుడీషియల్ అకాడమీ ప్రతినిధులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మాది పెట్టుబడుల ఫ్రెండ్లీ ప్రభుత్వం

>> ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రులు, అధికారుల బృందం భేటీ అయ్యింది. అలాగే గ్రీన్ హైడ్రోజన్, ట్రాన్స్ మిషన్ కారిడార్లు, పోర్టులు తదితర రంగాల్లో సింగపూర్ కంపెనీలు భాగస్వామ్యం వహించాలని ముఖ్యమంత్రి కోరారు. డేటా సెంటర్ల ఏర్పాటుకు సంబంధించిన అంశంలోనూ సింగపూర్ భాగస్వామ్యం అవసరమని సీఎం చంద్రబాబు అన్నారు. లాజిస్టిక్ రంగంలో సింగపూర్ బలంగా ఉందని.. ప్రస్తుతం ఎపిలోనూ పోర్టుల నిర్మాణం వేగంగా జరుగుతోందని సింగపూర్ మంత్రికి సిఎం చంద్రబాబు వివరించారు. పోర్టులు, లాజిస్టిక్స్ రంగంలో ఉత్తమ విధానాలను అనుసరించటంలో సింగపూర్ ఎపికి సహకరించాలని ముఖ్యమంత్రి కోరారు. మానవ వనరులు, సైన్స్ అండ్ టెక్నాలజీ, ట్రేడ్ రంగాల్లో సింగపూర్ భాగస్వామ్యం అవసరమని ముఖ్యమంత్రి చంద్రబాబు అభిప్రాయపడ్డారు. మరోవైపు గత ప్రభుత్వం హయాంలో సింగపూర్ కంపెనీలు ఎదుర్కొన్న ఇబ్బందులు, వాటిని పరిష్కరించే అంశంపై సింగపూర్ మంత్రి టాన్ సీ లాంగ్ తో సిఎం చర్చించారు. గతంలో జరిగిన పొరపాట్లు పునరావృతం కాకుండా రికార్డులు సరి చేసేందుకే సింగపూర్ వచ్చానని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. సింగపూర్‌పైఉన్న అభిమానంతో గతంలో హైదరాబాద్‌లో సింగపూర్ టౌన్ షిప్ నిర్మించామని చంద్రబాబు గుర్తు చేశారు. సింగపూర్‌ను చూసే గతంలో హైదరాబాద్‌లో రాత్రిపూట రోడ్లను శుభ్రం చేసే కార్యక్రమాన్ని చేపట్టామని అన్నారు. మరోవైపు ఎపిలో నవంబరు నెలలో జరిగే భాగస్వామ్య సదస్సుకు హాజరు కావాలని సింగపూర్ మంత్రి టాన్ సీ లాంగ్ ను సీఎం ఆహ్వానించారు. గృహ నిర్మాణం, సబ్ సీ కేబుల్ రంగాల్లో కలిసి పని చేసేందుకు సింగపూర్ ఆసక్తిఆంధ్రప్రదేశ్ లో గృహ నిర్మాణం, సబ్ సీ కేబుల్ రంగంలో ఎపితో కలిసి పని చేసేందుకు ఆసక్తిగా ఉన్నామని సింగపూర్ మంత్రి టాన్ సీ లాంగ్ ముఖ్యమంత్రికి తెలిపారు.

# గిన్నిస్ రికార్డుల్లో మెగా పిటిఎం: మంత్రి లోకేష్

**విజయవాడ,జూలై28,ప్రభాతవార్తప్రతినిధి:** గిన్నిస్ రికార్డుల్లో మెగా పీటీఎంకు స్థానం దక్కిందని మానవ వనరుల శాఖా మంత్రి నారాలోకేష్ తెలిపారు.53.4 లక్షల పేరెంట్స్, టీచర్స్ పాల్గొన్న అతిపెద్ద పీటీఎంగా రికార్డ్ సాధించిందన్నారు.ఈ కార్యక్రమంలో ప్రత్యక్షంగా పరోక్షంగా 1.5 కోట్ల మంది హాజరయినట్లు మంత్రి లోకేష్ తన కార్యాలయం నుంచి విడుదల చేసిన ప్రకటనలో వెల్లడించారు. గిన్నిస్ రికార్డ్ సాధనలో భాగమైన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ప్రపంచంలోనే అతిపెద్ద పేరెంట్ టీచర్ మీటింగ్ నిర్వహించి గిన్నిస్ ప్రపంచ రికార్డును నెలకొల్పిందని, ఈ గిన్నిస్ రికార్డు ఉపాధ్యాయులకు అంకితం అని విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ప్రకటించారు. గిన్నిస్ బుక్ వరల్డ్ రికార్డ్స్ ప్రకారం మెగా పీటీఎంలో 5.34 మిలియన్ల (53.4 లక్షలు) తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. విద్యార్థులు, పూర్వ విద్యార్థులు, పాఠశాల యాజమాన్యం, పాఠశాల నిర్వహణ కమిటీ (శీలీది) సభ్యులు, ప్రత్యక్షంగా పరోక్షంగా పాల్గొన్న వారితో సహా మొత్తం 15.2 మిలియన్ల (1.5 కోట్లు) మంది అతిపెద్ద పేరెంట్‌టీచర్ మీటింగులో భాగమయ్యారు.

జాతీయ విద్యా విధానం ఐదవ వార్షికోత్సవం జూలై 29కి ఒక రోజు ముందు మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ గిన్నిస్ రికార్డు సాధించడం చాలా ఆనందంగా ఉందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రపంచ స్థాయిప్రమాణాలను తీసుకురావడానికి ప్రభుత్వం చేస్తున్న కృషికి ఈ రికార్డు గొప్ప ప్రోత్సాహంగా నిలిచిందని మంత్రి సంతోషం వ్యక్తం చేశారు. ఉపాధ్యాయులు లీనిబితి శిగిలీని విజయవంతం చేసేందుకు అవిశ్రాంతంగా కృషి చేశారని కొనియాడారు. ఈ అరుదైన రికార్డు సాధనలో భాగమైన విద్యార్థులు, ఉపాధ్యాయులు, పాఠశాల విద్యాశాఖ, సమగ్ర శిక్ష, విద్యార్థుల తల్లిదండ్రులు, పూర్వ విద్యార్థులు, ప్రజా ప్రతినిధులు, దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వ విద్యా వికాసానికి, సమ్మిళిత విద్యను ప్రోత్సహించడానికి ప్రభుత్వం, విద్యాశాఖ చేస్తున్న కృషిని గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ గుర్తించడం హర్షనీయమన్నారు. మెగా పిటిఎం నుండి సేకరించిన డేటాను నిశితంగా ఆడిట్ చేసిన తర్వాత ఈ రికార్డు అధికారికంగా గిన్నిస్ రికార్డు బృందం ధ్రువీకరించింది. ఇందులో మూడు ఫోటోగ్రాఫ్‌లు, ఒక వీడియో, తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయుల సంఖ్య మరియు ప్రతి పాల్గొన్న పాఠశాల నుండి ఇండిపెండెంట్ విట్నెస్ ద్వారా డేటాను ఎల్ఇఎపి యాప్ ద్వారా సేకరించారు. గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ నియమించిన 40 మందికి పైగా ఆడిటర్లు ఈ అవార్డును నిర్ధారించడానికి 61000 పాఠశాలల నుండి సేకరించిన డేటాను విశ్లేషించారు. అధికారిక గిన్నిస్ ప్రపంచ రికార్డు ధృవపత్రం ఆగస్టు రెండవ వారంలో అమరావతిలో జరిగే ప్రత్యేక కార్యక్రమంలో అందజేస్తారు.

# దివ్య దేశ్‌ముఖ్

>> జరిగిన టై బ్రేకర్‌లో హంపి తొలుత నల్ల పావులతో ఆడగా, దివ్యతో కలిసి డ్రా చేసుకుంది. 15 నిముషాల పాటు సాగిన గేమ్‌లో 81 ఎత్తుల తర్వాత ఇద్దరూ ఎట్టకేలకు డ్రాకు అంగీకరించారు. అనంతరం 15 నిముషాల రెండో ర్యాపిడ్ మ్యాచ్‌లో హంపి తెల్ల పావులతో ఆడగా, దివ్య నల్ల పావులతో ఎత్తులు వేసింది.

అయితే ఈ టై బ్రేక్‌లో హంపి చేసిన తప్పిదాల ఫలితంగా దివ్య చాంపియన్‌గా అవతరించింది. టై బ్రేక్‌లలో 10 నిముషాల చొప్పున రెండు రాపిడ్ మ్యాచ్‌లు ఆడాల్సి ఉంటుంది. ప్రతీ కదలిక తర్వాత 10 సెకన్ల ఇంక్రిమెంట్ ఉంటుంది. స్కోరు సమంగా ఉంటే ప్రతీ కదలిక తర్వాత మూడు సెకన్ల ఇంక్రిమెంట్‌లతో రెండు, ఐదు నిముషాల మ్యాచ్‌లు ఆడతారు. టై కొనసాగితే ప్రతీ కదలిక తర్వాత రెండు సెకన్ల ఇంక్రిమెంట్‌లతో మూడు నిముషాల చొప్పున రెండు బ్లిట్జ్ మ్యాచ్‌లు ఆడాలి. ఈ గెలుపుతో దివ్య గ్రాండ్ మాస్టర్‌గా ప్రమోషన్ పొందడంతో పాటు, క్యాండిడేట్స్ టోర్నమెంట్‌కు అర్హత సాధించింది. హంపిపై గెలిచిన అనంతరం దివ్య తీవ్ర భావోద్వేగానికి లోనైంది. ఇలా నేను గ్రాండ్ మాస్టర్ అవుతానని అసలు ఊహించ లేదు. ఈ విజయం నాకు ఎంతో విలువైనది. నా విధిరాతలో ఇది ఉంది. ఈ టోర్నమెంట్ ఆరంభానికి ముందు నాకు ఈ హోదా లేదు. ఇంకా నేను సాధించాల్సినవి చాలానే ఉన్నాయి. ఇది కేవలం ఆరంభం మాత్రమ్మే అంటూ దివ్య ఎమోషనల్ అయింది.

# పోర్టుల అభివృద్ధి

>> అంశాలపై టువాస్ పోర్టు అధికారులతో చంద్రబాబు బృందం చర్చించింది. పోర్టు కార్యకలాపాల నిర్వహణలో ఎఐ లాంటి సాంకేతిక అంశాలను ఏ విధంగా వినియోగిస్తున్నారనే అంశంపై ఆరా తీసిన చంద్రబాబు టువాస్ పోర్టులోని ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌తో కూడిన ఆటోమేషన్ వ్యవస్థను పరిశీలించారు. అతిపెద్ద కంటైనర్ టెర్మినల్ పోర్టు నిర్మాణానికి ఎంత ఖర్చు అయింది.ఎన్ని విడతల్లో టువాస్ పోర్టు నిర్మాణం చేపడుతున్నారనే అంశాలను సిఎం అడిగి తెలుసుకున్నారు. మొత్తంగా రూ. 1.70 లక్షల కోట్ల వ్యయంతో టువాస్ పోర్టు నిర్మాణం చేపడుతున్నట్టు పోర్టు అథార్టీ సిఇఒ విన్సెంట్ చెప్పారు. నాలుగు విడతలుగా పోర్టును నిర్మించాలని తమ ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసిందని విన్సెంట్ చెప్పారు.

**ఎపి పోర్టులకు సింగపూర్ సాంకేతికత.**

ఎపిలో ప్రతి 50 కిలోమీటర్ల తీర ప్రాంతంలో ఓ పోర్టు నిర్మించాలనే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ప్రణాళికలు రూపొందించుకుంటోంది. పోర్టుల నిర్మాణం మొదలుకుని ఆయా పోర్టుల్లో ఆపరేషన్స్, కార్గో హ్యాండ్లింగ్ తదితర అంశాల్లో ఆటోమేషన్, ఎఐ టెక్నాలజీని వినియోగించాలని ప్రభుత్వం భావిస్తోంది. పోర్టులు, ఎయిర్ పోర్టులు, పారిశ్రామిక కారిడార్లతో ఏపీని లాజిస్టిక్ హబ్‌గా తీర్చిదిద్దేందుకు టువాస్ పోర్టు అనుసరిస్తున్న విధానాలు ఎంత వరకు ఉపకరిస్తాయన్న అంశంపై సిఎం చంద్రబాబు, మంత్రులబృందం అధ్యయనంనిర్వహించింది. ఎపిలోని పోర్టుల ఆధునీకరణలో సింగపూర్ మోడల్‌ను అనుసరించే అంశాన్ని కూడా సిఎం, మంత్రుల బృందం అధ్యయనం చేసింది. ముఖ్యమంత్రితో పాటు మంత్రులు నారా లోకేష్, టిజి భరత్, ఎపి ప్రభుత్వ ఉన్నతాధికారులు పోర్టును సందర్శించారు.

## వారం - వర్జ్యం

29-07-2025, మంగళవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
శ్రావణ మాసం, దక్షిణాయణం
వర్ష ఋతువు, శుక్లపక్షం
పంచమి రా.12.49
ఉత్తరఫల్గుణి రా.7.31
వర్జ్యం : తె.4.45-6.31
దు.ఉ.8.23-9.15, 2) రా.11.51-12.43
శుభసమయం:ఉ.7.30-8.15, సా.6.45-7.15
రాహుకాలం - మ.3.00-4.30

## వార్తాఫలం

**మేషం :** గృహ నిర్మాణ ఆలోచనలు కలిసి వస్తాయి. పాతమిత్రులను కలిసి ఆనందంగా గడుపుతారు.

**వృషభం:** కొత్త బాధ్యతలు పెరిగినా సమర్థవంతంగా నిర్వహిస్తారు. దూర ప్రాంతాల నుండి విలువైన సమాచారం అందుతుంది.

**మిథునం:** బంధువులను కలిసి కష్టసుఖాలను పంచుకొంటారు. ఆర్థిక పరిస్థితులు ఆశాజనకంగా వుంటాయి.

**కర్కాటకం :** నూతన వస్తు, వస్త్రాలు, ఆభరణాలు కొనుగోలు చేస్తారు. సంతానం అప్రయత్న కార్యసిద్ధి పొందుతారు.

**సింహం:**రాజకీయ, కళారంగాల వారికి అన్ని విధాలుగా అనుకూలమైన సమయం. ఆరోగ్య విషయంలో జాగ్రత్త అవసరం.

**కన్య :** వృత్తి, వ్యాపారాలలో ఎదురైన ఒడిదుడుకులు సన్నిహితుల సాయంతో బయట పడతారు.

**తుల :** పనులలో ఆటంకాలు ఎదురై చికాకులు పెడతాయి. వృత్తి, వ్యాపారాలలో స్వల్ప లాభాలు పొందుతారు.

**వృశ్చికం:**బాధ్యతలు పెరిగి ఉక్కిరి బిక్కిరి కాగలరు. ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వుంటుంది.

**ధనుస్సు:** కాంట్రాక్టులు లాభిస్తాయి. క్రయ విక్రయాలలో ప్రోత్సాహం లభిస్తుంది. స్వల్పధనలాభం పొందుతారు.

**మకరం:** ఆరోగ్య సమస్యలు ఎదురైనా అధిగమిస్తారు. పెట్టుబడులకు తగిన లాభాలు పొందుతారు.

**కుంభం:**రాజకీయ, కళా, వ్యవసాయ రంగాలలోని వారికి అన్ని విధాలా కలిసి వచ్చే సమయం.వాహనాల పట్ల జాగ్రత్త అవసరం.

**మీనం :** పనులు అనుకున్న విధంగా పూర్తికాగలవు. సభలు, సమావేశాలలో చురుకుగా పాల్గొంటారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# తిరుమల సమాచారం

## భక్తుల మధ్య భగవంతుని బ్రహ్మోత్సవాలు

### సెప్టెంబర్ 24నుండి అక్టోబర్ 2వరకు మాడవీధుల్లో వాహనసేవలు

### సెప్టెంబర్ 24న ముఖ్యమంత్రి పట్టువస్త్రాల సమర్పణ

**తిరుమల,జూలై 28 ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాల కార్యాచరణను తిరుమల తిరుపతి దేవస్థానం ఖరారు చేసింది. ఈ ఏడాది ఒక బ్రహ్మోత్సవం మాత్రమే నిర్వహిస్తారు. వాహనసేవలను ఆలయమాఢవీధుల్లో నిర్వహించేందుకు అన్ని రకాల ఏర్పాట్లు చేయడంపై, భక్తులకు ఇబ్బంది లేకుండా వాహనసేవలవీక్షణకు సౌకర్యాల కల్పనపై అన్నమయ్యభవనంలో ఇప్పటికే టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్య చౌదరి అధ్యక్షతన ప్రాథమికసమీక్ష నిర్వహించారు. తిరుమలేశుని ఆలయంలో ఈ ఏడాది సెప్టెంబర్ 24వతేదీ నుంచి అక్టోబర్ 2వరకు సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాలు నిర్వహించేందుకు ముహూర్తం ఖరారుచేసినట్లు తెలిపారు. బ్రహ్మోత్సవాల నిర్వహణ విషయంలో గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని జిల్లా యంత్రాంగంతో సమన్వయం చేసుకుని బ్రహ్మోత్సవాలను వైభవంగా విజయవంతంగా నిర్వహించే ఏర్పాట్లు చేపడుతామన్నారు. ఈ ఏడాది కూడా పెద్దసంఖ్యలో భక్తులు విచ్చేసే అవకాశముందని, ఇందుకు అనుగుణంగా పటిష్ఠంగా ఏర్పాట్లుచేయాలని అధికారులను ఆదేశించారు. బ్రహ్మోత్సవాల సమయంలో ప్రత్యేక దర్శనాలు వృద్ధులు, దివ్యాంగులు,చంటిపిల్లల తల్లిదండ్రులకు దర్శనాలు రద్దుచేయడం జరుగుతుంది. బ్రహ్మోత్సవాల్లో గరుడసేవకు భక్తులు అశేషసంఖ్యలో విచ్చేసే అవకాశం ఉండటంతో విస్తృతంగా ఏర్పాట్లు చేపడతారు. సామాన్య



భక్తులకు ఎక్కువగా దర్శన సమయం కల్పించేందుకు ఆ తొమ్మిదిరోజులు బ్రేక్ దర్శనాలు రద్దు చేశారు. ప్రోటోకాల్ విఐపిలకు మాత్రమే బ్రేక్ దర్శనాలు మంజూరుచేస్తారు.

**సెప్టెంబర్ 24న సిఎం పట్టువస్త్రాలు:** ఈ ఏడాది సెప్టెంబర్‌లో మొదలయ్యే తిరుమలేశుని సాలకట్ల బ్రహ్మోత్సవాలకు తొలిరోజు సెప్టెంబర్ 24వతేదీన ధ్వజారోహణంరోజునే రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు రాష్ట్రప్రభుత్వం తరపున పట్టువస్త్రాలు సమర్పిస్తారు. బ్రహ్మోత్సవాల్లో సెప్టెంబర్ 24వతేదీ రాత్రి తొలివాహనంగా పెద్దశేషవాహనం, సెప్టెంబర్ 28 గరుడసేవ, 31న స్వర్ణరథం, 1వతేదీ రథోత్సవం, 2న చక్రస్నానం జరుగుతాయి. పోలీసులతో సమన్వయం చేసుకుని పటిష్టమైన భద్రత కల్పించేలా చూడనున్నారు. బ్రహ్మోత్సవాల సమయంలో తిరుమలలో మాఢవీధుల్లో ప్రత్యేక గ్యాలరీలు ఏర్పాటుచేసి ,భక్తులకు అసౌకర్యం కలగకుండా చూస్తారు.

## యేడాదికోసారే విఐపిలు వెంకన్న దర్శనానికి రావాలి

### ప్రజాప్రతినిధులు బాధ్యతతో సూచనలు పాటించాలి

### తిరుమలలో మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు




**తిరుమల,జూలై 28ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనానికి విఐపిలు ఏడాదిలో ఒకసారిమాత్రమే పరిమిత సంఖ్యలో కుటుంబసభ్యులను తీసుకురావాలని మాజీ ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు సూచించారు. దీనివల్ల సామాన్యభక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఉంటుందన్నారు. ప్రజాప్రతినిధులందరూ బాధ్యతతో హుందాగా ఈ సూచన పాటించాలని తెలిపారు. సామాన్యభక్తుల దర్శనాలకు టిటిడి పాలకమండలి, అధికారులు అధిక ప్రాధాన్యతనిస్తున్నారన్నారు. తిరుమల ఆలయంలో ఆనందనిలయంలో స్వామివారి దర్శనానికి ఉండే స్థలం, సమయం పరిమితంగా ఉండటంతో ఆలయం వెలుపల ఎంతమంచి ఏర్పాట్లు చేసినా భక్తుల రద్దీకారణంగా సామాన్యభక్తులకు అసౌకర్యం కలుగుతుందన్నారు. శ్రీవారికి భక్తులు సమర్పించిన కానుకలను ఆధ్యాత్మిక, ధార్మిక కార్యక్రమాలతో బాటు భక్తుల సౌకర్యాల కల్పనకు మాత్రమే వినియోగించాలని వెంకయ్యనాయుడు సూచించారు. ప్రతి ఊరిలో ఓ గుడి, బడి ఉండాలని కోరారు. ప్రతి గ్రామంలో ఓ ఆలయాన్ని ఏర్పాటుచేయడానికి టిటిడిలాంటి ధార్మికసంస్థలు ముందుకురావాలని ఆయన సూచించారు. బడులను ఏర్పాటుచేయడం ప్రభుత్వ కర్తవ్యమన్నారు. టిటిడి అధికారులు సామాన్య భక్తులకు ప్రాధాన్యం ఇచ్చేందుకు సహకరించాలని కోరారు. శ్రీవారిసేవకులతోనూ వెంకయ్య మాట్లాడి వారందిస్తున్న సేవలను ప్రశంసించారు. సోమవారం ఉదయం కుటుంబసభ్యులతో కలసి వైకుంఠమ్ 1 క్యూకాంప్లెక్స్ మార్గంలో ఆలయంలోనికి చేరుకున్నారు. టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, బోర్డు సభ్యుడు భానుప్రకాశ్‌రెడ్డి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం,ఆలయ అర్చకులు స్వాగతం పలికారు. కుటుంబసభ్యులతో కలసి తొలుత ధ్వజస్తంభం మొక్కారు. అనంతరం ఆనంద నిలయంలోని శ్రీవారిని దర్శించుకున్నారు. కానుకలు సమర్పించారు. రంగనాయుకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. అదనపు ఇఒ వెంకయ్యచౌదరి స్వామి వారి తీర్థప్రసాదాలు అందజేశారు. వెంకయ్య నాయుడు వెంట ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, పేష్కార్ రామకృష్ణ, పారుపత్తేదార్ హిమత్‌గిరి ఉన్నారు.

## భగవంతుని సేవగా భావిద్దాం

### భక్తులకు మర్యాదపూర్వక సేవలు చేద్దాం:కల్యాణకట్ట క్షురకుల సంఘం



**తిరుమల,జూలై28ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనానికి విచ్చేస్తున్న భక్తులకు తమవంతుగా చేసే సేవలను భగవంతునికి చేసినట్లే అనుభూతి చెందాలని కల్యాణకట్ట క్షురకుల సంఘం నాయకులు తెలిపారు. భక్తిభావంతో,భగవంతునిపై విశ్వాసంతో తలనీలాలు సమర్పించే భక్తులతో మర్యాదపూర్వకంగా మెలగాలని, వారికి అవసరమైన సంతృప్తికరంగా సేవలందించాలని కోరారు. వేసవిసెలవుల అనంతరం కూడా తిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతుండటం, తలనీలాలు సమర్పించేందుకు ప్రధాన కల్యాణ కట్టతోబాటు మినీ కల్యాణ కట్టలకు వచ్చే భక్తులకు క్షురకులు తమ వంతుగా సేవాభావంతో సేవచేయాలన్నారు. భక్తులతో మర్యాదపూర్వంగా మెలగడం, వారికి సంతృప్తికర సేవ లందించడం పై క్షురకులతో సామూహిక ప్రతిజ్ఞ చేయించారు. ఈ సంక్షేమం నాయీబ్రాహ్మణుల ఉన్నతికి దోహదపడుతుందని నేతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కల్యాణకట్ట క్షురకుల ఉద్యోగుల సంఘం గౌరవ అధ్యక్షుడు కె.వెంకట సుబ్బయ్య(చిన్ని), అధ్య క్షుడు పిఎం.మురుగన్, ప్రధాన కార్యదర్శులు ఆర్.మునేంద్ర, ఎస్.యువరాజ్, వర్కింగ్ ప్రెసిడెంట్ మునికుమారు, వైబాలకృష్ణ సభ్యులు పాల్గొన్నారు.



## శ్రీవారి సేవలో పలువురు ప్రముఖులు

**తిరుమల,జూలై 28ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామిని శ్రావణమాసం సోమవారం రోజు పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. ఉదయం విఐపి బ్రేక్ దర్శనాల సమయంలో కన్నడ నటుడు శివరాజ్‌కుమార్, సినీనిర్మాత గోపీచంద్, తెలంగాణ ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, శ్రీధర్ వేంకటేశ్వరస్వామిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. రంగ నాయకుల మండపంలో వేదపండితులు వేదా శీర్వచనం చేసి తీర్థప్రసాదాలు అందజేశారు.

## విద్యార్థులకు సృజనాత్మకత 'సద్గమయ' విశ్లేషణాత్మక శిక్షణ



**తిరుమల,జూలై 28ప్రభాతవార్తప్రతినిధి:** సనాతన హిందూ ధర్మం గురించి విద్యార్థులకు తెలియ జెప్పేందుకు తిరుమలతిరుపతిదేవస్థానం, హిందూ ధర్మప్రచారపరిషత్ సంయుక్తంగా నిర్వహిస్తున్న "సద్గమయ"శిక్షణ కార్యక్రమం సోమవారం మొదలైంది. తిరుపతి,తిరుమలలోని టిటిడికి చెందిన ఏడు పాఠశాల్లో నాలుగురోజుల పాటు అనేక అంశాలపై శిక్షణ నిస్తారు.టిటిడి పాఠశాలల్లోని విద్యార్థులకు మానవీయ, నైతిక విలువలు, వ్యక్తిత్వ వికాసంపై శిక్షణ ఇచ్చేందుకు ఈ కార్యక్రమం దోహదపడుతుంది. తిరు పతిలోని ఎస్‌జిఎస్ ఉన్నతపాఠశాల, ఎస్వీ ఉన్నతపాఠశాల, కోదండరామస్వామి ఉన్నతపాఠశాల, ఎస్వీ ఓరియంటల్ ఉన్నతపాఠశాల, పద్మా వతి బాలికల ఉన్నతపాఠశాల, ఎస్‌కెఎస్ ఉన్నత పాఠశాల, తిరుమలలోని ఎస్వీ ఉన్నత పాఠశాలలో 8,9,10తరగతుల విద్యార్థులకు ఎంపిక చేయబడిన శిక్షకులచే శిక్షణ మొదలైంది. చివరి రోజు 31న విద్యార్థులకు సంబంధిత అంశాలపై పుస్తకప్రసాదాన్ని అందిస్తారు.



## వేడుకగా ఆండాళ్ తిరువడిపురం శాత్తుమొర

**తిరుమల,జూలై 28ప్రభాతవార్తప్రతినిధి:** వైఖానస ఆగమోక్తంగా పూజాకైంకర్యాలు జరిగే తిరుమల శ్రీవారి ఆలయంలో సోమవారం సాయంత్రం శాస్త్రోక్తంగా ఆండాళ్ తిరువడిపురం శాత్తుమొర నిర్వహించారు. సాయంత్రం సహస్రదీపాలంకారసేవ అనంతరం శ్రీదేవిభూదేవిసమేత మలయప్పస్వామి పురుశైవారితోటకు వేంచేపు చేశారు. అక్కడ అర్చకులు నివేదనలు సమర్పించిన అనంతరం స్వామి అమ్మవార్లు బయలుదేరి పొగడచెట్టు వద్దకు రాగానే హారతి ఇచ్చారు. శేషహారతి, పుష్పమాల,శఠారి పొగడచెట్టుకు సమర్పించారు. శఠారికి అభిషేకం నిర్వహించిన తరువాత తిరుచ్చిపై ఉంచారు. అక్కడ నుండి స్వామిఅమ్మవార్లు తిరిగి ఆలయ మాడ వీధుల మీదుగా ఆలయానికి చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ పేష్కార్ రామకృష్ణ, పారుపత్తేదార్ హిమత్‌గిరి, అర్చకులు పాల్గొన్నారు.



## శ్రీనివాసకల్యాణాల నిర్వహణపై సమీక్ష

**తిరుమల,జూలై 28ప్రభాతవార్తప్రతినిధి:** నిత్యకల్యాణం పచ్చతోరణంగా విరాజిల్లుతున్న తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో జరిగే కల్యాణోత్సవం సేవ తరహాలోనే భక్తులకు వారి వారి ప్రాంతాల్లోనే కల్యాణోత్సవాలు నిర్వహించేందుకు విధివిధానాలు రూపకల్పనపై సమీక్షించారు. సోమవారం సాయంత్రం తిరుపతి టిటిడి పరిపాలన భవనంలో టిటిడి ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, జెఇఒ వీరబ్రహ్మం, కల్యాణోత్సవం ప్రాజెక్టు అధికారులతో సమీక్షించారు. ఇప్పటికే అమెరికాలో సెప్టెంబర్ 1వతేదీ వరకు మూడునెలలు 8 నగరాల్లో విస్తృతంగా శ్రీనివాసకల్యాణాలను తిరుమల తిరుపతిదేవస్థానం నిర్వహిస్తున్న వాటిపై చర్చించారు. శ్రీవారి వైభవాన్ని విశ్వవ్యాప్తం చేయడంలో భాగంగా వేడుకగా స్వామివారి కల్యాణాలను నిర్వహించేలా విదివిధానాలు రూపకల్పన చేయాలన్నారు. టిటిడి కల్యాణోత్సవం ప్రాజెక్టు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.

## విజయవాడ పాత బస్‌స్టేషన్ స్థలం లూలూ మాల్‌కు కేటాయింపు

### ప్రభుత్వ ఉత్తర్వులు జారీ

**విజయవాడ,జూలై28,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడలోని పాత ఆర్‌టిసి బస్‌స్టేషన్ యుఎఇకి చెందిన సంస్థ లూలూకు రాష్ట్ర ప్రభుత్వం కేటాయించింది. విశాఖపట్నం బీచ్ రోడ్‌లోనూ హార్బర్ పార్కుకు చెందిన 13.74 ఎకరాల స్థలాన్ని మాల్ కోసం ఆ సంస్థకు అప్పగించింది. ఈ మేరకు ఉత్తర్వులు విడుదలయ్యాయి. పరిశ్రమలశాఖ ముఖ్యకార్యదర్శి ఎన్ యువరాజ్ పేరిట ఈ ఉత్తర్వులు జారీ అయ్యాయి. విజయవాడ పాతబస్టాండ్‌కు చెందిన 4.15 ఎకరాల భూమిని 65 యేళ్ల లీజు ప్రాతిపదికన ఇస్తున్నట్లు మరో 33 యేళ్ల లీజు గడువు పెంచుకోవడానికి అవకాశం ఇస్తున్నట్లు ఉత్తర్వులలో పేర్కొన్నారు. నిర్మాణ ప్రాంతం 2.32 లక్షల చదరపు అడుగులుగా, మూడంతస్తుల షాపింగ్ మాల్ నిర్మించడానికి అనుమతి ఇస్తున్నట్లు తెలిపారు. 200 వాహనాల పార్కింగ్ ఏరియా, 120 రిటైల్ షాపులు నిర్మించడానికి అనుమతినిచ్చారు. ఈ నిర్మాణంలో 1.34 లక్షల చదరపు అడుగుల స్థలాన్ని ఇతరులకు లీజుకు ఇచ్చేందుకు అవకాశం ఇస్తున్నట్లు తెలిపారు. ఈ ప్రాజెక్టు కోసం లూలూ సంస్థ రూ.156 కోట్లు పెట్టుబడి పెట్టనుందని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. విశాఖపట్నం బీచ్‌రోడ్‌లో షాపింగ్‌మాల్ నిర్మాణం కోసం 13.74ఎకరాలను 99 ఏళ్ల లీజుకు కేటాయించినట్లుపేర్కొన్నారు. ఇందులో 13.50 లక్షల చదరపు అడుగుల్లో మెగా షాపింగ్ మాల్, మిగిలిన స్థలంలో లూలూ సూపర్ మార్కెట్, ఫ్యాషన్స్, ఫ్యామిలీ ఎం టర్‌టైన్మెంట్ సెంటర్ వంటివి ఏర్పాటు చేస్తారని తెలిపారు. నిర్మాణం పూర్తయిన అనంతరం, ప్రారంభించిన మొదటి మూడేళ్లలీజు నుంచి మినహాయింపు కల్పించినట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

## ఇంద్రకీలాద్రి వైదిక కమిటీలో అదనపు సిబ్బంది నియామకం

**ఇంద్రకీలాద్రి, జూలై 28, ప్రభాతవార్త :** దుర్గమ్మవారి ఆలయంలో ప్రస్తుతం వున్న వైదిక కమిటీతో పాటు మరో ఇద్దరిని అదనంగా నియమిస్తు ఇఒ వికె శీనా నాయక్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. వేదపండితులు ఎం షణ్ముకేశ అవధాని, అర్చకులుగా వి శ్రీధర్ శర్మ లను నియమాకం చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఇకపై దేవస్థానానికి సంబంధించిన అన్ని వైదిక కార్యక్రమములు,ముహుర్త నిర్ణయములు, ఇఒ కోరిన మీదట ఆగమసలహాలు, సూచనలు ఇస్తూ సిబ్బంది సమన్వయంతో వైదిక కార్యక్రమాలను దిగ్విజయంగా జరపాలని ఇఒ కోరారు.

# ఎపి పునర్నిర్మాణం దిశగా 'పి-4'

### ఎవరూ ఎవరినీ బలవంతం చేయడం లేదు: స్వర్ణాంధ్ర పి4 ఫౌండేషన్ వైస్ ఛైర్మన్ సి.కుటుంబరావు

**విజయవాడ,జూలై28,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ పునర్నిర్మాణానికి దిశానిర్దేశకుడిగా నిలిచిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అభినందనీయుడని స్వర్ణాంధ్ర పీ4 ఫౌండేషన్ వైస్ ఛైర్మన్ సి.కుటుంబరావు అన్నారు. ఉగాది పర్వదినాన పీ4 (పబ్లిక్-ప్రైవేట్-పీపుల్స్ పార్ట్నర్‌షిప్ ప్రోగ్రాం)ను ఘనంగా ప్రారంభించారు.ఈ పథకం ద్వారా సమాజంలో ఆర్థికంగా బలంగా ఉన్న వారు స్వచ్ఛందంగా అట్టడుగునున్న కుటుంబాలు, వ్యక్తులు, గ్రామాల అభివృద్ధిలో తోడ్పడే అవకాశాన్ని కల్పిస్తోంది. పీ4 పథకం లక్ష్యం సమాజంలో ఎవరైతే బాగా ఆర్థికంగా బలంగా ఎదిగారో, వారు అట్టడుగున ఉన్న బడుగు వర్గాలకు సహాయం అందిస్తే అసమానతలు తొలగుతాయి, సమాజంలో సమానత్వం నెలకొంటుంది. ప్రతి ఒక్కరూ వెల్దీ, హెల్దీ, హ్యాపీ ఆంధ్రప్రదేశ్ పౌరులుగా జీవించగలుగుతారు. ఈ ఉద్దేశంతో ప్రభుత్వం ఒక సర్వే నిర్వహించి ఆర్థికంగా,సామాజికంగా అభివృద్ధి చెందాల్సిన కుటుంబాలను బంగారు కుటుంబాలుగా గుర్తించింది.సహాయం చేయగల సామర్థ్యం ఉన్నవారిని మార్గదర్శకులుగా గుర్తించి నమోదు చేసింది. ఈ పథకం పూర్తిగా వాలంటరీ, అంటే స్వచ్ఛందమే.ఎవరూ ఎవరినీ బలవం తంగా ఇందులో చేర్చడం లేదు.ఇటీవల కొన్ని విపక్షాలు, కొంతమంది వ్యక్తులు పీ4 పథకంపై తప్పుడు ప్రచారం చేస్తున్నారు. డిఇఒ (జిల్లా విద్యాశాఖ అధికారి) హెడ్ మాస్టర్లు, టీచర్లను మార్గదర్శకులుగా ఎన్రోల్ కావాలని ఫోర్స్ చేస్తున్నారనే ఆరోపణలు అవాస్తవం. ఎటువంటి అధికార ఆదేశాలు విడుదల కాలేదు. ఎవరికి ఇష్టమైతే వారు మాత్రమే ఈ కార్యక్రమంలో పాలుపంచుకోవచ్చు. ఇలాంటి మంచి కార్యక్రమంలో అవాస్తవాలకు తావు ఇవ్వొద్దు. ఎవరైనా బలవంతం చేస్తే, దయచేసి సంబంధిత అధికారులకు లేదా ప్రభుత్వానికి సమాచారం ఇవ్వగలరు.ఇప్పటికే 50,000 మందికి పైగా మార్గదర్శకులు స్వచ్ఛందంగా నమోదు అయ్యారు. 6లక్షల బంగారు కుటుంబాలు గుర్తించబడ్డాయి. మార్గదర్శకులు కూడా వారిని దత్తత తీసుకుంటున్నారు. స్వయంగా ముఖ్యమంత్రి చంద్రబాబే 250 కుటుంబాలను దత్తత తీసుకొని పీ4 పథకానికే ఆదర్శంగా నిలిచారు.భారతదేశం ప్రపంచంలోనే వేగంగా అభివృద్ధి చెందుతున్న దేశంగా, ప్రపంచ స్థాయిలో బిలియనర్లు ఎదుగుతున్న దేశంగా గుర్తింపు పొందుతోంది అంతేగాక అధిక శాతం బిలియనర్లు మన దేశస్థులే.అయితే వారితో పాటు అట్టడుగున ఉన్నవారిని ఆర్థికంగా సామాజికంగా మెరుగు పరచాల్సిన బాధ్యత ఆ బిలియనర్ల బాధ్యత.ఇందుకే ప్రభుత్వం వారిని స్వచ్ఛందంగా ఈ పథకంలో భాగంకావాలని కోరుతోంది.

అలాగే పీ4 పథకంలో పాల్గొంటున్న అన్ని ప్రభుత్వాధికారులు కూడా దీన్ని వాలంటరీ ప్రోగ్రామ్‌గా మాత్రమే చూడాలని ఎటువంటి బలవంతం లేకుండా పని చేయాలని ప్రభుత్వం స్పష్టం చేస్తోంది.

# సెప్టెంబర్ 22 నుంచి శరన్నవరాత్రి దసరా వేడుకలు

### విజయవాడ కనకదుర్గమ్మగుడిలో భారీగా ఏర్పాట్లు

### సామాన్యభక్తులకు సులభ దర్శనం కల్పించడమే లక్ష్యంగా పనిచేస్తాం: ఇఓ

### దుర్గమ్మవారి సేవలో విజయవాడ రైల్వే డిఆర్ఎం



దసరా ఉత్సవ ఆహ్వానపత్రికలను ఆవిష్కరిస్తున్న ఇఓ,ఆలయాభివృద్ధికి విరాళమిచ్చిన దాతలకు దుర్గమ్మవారి జ్ఞాపిక, విజయవాడ డిఆర్ఎంకు దుర్గమ్మవారి జ్ఞాపిక అందిస్తున్న ఇఓ

**ఇంద్రకీలాద్రి, జూలై 28, ప్రభాతవార్త:** దుర్గమ్మవారి ఆలయంలో ఈసంవత్సరం సెప్టెంబర్ 22నుండి ప్రారంభమయ్యే దసరా ఉత్సవాలను వైభవోపేతంగా నిర్వహిస్తామని ఇఓ వికె శీనా నాయక్ తెలిపారు. సోమవారం ఈ మేరకు ఆయన ఆలయంలోని మహామండపంలో జరిగిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఆలయ వైదిక కమిటీ సూచనల మేరకు జరిగే ఈ ఉత్సవాల్లో సెప్టెంబర్ 29న మూలానక్షత్రం (శ్రీ అమ్మవారి జన్మనక్షత్రం), అక్టోబర్ 2న విజయదశమితో కలిపి 11 రోజుల పాటు జరగబోయే దసరా ఉత్సవాలను వైభవోపేతంగా జరపడానికి కావాల్సిన ఏర్పాట్లను చేస్తామన్నారు. సామాన్య భక్తులకు పెద్దపీట వేస్తూ వారికి త్వరగా దర్శనమయ్యేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఉత్సవాలకు సంబంధించిన ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో సమన్వయ కమిటీ సమావేశం జరుగుతుందన్నారు. దేవదాయ శాఖ మంత్రి, కమీషనర్, ఇతర ఉన్నతాధికారుల సలహాలు, సూచనలను పాటిస్తూ దసరా ఉత్సవాలను వైభవోపేతంగా జరుపుతామన్నారు. ఆలయ స్థానాచార్యులు విష్ణుబొట్ల శివప్రసాద్ శర్మ మాట్లాడుతూ సెప్టెంబర్ 22న దుర్గమ్మవారు ఆశ్వయుజ పాడ్యమిన శ్రీబాలా త్రిపుర సుందరీ దేవిగా, 23వతేదీన శ్రీగాయత్రి దేవి, 24న శ్రీ అన్నపూర్ణాదేవిగా, 25న శ్రీ కాత్యాయని దేవిగా, 26న శ్రీమహాలక్ష్మి దేవిగా, 27న శ్రీ లలితా త్రిపుర సుందరీ దేవిగా, 28న శ్రీ మహాచండీ దేవిగా, 29న మూలానక్షత్రంరోజు శ్రీ సరస్వతి దేవిగా, 30న దుర్గాష్టమి రోజున దుర్గాదేవిగా, అక్టోబర్ 1న నవమి తిథినాడు శ్రీ మహిషాసుర మర్దని దేవిగా, అక్టోబర్ 2న శ్రీ రాజరాజేశ్వరి దేవిగా దుర్గమ్మవారు భక్తులను అనుగ్రహిస్తా మన్నారు. అలాగే ప్రతిరోజూ సాయంత్రం శ్రీస్వామి అమ్మవార్ల నగరోత్సవం, ఏటా మాదిరిగా అర్చక, వేద సభలు నిర్వహిస్తామని, సెప్టెంబర్ 29న శ్రీసరస్వతి మాతగా అనుగ్రహించే దుర్గమ్మవారికి రాష్ట్ర ప్రభుత్వం తరపున ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పట్టువస్త్రాలను సమర్పిస్తారన్నారు. అక్టోబర్ 2న విజయదశమి నాడు పవిత్ర కృష్ణానదిలో శ్రీ స్వామి అమ్మవార్లు తెప్పోత్సవంలో విహరిస్తూ భక్తులను అనుగ్రహిస్తారన్నారు. కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు, వైదిక కమిటీ సభ్యులు లింగంబొట్ల దుర్గాప్రసాద్, చింతపల్లి ఆంజనేయ ఘనాపాఠి, విఎస్ మహర్షి ఘనా పాఠి, వేదపండితులు, వైదిక కమిటీ సభ్యులు, అర్చకులు శ్రీధర్ శర్మ, ఆలయ ఇఇలు, ఎఇఒలు, పలు విభాగాల అధికారులు పాల్గొన్నారు.

**దుర్గమ్మవారి సేవలో విజయవాడ రైల్వే డిఆర్ఎం:** దుర్గమ్మ వారిని విజయవాడ రైల్వే డివిజనల్ మేనేజర్‌గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన మోహిత్ సొంకియా సోమవారం దర్శించు కున్నారు.ఆయనకు ఇఓ వికె శీనానాయక్ దుర్గమ్మ వారి ప్రసాదం, శేషవస్త్రం,మెమొంటోలు అందించారు.వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు.

**దుర్గమ్మ ఆలయానికి భక్తుల విరాళం:** దుర్గమ్మ ఆలయంలో జరిగే అభివృద్ధి పనులకు హైదరాబాద్‌కు చెందిన శ్రీ షిరిడి సాయి కన్‌స్ట్రక్షన్స్ పేరిట ఎండి ఎస్ శ్రీనివాస్, భార్య వసంత, కూతురు సహన ఇతర కుటుంబీకులతో కలిసి రు.2లక్షల చెక్కును ఇఓ వికె శీనా నాయక్‌కు అందించారు. అలాగే మచిలీపట్నంకు చెందిన శ్రీసర్వలలిత, తమ కుటుంబీకులతో కలిసి రు.2లక్షలు ఆలయాభివృద్ధి పనులకు, రు.2 లక్షలు నిత్యాన్నదాన పథకానికి విరాళంగా సోమవారం ఇఓకు అందించారు. అదేవిధంగా విజయవాడకు చెందిన అట్లూరు రామచంద్రరావు, విజయలక్ష్మి దంపతులు తమ పిల్లలు శ్రీరాం సుహాస్, పూజితల పేరిట రు.1లక్షను విరాళంగా సోమవారం అందించారు. దాతలకు, వారి కుటుంబసభ్యులకు దుర్గమ్మవారి దర్శనం ఏర్పాటు చేసిన అధికారులు, దుర్గమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలు అందించారు.

# జివో 137 రద్దు చేయాలి: సిపిఎం రాష్ట్ర కమిటీ

**విజయవాడ,జూలై28,ప్రభాతవార్తప్రతినిధి:** లూలూ కంపెనీకి విలువైన ప్రభుత్వ, ఆర్టీసి భూములు కట్టబెట్టే జివో 137 రద్దు చేయాలని సిపిఐ(యం) రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. సోమవారం సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు ఈ అంశంపై ఒ ప్రకటన విడుదల చేశారు. విశాఖలో 13.83 ఎకరాలు ప్రభుత్వ భూములను, విజయవాడలో 4.15 ఎకరాల ఆర్టీసీ భూములను బహుళజాతి సంస్థ లూలూకి కట్టబెడుతూ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన 137 జీవోను తక్షణమే రద్దు చేయాలని సిపిఐ(యం) రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తున్నదన్నారు. లులును ప్రోత్సహిం చడమంటే వేలాది మంది చిన్న వ్యాపారులను, లక్షలాది మంది ఉపాధిని దెబ్బకొట్టడమేనన్నారు. ఆర్టీసీ, ప్రభుత్వ రంగ ఆస్తులను కాపాడవలసిన ప్రభుత్వమే వాటిని నాశనం చేయటం తగదు అని చెప్పారు. ఆర్టీసీకి చెందిన విలువైన భూములను విజయవాడలోనూ, అలాగే విశాఖలోని ప్రభుత్వ భూములను లూలూ మాల్ కోసం కేటాయించడం సరికాదు అని అన్నారు. నామమాత్రపు లీజుతో 99 సంవత్సరాలపాటు లీజుకి ఇవ్వటం అంటే ఆ విలువైన భూములను ఆయా సంస్థలకు ఉచితంగా కట్టబెట్టడమేనన్నారు. ఇప్పటికే చిన్న, మధ్య తరగతి వ్యాపారులు సంక్షోభంలో ఉన్నారని తెలిపారు.

రిటైల్ వర్తక రంగంలోకి బడా కంపెనీల ప్రవేశంతో చిన్న, మధ్యతరగతి వ్యాపారరంగం ఇప్పటికే దెబ్బతిన్నదని, లూలూ వంటి అంతర్జాతీయ కంపెనీలతో పూర్తిగా నాశనమవుతుంది అని అన్నారు. బడా కంపెనీలకు రాయితీలు ఇస్తున్న పాలకులు, చిన్న, మధ్య తరగతి వ్యాపారులపై పన్నులు పెంచుతున్నారు, వేధిస్తున్నారనీ.. ఫలితంగా అనేక వ్యాపార సంస్థలు మూతపడు తున్నాయని, ఉపాధి దెబ్బతింటున్నదని అన్నారు.

ఈ తరుణంలో చిన్న, మధ్యతరగతి వ్యాపారులను దెబ్బతీసే రీతిలో లూలూ మాల్‌కు కారు చౌకగా భూములు పందేరం చేయడం గర్హనీయమన్నారు. కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం పునరా లోచన చేసి, జీవోని రద్దు చేయాలని, ప్రభుత్వ, ఆర్టీసీ స్థలాలను కాపాడాలని, చిన్న, మధ్య తరగతి వ్యాపారులను రక్షించాలని సిపిఐ(యం) రాష్ట్ర కమిటీ కోరుతున్నదని వి.శ్రీనివాసరావు పేర్కొన్నారు.

## ఎస్వీయులో ఉద్యోగుల ముష్టి యుద్ధం

### తీవ్ర గాయాలతో రుయాసుపత్రిలో చికిత్స

### ఆర్థిక లావాదేవీలతోనే ఒకరిపై ఒకరు దాడి



**తిరుపతి విద్య, జూలై 28 ప్రభాతవార్త:** ఎస్వీయూలో ఉద్యోగుల గొడవ రణరంగాన్ని తలపించింది.వర్సిటీలోని ఇంజనీరింగ్ విభాగంలో పనిచేస్తున్న ఇద్దరు ఉద్యోగులు సోమవారం పరిపాలనా భవనం ఎదుట ముష్టియుద్ధాన్ని తలపించేలా ఒకరిపై ఒకరు దాడులకు దిగారు. తీవ్ర గాయాలపాలైన ఉద్యోగులు రక్తస్రావంతో రుయా సుపత్రిలో చికిత్స పొందుతున్నారు. వివరాలలోకి వెలితే ఎస్వీయూ ఇంజనీరింగ్ విభాగంలో అసిస్టెంట్ ఇంజనీర్లుగా విధులు నిర్వహిస్తున్న సుబ్రమణ్యం,శ్రీనివాసరావుల మధ్య గతకొంత కాలంగా ఆర్థిక లావాదేవీల విషయంలోగొడవులు జరుగుతుండేవని తోటిఉద్యోగులు చెబుతున్నారు.ఇందులో భాగంగా సుబ్రమణ్యం అనే ఉద్యో గికి తోటి ఉద్యోగి శ్రీనివాసరావు రూ.2 లక్షలు వరకు అప్పు ఉన్నాడని,గత రెండేళ్లుగా చెల్లించకుండా దాటవేత దోరణితో వ్యవహరిస్తున్నాడని తెలిసింది. దీంతో పలు మార్లు సదరు ఉద్యోగి పోలీసులకు సైతం ఫిర్యాదు చేసినట్లు తెలిసింది.ఆర్థిక లావాదేవీలతోపాటు ప్రమోషన్ విషయంలో తనకే రావాలి అడ్డు తగలవద్దు అంటూ ఇద్దరి మధ్య తరచూ వాగ్వాదం నెలకొనేదని తెలిసింది. దీంతో సోమవారం వర్సిటీ ఆవరణలో తారస పడిన ఇద్దరు మాటా మాటా పెరిగి ఉద్యోగుల మధ్య ఆర్థిక లావాదేవీల కారణంతో పాటు ప్రమోషన్‌కు అడ్డువస్తున్నారనే కోపంతో ఇరువురు రాళ్లతో ఒకరిపై ఒకరు దాడికి దిగారు.తోటి ఉద్యోగులు అక్కడికి చేరుకుని ఇద్దరినీ విడదీసే ప్రయత్నం చేశారు. ఎస్వీయూ పరిపాలనా భవనం ఎదుట ఒకరిపై ఒకరు దాడి చేసుకున్న ఉద్యోగులు తీవ్రగాయాలతో స్థానిక రుయాసుపత్రిలో చేరారు.శ్రీనివాసరావుకు తలపైగాయం కావడంతో వైద్యులు చికిత్స చేస్తున్నారు. అలాగే మరో ఉద్యోగి సుబ్రమణ్యంకు సైతం బలమైన గాయాలు తగలడంతో ప్రాథమిక చికిత్స అనంతరం డిశ్చార్జ్ చేశారు.దీంతో ఇరువురు ఎస్వీయూ పోలీస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సమాచారం.

## పెద్దహోటళ్లు, జనతా క్యాంటీన్ల టెండర్లపై విమర్శలు

**తిరుమల,జూలై 28ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలలో భక్తులకు పోషకమైన రుచిశుచిగా సరసమైన ధరలకు ఆహారం అందించేందుకు 5 పెద్దహోటళ్ళు, 5జనతాక్యాంటీన్ల నిర్వహణ టెండర్లలో కొందరు అనర్హులు పాల్గొన్నారనే విమర్శలు వ్యక్తమయ్యాయి.

సోమవారం హోటళ్ల టెండర్లను నిర్వహించారు. అయితే అర్హత లేనివాళ్ళుకూడా పాల్గొనాన్నరనేది స్థానిక వ్యాపారుల ఆరోపణ. ఏటా ఐదుకోట్ల టర్నోవర్ ఉన్న హోటళ్ళయాజమాన్యం,వ్యాపారులు మాత్రమే టెండర్లలో పాల్గొనాలనేది టిటిడి నిబంధనలు, అయితే కనీసం 2కోట్లు రూపాయలు కూడా టర్నోవర్ లేనివాళ్ళు పాల్గొన్నారనేది ప్రధాన ఆరోపణ, బ్రాండెడ్ హోటల్లకు మాత్రమే పెద్ద హోటళ్ళ టెండర్లు నిర్వహణలో అనుమతి నిస్తామని టిటిడి నిబంధనలు హుష్‌కాకి అయ్యాయనేది స్థానికుల విమర్శ.

ANDHRA PRADESH CAPITAL REGION DEVELOPMENT AUTHORITY
Lenin Center, Governerpet, Vijayawada – 520002 (A.P.)

E-Procurement Tender Notice

NIT No. 66/MAU61-USIOHB(BG)/2/2025-HB, Dt.28.07.2025

**Name of Work:** APCRDA - "RFP for Engagement of Project Management Consultant (PMC) for "Completion of balance works of multi-storied Quarters of 18 towers of (S+12) Floors Pattern for Hon'ble MLAs & Hon'ble MLCs and All India Services officers, 71 Bungalows of (G+1) floors for Hon'ble Ministers & Hon'ble Judges and 115 Bungalows of (G+1) floors for AIS Principal Secretaries and AIS Secretaries and Completion of balance works in External Infra Development for multi-storied apartment quarters in 14 towers of (S+12) floors pattern buildings for Gazetted Officers Type-I & Type-II and Group-D officials", in Amaravati Govt. Complex Village, Amaravati, Andhra Pradesh including DLP of 2 Years".

The bid can be downloaded on AP e-procurement portal from **30.07.2025** to **14.08.2025 up to 14.00 Hrs.** Due date for submission of Bid is **14.08.2025** up to **15.00 Hrs**, Technical bid opening **14.08.2025 @16.00Hrs**. For further details Please refer to **www.apeprocurement.gov.in** and **www.crda.ap.gov.in**.

Sd/-Commissioner, APCRDA, Vijayawada

29-7Pg6exHMNWJQE.qxd:29-7Pg6exHMNWJQE.qxd 1/1/02 7:11 AM Page 1





సోమవారం తూర్పు కంభంపాడు గ్రామంలో జరిగిన సుపరిపాలన కార్యక్రమంలో మాట్లాడుతున్న మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి

## ప్రతి హామీని నెరవేరుస్తున్నాం: మంత్రి ఆనం

**చేజర్ల (నెల్లూరు), జూలై 28, ప్రభాతవార్త :** గత ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామిని నెరవేరుస్తున్నామని రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా సోమవారం తూర్పు కంభంపాడు గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు పలు అభివృద్ధికార్యక్రమాలు పాల్గొని ప్రారంబోత్సవాలు శంకుస్థాపనలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతు గత 5 సంవత్సరాలు వైసిపి పాలనలో ఆనాటి ప్రభుత్వం 10.5 లక్షల కోట్లు రూపాయాల అప్పులను ప్రజలపై రుద్దిందని తెలిపారు.ప్రస్తుత కూటమి ప్రభుత్వం వీటన్నింటిని అధికమించి ఇచ్చిన ప్రతి హామిని అంచలంచలుగా అమలు చేస్తు ప్రజా సంక్షేమమే పరమావాధిగా రాష్ట్ర అభివృద్దే ద్యేయంగా ముందుకు సాగుతుందని అన్నారు. ఇంత ఆర్థిక ఇబ్బందులలోను ప్రజలకు కావాల్సిన అన్ని మౌళిక వసతులు కల్పిస్తు సంక్షేమ పథకాలు సైతం అదే తరహాలో కొనసాగిస్తుందని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు కార్యదక్షత అపార అనుభవంతో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తున్నారని పేర్కన్నారు. **మెట్ట ప్రాంత యువత ఉజ్వల భవిష్యత్తుకోసమే మెగా జాబ్ మేళా:** ఎన్‌డిఎ కూటమి నాయకులంతా సమిష్ట జాబ్ మేళా విజయవంతం కోసమే పనిచేస్తున్నామని మంత్రి ఆనం తెలిపారు. రాష్ట్ర స్కిల్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ ఆద్వర్యంలో మంత్రి నారాలోకేష్ సహకారంతో ఆత్మకూరులో మెగా జాబ్ మేళాను ఆగష్టు 1,2 వ తేదిలలో విస్తృత ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. గతంలో ఎన్నడు కూడా ఆత్మకూరులో ఇంత పెద్దఎత్తున జాబ్ మేళా జరగ లేదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సలహా దారుడు జి. సతీష్‌రెడ్డి , మంత్రి నారాయణ ,ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ జాబ్ మేళాకు హాజరౌతారని తెలిపారు. ఆత్మకూరులో ప్రభుత్వ ఐటిఐ,పాలిటెక్నిక్,ప్రవేటు ఇంజనీరింగ్ కళాశాలలో సాంకేతిక విద్యనభ్యసించి ఖాళీగా ఉన్న ప్రతి ఒక్కరికి ఉద్యోగ ఉపాధీ అవకాశాలు కల్పించడమే జాబ్ మేళా లక్ష్యమని పేర్కొన్నారు. కాగా రాష్ట్ర మంత్రి ఆనం రామనారాయణరెడ్డికి తూర్పు కంభం పాడు గ్రామస్తులు, తెలుగుదేశం పార్టీనాయకులు, మాజీ ఎంపిపి అన్నలూరు శ్రీనివాసులునాయుడు, మాజీ సర్పంచ్ కొమ్మి రమేష్‌నాయుడు ఘన స్వాగతం పలికారు. భారీ గజమాలలతో అభిమానులు, తెలుగుదేశం పార్టీనాయకులు మంత్రిని ఘనంగా సత్కరించారు.

## డ్రైవరు పోస్టులకు ధరఖాస్తులు: కందుకూరు డీఎం

**వలేటివారిపాలెం (నెల్లూరు), జూలై 28, ప్రభాతవార్త:** ఆగస్టు 15 నుంచి మహిళలకు ప్రభుత్వం ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తున్న దృష్ట్యా తాత్కాలిక డ్రైవరు పోస్టులకు అర్హులైన అభ్యర్థులు ధరఖాస్తు చేసుకోవాలని కందుకూరు డిపో మేనేజర్ శ్రీనివాసరావు ప్రభాతవార్తతో తెలిపారు. రోజుకు రూ.800లకి పైగా వేతనం చెల్లించే అవకాశం ఉందన్నారు.అర్హతలతో కూడిన నిర్ణీత ధరఖాస్తును కందుకూరు డిపో కార్యాలయంలో అందచేయాలన్నారు. పూర్తి వివరాలకు డిపోలో సంప్రదించాలని సూచించారు.

## ప్రజాసంక్షేమమే కూటమి ధ్యేయం : ఎమ్మెల్యే ఇంటూరి



సోమవారం వలేటివారిపాలంలో కరపత్రాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే నాగేశ్వరరావు

**వలేటివారిపాలెం (నెల్లూరు), జూలై 28, ప్రభాతవార్త:** ఆగస్టు 15నుంచి రాష్ట్రంలో మహిళలకు ఉచిత బస్సుసౌకర్యం కల్పిస్తున్నట్లు స్థానిక ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వ రరావు అన్నారు. ఇందుకు అవస రమైన అన్ని చర్యలపై ఆర్టీసీ కస రత్తు చేస్తుందన్నారు. ప్రజా సంక్షే మమే కూటమి ప్రభుత్వ ధ్యేయమ న్నారు. సోమవారం వలేటివారిపాలెంలో సుపరిపాలనలో తొలి ఎడాది పాలన కార్యక్రమం నిర్వహించారు.స్థానిక ఎస్సీకాలనీలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని ప్రసంగించారు.ఈ సందర భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ నేతలు ఇంటి ంటికి తిరుగుతూ ఏడాది పాలనను విశదీ కరించారు. కరపత్రాలను పంపిణీచేశారు.ఈ కార్యక్రమంలో సర ్పంచ్ శ్రీలత,తెదేపా అధ్య క్షుడు మాదాల లక్ష్మీనరసింహం,సొసైటీమాజీ అధ్యక్షులు వలేటి నరసింహం, గుత్తా మహేశ్వరరావు, తెదేపా నేతలు వలేటి మధు,కొంకా రమేష్,మన్నం మాదవరావు,కాకుమాని మాల్యాద్రి, వీరమాసు ఆంజనేయులు, మాలకొండ మాజీ ఛైర్మన్ చెరువుపల్లి మాల్యాద్రి,కూనిపాలెం సర్పంచ్ రాజారమేష్, మాజీ డీలరు కాకుమాని ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

### ఎస్‌బిఐలో భారీ దోపిడి

## రూ. 37.92 లక్షలు నగదు, కేజీకి పైగా బంగారం చోరీ



సేఫ్ లాకర్ పగలగొట్టిన దృశ్యం, మీడియాకు వివరాలు వెల్లడిస్తున్న డిఎస్పీ మహేష్

**హిందూపురం జులై 28 ప్రభాతవార్త:** హిందూపురంలో దొంగలు చెలరేగిపోతున్నారు. తాజాగా హిందూపురం అప్గ్రేడ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని తూముకుంట చెక్పోస్ట్ లో ఉన్న స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లో భారీ దోపిడీ జరిగింది. సోమవారం ఉదయం 10 గంటల సమయంలో బ్యాంక్ అధికారులు వచ్చి బ్యాంకు తలుపులు తెరువగా దోపిడీ జరిగిన విషయం బయటపడింది. పోలీసులకు సమాచారం అందడంతో డిఎస్పీ మహేష్ ఆధ్వర్యంలో సిఐ కరీం, ఎస్ఐ ముని ప్రతాప్ సిబ్బంది అక్కడికి చేరుకుని విచారణ చేపట్టారు. అర్ధరాత్రి దాటిన తర్వాత బ్యాంకు డైనింగ్ హాల్ కు ఉన్న ఐరన్ గ్రిల్ కిటికీ ని కట్ చేసి లోపలికి ప్రవేశించిన దొంగలు ఏకంగా బ్యాంకు సేఫ్ లాకర్ ను టార్గెట్ చేశారు. గ్యాస్ కట్టర్ తో సేఫ్ లాకర్ డోర్ ను కట్ చేసి లాక్ ను పగలగొట్టారు. నగదు రూ. 37.92 లక్షలు చోరీ అయినట్టు గుర్తించారు. అదేవిధంగా ఒక కేజీకి పైగా బంగారు ఆభరణాలు చోరీ అయ్యాయని పోలీసు వర్గాలు తెలిపాయి. హిందూపురం నుంచి బెంగళూరు వెళ్లే ప్రధాన రహదారికి సమీపంలో పారిశ్రామిక వాడలో ఉన్న స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో యదేచ్ఛగా దొంగలు దోపిడీకి పాల్పడడం ప్రజల్లో తీవ్ర కలకలం, ఆందోళన రేకెత్తించింది. ఈ ఘటనపై మీడియాతో డిఎస్పి మాట్లాడుతూ బ్యాంకు వెలుపల లోపల సీసీ కెమెరాలు పరిశీలిస్తున్నామని చెప్పారు. అయితే కొన్నిచోట్ల సీసీ కెమెరా వైర్లను కట్ చేసినట్లు చెప్పారు. దోపిడీకి ముగ్గురు, నలుగురు పాల్పడినట్లు ప్రాథమికంగా తెలుస్తోందని పూర్తి విచారణ చేశాక వివరాలు వెల్లడిస్తామన్నారు. క్లూస్ టీం రంగంలోకి దిగి వివరాలు సేకరించింది. కాగాఎస్బిఐ లాంటి ప్రధాన బ్యాంకు కూడా సెక్యూరిటీగార్డు నియమించక పోవడం వల్లే దొంగలకు తమ పని సులువుగా చేసుకునే అవకాశం దక్కిందని విమర్శలు వస్తున్నాయి.

## ఫిర్యాదుల కోసం 104ను వినియోగించాలి: ఎం.టి.కృష్ణబాబు

**విజయవాడ,జూలై28,ప్రభాతవార్తప్రతినిధి:** బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణనిర్వహణ, పర్యవేక్షణ కోసం థర్డ్ పార్టీ ఏజెన్సీని ఏర్పాటు చేయాలి వైద్య,ఆరోగ్య. కుటుంబ సంక్షేమ శాఖ స్పెషల్ సియస్ ఎం.టి.కృష్ణబాబు ఆదేశించారు.ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రుల వద్ద సైనేజీ బోర్డులు పెట్టాలి జిల్లా స్థాయిల్లో సమావేశాలు నిర్వహించేలా కలెక్టర్లకు లేఖలు రాస్తాం ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రుల్లో బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణపై ఫిర్యాదుల కోసం 104 కాల్‌సెంటర్‌ను వినియోగించేలా చర్యలు తీసుకోవాలని వైద్య,ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి మరియు బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణ రాష్ట్ర స్థాయి సలహా కమిటీ ఛైర్మన్ ఎం.టి.కృష్ణబాబు ఆదేశించారు.ఎంత పరిమాణం సంబంధిత సెంటర్‌కు చేరుతోంది అనే విషయాల్ని పరిశీలించేందుకు స్వతంత్ర థర్డ్ పార్టీ ఏజెన్సీని నియమించాలని సూచించారు.

# పెట్టుబడులు పెట్టండి..పేదలకూ సాయం చేయండి

### ఏపీసింగపూర్ స్టార్టప్ ఫెస్టివల్ నిర్వహిస్తాం: సిఎం చంద్రబాబు నాయుడు



విజయవాడ జులై 28,ప్రభాతవార్తప్రతినిధి: పెట్టుబడులకు ఆంధ్రప్రదేశ్ అత్యుత్తమ ఎంపిక అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఆ పెట్టుబడులు కూడా అత్యంత భద్రంగా ఉంటాయని పారిశ్రామికవేత్తలకు భరోసా ఇచ్చారు. ఈ ఏడాది నవంబర్‌లో విశాఖలో నిర్వహించనున్న భాగస్వామ్య సదస్సుకు సన్నాహకంగా ఏపీ సింగపూర్ బిజినెస్ ఫోరమ్ తరపున రోడ్ షో కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు హాజరయ్యారు. ఈ సమావేశానికి సింగపూర్ కంపెనీల ప్రతినిధులతో పాటు ఏపీ నుంచి కూడా పెద్ద ఎత్తున ప్రతినిధులు హాజరయ్యారు. ఈ రోడ్ షో కార్యక్రమంలో ఏపీలో అమలు చేస్తున్న పారిశ్రామిక అనుకూల పాలసీలు, ప్రాజెక్టులు, పెట్టుబడులకు ఉన్న అవకాశాలతో పాటు ఏపీ అభివృద్ధి కోసం రూపొందించిన 2047 స్వర్ణాంధ్ర ప్రణాళికలపై ముఖ్యమంత్రి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. నవంబర్ 14,15వ తేదీల్లో విశాఖలో నిర్వహించనున్న పెట్టుబడుల సదస్సుకు రావాల్సిందిగా సింగపూర్ కంపెనీలను సీఎం చంద్రబాబు ఆహ్వానించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.."అమరావతి రాజధాని మాస్టర్ ప్లాన్ కోసం 2014లో సింగపూర్ దేశానికి వచ్చాను. ఉచితంగా మాస్టర్ ప్లాన్ రూపొందించి ఇచ్చారు. గత ఐదేళ్ల కాలంలో జరిగిన పరిణామాలతో సింగపూర్ ప్రభుత్వంతో ఏపీ సంబంధాలు దెబ్బితిన్నాయి. ప్రస్తుత పర్యటన ద్వారా వాటి పునరుద్దరణకు అత్యధిక ప్రాధాన్యతను ఇస్తున్నాను. సింగపూర్ నుంచి స్పూర్తితో ఏపీని అభివృద్ధి చేస్తున్నాం. పర్యాటక రంగానికి పారిశ్రామిక హోదా ఇచ్చాం. ఎలక్ట్రానిక్స్, ఎలక్ట్రానిక్స్ కంపోనెంట్స్, డేటా సెంటర్, ఇన్నోవేషన్, స్టార్టప్ పాలసీలను అత్యుత్తమంగా తీర్చిదిద్దాం. ఆరు ఆపరేషనల్ పోర్టులు ప్రస్తుతం ఏపీలో అందుబాటులో ఉన్నాయి. త్వరలోనే మరో 4 పోర్టులు కూడా త్వరలో అందుబాటులోకి వస్తాయి. దేశంలోని మారిటైమ్ కార్గోలో 30 శాతం ఏపీ నుంచే జరుగుతోంది. మారిటైమ్ కార్గో రంగంలో ఏపీకి ఎంతమేర అవకాశాలు ఉన్నాయో మీరే ఊహించుకోవచ్చు. ఏపీకి అనుబంధంగా ఉన్న రాష్ట్రాల నుంచి పెద్ద ఎత్తున పోర్టు కార్గో హ్యాండ్లింగ్ కు అవకాశం ఉంది. ఏపీలో 7 ఆపరేషనల్ ఎయిర్ పోర్టులు ఉన్నాయి. అలాగే మరో 9 ప్రాంతాల్లో గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్టుల నిర్మాణం కూడా చేయాలని భావిస్తున్నాం. ఇన్నోవేషన్ సహా విమానాల మరమ్మత్తులు, నిర్వహణ, ఓవర్ హాలింగ్ రంగాల్లోనూ పెట్టుబడులను ఆకర్షించేలా విధానాలు రూపొందించాం. ఇన్ ల్యాండ్ వాటర్ వేస్, రైల్ కార్గో లాంటి సదుపాయాలు కూడా ఏపీలో ఉన్నాయి. తక్కువ వ్యయంతో రవాణా అన్నదే మా లక్ష్యం. తద్వారా ఎగుమతులు, దిగుమతులకు పెద్ద ఎత్తున అవకాశాలు ఉన్నాయి."అని చంద్రబాబు వివరించారు. **స్టార్టప్ ఎకోసిస్టం కోసం ప్రత్యేక హాబ్‌లు** రతన్ టాటా ఇన్నోవేషన్ హాబ్ లను రాష్ట్రంలో ఏర్పాటు చేస్తున్నాం. తిరుపతి, అనంతపురం, విజయవాడ, రాజమహేంద్రవరం, విశాఖ నగరాల్లో ఈ కేంద్రాల ఏర్పాటు చేసి అభివృద్ధి చేసేలా వివిధ పారిశ్రామికవేత్తలకు అప్పగించాం. రాష్ట్రంలో సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల అభివృద్ధి కోసం ప్రతీ కుటుంబం నుంచి ఓ ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలను తయారు చేయాలన్న లక్ష్యంతో వన్ ఫ్యామిలీ వన్ ఎంటర్ ప్రెన్యూర్ అనే విధానం తీసుకు వచ్చాం. సింగపూర్ ప్రభుత్వంతో పాటు వివిధ కంపెనీల ప్రతినిధుల్ని కలిశాను. మీ పెట్టుబడులకు బెస్ట్ అండ్ సేఫ్ ప్లేస్ గా ఆంధ్రప్రదేశ్ ఉంటుంది. భారత తూర్పుతీరానికి ఏపీ పెట్టుబడుల గేట్ వేగా ఉంటుంది." అని ముఖ్యమంత్రి చెప్పారు.

**ఆంధ్రా సింగపూర్ స్టార్టప్ ఫెస్టివల్:** ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రసంగం తర్వాత జరిగిన ముఖాముఖిలో కొన్ని కీలక అంశాలు ప్రస్తావనకు వచ్చాయి. సింగపూర్‌ఏపీ స్టార్టప్ ఫెస్టివల్ నిర్వహిస్తే.. యువ పారిశ్రామిక వేత్తలకు చాలా ఉపయోగకరంగా ఉంటుందనే ప్రతిపాదన వచ్చింది. దీనిపై సీఎం చంద్రబాబు సానుకూలంగా స్పందించారు. ఈ రోడ్ షోలో మంత్రులు లోకేష్, నారాయణ, టీజీ భరత్, ఏపీ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

**నేడు సీఎం చంద్రబాబు కీలక సమావేశాలు..**

సింగపూర్ పర్యటనలో మూడో రోజూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఏపీకి పెట్టుబడులను ఆకర్షించేందుకు ఆ దేశ ప్రభుత్వ ప్రతినిధులు, పారిశ్రామిక వేత్తలతో సమావేశం కానున్నారు. ముఖ్యంగా ఐటీ, ఎలక్ట్రానిక్స్, ఫిన్‌టెక్, ఆరోగ్య, పరిశ్రమలు, మౌలిక సదుపాయాల రంగాల్లో పెట్టుబడులను ఆకర్షించేందుకు వివిధ సంస్థల ప్రతినిధులతో చర్చలు జరపనున్నారు. సింగపూర్ అధ్యక్షుడు థర్మన్ షణ్ముగ రత్నం, మాజీ ప్రధాని లీ హ్సాయన్ లూంగ్ తోనూ భేటీ అవుతారు. అలాగే సింగపూర్ లోని వివిధ ప్రాంతాలను కూడా ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రుల బృందం సందర్శించనుంది.

**గూగుల్ క్లౌడ్ ప్రతినిధులతో సమావేశం..**

ఉదయం 7.30 గంటలకు ఆంధ్రప్రదేశ్‌లో డేటా సెంటర్లు, గ్రీన్ ఎనర్జీ ఆధారిత, క్లౌడ్ ఆధారిత సేవలు, డిజిటల్ ఇండియా లక్ష్యాలపై గూగుల్ క్లౌడ్ ప్రతినిధులతో ముఖ్యమంత్రి సమావేశమై వివిధ అంశాలపై చర్చించనున్నారు. ఉదయం 8 గంటలకు మైక్రో ఎలక్ట్రానిక్స్ రంగంలో ప్రపంచశ్రేణి కంపెనీ మురాటా ఎలక్ట్రానిక్స్ సంస్థ ప్రతినిధులతో సమావేశమై తయారీ, రీసెర్చ్ యూనిట్లను ఏపీలో ఏర్పాటు చేసే అంశంపై చర్చలు జరుపుతారు. ఉదయం 8.30 గంటలకు ఎయిర్ కండిషనింగ్, కూలింగ్ టెక్నాలజీలో మేటి సంస్థ అయిన క్యారియర్ ప్రతినిధులతో రాష్ట్రంలో పరిశ్రమల స్థాపనపై సంప్రదింపులు జరుపుతారు. ఉదయం 9 గంటలకు ప్రపంచంలోని అతిపెద్ద అగ్రిగల్చర్, ఫుడ్ ప్రాసెసింగ్ కంపెనీలలో ఒకటైన విల్మర్ ఇంటర్నేషనల్ సీఈఓ క్వాక్ కూన్ హాంగ్‌తో సమావేశం కానున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ప్రాసెసింగ్ యూనిట్లు, ఎగుమతుల అవకాశాలపై సీఎం చర్చించనున్నారు.

**బిజినెస్ రౌండ్‌టేబుల్ సమావేశం..**

మరోవైపు ఉదయం 9.30 గంటలకు షాంగ్రీలాలో జరిగే బిజినెస్ రౌండ్‌టేబుల్, నెట్‌వర్కింగ్ లంచ్‌లో ముఖ్యమంత్రి పాల్గొంటారు

# నాణ్యమైన విద్యుత్‌ను అందించేందుకు కృషి

### రాష్ట్రఇంధన శాఖామంత్రి గొట్టిపాటి రవికుమార్

### పెదతాడివాడ వద్ద సబ్‌స్టేషన్‌కు శంకుస్థాపన



**డెంకాడ (విజయనగరం జిల్లా), జూలై 28 ప్రభాతవార్త :** ప్రజలకు నాణ్యమైన విద్యుత్‌ను అందించేందుకు కృషి చేస్తున్నామని రాష్ట్ర ఇంధన శాఖామంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. దీనికోసం పెద్ద ఎత్తున మౌళిక సదుపాయాలను కల్పిస్తున్నామని చెప్పారు. డెంకాడ మండలం పెదతాడివాడ వద్ద రూ.2.8కోట్లతో 33/11 కెవి విద్యుత్ ఉపకేంద్రం నిర్మాణానికి, రాష్ట్ర ఎంఎస్ఎంఈ శాఖామంత్రి కొండపల్లి శ్రీనివాస్‌తో కలిసి మంత్రి గొట్టిపాటి రవికుమార్ సోమవారం భూమిపూజ చేశారు.ఈ సందర్భంగా మంత్రి రవికుమార్ మాట్లాడుతూ విద్యుత్ ఛార్జీలను పెంచకుండానే పెద్ద ఎత్తున మౌళిక వసతులను కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. గత ప్రభుత్వం ఐదేళ్లలో తొమ్మిది సార్లు విద్యుత్ ఛార్జీలను పెంచడమే కాకుండా, విద్యుత్ రంగ అభివృద్దిని పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని అన్నారు. వ్యవసాయానికి విద్యుత్ సరఫరాకు ప్రాధాన్యత ఇస్తున్నామని చెప్పారు. తమ ప్రభుత్వం ఏర్పడి ఏడాది కాలంలోనే సుమారు 78,000 విద్యుత్ కనెక్షన్లను మంజూరు చేసినట్టు తెలిపారు. ఈ ఏడాదిలోనే జిల్లాలో ఇప్పటికే 6 సబ్ స్టేషన్లను ప్రారంభించామని, మరో 3 నిర్మాణంలో ఉన్నాయని తెలిపారు. ప్రధానమంత్రి సూర్యఘర్ పథకం క్రింద దేశవ్యాప్తంగా కోటి ఇళ్లకు సోలార్ విద్యుత్ కనక్షన్ ఇవ్వాలనే లక్ష్యం కాగా, వాటిలో 20 లక్షలను మన రాష్ట్రానికే కేటాయించడం గర్వకారణమని పేర్కొన్నారు. వీటిని సద్వినియోగం చేసుకోవాలని, నియోజకవర్గానికి కనీసం పదివేలకు తక్కువ కాకుండా ఏర్పాటు చేయాలని కోరారు. దీనికోసం బ్యాంకర్లు, వెండార్స్, లబ్దిదారులతో సంయుక్త సమావేశా లను నిర్వహించి, అవగాహన కల్పించాలని మంత్రి సూచించారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన నెల్లిమర్ల ఎమ్మెల్యే లోకం నాగమాధవి మాట్లాడుతూ నియోజకవర్గానికి కొత్తగా 5, తీరప్రాంతానికొక విద్యుత్ సబ్ స్టేషన్ మంజూరు చేయాలని కోరామని చెప్పారు. పెదతాడివాడ వద్ద సబ్ స్టేషన్‌ను మంజూరు చేసినందుకు ప్రభుత్వానికి, మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల జీవన విధానాన్ని మార్చడానికి ఎన్‌డిఏ ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తోందని, దీనిలో భాగంగా పెద్ద ఎత్తున మౌళిక సదుపాయాలను కల్పిస్తోందని చెప్పారు. తమ ప్రాంతంలో లోవోల్టేజీ సమస్య వల్ల తరచూ అగ్నిప్రమాదాలు సంభవిస్తున్నాయని, వీటిని నివారించేందుకు కొత్తగా సబ్‌స్టేషన్లను ఏర్పాటు చేయడానికి ప్రతిపాదించామని తెలిపారు. తూర్పు ప్రాంత విద్యుత్ సంస్థ సిఎండి పృద్వీతేజ్ మాట్లాడుతూ దాసన్నపేట, డెంకాడ సబ్‌స్టేషన్లపై వత్తిడి తగ్గించి, నాణ్యమైన విద్యుత్‌ను సరఫరా చేసేందుకు ఈ సబ్‌స్టేషన్ ఉపయోగపడుతుందని చెప్పారు. లోఓల్టేజ్ సమస్యను పరిష్కరించడమే కాకుండా, అంతరాయం లేకుండా విద్యుత్‌ను సరఫరా చేసేందుకు, భవిష్యత్ అవసరాలను తీర్చడానికి ఇది దోహదం చేస్తుందని చెప్పారు. ఎస్‌సి, ఎస్‌టిల ఇళ్లకు సూర్యఘర్ పథకం ద్వారా ఉచితంగా విద్యుత్‌ను అందించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు.



## 6 నుంచి బీసీ హాస్టళ్లలో ఫ్రెషర్స్ డే వేడుకలు: మంత్రి సవిత

విజయవాడ,జూలై28,ప్రభాతవార్తప్రతినిధి: బీసీ హాస్టళ్లలో విద్యార్థుల మానసిక ఒత్తిడిని దూరం చేయడంతో పాటు వారి మధ్య స్నేహ పూర్వక వాతావరణం కల్పించేలా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. దీనిలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని బీసీ హాస్టళ్లలోనూ ఫ్రెషర్స్ డే వేడుకలు నిర్వహించనున్నట్లు రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. వచ్చే నెల 6, 7, 8 తేదీల్లో మూడ్రోజుల పాటు బీసీ హాస్టళ్లలో ఫ్రెషర్స్ డే నిర్వహించనున్నట్లు సోమవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో ఆమె తెలిపారు. 2025-26 విద్యా సంవత్సరానికి ఇప్పటికే బీసీ హాస్టళ్లలో అడ్మిషన్ల ప్రక్రియ చివరి దశకు చేరుకుందన్నారు. వచ్చే నెల అయిదో తేదీలోగా అడ్మిషన్లు ముగించాలని బీసీ సంక్షేమ శాఖాధికారులను ఆదేశించామన్నారు. అడ్మిషన్ల ప్రక్రియ పూర్తయిన వెంటనే 6,7,8 తేదీల్లో ఫ్రెషర్స్ డే నిర్వహించాలని నిర్ణయించామన్నారు.అడ్మిషన్ల ప్రక్రియ పూర్తయిన వెంటనే 6,7,8 తేదీల్లో ఫ్రెషర్స్ డే నిర్వహించాలని నిర్ణయించామన్నారు. అన్ని బీసీ హాస్టళ్లలోనూ ఈ వేడుకలు నిర్వహించాలని ఆదేశించినట్లు తెలిపారు. అన్ని తరగతుల విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులు, విద్యా కమిటీల సభ్యులు, ప్రజాప్రతినిధులు ఈ ఫ్రెషర్స్ డే వేడుల్లో పాల్గొనేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. వారితో పాటు జిల్లా కలెక్టర్లు, జేసీలు, సబ్ కలెక్టర్లు, ఆర్డీవోలు, తహసీల్దార్లు, ఎమ్డీవోలు ఇలా అన్ని స్థాయి అధికారులు కూడా ఈ వేడుకల్లో పాల్గొనబోతున్నారన్నారు. కొత్త ప్రాంతం, కొత్త మనుషుల కావడం వల్ల సహజంగానే విద్యార్థులు బిడియం, భయానికి లోనవుతారన్నారు. ఫ్రెషర్స్ డే నిర్వహణ వల్ల విద్యార్థుల మధ్య సుహృద్భావ, స్నేహ పూర్వక వాతావరణం నెలకొంటుందన్నారు. కొత్త స్నేహితులతో విద్యార్థుల్లో మానసిక ఒత్తిడిని దూరం చేసి,నూతనోత్సాహం కలిగించడమే ఫ్రెషర్స్ డే లక్ష్యమని మంత్రి సవిత తెలిపారు.

# 2029నాటికి 160 గిగావాట్ల పునరుత్పాదక ఇంధన సామర్థ్యం: మంత్రి లోకేష్



తెలుగు డయాస్పోరా సమావేశంలో నారా లోకేష్

**విజయవాడ,జూలై28,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో 2029నాటికి 160 గిగావాట్ల పునరుత్పాదక ఇంధన సామర్థ్యం కలిగి ఉండాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఆంధ్రప్రదేశ్ మానవ వనరుల శాఖా మంత్రి నారా లోకేశ్ తెలిపారు. ఎవర్‌వోల్ట్ గ్రీన్ ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్ ఛైర్మన్ సైమన్ టాన్‌తో మంత్రి లోకేశ్ భేటీ అయ్యారు.ఆయనకు వివరించారు. ఇందుకనుగుణంగా ఇంటిగ్రేటెడ్ గ్రీన్ ఎనర్జీ పాలసీ - 2024ను ప్రకటించామన్నారు. రెన్యూ, సుజలాన్ వంటి బడా సంస్థలు ఇప్పటికే రాష్ట్రంలో తమ కార్యకలాపాలు ప్రారంభించాయని తెలిపారు. ఏపీలో పెద్దఎత్తున సోలార్ సెల్, మాడ్యూల్, బ్యాటరీ తయారీ యూనిట్ ఏర్పాటు చేయాలని లోకేశ్ సైమన్ టాన్ ని కోరారు. అదేవిధంగా అధునాతన సౌరశక్తి నిల్వ ఆవిష్కరణల కోసం ఎవర్‌వోల్ట్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలన్నారు. ఐటీఐలో రెన్యువబుల్ ఎనర్జీ స్కిల్ డెవలప్‌మెంట్ ట్రైనింగ్ కు సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. వీటిపై సైమన్ టాన్ సానుకూలంగా స్పందించారు.ఏపీలో ఎంపిక చేసిన ఒక ఐటీఐలో రెన్యువబుల్ ఎనర్జీపై ప్రత్యేకంగా నైపుణ్య శిక్షణ ఇచ్చేందుకు ఎవర్‌వోల్ట్ గ్రీన్ ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్ ఛైర్మన్ సైమన్ టాన్ అంగీకారం తెలిపారు. తమ సంస్థ ఉన్నతస్థాయి బృందంతో మాట్లాడి ఆంధ్రప్రదేశ్‌లో యూనిట్ ఏర్పాటుచేసే అంశాన్ని పరిశీలిస్తామని ఆయన వెల్లడించారు. **ఆనంద్ స్టాన్లీతో లోకేశ్ సమావేశం** దక్షిణాసి యాలో ఎయిర్‌బస్‌కు డెడికేటెడ్ మెయింటెనెన్స్, రిపేర్, ఓవర్ హాల్ హబ్‌గా ఏపీ మారే అవకాశ ముందని మంత్రి లోకేశ్ అభిప్రాయ పడ్డారు. ఎయిర్‌బస్ సంస్థ ఆసియా పసిఫిక్ ప్రెసిడెంట్ ఆనంద్ స్టాన్లీతో ఆయన సమావేశమయ్యారు. విమానయాన భాగస్వాములకు సమర్థవంతమైన సర్వీసింగ్ సేవల కోసం ఆంధ్రప్రదేశ్‌తో కలిసి పని చేయాల్సిందిగా కోరారు. సమగ్ర ఎంఆర్ఓ పర్యావరణ వ్యవస్థను నిర్మించడానికి, ఆపరేషన్స్ అండ్ మెయింటెనెన్స్ కోసం సింగపూర్ ప్రమాణాలకు అనుగుణంగా ప్రపంచ స్థాయి సౌకర్యా లను కల్పించడానికి తాము సిద్ధంగా ఉన్నట్లు లోకేశ్ వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాది స్తున్న ఎంఆర్ఓ హబ్ భారతీయ విమానయాన సంస్థలకు ఫెర్రీ సమయం, ఖర్చులను తగ్గించడ మేగాక, విమాన లభ్యతను మెరుగుపరుస్తుందని లోకేశ్ తెలిపారు. దీనివల్ల పొరుగు దేశాలలోని విమాన సేవలకు ఆంధ్రప్రదేశ్ ప్రాంతీయ ఎంఆర్ఓ హబ్‌గా అభివృద్ధి చెందుతుందన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న సౌకర్యాలను చూసేందుకు ఒకసారి రాష్ట్రాన్ని సందర్శించాల్సిందిగా లోకేశ్ ఆనంద్ స్టాన్లీని ఆహ్వానించారు.

**తెలుగుప్రజలు రాష్ట్రాభివృద్ధిలో భాగస్వాములు కావాలి:** లోకేశ్ తెలుగు డయాస్పోరా సమావేశాన్ని విజయవంతం చేసిన వాలంటీర్లతో సమావేశమయ్యారు. సింగపూర్ అభివృద్ధి చెందిన తీరును స్పూర్తిగా తీసుకుని తెలుగుప్రజలు రాష్ట్రాభివృద్ధిలో భాగస్వాములు కావాలని లోకేశ్ పిలుపునిచ్చారు. గత ఐదేళ్ల విధ్వంస పాలన చూశాక ఏపీని కాపాడుకునేందుకు విదేశాల్లో ఉన్న తెలుగువారంతా స్వచ్ఛందంగా ముందుకొచ్చారని గుర్తు చేశారు. అందుకే ఏ దేశం వెళ్లినా తాను, ముఖ్యమంత్రి చంద్రబాబు తొలుత తెలుగువాళ్లను కలవాలని నిర్ణయించుకున్నామని వెల్లడించారు. రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకురావడానికి ప్రవాసాంధ్రులు కృషి చేయాలని లోకేశ్ పిలుపునిచ్చారు. డబుల్ ఇంజిన్ సర్కార్ ఏర్పాటు కావడం వల్ల ఏపీ ఊపిరి తీసుకుంటోందన్నారు. ప్రధాని మోదీ త్వరలోనే సింగపూర్ లో పర్యటిస్తారని చెప్పారు. ఆ పర్యటనలో పెద్ద ఎత్తున తెలుగువారు పాల్గొని విజయవంతం చేయాలని సూచించారు. ఆంధ్రప్రదేశ్‌కి సహకరిస్తున్న ప్రధానికి కృతజ్ఞతలు తెలపాలన్నారు. అనంతరం వాలంటీర్లను అభినందించిన లోకేశ్ వారితో ఫొటోలు దిగారు.

## రైల్వే భద్రత నిర్ధారణకై ప్రత్యేక విధానం: సమీక్షా సమావేశంలో జిఎం శ్రీవాత్సవ

**గుంతకల్లు రైల్వే, జూలై 28,ప్రభాతవార్త:** ప్రస్తుత వర్షాకాలంలో రైలు భద్రతను నిర్ధారించేందుకు ప్రతి రైల్వే ఉద్యోగి అప్రమత్తంగా ఉండాలని దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాత్సవ రైల్వే యంత్రాంగానికి ఆదేశించారు. దక్షిణ మధ్య రైల్వే కీలక విభాగాల ప్రధాన అధికారులు, జోన్ పరిధిలోని గుంతకల్లు, గుంటూరు, విజయవాడ,హైదరాబాద్, సికింద్రాబాద్, నాందేడ్ డివిజన్‌లో డిఆర్ఎంలతో సోమవారం ఆయన వర్చువల్‌గా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైలు కార్యకలాపాల్లో భద్రతను మరింత పటిష్టం చేసేందుకు ప్రత్యేకంగా అప్రమత్తమైన విధానం యొక్క అవసరాన్ని ఆయన పునరుద్ఘాటించారు.




ఈ సమావేశంలో జోన్‌వ్యాప్తంగా కీలకమైన భద్రతా అంశాలపై దృష్టి సారించారు. వర్షాకాలం ఆర్‌యూబిల వద్ద నీరు నిల్వ ఉండకుండా నిరోధించి చర్యలను తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. తగినంత పంపింగ్ వ్యవస్థలు, నీటి గేజ్‌లను ఏర్పాటు చేయాలని ఆయన నొక్కి చెప్పారు. లెవెల్ క్రాసింగ్ గేట్ల వద్ద భద్రతా చర్యలను కూడా సమీక్షించారు. సున్నిత ప్రదేశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, అధికారులు క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించాలని, సిబ్బందికి సలహా ఇవ్వాలని, అన్ని భద్రతా విధానాలను ఖచ్చితంగా అమలు చేయాలని ఆదేశించారు. వర్షాకాలంలో సురక్షితమైన, అంతరాయం లేని రైలు కార్యకలాపాలను నిర్ధారించడానికి, సురక్షితం కాని ట్రాక్‌లు,వంతెనలు, భారీ వర్షాలు కురిసే ప్రదేశాలలో పెట్రోలింగ్‌ను తప్పనిసరిగా ముమ్మరం చేయాలని తెలిపారు. అగ్నిమాపక యంత్రాలు వంటి అగ్ని భద్రతా వస్తువుల లభ్యతను వివరంగా సమీక్షించారు. అత్యవసర పరిస్థితిని ఎదుర్కోవడానికి తగినంత నిల్వలను ఉంచడానికి చురుకైన కార్యాచరణ ప్రణాళికలను కలిగి ఉండాలని ఆయన అధికారులను ఆదేశించారు.

# పహల్గాం బాధితులకు 'సిందూర్'తో న్యాయం



## మన సైనికుల సత్తా పరీక్షించడం సబబు కాదు..

### లోక్‌సభలో రక్షణ మంత్రి రాజనాథ్ సింగ్

**న్యూఢిల్లీ,జూలై 28:** పహల్గాం దాడిలో ప్రియమైన వారిని కోల్పోయిన బాధిత కుటుంబాలకు న్యాయం చేసేందుకే ఆపరేషన్ సిందూర్‌ను ప్రారంభించినట్లు రక్షణమమంత్రి రాజ్‌నాథ్ సింగ్ ప్రకటించారు. పాక్ పీచమణిచి కాళ్లబేరానికి వచ్చేట్లు చేశామని లోక్‌సభలో జరిగిన చర్చలో తేల్చిచెప్పారు. ఆపరేషన్ సిందూర్ ద్వారా రాజకీయ, సైనిక లక్ష్యాలు నెరవేరాయని వివరించారు. యుద్ధం ప్రారంభించడం తమ లక్ష్యం కాదని తేల్చిచెప్పారు. మన దేశానికి చెందిన ఎన్ని విమానాలు కూలాయనే ప్రశ్నల నేపథ్యంలో దేశ భద్రత విషయంలో చిన్న చిన్న విషయాలకు అంత ప్రాధాన్యత ఉండదని స్పష్టంచేశారు. మన సైనికుల సత్తాను ప్రశ్నించడం విపక్షాలకు సరికాదు. ఆపరేషన్ సిందూర్ విజయవంతమైందని గట్టిగా చెబుతున్నా. ఈ ఆపరేషన్ తర్వాత పాక్ సైన్యం మనపై దాడికి దిగింది. పాక్ దాడులను మనం సమర్థంగా తిప్పికొట్టాం. పాక్‌పై మనసైనికులు మిసైళ్లతో విరుచుకుపడ్డారు. ఈ దాడుల్లో పాకిస్థాన్‌లోని మిసైల్ లాంచింగ్ స్టేషన్ ధ్వంసమైంది. అనంతరం పాక్ మనపై జరిపిన దాడులను భారత రక్షణ వ్యవస్థ సమర్థంగా తిప్పికొట్టింది.

**దాయాది దేశం దాడులను మనం సమర్థంగా అడ్డుకున్నాం: రాజ్‌నాథ్ సింగ్**

రక్షణ శాఖ మంత్రి ఈ సందర్భంగా భారత వాయుసేన పరాక్రమాన్ని ప్రపంచమంతా చూసిందని భారత సైన్యాన్ని అభినందించారు. "మన త్రివిధ దళాలు కలిసి పాక్ దాడులను తిప్పికొట్టాయి. ఆపరేషన్ సిందూర్‌లో ఉగ్ర శిబిరాలే లక్ష్యంగా మన సైనికులు పాక్‌పై దాడులు జరిపారు. అత్యంత కచ్చితత్వంతో ఉగ్ర శిబిరాల్లోకి చొచ్చుకెళ్లి మరీ ఉగ్రవాదులను హతమార్చాం. ఉగ్రవాదులపై మనం చేసిన దాడులను అనేక దేశాలు సమర్థించాయి. సరిహద్దులు దాటి వెళ్లడం ఆపరేషన్ సిందూర్ లక్ష్యం కాదు. ఉగ్రవాదులకు ఆశ్రయం కల్పించే సంస్థలను ధ్వంసం చేయడం, ఉగ్రవాదులకు బుద్ధి చెప్పడమే మా లక్ష్యం. భారత దాడులతో ఉక్కిరిబిక్కిరైన దాయాది దేశం దాడులను వెంటనే ఆపాలని పాక్ అధికారులు విజ్ఞప్తి చేశారుచి" అని మంత్రి పేర్కొన్నారు. ఆపరేషన్ సిందూర్ చేపట్టిన సైన్యానికి మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అభినందనలు తెలిపారు. పహల్గాం ఉగ్రదాడికి బదులుగా ఆపరేషన్ సిందూర్ పేరుతో సైనిక ఆపరేషన్ చేపట్టామన్నారు. దేశ ప్రజలను రక్షించడం మా ప్రభుత్వ బాధ్యత ఆయన అన్నారు. పహల్గాంలో పర్యటకులపై ఉగ్రదాడి హేయమైన చర్య అని అభివర్ణించారు. ఉగ్రవాదులు పర్యాటకుల్ని మతం పేరు అడిగి మరీ కాల్చి చంపారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అయితే ఆపరేషన్ సిందూర్‌కు ముందు సైనికులు ముందు జాగ్రత్తలు తీసుకున్నారని తెలిపారు. పాకిస్థాన్‌లోని సామాన్య ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా సైన్యం దాడులు జరిపిందని పేర్కొన్నారు. ఈ ఆపరేషన్‌లో వందకు పైగా ఉగ్రవాదులను మట్టుబెట్టామని తెలిపారు. మే 7 రాత్రి భారత బలగాలు తమ శక్తి, సామర్థ్యాలు చాటిచెప్పాయన్నారు. పీవోకే, పాక్‌లోని ఉగ్రవాద స్థావరాలపై భారత సైన్యం దాడులు జరిపిందన్నారు. మన సైనికులు ఏడు ఉగ్ర శిబిరాలను పూర్తిగా ధ్వంసం చేశాయని వెల్లడించారు. ఆపరేషన్ సిందూర్ కేవలం 22 నిమిషాల్లో పూర్తి చేశారని తెలిపారు.



# సరిహద్దు భద్రతకోసం బిఎస్ఎఫ్ దళాలకు బాడీ కెమేరాలు

**న్యూఢిల్లీ,జూలై 28:** భారత సరిహద్దుల భద్రతను పటిష్టం చేయడంలో భాగంగా భారత సరిహద్దు భద్రతా దళం బిఎస్ఎఫ్ ఒక కీలకమైన ముందడుగు వేసింది. దేశంలోని అత్యంత సున్నితమైన భారత్-బంగ్లాదేశ్ అంతర్జాతీయ సరిహద్దులో విధులు నిర్వహిస్తున్న సైనికులకు 5,000కు పైగా అత్యాధునిక బాడీవోర్న్ కెమెరాలు, బయోమెట్రిక్ డేటాను సేకరించే పరికరాలను అందజేసింది. ఈ కొత్త సాంకేతిక పరిజ్ఞానం సరిహద్దుల్లో అక్రమ కార్యకలాపాలను అడ్డుకోవడంలో, మరింత పారదర్శకతతో కూడిన నిఘాను నిర్వహించడంలో బిఎస్ఎఫ్‌కు గణనీయంగా తోడ్పడుతుంది. ఈ బాడీ కెమెరాల ప్రధాన ఉద్దేశ్యం సరిహద్దుల్లో జరిగే ప్రతి సంఘటనను వీడియో రూపంలో రికార్డు చేయడం. ఈమధ్య కాలంలో బంగ్లాదేశీయుల దేశంలోకి అక్రమంగా చొరబడుతున్నారు. అంతేకాకుండా భారత సైన్యంపైనే దాడులు చేస్తున్నారు. వీటిని అందరి కళ్లకు కట్టినట్లు చూపించాలనే ఉద్దేశంతోనే బిఎస్ఎఫ్ ఈనిర్ణయం తీసుకుంది. ముఖ్యంగా చొరబాటును గుర్తించినప్పుడు వారిని వెనక్కి పంపే ప్రక్రియకు సంబంధించి దృశ్య ఆధారాలను సేకరించడంలో ఇవి కీలక పాత్ర పోషించబోతన్నాయి. అంతేకాకుండా అక్రమ రవాణా, మానవ అక్రమరవాణా వంటి సరిహద్దు నేరాలకు సంబంధిం చిన సాక్ష్యాలను నమోదు చేయడంలో, నేరగాళ్లు భద్రతా సిబ్బం దిపై దాడి చేసిన సందర్భాలను డాక్యుమెంట్ చేయడంలో ఈకెమెరాలు ఎంతగానో ఉపయోగ పడనున్నాయి. అయితే ఈ బాడీ కెమెరాలు రాత్రిపూట కూడా స్పష్టంగా రికార్డుచేసే నైట్‌విజన్‌సామర్థ్యాన్ని కల్గిఉన్నాయి. 12 నుండి 14 గంటల పాటు నిరంతరంగా వీడియోలను రికార్డు చేసే బ్యాటరీసామర్థంకూడా ఉన్నట్లు అధికారులు వివరిస్తున్నారు. బీఎస్ఎఫ్ అతిగా బలప్రయోగం చేసిందన్న ఆరోపణలువచ్చినప్పుడు వాటిని ఎదుర్కో వడానికికూడా ఈ వీడియో ఆధారాలు ఉపయోగపడనున్నాయి. బాడీకెమెరాలతో పాటు బయోమెట్రిక్ డేటాను సేకరించే పరికరా లను కూడాకొన్ని సరిహద్దుపోస్టులలో ఏర్పాటుచేశారు.

## బ్యాంకాక్‌లో కాల్పుల కలకలం

### ఆరుగురి మృతి



**బ్యాంకాక్, జూలై 28:** థాయిలాండ్ రాజధాని బ్యాంకాక్‌లో ఓ దుండగుడు కాల్పులకు తెగపడ్డాడు. ఈ ఘటనలో ఐదుగురు మృతి చెందారు. అనంతరం దుండగుడు తననుతాను కాల్చుకొని ఆత్మహత్య పాల్పడ్డాడు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని దర్యాప్తు చేపట్టారు. ఘటనకు సంబంధించిన వివరాలు సేకరిస్తున్నారు. స్థానిక మీడియా సంస్థలు వెల్లడించిన వివరాల ప్రకారం.. బ్యాంకాక్‌లోని ఓర్ టు కో మార్కెట్‌లోకి చొరబడిన సాయుధుడు జరిపిన కాల్పుల్లో నలుగురు సెక్యూరిటీ గార్డులు, ఓ మహిళ మృతి చెందారు. ప్రసిద్ధ పర్యాటక ప్రదేశమైన చతుచక్ మార్కెట్ సమీపంలో ఈ ఘటన జరగడంతో స్థానిక ప్రజలు, పర్యాటకులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

ఈ కాల్పులకు థాయ్‌లాండ్-కంబోడియా సరిహద్దుల వద్ద జరుగుతున్న ఘర్షణలతో ఏమైనా సంబంధంఉందా అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నట్లు అధికారులు పేర్కొన్నారు. గత కొన్నేళ్లుగా బ్యాంకాక్‌లో దాడులు విపరీతంగా పెరిగిపోతున్నాయని.. ఇటీవల మే నెలలో కూడా థాంగ్ జిల్లాలోని ఓ పాఠశాల సమీపంలో దుండగుడు జరిపిన కాల్పుల్లో ముగ్గురు ప్రాణాలు కోల్పోయినట్లు తెలిపారు.



## ఏప్రిల్ 22నుంచి జూన్17వరకూ ట్రంప్, మోడీలమధ్య ఎలాంటి చర్చల్లేవ్!

### పార్లమెంటులో విదేశాంగ మంత్రి జైశంకర్

**న్యూఢిల్లీ, జూలై 28:** పహల్గాంప్ దాడి తర్వాత భారత్ చేపట్టిన ఆపరేషన్ సింధూర్ విజయవంతం అయిన తరుణంలో కాల్పులు తానే విరమింపచేసానన్న ట్రంప్ వ్యాఖ్యలపై పార్లమెంటులో విదేశాంగ మంత్రి జైశంకర్ సమాధానం ఇచ్చారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, భారత ప్రధానిమోడీలమధ్య ఏప్రిల్ 22వ తేదీనుంచి జూన్ 17వ తేదీ మధ్యలో ఎలాంటి ఫోన్ సంభాషణలు జరగలేదని ఆయన ప్రకటించారు. జూన్17వ తేదీ కాల్పుల విరమణ రోజువరకూ కూడా ఎలాంటి సంభాషణలు లేవని, పార్లమెంటులో విదేశాంగ మంత్రి ప్రకటించారు. వివాదాన్ని ముగించాలని, కాల్పులు నిలిపి వేయాలని తాను స్వయంగా పాకిస్తాన్, భారత్‌లను కోరానని అందువల్లనే అతి పెద్ద అణుయుద్ధం నిలిచిపోయిందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించిన సంగతి తెలిసిందే.ట్రంప్ మొదటిసారిగా ప్రకటించినప్పటినుంచి కూడా భారత్ పదేపదే ఖండిస్తూవచ్చింది. ఎలాంటి మధ్యవర్తిత్వ సంప్రదింపులను కూడా తాము కోరుకోవడం లేదని తెగేసి చెప్పిందని జైశంకర్‌స్పష్టంచేసారు. వాస్తవానికి ప్రధాన మంత్రి మోడీ స్వయంగా ఈ సందేశం అమెరికా అధ్యక్షుడితో జూన్ మధ్యకాలంలో చెప్పారని కూడా అన్నారు.కాల్పుల విరమణకు, అమెరికా వాణిజ్య ఒప్పందానికి ట్రంప్ లింకుపెట్టడాన్ని కూడా భారత్ తీవ్రంగావ్యతిరేకించింది. అణు క్షిపణుల క్రయవిక్రయాలు మానేద్దామని కూడా చెప్పానని యుద్ధంనిలిపివేస్తేనే వాణిజ్యచర్చలుంటాయని చెప్పడంతో కాల్పులునిలిచిపోయాయన్నారు.

## చైనా రేడియో వ్యవస్థను వాడుకున్న ఉగ్రవాదులు

### పక్షంరోజులనుంచి అనుమానాస్పద సంభాషణల గుర్తింపు

**శ్రీనగర్,జూలై 28:**పహల్గాం దాడిలోపాల్గొని అప్పటినుంచి పాకిస్థాన్‌కు పోకుండా మరింతగా ఉగ్రకార్యకలాపాలు కొనసాగించేందుకు పథక రచనలుచేస్తున్న ఉగ్రవాదులకాలం మూడింది. వారి పాపం పండింది. యుద్ధంలో ఆరితేరిన యోధులుగా పాకిస్తాన్‌లోని ఉగ్రవాద శిబిరాల్లో శిక్షణపొంది మరీ వచ్చి మన అమాయక పర్యాటకులను కాల్చివేసారు. దట్టమైన అటవీప్రాంతంలో చైనా రేడియో తరంగాలు యాక్టివ్‌గా ఉన్నట్లు భారత సైన్యం గుర్తించింది. దట్టమైన అటవీప్రాంతంలో ఈ సంకేతాలను తర్జుమాచేసుకుంటూ అనుమానాస్పద సంభాషణలు కొనసాగుతున్నట్లుగుర్తించారు. అంతేకాకుండా ఆప్రాంతంలో తిరుగాడే సంచార జాతులను కూడా దారిలోకి తెచ్చుకుని వారినుంచి కూడా సమాచారంసేకరించిన సైన్యం జాయింట్‌ఆపరేషన్‌ను నిర్వహించింది. ఆపరేషన్‌మహదేవ్‌కుముందు ఉగ్రవాదులు స్థానికుల సాయంతో అన్ని వసతులు పొందుతున్నట్లుగుర్తించారు. నిఘా సంస్థ లన్నీ ఒక్కసారిగా పంజా విసిరాయి. వారికి సౌకర్యాలు, వసతులు కల్పిస్తున్న ఇద్దరిని అరెస్టుచేసి మొత్తం ఆరాతీసారు. 14రోజులనుంచి సందేహాస్పద చిట్‌చాట్‌జరుగుతున్నట్లుసైన్యం కనిపెట్టింది.

# ఔట్‌హౌస్‌లో నగదు లభిస్తే అది జడ్జిదేనని ఎలా భావిస్తారు?



### సుప్రీంలో విచారణజరుగుతుంటే అభిశంసన చర్చను ఎలా ప్రవేశపెడతారు?

### జస్టిస్ వర్మ కేసులో కపిల్ సిబాల్ వాదనలు

**న్యూఢిల్లీ,జూలై 28:** జడ్జి ఇంటి ఆవరణలోని ఔట్‌హౌస్‌లో నగదు లభిస్తే అది జడ్జికే చెందినదని ఎలా భావిస్తారని జస్టిస్ వర్మ కేసులో న్యాయవాది కపిల్‌సిబాల్‌ప్రశ్నించారు. ఒకవ్యక్తి తప్పుచేసినట్లు నిరూపితం కాకుండానే ఆయనపై పార్లమెంటులో ఎలాచర్చకు ప్రవేశపెడతారని కపిల్ తన వాదనలు వినిపించడంతో జస్టిస్ వర్మ కేసులో కొత్త ట్విస్ట్ చోటుచేసుకుంది. దేశంలో న్యాయవ్యవస్థ స్వతంత్రంగా, నిష్పక్షపాతంగా పనిచేస్తుందని అందరూ భావిస్తారు. కానీ, ఢిల్లీలోని ఓ హైకోర్టు జడ్జి నివాసంలో భారీ మొత్తంలో నగదు లభ్యమైన ఘటన కేసు తీర్పు మాత్రం ప్రస్తుతం చర్చనీయాంశమైంది. ఈ కేసులో జస్టిస్ యశ్వంత్ వర్మా సుప్రీంకోర్టు చర్యలను సవాలు చేస్తూ పిటిషన్ దాఖలు చేశారు. జస్టిస్ యశ్వంత్‌వర్మ ఢిల్లీ హైకోర్టులో న్యాయమూర్తిగా పనిచేస్తున్న సమయంలో, ఆయన నివాసంలో అగ్నిప్రమాదం సంభవించింది. ఈసందర్భంగా ఆయన ఇంటిలో భారీమొత్తంలో నగదు లభ్యమైంది. ఈ ఘటన అనేక అనుమానాలకు, అవినీతి ఆరోపణలకు దారితీసింది. దీని పర్యవసానంగా, జస్టిస్‌వర్మనుఢిల్లీ హైకోర్టునుంచి అలహాబాద్ హైకోర్టుకు బదిలీ చేశారు. అప్పటి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి సంజీవ్ ఖన్నా ఈ ఆరోపణలను పరిశీలించడానికి ముగ్గురు న్యాయమూర్తులతో ఒకప్యానెల్‌ను ఏర్పాటుచేశారు. ఈ ప్యానెల్ నివేదిక ఆధారంగా జస్టిస్ వర్మాను తొలగించాలని సిఫార్సు చేశారు. జస్టిస్ వర్మ ఈ సిఫార్సును సవాలు చేస్తూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌లో భారతదేశ సుప్రీంకోర్టు రిజిస్ట్రార్ జనరల్‌ను ప్రతివాదులుగా చేర్చారు. అయితే, సుప్రీంకోర్టు ఈ పిటిషన్ దాఖలు చేసిన తీరును తప్పుబట్టింది. జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ ఆగస్టిన్ జార్జ్ మసీహ్‌లతో కూడిన బెంచ్ ఈ పిటిషన్ దాఖలు చేయకూడదని తెలిపింది. మీ ప్రధాన సమస్య సుప్రీంకోర్టుతోనే ఉందని తెలిపింది. అలాగే, ముగ్గురు న్యాయమూర్తుల ప్యానెల్ నివేదికను పిటిషన్‌తో జతచేయకపోవడంపై కూడా జస్టిస్ దత్తా అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కేసులో జస్టిస్ వర్మా తరఫున సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ వాదించారు. రాజ్యాంగంలో న్యాయమూర్తిని తొలగించేందుకు స్పష్టమైన నిబంధనలు ఉన్నాయని, ఆ నిబంధనల ప్రకారం న్యాయమూర్తి తప్పిదం నిరూపితం కాకముందే ఆయనపై చర్చ జరపడం సరికాదని వాదించారు. రాజ్యాంగం ప్రకారం, న్యాయమూర్తి తప్పిదం నిరూపితం కాకుండా పార్లమెంటులో కూడా చర్చించడం నిషేధమన్నారు. రాజ్యాంగ విరుద్ధమని అలాంటప్పుడు, ఈ విధంగా బహిరంగంగా చర్చలు, మీడియా ఆరోపణలు, న్యాయమూర్తులపై విమర్శలు చేయడం రాజ్యాంగ విరుద్ధమని సిబల్ పేర్కొన్నారు. అలాగే, నగదు జస్టిస్ వర్మ ఇంటిలోని అవుట్ హౌస్‌లో లభ్యమైందని, అది జడ్జికి చెందినదని ఎలా నిర్ధారించగలమనిప్రశ్నించారు. దీనికి జస్టిస్ దత్తా, పోలీసులు, ఎఫ్ఐఆర్, సిబ్బంది అంతా అక్కడఉన్నారు, నగదు లభ్యమైందని సమాధాన మిచ్చారు. సిబల్ మాత్రం, జడ్జి సిబ్బంది అక్కడ లేరని, ప్యానెల్ నివేదిక విశ్వసనీయం కాదని వాదించారు. జస్టిస్ వర్మ తన పిటిషన్‌లో సుప్రీంకోర్టు ప్యానెల్ తన వాదనను సరిగ్గా వినలేదని పేర్కొన్నారు. న్యాయమూర్తిని తొలగించే అధికారం పార్లమెంటుకు మాత్రమే ఉందని, సుప్రీంకోర్టు ఈ విషయంలో సిఫార్సు చేయడం రాజ్యాంగంలోని అధికార విభజన సూత్రాన్ని ఉల్లంఘించడమేనని ఆయన వాదించారు. న్యాయవ్యవస్థ పార్లమెంటు అధికారాలను స్వాధీనం చేసుకోవడం రాజ్యాంగ ఉల్లంఘన అవుతుందని ఆయన తన పిటిషన్‌లో స్పష్టం చేశారు. ఈ కేసు తదుపరివిచారణ బుధవారంజరగనుంది. ఈ వ్యవహారం భవిష్యత్తులో న్యాయవ్యవస్థపై ప్రజలవిశ్వాసాన్ని, రాజ్యాంగ సమతుల్యతను ఎలా ప్రభావితం చేస్తుందో చూడాలి మరి.

## భద్రతాలోపాల నిందను ఎల్జీపై నెట్టేయడం సరికాదు:

### లోక్‌సభలో విపక్ష నాయకుడు గౌరవ్ గగోయ్

**న్యూఢిల్లీ,జూలై 28:** పహల్గాం ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్‌పై లోక్‌సభలో ప్రత్యేక చర్చ జరుగుతోంది. తొలుత కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ప్రత్యేక చర్యలో పాల్గొన్నారు. అనంతరం కాంగ్రెస్ ఎంపీ గౌరవ్ గొగోయ్ చర్చలో పాల్గొంటూ, జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో భద్రతా లోపాలకు కేంద్ర హోం మంత్రి అమిత్‌షా బాధ్యత తీసుకోవాలన్నారు. భత్రలా లోపాల నిందను లెఫ్టినెంట్ గవర్నర్‌పై నెట్టేయడం సరికాదని పేర్కొన్నారు.

టెర్రరిస్టులను ఇంతవరకూ ఎందుకు పట్టుకోలేదు పహల్గాం ఉగ్రదాడి జరిగి 100 రోజులైన తర్వాత కూడా ఆ దాడిలో పాల్గొన్న ఐదుగురు ఉగ్రవాదులను పట్టుకోవడంలో కేంద్ర వైఫల్యాన్ని గౌరవ్ గొగోయ్ ప్రశ్నించారు. మీ దగ్గర డ్రోన్లు, పెగాసస్‌లు, శాటిలైట్లు ఉన్నాయి. కానీ ఉగ్రవాదులను పట్టుకోలేకపోయరు అని నిలదీశారు. పాక్‌నుంచి ఎలా పహల్గాం చేరారు ఆపరేషన్ సిందూర్‌పై రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ చేసిన ప్రకటనలో జమ్మూకశ్మీర్‌లో ఇటీవలజరిగిన పహల్గాం ఉగ్ర దాడికి సంబంధించిన ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వడంలో విఫలమయ్యారని గొగోయ్ విమర్శించారు.

## ఆపరేషన్ తందూర్ కోరుకున్నాం.. సిందూర్ కాదు!



### లోక్‌సభలో సమాజ్‌వాదీ పార్టీ ఎంపి రామశంకర్ రాజ్‌భర్

**న్యూఢిల్లీ, జూలై 28:** ఆపరేషన్ సిందూర్‌పై సోమవారం లోక్‌సభలో చర్చ జరిగింది. ఆ చర్చలో సమాజ్‌వాదీ పార్టీ నేత, ఎంపి రామశంకర్ రాజ్‌భర్ మాట్లాడారు. పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత దేశం ఆపరేషన్ తందూర్ కోరుకుందన్నారు. ఆ దాడికి కారణమైన ఉగ్రవాదులను రోస్ట్ చేయాలని దేశ ప్రజలు కోరుకున్నట్లు తెలిపారు. ఆపరేషన్ సిందూర్‌ను ఆశించలేదన్నారు. ప్రభుత్వం సరైన రీతిలో చర్యలు తీసుకునేందుకు విఫలం అయిందన్నారు. ఆపరేషన్ సిందూర్‌లో జరిగిన జాప్యాన్ని ఆయన ప్రశ్నించారు. మూడు రోజుల్లో చేపట్టాల్సిన మిషన్‌ను ఎందుకు 17 రోజులు ఆలస్యంగా చేపట్టినట్లు అని ఆయన నిలదీశారు. పహల్గామ్ అటాక్ పట్ల దేశ ప్రజలు ఆగ్రహంగా ఉన్నారని, ఆపరేషన్ సిందూర్ కాదు.. ఆపరేషన్ తందూర్ కోసం ప్రజలు ఎదురుచూశారన్నారు. సిందూర్ సమయంలో చనిపోయిన వంద మంది ఉగ్రవాదుల్లో.. పహల్గామ్ ఉగ్రదాడి నిందితులు ఉన్నారా అని ఆయన పశ్నించారు.

శివసేన (యుబిటి) ఎంపి అరవింద్ సావంత్ మాట్లాడుతూ.. ఎన్నికలు జరగనున్న బీహార్‌కు వెళ్లారని, కానీ పహల్గామ్‌కు ఎందుకు వెళ్లలేదని ప్రధాని మోడీని ఆయన ప్రశ్నించారు. మణిపూర్‌కు కూడా ఇంతవరకు ఎందుకు వెళ్లలేదన్నారు. దీని పట్ల మీరేమైనా సిగ్గుపడుతున్నారా అని ఆయన ప్రశ్నించారు. టిఎంసి ఎంపి కల్యాణ్ బెనర్జీ మాట్లాడుతూ.. ఆపరేషన్ సిందూర్ పట్ల అమెరికా అధ్యక్షుడు చేసిన వ్యాఖ్యలు అవాస్తవమని ఎందుకు ఎక్స్‌లో పోస్టు చేయడం లేదని ప్రధాని మోడీని అడిగారు. అమెరికా అధ్యక్షుడి ముందు మీరు నిలబడినప్పుడు మీ ఎత్తు 5 అడుగులకు తగ్గుతుందని, మీ ఛాతి 56 ఇంచుల నుంచి 36 ఇంచులకు కుంచించుకుపోతుందని విమర్శించారు. అమెరికా అధ్యక్షుడంటే మీరెందుకు అంత భయపడుతున్నారని కల్యాణ్ బెనర్జీ అడిగారు.స్వతంత్ర ఎంపి పప్పూయాదవ్ మాట్లాడుతూ.. పహల్గామ్ ఉగ్రదాడికి కారణమైన ఉగ్రవాదులను ప్రభుత్వం ఇంతవరకు ఎందుకు పట్టుకోలేదని ప్రశ్నించారు. నెల రోజులు దాటినా వాళ్లను పట్టుకోలేదంటే, అప్పుడు దేశం సురక్షితమైన చేతుల్లోలేదని అర్థంఅవుతోందన్నారు. కాంగ్రెస్ ఎంపి మనీశ్‌తివారీ మాట్లాడుతూ.. పాకిస్థాన్‌ప్రేరేపిత ఉగ్రవాదానికి వ్యతిరేకంగా భారత్ ఐక్యంగా ఉందని, మే 7 నుంచి 10వ తేదీ మధ్య జరి గిన ఆపరేషన్‌తో పాక్ ఉగ్రవాదాన్ని ఎంతవరకు కట్టడి చేయగలిగామని ఆయన ప్రశ్నించారు.

ఆపరేషన్ సిందూర్‌తో ఏం సాధించామో ప్రభుత్వం స్పష్టంగా చెప్పలేకపోయిందని కాంగ్రెస్ ఎంపి ఇమ్రాన్ మసూద్ అన్నారు. పహల్గామ్ ఉగ్రదాడికి పాల్పడిన ఉగ్రవాదులు బతికున్నారా లేక హతమయ్యారా అని ప్రశ్నించారు. ఆపరేషన్ సిందూర్ ద్వారా ఏంసాధించామో ప్రధానిమోడీ స్వయంగాపార్లమెంట్‌లో వెల్లడించాలన్నారు.

## గబ్బిలాల మాంసంతో చిల్లీచికెన్ అంటూ విక్రయాలు!

**చెన్నై,జూలై 28:** గబ్బిలాలతో తయారు చేసిన చిల్లీ చికెన్‌ను అమ్ముతున్న వైనం తమిళనాడులో వెలుగులోకి వచ్చింది. సేలంజిల్లా ఓమలూరు సమీపంలోని డానిష్‌పేట అటవీ ప్రాంతంలో గబ్బిలాలను చంపి ఆ తర్వాత వాటిని వండి చిల్లీ చికెన్‌గా అమ్ముతున్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న ఇద్దరు వ్యక్తులను పోలీసులు అరెస్టు చేశారు. పాపం ఇది నిజమైన చికెన్ అనుకుని అక్కడి స్థానిక ప్రజలు తింటున్నారని పోలీసుల విచారణలో వెలుగులోకి వచ్చింది. డానిష్‌పేట పరిధిలోని తోప్పూర్ రామస్వామి కొండ ప్రాంతంలో తరచుగా తుపాకీకాల్పుల శబ్దాలు వినిపిస్తున్నాయని డానిష్‌పేట అటవీ కార్యాలయానికి సమాచారం అందింది. దీంతో ఫారెస్ట్ రేంజర్ విమల్‌కుమార్ నేతృత్వంలోని అటవీ శాఖ అధికారులు ఆ ప్రాంతంలో గస్తీనిర్వహించారు.. నిజంగానే అక్కడ తుపాకీ కాల్పుల శబ్దాలు వారికి వినిపించాయి. దీంతో ఏంటనివారు అటవీ ప్రాంతాన్ని మొత్తంగాలించారు. ఈ క్రమంలోనే వారికి కమల్,సెల్వం అనే ఇద్దరు వ్యక్తులు కన్పించారు.వెంటనే అటవీశాఖ అధికారులు వారి ఇద్దరిని పట్టుకుని తుపాకీ స్వాధీనంచేసుకున్నారు. ఆ తర్వాత వారిని విచారించగా వారు ఎలాంటి విషయాలు చెప్పలేదు. కాకపోతే వారిద్దరూ ఓహోటల్ నిర్వహిస్తూ చికెన్‌అమ్ముతున్నారు. దీంతో వారు గబ్బిలాల మాంసంతోనే చికెన్ చేస్తున్నట్లు అనుమానించిన స్థానికులు అదే నిజమై ఉంటుందని పోలీసులకు చెప్పారు. ఇలా పెద్ద ఎత్తున ఆరోపణలు రాగా పోలీసులు వారిద్దరినీ అరెస్ట్ చేశారు. అయితే ప్రస్తుతం వారు నోరు మెదపడం లేదని, తాముఎలాంటి తప్పు చేయడంలేదనిమాత్రమే చెబుతున్నారని పోలీసులు వివరించారు. ఈకేసును మరింతలోతుగా దర్యాప్తుచేసినతర్వాతే అసలువిషయాలు తెలుస్తాయని అంటున్నారు.

## సంక్షిప్తంగా..

### గాజాలో పాక్షిక కాల్పుల విరమణ



**డెయిర్ అల్-బలా, జూలై 28:** గాజాలో ఆకలి మరణాలతో ఇజ్రాయెల్ కొంత దిగివచ్చింది. జనాభా అధికంగా ఉన్న మూడు ప్రాంతాల్లో రోజుకు 10 గంటలపాటు కాల్పుల విరమణను అమలు చేయాలని నిర్ణయించింది. దీనిని ఆదివారం నుంచే అమలులోకి తెచ్చింది. గాజా సిటీ, డెయిర్ అల్-బలా, మువాసీ ప్రాంతాల్లో ఈ కాల్పుల విరమణను స్థానిక కాలమానం ప్రకారం.. ఉదయం 10 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకూ అమలు చేస్తున్నామని ఇజ్రాయెల్ సైన్యం వెల్లడించింది. దీని వల్ల ఆహారం అందడానికి మార్గం సుగమం అవుతుందని పేర్కొంది. ఇజ్రాయెల్ పాక్షిక కాల్పుల విరమణను ఐక్యరాజ్య సమితి ఆహార సంస్థ స్వాగతించింది. కానీ అవసరమైన వారందరికీ ఆహారం అందాలంటే విస్తృత కాల్పుల విరమణ అవసరమని అభిప్రాయపడింది. హమాస్‌కు వ్యతిరేకంగా గాజాలోని మిగిలిన ప్రాంతాల్లో దాడులు కొనసాగుతున్నాయని ఇజ్రాయెల్ వెల్లడించింది.

### విమానం గాల్లో ఉండగా.. పేల్చేస్తానంటూ కేకలు

**స్కాట్లాండ్, జూలై 28:** విమానం గాల్లో ఉండగా ఓ ప్రయాణికుడు అందరినీ భయభ్రాంతులకు గురిచేశాడు. తన వద్ద బాంబు ఉందని, దాన్ని పేల్చేస్తాననంటూ కేకలు వేశాడు. యుకెలోని స్కాట్లాండ్‌లో ఈ ఘటన చోటుచేసుకుంది. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. లుటన్ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి ఈజీజెట్ విమానం ఆదివారం సాయంత్రం గ్లాస్గోకు బయల్దేరింది. టేకాఫ్ అయిన కొద్దిసేపటి తరువాత ప్రయాణికుడు తన సీట్లో నుంచి లేచి గట్టిగట్టిగా కేకలు వేయడం మొదలుపెట్టాడు. 'నా దగ్గర బాంబు ఉంది. ఈ విమానాన్ని పేల్చేస్తా. అమెరికాకు చావు.. ట్రంప్‌నకు మరణం' అంటూ అరిచాడు. దీంతో ప్రయాణికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. అప్రమత్తమైన సిబ్బంది అతడిని పట్టుకొని బంధించారు. సమీపంలోని ఎయిర్‌పోర్టులో విమానాన్ని అత్యవసరంగా దించేశారు. ల్యాండ్ అవగానే నిందితుడిని పోలీసులకు అప్పగించారు.

### అత్యధిక కాలం యుపి సిఎంగా యోగి ఆదిత్యనాథ్

**లక్నో,జూలై 28:** ఉత్తరప్రదేశ్‌కు వరుసగా అత్యధిక కాలం ముఖ్యమంత్రిగా పనిచేసిన వ్యక్తిగా యోగి ఆదిత్యనాథ్ గుర్తింపు పొందారు. యుపికి వరుసగా అత్యధిక కాలం ముఖ్యమంత్రిగా పనిచేసిన వ్యక్తిగా ఇప్పటివరకు మాజీ సిఎం గోవింద్ వల్లభ్ పంత్ ఉన్నారు. ఇప్పుడు ఆయన రికార్డును యోగి ఆదిత్యనాథ్ బద్దలుకొట్టారు. గోవింద్ వల్లభ్ పంత్ వరుసగా 8 సంవత్సరాల 127 రోజులు ముఖ్యమంత్రిగా కొనసాగి, రాష్ట్రానికి వరుసగా అత్యధిక కాలం ముఖ్యమంత్రిగా పనిచేసిన వ్యక్తిగా ఆయన గుర్తింపు పొందారు. సోమవారంతో కలిపి యోగి ఆదిత్యనాథ్ వరుసగా 8 సంవత్సరాల 4 నెలల 10 రోజులు యూపి సిఎంగా కొనసాగారు. దాంతో గోవింద్ వల్లభ్ పంత్ రికార్డు బద్దలైంది. ఈ విషయాన్ని యుపి సిఎంవో వెల్లడించింది.

### అందుకే మీరు మరో 20 యేళ్లు ప్రతిపక్షంలోనే ఉంటారు!



**న్యూఢిల్లీ,జూలై 28:** కేంద్ర హోం మంత్రి అమిత్ షా పార్లమెంట్‌లో కోపంతో ఊగిపోయారు. విదే శాంగ మంత్రి ఎస్ జైశంకర్ లోక్‌సభలో ఆపరేషన్ సిందూర్ గురించి వివరణాత్మక సమాచారం ఇస్తున్న సమయంలో ప్రతిపక్షాలు ఆయన ప్రసంగానికి అడ్డుతగులుతున్న తరుణంలో కేంద్ర హోం మంత్రి అమిత్ షా లేచి నిలబడి ప్రతిపక్ష సభ్యులపై ఒకింత అసహనం వ్యక్తం చేశారు. అమిత్ షా మాట్లాడుతూ ప్రతిపక్షాలు భారత విదేశాంగ మంత్రిని నమ్మకుండా వేరే దేశాన్ని నమ్ముతా యనే వాస్తవాన్ని నేను వ్యతిరేకిస్తున్నాను. వారి (కాంగ్రెస్) పార్టీలో విదేశీయుల ప్రాముఖ్యతను నేను అర్థం చేసుకోగలను కానీ వారి పార్టీకి సంబంధించిన అన్ని విషయాలను ఇక్కడ సభలో రుద్దకూడదు. అందుకే మీరు మరో 20 ఏళ్లు ప్రతిపక్షంలోనే ఉంటారు. వారు మాట్లాడుతున్నప్పుడు, మేం ఓపికగా వింటున్నాం. నిన్న ఎన్ని అబద్ధాలు చెప్పారో నేను మీకు చెబుతాను. అయినప్పటికీ, విషం అనుకుని మేం అబద్ధాలు తాగాము. ఇప్పుడు మనం నిజం వినలేకపోతున్నాం. ఇంత తీవ్రమైన అంశం చర్చిస్తున్నప్పుడు, విదేశాంగ మంత్రి మాట్లాడుతున్నప్పుడు, ప్రతిపక్షం అంతరాయం కలిగించడం సముచితమా? అని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## ఉత్తరాంధ్ర ప్రాముఖ్యతను పెంచిన చంద్రబాబు

గొలుగొండ జులై 28 ప్రభాతవార్త



ఉత్తరాంధ్ర ప్రాముఖ్యతను మరొక్కసారి దేశం నలువైపులా వినిపించేలా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కృషి చేశారని బిసి కార్పొరేషన్ డైరెక్టర్ పుల్లేటికుర్తి రమేష్ అన్నారు. ఉత్తరాంధ్ర అభివృద్ధిలోనే కాకుండా పదవులు అధిరోహించడంలో కూడా ప్రాముఖ్యత సంతరించుకుందని ఈ సందర్భంగా అన్నారు. ఉత్తరాంధ్ర నాయకులకు గౌరవం కల్పించడంలో తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ ముందుందని మరొకసారి నిరూపించారు. ఈ ప్రాంతానికి ప్రత్యేకంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విజయనగరం జిల్లా సీనియర్ నాయకులు అశోక గజపతిరాజును గోవా గవర్నర్ గా నియమించేందుకు కృషి చేశారన్నారు. అలాగే రాష్ట్రంల చింతకాయల అయ్యన్నపాత్రుడుకు స్పీకర్ గా నియమించడం, కేంద్రంలో కింజరపు రామ్మోహన్ నాయుడు కేంద్ర విమానాయాన మంత్రిగా నియమించడం, సామాన్య కుటుంబానికి చెందిన కలిశెట్టి అప్పలనాయుడును ఎంపీని చేయడం జరిగిందన్నారు. ఇటువంటి ఘనత టిడిపికే దక్కుతుందన్నారు. అశోక్ గజపతిరాజు ఉత్తరాంధ్ర విద్యాసంస్థలకు,ఆలయాల అభివృద్ధికి వేల ఎకరాలు భూములు దానంగా ఇచ్చారన్నారు. నేడు నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో టిసిఎస్ కాగ్నిజెంట్ గూగుల్ డేటా సెంటర్లు విశాఖకు రావడం ఐటీ సెజ్ ఎన్టిపిసి భోగాపురం ఎయిర్పోర్ట్ నక్కపల్లి లో స్టీల్ ప్లాంట్ ఉత్తరాంధ్రలో నెలకొల్పడం ఉత్తరాంధ్ర గర్వంగా చెప్పుకోవచ్చు అన్నారు. ముఖ్యమంత్రి, ఐటీ మంత్రి నారా లోకేష్, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, బిజెపి ఓటమి నాయకత్వం వల్లే సాధ్యమైందన్నారు.

## సైబర్ నేరాలపై అవగాహన పెంచుకోవాలి: ఎస్ఐ వై.తారకేశ్వరరావు

గొలుగొండ జులై 28 ప్రభాతవార్త




సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కృష్ణదేవిపేట ఎస్సై వై.తారకేశ్వరరావు అన్నారు. గత రాత్రి గొలుగొండ మండలం లింగంపేట గ్రామంలో సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. జరుగుతున్న మోసాలపై ఎస్ ఐ మాట్లాడుతూ ఆశ చూపే మోసపూరిత కాల్స్, మత్తు ఎక్కించే మెసేజ్‌లతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. సామాజిక మాధ్యమాలు, ఫోన్లు, వాట్సాప్‌లో ప్రభుత్వ అధికారులు, పోలీసులు, సీబీఐ, కస్టమ్స్, బ్యాంకులు, విద్యుత్ శాఖ, భీమా సంస్థలు, కేవైసీ పేరుతో వస్తున్న ఫోన్ కాల్స్, మెసేజ్‌లపై ప్రజలు జాగ్రత్త వహించాలన్నారు. ఇటువంటి కాల్స్ కు స్పందించవద్దని,వాట్సాప్‌లో వచ్చిన లింకులను లైక్ చేయవద్దని ఎస్ఐ సూచించారు. గ్రామాల్లో దొంగతనాలపై జాగ్రత్తగా ఉండాలన్నారు. కొత్త వ్యక్తులు సంచరిస్తే తమకు వెంటనే సమాచారం ఇవ్వాలన్నారు. యువత చెడు వ్యసనాల బారిన పడకుండా ఖాళీ సమయంలో ఆటలు, పోటీ పరీక్షలపై దృష్టి సారించాలని సూచించారు. గ్రామాల్లో చిన్న చిన్న తగాదాలు సంభవిస్తే పెద్దల సమక్షంలో మాట్లాడుకుని సరిదిద్దుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సంతోష్ కుమార్, మాజీ సర్పంచ్ పరవాడ అప్పలనాయుడు, జనసేన మండల ప్రధాన కార్యదర్శి సాలాదులు ప్రసాద్ బాబు, డీలర్ స్వామి నాయుడు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సలాదుల దేవి, మరిసా దేవుడు, మద్దపు కాము నాయుడుగ్రామ పెద్దలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## విద్యా శక్తి కార్యక్రమానికి స్పందన

నక్కపల్లి, ప్రభాతవార్త



మండలంలోని చిన్నదొడ్డి గళ్ళు జిల్లా పరిషత్ ఉన్నత విద్యార్థుల కు మెరుగైన విద్యను అందించేందుకు విద్యా శక్తి కార్యక్రమాన్ని కి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఐఐటి మద్రాసు ప్రొఫెసర్ లు తో ప్రత్యేక బోధన తరగతులు నిర్వహించేందుకు గత సంవత్సరం ఒప్పందం కుదుర్చుకుంది. ప్రస్తుతం విద్యా సంవత్సరం నుంచి రాష్ట్ర వ్యాప్తంగా 5 వేలు పాఠశాలల్లో అమలు కు చర్యలు చేపట్టింది. ప్రతీ రోజు బడి ముగిసిన తరువాత ఐఎఫ్ పి పటేల్ ద్వారా సాయంత్రం 4 గంటలు నుండి 5 గంటలు వరకు జూమ్ ద్వారా ఆన్ లైన్ లో గణితం,సైన్స్, ఇంగ్లీషు సబ్జెక్టు లు బోధన చేస్తారు. దీనితోపాటు దీనితోపాటు కెరీర్ గైడెన్స్, వ్యక్తిత్వ వికాసం, యోగా పై కూడా తరగతులు నిర్వహిస్తారు. సోమ, మంగళవారం బుధవారం6,7 తరగతులు కు లెక్కలు, సైన్స్, ఇంగ్లీషు గురు, శుక్ర శని వారాలులెక్కలు, సైన్స్, ఇంగ్లీషు మద్రాసు ఐఐటి వెబ్ నా రు ద్వారా ప్రసారం ద్వారా విద్యార్థులకు చూపించి ప్రత్యేక బోధన చేస్తున్నారు.

## త్రైత సిద్ధాంత భగవద్గీత, కృష్ణాష్టమి ఊరేగింపు విశిష్టతపై ప్రచారం

నక్కపల్లి, ప్రభాతవార్త



త్రైత సిద్ధాంత ఆదికర్త శ్రీ శ్రీ శ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల వారి దివ్య ఆశీస్సులతో సోమవారం "త్రైతసిద్ధాంత ప్రబోధసేవాసమితి ఇందూజ్ఞానవేదిక రాజమండ్రి కమిటీ" ఆధ్వర్యంలో అనకాపల్లి జిల్లా, నక్కపల్లి గ్రామంలో త్రైత సిద్ధాంత ఆధ్యాత్మిక గ్రంథముల ఇందూ ధర్మ ప్రచారము కార్యక్రమాన్ని నిర్వహించారు. దేవుడే అవతరించి ఒక మనిషిగా జన్మిస్తే ఆయనను భగవంతుడు అని అంటాము. అలాంటి భగవంతుడే శ్రీకృష్ణుడు, ఆయనను మాత్రమే అందరూ దైవం గా గుర్తించాలని ఊరి లోని వారందరికీ ఎరుక పరచుటకు ఈ ఊరేగింపు కార్యక్రమం చేయడం జరుగుతుందని అన్నారు. పూర్వం శ్రీ కృష్ణాష్టమి 11 రోజుల పాటు చేసేవారు చివరిగా చవితి రోజున ఊరేగింపు చేసి ముగించేవారని, ప్రబోధ సేవా సమితి సభ్యులు తెలిపారు. శ్రీ కృష్ణ పరమాత్మ ఊరేగింపు చేసిన గ్రామంలో ప్రకృతి వైపరీత్యాలు, రోగ బాధలు ప్రజలకు ఉండవు అని పూర్వం పెద్దలు వివరించారు . కార్యక్రమంలో త్రైతసిద్ధాంతంప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక రాజమండ్రి కమిటీ సభ్యులు సోమ నాయుడు, నాగేశ్వరరావు, శ్రీనివాస్, రమాదేవిలు పాల్గొన్నారు.

## గుర్రం కుటుంబీకులను అభినందించిన హోం మంత్రి అనిత

- మంచినీటి సరఫరాకు ముందుకు వచ్చిన రామకృష్ణకు అభినందనలు

నక్కపల్లి, ప్రభాతవార్త



స్వచ్ఛమైన నీరు ప్రాణాధారం.. దాహార్తితో వున్న వారిని గుర్తించి వారి దాహాన్ని తీర్చేందుకు ఎస్. రాయవరం మండలం టిడిపి నాయకుడు గుర్రం రామకృష్ణ ముందుకు వచ్చారు. ఆదివారం కొరుప్రోలు పీఏసిఎస్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించారు. తనకు జన్మనిచ్చిన సొంత గ్రామానికి ఎంతో కొంత సాయం చేయాలన్న సదుద్దేశంతో జలప్రసాదాన్ని అందించేందుకు శ్రీకారం చుట్టారు. అడ్డరోడ్డు తిమ్మాపురం పరిసర గ్రామాల ప్రజలకు వాటర్ ట్యాంకర్ ద్వారా అవసరం అయినప్పుడు స్వచ్ఛమైన మంచినీరు అందించేందుకు సుమారు లక్ష 60వేలు వ్యయంతో వాటర్ ట్యాంక్ ను ఏర్పాటు చేశారు. హోం మంత్రి అనిత, అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్‌లు కలసి వాటర్ ట్యాంక్ ను ప్రారంభించారు. సొసైటీ అధ్యక్షులురామకృష్ణను అభినందించారు.

## మాకవరపాలెంలో చురుగ్గా పారిశుద్ధ్య పనులు

మాకవరపాలెం, జూలై 28, ప్రభాతవార్త



మండల కేంద్రం మాకవరపాలెంలో పారిశుద్ధ్య పనులు మెరుగ్గా కొనసాగుతున్నాయి. ఈ మేరకు ఆది,సోమవారాల్లో పంచాయతీ కార్యదర్శి సేవా బాలదొర మాకవరపాలెంలోని వారపు సంత విరివిగా జరిగే చేపల మార్కెట్లో పేరుకుపోయిన చెత్తను తొలగించారు. పారిశుద్ధ్య కార్మికుల సహాయంతో చెత్తాచెదారం తొలగించి శుభ్రం చేశారు. మాకవరపాలెంలో ప్రతి మంగళవారం వారపు సంత జరుగుతుంటుంది. వారపు సంత రోజు విపరీతమైన రద్దీతో ఉండే ప్రదేశాలు చెత్త చదవడంతో నిండిపోతుంటాయి. ప్రధానంగా మాకవరపాలెం కాంప్లెక్స్ ఎదురుగా ఉన్న చేపలు మార్కెట్లో పారిశుధ్యం అధ్వానంగా తయారవడంతో పంచాయతీ కార్యదర్శి ప్రత్యేక దృష్టి సారించారు. దీనిలో భాగంగా పారిశుద్ధ్య కార్మిక సహాయంతో రెండు రోజులపాటు మార్కెట్ శుభ్రం చేసే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా కార్యదర్శి బాలరాజు మాట్లాడుతూ చేపల మార్కెట్లో చిన్న చిన్న వ్యాపారులు చెత్తాచెదారం సమీప కాలువలో పడేస్తున్నారని దీనివల్ల కాలువ చెత్త నిల్వ ఉండిపోవడంతో తీవ్ర దుర్గంధం వెదజల్లుతుందని బాలరాజు అన్నారు. వ్యాపారస్తులు చెత్తాచెదారాన్ని ప్రత్యేకంగా సంచుల్లో వేసి పొందుపరచాలని చూపించారు. పారిశుద్ధ్య కార్మికులు చెత్తను సేకరించేందుకు వీలుగా వ్యాపారులు ప్రత్యేక ప్రదేశాల్లో మాత్రమే చెత్త వెయ్యాలని సూచించారు. ప్రస్తుతం వర్షాలు పడుతున్న తరుణంలో పంచాయతీలో పారిశుద్ధ్య పనులపై ప్రత్యేక దృష్టి సారించినట్లు బాలదొర తెలిపారు.

# పాపం.. జనసేన

- విస్సన్నపేట భూములపై జనసేన పాట్లుకూటమి
- ప్రభుత్వంలో చక్రం తిప్పుతున్న వైసీపీ నాయకులు
- అధికారంలో ఉన్నా చర్యలు తీసుకోలేని నిస్సహాయ స్థితి
- చర్యలు తీసుకోవాలంటూ జిల్లా కలెక్టర్‌కు వేడుకోలు

అనకాపల్లి, జూలై 28, ప్రభాతవార్త



పాపం...జనసేన పార్టీ పరిస్థితి తలచుకుంటే జాలి కలుగుతుంది. కూటమి ప్రభుత్వం అధికారంలో ఉండగా అనకాపల్లి నియోజకవర్గంలో వైసీపీ నాయకులు చక్రం తిప్పుతుంటే అధికారంలో ఉన్న జనసేన మాత్రం ప్రతిపక్ష పాత్ర పోషిస్తూ అక్రమాలపై ఫిర్యాదులు చేస్తుంది. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు వైసీపీ భూ దందాలపై పోరాడిన వీరు, అధికారంలోకి వచ్చినప్పటికీ ఇప్పటికీ పోరాటం చేస్తుండడం విచిత్రం. అనకాపల్లి నియోజకవర్గం, కశింకోట మండలం, విస్సన్నపేటలో భారీ స్థాయిలో భూ దందా జరిగిన విషయం అందరికీ తెలిసిందే. దీనిపై అప్పట్లో తెలుగు దేశం, జనసేన పార్టీలు పోరాటం చేసాయి. ఈ పోరాటాలను వైసీపీ ప్రభుత్వం పట్టించుకోలేదు. ప్రస్తుత ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కూడా స్వయంగా ఈ భూములను పరిశీలించి తాము అధికారంలోకి వచ్చాక విస్సన్నపేట భూ దందా నిగ్గు తేలుస్తామని అన్నారు. సీన్ కట్ చేస్తే....కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తి అయింది. అనకాపల్లి నియోజకవర్గంలో ఎమ్మెల్యే గా కొణతాల రామకృష్ణ కూడా ఉన్నారు. కానీ విస్సన్నపేట భూ వ్యవహారం మాత్రం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉంది. ఈ నేపథ్యంలో మూడు రోజుల క్రితం జనసేన పార్లమెంటు నియోజకవర్గం అధికార ప్రతినిధి దూలం గోపి జిల్లా కలెక్టర్ ను కలిసి విస్సన్నపేట భూములపై విచారణ జరిపి, ప్రభుత్వ భూముల ఆక్రమణలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేయడం విశేషం. విస్సన్నపేటలో భూ ఆక్రమణలకు పాల్పడింది ఎవరో అందరికీ తెలిసిందే. మరి చర్యలు ఎందుకు లేవు ? వైసీపీ నాయకులకు కొమ్ము కాస్తూ అక్రమాలను సక్రమాలుగా చేస్తున్న కూటమి నాయకుడు ఎవరు ? నిజాయితీగా ఉండే ఎమ్మెల్యే కొణతాల ఎందుకు ఈ విషయంలో మోనం వహిస్తున్నారు ? అవినీతి పరులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసే స్థాయిలో ఉండాల్సిన జనసేన విచిత్రంగా అధికారులకు వినతిపత్రం అందిస్తున్న స్థాయికి ఎందుకు వచ్చింది ? కూటమి ప్రభుత్వం లో వైసీపీ చక్రం...?కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా చక్రం మాత్రం వైసీపీ నాయకులు తిప్పుతుండడం అనకాపల్లి నియోజకవర్గం దుస్థితికి నిదర్శనం. ఇందుకు అతి పెద్ద ఉదాహరణ గా విస్సన్నపేట భూ దందా గురించి చెప్పవచ్చు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు విస్సన్నపేట భూములపై కూటమి పార్టీలు ఆందోళనలతో చాలా హంగామా చేసాయి. అక్కడ ప్రభుత్వ భూములు ఏ విధంగా అన్యాక్రాంతం అయ్యాయో టీడీపీ, జనసేన నాయకులు పూర్తి ఆధారాలతో అధికారులకు ఫిర్యాదు చేశారు. అప్పటి జిల్లా కలెక్టర్ కూడా అక్రమాలు జరిగాయని నిర్ధారించారు. మరి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది కాలం అయినా ఏ చర్యలు ఎందుకు తీసుకోలేదు ? ఎందుకంటే....ఈ అక్రమ వ్యవహారాన్ని సక్రమం చేస్తానంటూ ఒక మాజీ ఎమ్మెల్యే వైసీపీ నాయకులతో తెరచాటు మంత్రాంగం నడిపినట్లు విశ్వసనీయ సమాచారం. ఈ అక్రమాల్లో సదరు నాయకుడు ఒక వాటా తీసుకుని అంతా నేను చూసుకుంటా అని భరోసా ఇచ్చినట్లు భోగట్టా. అందుకే ఏడాది కాలం పూర్తి అయినా ఈ భూములపై ఎటువంటి చర్యలు లేనట్లుగా తెలుస్తుంది. కూటమి ప్రభుత్వంకు చెడ్డపేరు తీసుకువస్తున్న ఈ నాయకుని లీలలు అధిష్టానం దృష్టికి కూడా వెళ్లాయి. తెలుగు దేశం, జనసేన పార్టీల నాయకులు కూడా సదరు నాయకుని పై ఫిర్యాదులు చేయడంతో అధిష్టానం కు తలనొప్పి గా మారింది. ప్రస్తుతం సదరు నాయకునికి ఉన్న పదవిని పీకి పారేసి ఎటువంటి ప్రాధాన్యత లేకుండా చేయాలని అధిష్టానం నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం.

## అట్టడుగు కుటుంబాలకు అండగా నిలవడమే పి4

- భవిష్యత్తుకు బంగారు బాట పేద కుటుంబాలకు చేయూత
- చింతూరు ఐ టీ డి ఏ. పి ఓ. అపూర్వ భరత్

చింతూరు, జూలై 28, ప్రభాతవార్త




ఏపీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న పి 4 ద్వారా భవిష్యత్తుకు బంగారు బాట వేయడంతో పాటు పేద కుటుంబాలకు చేయూత లభిస్తుందని చింతూరు ఐటిడిఏ పిఓ అపూర్వ భరత్ అన్నారు. సోమవారం చింతూరు ఐటీడీఏ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏపీ ప్రభుత్వం పి 4 కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపడుతుందని, ఈ కార్యక్రమం భవిష్యత్తులో ఏపీని దేశంలో నెంబర్ వన్ గా నిలుపుతుందని ఆయన అన్నారు. చింతూరు ఐటీడీఏ పరిధిలోని 4 మండలాల పరిధిలో ఈ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మక నిర్వహిస్తున్నమని అన్నారు. చింతూరు మండలం నిమ్మలగూడెం గ్రామానికి చెందిన మూడవ తరగతి విద్యార్థి రుత్విక్ ని ఎడాప్ట్ చేసుకున్నానని, ఆ విద్యార్థి చదువు, ఇతర విషయాలలో తన సహకారం పూర్తిగా అందిస్తానని ఆయన అన్నారు. సమాజంలో 10 నుంచి 20 మంది కాస్త పై స్థాయిలో ఉన్న ప్రతి ఒక్కరు తమ తమ స్థాయిని బట్టి గ్రామాలు,లేదా కుటుంబాలు లేదా వ్యక్తులను దత్తత తీసుకొని ఆయా కుటుంబాలకు అండగా నిలబడి వారిని ఆదుకొని సమాజంలో వారు ఎదిగేలా కృషి చేయాలని ఆయన అన్నారు. మార్గదర్శిగా ఆన్లైన్లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని అట్టడుగు స్థాయిలో ఉన్న కుటుంబాలు, వ్యక్తులకు చేయూతనివ్వాలని ఆయన కోరారు. రాష్ట్రవ్యాప్తంగా గ్రామ, వార్డు, సచివాలయం పరిధిలో ఉన్న సమాచారం, సర్వే ప్రకారం బంగారు కుటుంబలను గుర్తించి వారి వివరాలను సమృద్ధి బంధనం ప్లాట్ ఫామ్ లో పొందుపరచడం జరుగుతుందని ఆయన అన్నారు. లబ్ధి పొందాల్సిన కుటుంబాలను, సహాయం చేసే కుటుంబాలను, అనుసంధానం చేయడమే పి 4 అని అన్నారు.ఇలా అట్టడుగునా ఉన్న 20 శాతం ప్రజలకు మేలు జరుగుతుంది అని, ప్రభుత్వం ప్రవేటు భాగస్వామ్యమై పేదరిక నిర్మూలన కోసం పనిచేయాల్సి ఉంటుందని ఆయన వివరించారు.దీని ద్వారా సమాజంలో ఆర్థిక అసమానతలు తొలగిపోతాయని ఆయన అన్నారు.ఏపీ ప్రభుత్వం చేపట్టిన 2047 నాటికి ఏపీలో పేదరికం ఉండకూడదని ఆ లక్ష్యంతోనే ప్రభుత్వం చేస్తున్న కృషీ లో అందరూ భాగస్వాములు కావాలని ప్రాజెక్ట్ అధికారి కోరారు.

## గెమ్మల. సుభాష్ మృతి కుటుంబానికి..టిడిపి పార్టీకి తీరని లోటు

.- టిడిపి డివిజన్ నాయకులు దారేల సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి

ముంచంగి పుట్టు, జూలై 28, ప్రభాతవార్త



అల్లూరి జిల్లా ముంచంగిపుట్టు మండలం కడుతుల గ్రామానికి చెందిన స్థానిక కాంట్రాక్టర్ టిడిపి కార్యకర్త గెమ్మల.సుభాష్ అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం తుది శ్వాస విడిచారు. ఈ విషయాన్ని తెలుసుకున్న టిడిపి డివిజన్ నాయకులు దారెల సర్పంచ్ పాంగి. పాండురంగ స్వామి సోమవారం కడుతుల గ్రామానికి చేరుకొని సుభాష్ పార్థివ దేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సంతాప సానుభూతి తెలియజేస్తూ సుభాష్ తెలుగుదేశం పార్టీకి చేసిన సేవలను గుర్తుకు తెచ్చుకున్నారు. అందరితో కలివిడిగా ఉంటూ ఆప్యాయంగా పలకరించి కలిసి మెలిసి ఉండేవాడని ఆయన టిడిపి పార్టీ పట్ల అభిమానంతో ఆయన యొక్క సహాయ సహకారం అందించే వాడని అలాంటి వ్యక్తి ఇటీవల అనారోగ్యంతో గీతం హాస్పిటల్ లో వైద్యం పొందుతూ తనువు చాలించడం ఆయన మాన మధ్య లేకపోవడం అందరికి తీరని లోటని పాండురంగ స్వామి అన్నారు.. ఈ కార్యక్రమంలో ముంచంగిపుట్టు టిడిపి మండల అధ్యక్షురాలు కిల్లో సన్యాసమ్మ, కిల్లో బలరాం, గడ్డంగి రామ్మూర్తి, లక్ష్మీపురం సర్పంచ్ కొర్ర. త్రినాధ్, కీరసాని లైకోన్, రాందాస్, సోనాదొర్ తో పాటు కుటుంబ సభ్యులు పాల్గొని సుభాష్ భౌతిక కాయానికి నివాళులు అర్పించారు.

## ఉపాధిహామీ పనుల్లో బినామీలకు చెక్..

- అమలులోకి వస్తున్న ముఖహాజరు

రాజవొమ్మంగి, జూలై 28, ప్రభాతవార్త



ఉపాధిహామీ పనులుల్లో ఒకరికి బదులు ఇంకొకరు చేసే పద్ధతికి చెక్ పెట్టడానికి రంగం సిద్ధం అయ్యింది. కేంద్ర ప్రభుత్వం ఈ కొత్త పద్ధతిని అమలులోకి తీసుకొని వస్తుంది. ఇప్పటికే అధికారులు రాష్ట స్థాయిలో శిక్షణను పొందారు. ఉపాధిహామీ వేతనదారులు ఇ. కె. వై. సి తప్పనిసరి. దీనితో బాటు ముఖ హాజరు తప్పనిసరిగా వేయాల్సి ఉంటుంది. ప్రతీ రోజు పనికి వచ్చిన వెంటనే పెషియల్ హాజరు వేయాలి. ఉపాధిహామీ పథకంలో జరిగే అన్ని పనుల్లో ముఖ హాజరు తప్పనిసరి. హాజరు ఉన్నవారికి మాత్రమే వేతనాలు ఇవ్వబడతాయి. గతంలో ఎన్.యం.యం.ఎస్ హాజరుకేవలం కమ్యూనిటీ పనులకు మాత్రమే ఉపయోగించడం జరిగేది. ఈ విషయంపై విజయవాడలో శిక్షణను పొందటం జరిగిందని, క్షేత్రస్థాయి సిబ్బంది శిక్షణ పొందాల్సి ఉందని ఏ. పి. డి. సి. బి.సురేష్ కుమార్ అన్నారు. ఉపాధి హామీ పథకంలో అవినీతికి అవకాశం లేకుండా చేయాలని కేంద్ర ప్రభుత్వం ముఖ హాజరుని ఆగస్టు నుండి అమలు చేయనున్నట్లు సమాచారం. ఇక మీదట అన్ని పనులకు ఎన్. యం. యం ఎస్ హాజరు వేయాల న్నారు. జిల్లాలో 430 పంచాయితీల్లో 2.58 లక్షలు జాబ్ కార్డులు ఉం డగా 1.92 లక్షలు కుటుం బాలకు చెందిన 3.33లక్షల మంది వేతనదారులు జిల్లా మొత్తం ఈ ఏడాది పనికి వస్తున్నారు.

## చంద్రబాబు సారథ్యంలో ఉత్తరాంధ్ర నేతలకు అత్యున్నత గౌరవం

- విధ్వాంశం నుండి అభివృద్ధి వైపు అడుగేస్తూన్న ఉత్తరాంధ్ర
- మాజీ మంత్రి అరకు పార్లమెంట్ అధ్యక్షులు రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్

పాడేరు,జూలై28, ప్రభాతవార్త




ఉత్తరాంధ్రను అభివృద్ధి చేయడంలోనే కాదు అక్కడి నాయకులను ప్రోత్సహించడంలో తెలుగు దేశం పార్టీ ముందుంటుందనీ జిసిసి చైర్మన్ కిడారి శ్రావణ్ అన్నారు. విశాఖపట్నం జిల్లా రాష్ట్ర గిరిజన సహకార సంస్థ కార్యాలయం లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో పాల్గొన్న మాజీ మంత్రి అరకు పార్లమెంట్ అధ్యక్షులు,జిసిసి చైర్మన్ కిడారి శ్రావణ్ మాట్లాడుతూ ఉత్తరాంధ్రను అభివృద్ధి చేయడంలోనే కాదు అక్కడి నాయకులను ప్రోత్సహించడంలో కూడా తెలుగు దేశం పార్టీ ముందుంటుందన్న విషయం మరోసారి స్పష్టమైంది. వెనబడిన ఉత్తరాంధ్ర నుంచి అశోక్ గజపతి రాజుకి గోవా గవర్నర్ గా పదవి రావడం, కింజరపు రామ్మోహన్ నాయుడుని కేంద్ర విమానాయాన మంత్రిని చేయడం, సామాన్య కుటుంబం నుంచి వచ్చిన సాధారణ కార్యకర్త కలిశెట్టి అప్పలనాయుడును ఎంపీగా చేయడం తెలుగు దేశం పార్టీకే సాధ్యం. అశోక్ గజపతి రాజు కు గవర్నర్ పదవి రావడం ఉత్తరాంధ్ర ప్రజలకు గర్వకారణం లాంటింది. ఉత్తరాంధ్రలో విద్యాసంస్థల స్థాపనకు, ఆలయాలకు వేల ఎకరాలను దారదత్తం చేసిన అశోక్ గజపతి రాజు ని గత వైసీపీ ప్రభుత్వం మానసిక క్షోభకు గురిచేసింది. నీతి నిజాయతీలకు నిలువుటద్దంలా ఉన్న అశోక్ గజపతి రాజు ని అక్రమ కేసులు పెట్టి వేధించారన్నారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో ఉత్తరాంధ్రను దోచుకోవడమే తప్ప ఇక్కడి నాయకులకు గౌరవం ఇవ్వలేదు. ఇక్కడి ప్రజల అభివృద్ధిని పట్టించుకోలేదు. గత టీడీపీ ప్రభుత్వం తీసుకొచ్చిన పరిశ్రమలను కూడా ఉత్తరాంధ్ర నుంచి జగన్ రెడ్డి అండ్ ముఠా తరిమేసింది కానీ నేడు ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు సారథ్యంలో ఉత్తరాంధ్ర అభివృద్ధి పథంలో దూసుకుపోతుంది. ప్రపంచ ప్రఖ్యాత కంపెనీలు టీసీఎస్, కాగ్నిజాంట్, గూగుల్ డేటా సెంటర్లు విశాఖకు తరలివచ్చాయి. విశాఖలో ఐటీ సెజ్, ఎన్టీపీసీ గ్రీన్, భోగాపురం ఎయిర్ పోర్ట్, విశాఖ స్టీల్ ప్లాంట్, విశాఖ రైల్వేజోన్ ఇలా ఉత్తరాంధ్రకు ఒక్క ఏడాదిలోనే సాధించారు. ఉత్తరాంధ్ర పరిశ్రమల అభివృద్ధి కోసం ఉత్తరాంధ్ర సుజల స్రవంతి పథకానికి నిధులు కేటాయించారు.ఇది ఉత్తరాంధ్ర జిల్లాలపై, ఉత్తరాంధ్ర ప్రజలపై సిఏం నారా చంద్రబాబు చూపిస్తున్న ఆదరణ, అభిమానానికి నిదర్శనం అని అన్నారు.

## హైదరాబాద్ టు అరకు వెన్నెల సాహస సైకిల్ యాత్ర

- ఒంటరిగా 44 రోజులు 1300 కిలోమీటర్ల సైకిల్ యాత్ర
- అరకులో నేచర్స్ నెస్ట్, చట్టు మోహన్ ఘన స్వాగతం: వసతి సౌకర్యం కల్పించిన నేచర్ నెస్ట్ రిసార్ట్

అరకులోయ, జులై 28, ప్రభాతవార్త



నేటి సమాజం లో పట్టుదల ఉంటే మహిళలు దేనినైనా సాధించవచ్చుని నిరూపించింది 19 ఏళ్ల వెన్నెల. హైదరాబాద్ మాచారెడ్డి ప్రాంతాని కి చెందిన వెన్నెల అనే యువతి మహిళా సాధికారతే లక్ష్యంగా, మహిళలు దేనిలోను తీసుపోరు అని నిరూపించేందుకై గత 44 రోజుల క్రితం హైదరాబాద్ లో ఒంటరిగా సైకిల్ సాహస యాత్రను ప్రారంభించింది. 13 వందల కిలోమీటర్ల సుదూర ప్రయాణం తరువాత వెన్నెల ఆదివారం రాత్రి అరకు లోయకు చేరుకుంది. సైకిల్ యాత్రలో ఒడిదిడుకులను ఎదుర్కొంటూ అరకులోయకు చేరుకున్న వెన్నెల కు నేచర్స్ నెస్ట్, ఏ ఎస్ పి చట్టు మోహన్, జనసేన పార్టీ నాయకుడు చిరంజీవి నేతృత్వంలో స్వామి, నరేష్, తరుణ్ లు ఘన స్వాగతం పలికారు. అలాగే నేచర్ నెస్ట్ యాజమాన్యం నియాజ్ , వినోద్, హుస్సేన్ , బుజ్జి లు వెన్నెల కు వసతి, భోజన సదుపాయాలను కల్పించి తన మానవతాదృక్పథాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా తనను కలిసిన విలేకరులతో వెన్నెల మాట్లాడుతూ హైదరాబాద్ టు అరకు సైకిల్ యాత్ర తనలో పట్టుదలను పెంచిందన్నారు. మహిళా సాధికారతపై దృష్టి పెట్టి సైకిల్ యాత్రను ప్రారంభించినట్లు తెలిపింది. తన యాత్ర పాడేరు మీదుగా హైదరాబాద్ చేరుకుంటుందని, అడుగడుగున తనకు సహాయ సహకారాలు అందాయని, పెట్రోల్ బంక్ నిర్వాహకులు ఎంతగానో సహకరించారని తెలియజేసింది. 44 రోజుల సైకిల్ యాత్రలో తిరుపతి , అందాల అరకు ప్రాంతాలు తన ఎంతగానో ఆకట్టుకున్నాయని ఈ సందర్భంగా వెన్నెల తెలిపింది. వాహన చోదకులు హెల్మెట్ ను తప్పనిసరిగా వినియోగించాలని, మందు సేవించి వాహనాలు నడపరాదని వెన్నెల విజ్ఞప్తి చేసింది. కాగా భారతదేశం మొత్తం సైకిల్ యాత్ర చేపట్టాలని, ప్రపంచంలో ఉన్న ఎత్తైన ఏడు పర్వతాలను అధిరోహించాలన్నదే తన కళ ని వెన్నెల తెలిపింది. ఇంతటి విజయానికి తన కుటుంబ సభ్యులు అందించిన ప్రోత్సాహం మరువలేనిదని, ఇది మహిళా స్ఫూర్తి, పట్టుదలకు ఆదర్శంగా నిలుస్తుందని భావిస్తున్నట్లు వెన్నెల చెప్పింది.

## పాడేరు అమ్మవారిని దర్శించుకున్న డి.వి. సత్యనారాయణ

పాడేరు,జూలై 28, ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రైవేట్ ఎలక్ట్రికల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు డి.వి. సత్యనారాయణ, ఉపాధ్యక్షులు కే పాల్ రాజు, ప్రధాన కార్యదర్శి కే. శ్రీహరి రావు, తిరుపతి అధ్యక్షులు బిసి హరీష్, నారాయణ, మల్లికార్జునరావు ఉత్తరాంధ్ర జిల్లాల అరస్ట్యదేవత,మన్యాప్రజల ఇలవేల్పు పాడేరు శ్రీశ్రీశ్రీ మోదకొండమ్మ అమ్మవారి మరియు శ్రీ ఉమా నీలకంఠేశ్వర స్వామి సమేత రాజరాజేశ్వరి గిరి కైలాస్ ఆలయంలో దర్శించుకొన్నారు. అల్లూరి జిల్లా గౌరవ అధ్యక్షులు కొట్టగుల్లి రామారావు ఆధ్వర్యంలో ఆలయ సాంప్రదాయ పద్ధతిలో ప్రధాన అర్చకులు టి. సుబ్రమణ్య శర్మ, ఉప్పల రామం పంతులుగారు ఆశీర్వచనాలు ఇచ్చి, అమ్మవారి చిత్రపటాన్ని బహుకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు వంతల గోవిందరాజు, కోశాధికారి మఠం స్వామినాయుడు, పాడేరు అధ్యక్షులు పొట్లూరి బబ్లు, సర్ మండ వరప్రసాద్, జి కృష్ణారావు, ఎన్.కార్తిక్ సభ్యులు పాల్గొన్నారు.

## కిండంగి గ్రామంలో టిడిపి తొలి అడుగు కార్యక్రమం

పాడేరు, జూలై 28, ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం పాడేరు మండలం కిండంగి పంచాయితీ కేంద్రంలో టిడిపి మహిళా విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొర్రా విజయ రాణి ఆద్వర్యంలో సోమవారం నిర్వహించారు. కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో చేపట్టిన సంక్షేమ పథకాలు,చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు,రాష్ట్రానికి వస్తున్న పెట్టుబడులు తదితర అంశాలపై కరపత్రం అందజేసి ఇంటింటికీ వెళ్లి బొర్రా విజయరాణి విస్తృతంగా ప్రచారం చేసారు.ఈ కార్యక్రమంలో టిడిపి మహిళలు,గ్రామస్తులు పాల్గొన్నారు.

## సంజీవనగరంలో సంచార వైద్య శిబిరం

రాజవొమ్మంగి, జూలై 28, ప్రభాతవార్త



సంజీవనగరంలో సోమవారం జడ్డంగి పి. హెచ్. సి వైద్యాధికారి పర్యవేక్షణలో సంచార చికిత్స వైద్య శిభిరాన్ని నిర్వహించారు. యం. ఎల్ హెచ్. పి రమ్య 36 మందికి వై ద్య పరీక్షలను చేసి మందులను ఇచ్చారు. ఈకార్యక్రమంలో యం. ఎల్. హెచ్. పి రమ్య, ఎంపిహెచ్. ఇ. ఓ నాగవాసు, ఏ. ఎన్. యం కొరకూటి లక్ష్మి, 104 డి. ఇ. ఓ శ్రీనివాస్, పైలట్ శివకనకరాజు, ఆశ వర్కర్ చేపా లక్ష్మి పాల్గొని వైద్యసేవలకు సహకారాన్ని అందిం చారు. 29 తేదీ మంగళవారం తాళ్లపాలెం, 30 తేదీ బుధవారం దొనెలపాలెం గ్రామాల్లో సంచార వై ద్య శిభిరాలు నిర్వహించడం జరుగుతుందని డి. ఇ. ఓ శ్రీనివాస్ అన్నారు.

## ఇంటర్మీడియట్ సంస్కరణలు,మార్పులపై అవగాహన

పాడేరు,జూలై28, ప్రభాతవార్త



ఈ విద్యా సంవత్సరం లో బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ వారు చేపట్టిన సంస్కరణలు ,మార్పులకు సంబంధించి జిల్లా లోని అన్ని మేనేజ్మెంట్ జూనియర్ కళాశాలల ప్రిన్సిపల్స్ కు అవగాహన సమావేశం పాడేరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సోమవారం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా ఇంటర్మీడియట్ విద్యా శాఖ అధికారీ సొంటేన భీమ శంకర రావు మాట్లాడుతూ సంస్కరణలో భాగంగా సిలబస్ ను సెంట్రల్ సిలబస్ కు అనుకూలంగా రివిజన్ చెయ్యటం జరిగిందన్నారు.24 సబ్జెక్ట్స్ తో కొత్త గ్రూప్ కాంబినేషన్ సబ్జెక్ట్స్ పరిచయం చేయటం జరిగిందన్నారు.మార్క్స్ డిస్ట్రిబ్యూషన్ 2,4,6,8 గా కొన్ని సబ్జెక్ట్స్ కి కొత్తగా పరిచయం చేసారన్నారు. ప్రశ్న పత్రం తయారీలో కొన్ని సబ్జెక్ట్స్ లో మార్పులు తీసుకురావటం జరిగిందన్నారు. ఇంటర్ విద్యా కమిషనర్ ఆదేశాల మేరకు అవగాహన సమావేశం నిర్వహించామన్నారు.ఈ విషయాలపై కళాశాలల్లో కూడా తప్పనిసరిగా విద్యార్థులకు అవగాహన కల్పించాలని ప్రిన్సిపల్స్ కు ఆదేశించామని భీమ శంకర రావు తెలిపారు. ఈ సమావేశానికి జిల్లాలో ఉన్న అన్ని మేనేజ్మెంట్ కళాశాలల ప్రిన్సిపల్స్ పాల్గొన్నారు.



# ప్రజలకు అవగాహన కల్పించి స్మార్ట్ మీటర్లు బిగించండి : విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి

విశాఖపట్నం ప్రతినిధి, జూలై 28, ప్రభాతవార్త

ప్రజల్లో అపోహలు తొలగించి, ప్రయోజనాలపై విస్తృత అవగాహన కల్పించాల్సి ఉందని సోమవారం జరిగిన ఈపీడీసీఎల్ అధికారుల సమీక్షలో రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. స్మార్ట్ మీటర్ల వినియోగం వల్ల కలిగే బహుళ ప్రయోజనాలను వివరించి.. ప్రజలను ఒప్పించిన 8వ పేజీలో

# రెండు రోజుల్లో పీ-4 మార్గదర్శుల మ్యాపింగ్ పూర్తి కావాలి

## పీజీఆర్ఎస్ వినతుల పరిష్కారంలో మనసు పెట్టి పని చేయాలి : జిల్లా కలెక్టర్ హరేంధిర్ ప్రసాద్




విశాఖపట్టణం ప్రతినిధి, జూలై 28, ప్రభాతవార్త

రెండు రోజుల్లో పీ-4 మార్గదర్శుల మ్యాపింగ్ ప్రక్రియ పూర్తి కావాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ అధికారులకు నిర్దేశించారు. పారిశ్రామిక వేత్తలు, స్వచ్ఛంద సేవకులు, ఇతర వ్యాపార కార్యకాలాపాల నిర్వహించే వారిని గుర్తించి బంగారు కుటుంబాలకు మ్యాపింగ్ చేయాలని చెప్పారు. సమాజంలో ఎగువ స్థాయిలో ఉన్న వారంతా, దిగువ స్థాయిలో ఉన్నవారిని దత్తత తీసుకునేలా ప్రోత్సహించాలని, తగిన సహకారం అందించాలని సూచించారు. సోమవారం కలెక్టరేట్ మీటింగు హాలులో జరిగిన పీజీఆర్ఎస్ కార్యక్రమంలో భాగంగా ముందుగా అధికారులతో సమీక్షించారు. గతంలో ప్రజల నుంచి వచ్చిన వినతులు, పరిష్కార తీరు గురించి ఆరా తీశారు. నివేదికలను బేరీజు వేస్తూ అధికారులు చేపట్టాల్సిన చర్యలను సూచించారు. ప్రజలు సంతృప్తి చెందే విధంగా అధికారులు వ్యవహరించాలని, ఫిర్యాదులకు నాణ్యమైన రీతిలో పరిష్కారం చూపాలని ఆదేశించారు. రోజుకో గంట పీజీఆర్ఎస్ కోసం కేటాయించాలని, ప్రజా ఫిర్యాదుల పరిష్కారంలో మనసు పెట్టి పని చేయాలని కలెక్టర్ హితవు పలికారు. ఆయనతో పాటు జేసీ కె.మయూర్ అశోక్, జిల్లా రెవెన్యూ అధికారి బీహెచ్ భవానీ శంకర్, భీమిలి ఆర్డీవో సంగీత్ మాధుర్ ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. వివిధ విభాగాల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# భూ కబ్జాలపై ప్రత్యేక దృష్టి



## ప్రభుత్వ స్థలాలు కబ్జా చేస్తే.. కబ్జాదారులపై చర్యలు : రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్

విశాఖపట్నం ప్రతినిధి, జూలై 28, ప్రభాతవార్త

రాష్ట్రంలో భూ కబ్జాలపై ప్రత్యేక దృష్టిసారించి బాధితులకు న్యాయం జరిగేలా చూస్తామని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు. సోమవారం ఉదయం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్, జిల్లా జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్‌లతో కలసి రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ పాల్గొని ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. అనంతరం మీడియా సమావేశంలో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం సుపరిపాలన ఇవ్వాలనే లక్ష్యంతో ముందుకు వెళ్తుందన్నారు. విశాఖలో భూ సమస్యలు ఎక్కువగా ఉన్నాయని, ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అధికంగా గత ప్రభుత్వంలో కబ్జా కాబడిన భూములకు సంబంధించి ఫిర్యాదులు వస్తున్నాయని పేర్కొన్నారు. విశాఖ లో జరిగిన భూ కబ్జాలపై రెవెన్యూ విభాగం ప్రత్యేక రిపోర్ట్ తయారు చేస్తుందన్నారు. విశాఖలో ఎంతోకాలంగా ఉన్న పంచ గ్రామాల సమస్యకు సంబంధించి త్వరలో పరిష్కారం రాబోతోందని వివరించారు. రాష్ట్రంలో అన్ని ప్రాంతాలలో అవకాశాలకు అనుగుణంగా అభివృద్ధి చేస్తున్నామని, అందులో భాగంగా విశాఖపట్నం ఐటీ హబ్ గా తయారు కాబోతోందని పేర్కొన్నారు. సాత్వ వంటి సంస్థలు విశాఖ లో పెట్టుబడులు పెట్టడానికి ముందుకు వస్తున్నాయని వెల్లడించారు.రానున్న రోజులలో విశాఖ అత్యున్నత స్థానంలో ఉండబోతుందని చెప్పారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ప్రజల వద్దకు వెళ్లి సమస్యలను తెలుసుకుంటున్నామన్నారు. ప్రేవేటు భూములు 22ఏ లో పెట్టకూడదని సీఎం చంద్రబాబు ఇప్పటికే చెప్పారని గుర్తు చేశారు. భూ సమస్యకు కోసం ప్రత్యేక పాలసి తీసుకువచ్చి పరిష్కరించాలని ఆలోచన చేస్తున్నామన్నారు. త్వరలో విశాఖ లో మెట్రో పనులు ప్రారంభం కానున్నట్లు మంత్రి వెల్లడించారు. విద్యాశాఖ మంత్రి లోకేష్ విద్య లో విప్లవాత్మక మార్పులు తీసుకొస్తున్నారని చెప్పారు. కూటమి ప్రభుత్వం పై ఉన్న నమ్మకం తో పెట్టుబడిదారులు రాష్ట్రం వైపు చూస్తున్నారని అన్నారు. గడచిన సంవత్సర కాలంలో అనేక ప్రజా సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. సీఆర్ జెడ్ నిబంధనల ప్రకారం సముద్ర తీర ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తున్నామన్నారు. ఆంధ్రప్రదేశ్ లో పెట్టుబడులు పెట్టడానికి పలు సంస్థలు ఆసక్తి చూపుతున్నాయని అన్నారు.

# ప్రతీ కార్యకర్తను పార్టీ గుండెల్లో పెట్టుకుంటుంది

## జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్సీ నాగబాబు





8లో

# గడువులోగా బృహత్ ప్రణాళిక రహదారులు పూర్తి చేయాలి

## ప్రజా దర్బార్‌కి వచ్చిన వినతులు పరిష్కరించేందుకు చొరవ చూపాలి : వీఎంఆర్డీఏ చైర్మన్ ప్రణవ్ గోపాల్, కమిషనర్ విశ్వనాధన్



విశాఖపట్నం ప్రతినిధి, జూలై 28, ప్రభాతవార్త

బృహత్ ప్రణాళిక ప్రకారం భోగాపురం ఎయిర్ పోర్టుకు అనుసంధానించే రహదారుల నిర్మాణ పనులు గడువులోగా పూర్తి చేయాలన వీఎంఆర్డీయే చైర్మన్ ఎంవి ప్రణవ్ గోపాల్, కమిషనర్ కెఎస్ విశ్వనాధన్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం కార్యాలయ సమావేశమందిరంలో రహదారుల నిర్మాణ పనులపై సమీక్షించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలమేరకు మాస్టర్ ప్లాన్ అనుగుణంగా ఇప్పటి కొన్ని పనులు చేపట్టగా మిగిలిన రహదార్ల పనులను త్వరలోనే ప్రారంభించేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. నిర్మాణ నాణ్యతలో ఎలాంటి రాజీ వద్దని ఆదేశించారు. అనంతరం సమావేశ మందిరంలో జరిగిన ప్రజా దర్బార్‌కి పలువురు బాధితులు మాస్టర్ ప్లాన్ పై పలు వినతులు సమర్పించారు. చైర్మన్ ప్రణవ్ గోపాల్, కమిషనర్ విశ్వనాధన్ స్వయంగా బాధితుల నుంచి వినతులు స్వీకరించారు. వారి సమస్యలు తెలుసుకోని సంబంధిత అధికారులతో మాట్లాడి ఆయా ఫిర్యాదులను, వినతులను సత్వరమే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పరిశ్రమలకి లే అవుట్లను నిర్మించాలని, సబ్బవరం కోడూరులను అనుసంధానించే బృహత్ ప్రణాళిక రహదార్లను నిర్మించాలని పలువురు తమ వినతులు సమర్పించారు. మెట్రో రైలు ప్రాజెక్ట్ వివరాలను చైర్మన్ అధికారులను అడిగి తెలుసుకొన్నారు. ప్రజా దర్బార్‌కి మొత్తం 10 వినతులు రాగా వాటిలో ప్లానింగ్ -6, పరిపాలన- 2, ఇంజనీరింగ్ -2 విభాగాలకు సంబంధించిన వినతులు వచ్చాయి. జాయింట్ కమిషనర్ కె రమేశ్, కార్యదర్శి మురళీ కృష్ణ, సిపిఓ శిల్ప, ప్రధాన ఇంజనీర్ వినయ్ కుమార్, పర్యవేక్షక ఇంజనీర్లు భవానీ శంకర్, బలరామరాజు తదితరులు పాల్గొన్నారు.

# అర్ధరాత్రి పోలీస్ స్టేషన్లలో సీపీ బాగ్చి ఆకస్మిక తనిఖీలు

## ఒక పీఎస్ తలుపులు మూసివేత.. మరో పీఎస్ సెంట్రీ సిబ్బంది నిద్ర -మెమోలు ఇవ్వాలని ఏసీపీలను ఆదేశించిన వైనం



(విశాఖ క్రైమ్ - ప్రభాత వార్త)

శాంతి భద్రతల పరిరక్షణ, సిబ్బంది అప్రమత్తతను పరిశీలించడంలో భగంగా ఆదివారం అర్ధరాత్రి సమయంలో విశాఖ నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి ద్వారకా, ఫోర్త్ టౌన్ పోలీస్ స్టేషన్లను ఆకస్మికంగా సందర్శించి తనిఖీలు చేసారు. శాంతి భద్రతల పరిరక్షణ, నేరాలను అదుపు చేయడంలో సిబ్బంది పని తీరును తెలుసుకోవాలని అకస్మాత్తుగా పోలీస్ స్టేషన్లకు వెళ్లిన సీపీ ఒక్కసారిగా ఖంగు తిన్నారు. ద్వారకా పోలీస్ స్టేషన్లో నిబంధనలకు విరుద్ధంగా తలుపులు మూసి ఉంచినట్లు గుర్తించారు. మరోవైపు ఫోర్త్ టౌన్ పోలీస్ స్టేషన్ సెంట్రీ సిబ్బంది నిద్రపోతున్నట్లు గుర్తించారు. విధుల పట్ల నిర్లక్ష్యంగా ఉండటం చూసి ఆయన తీవ్ర ఆగ్రహానికి గురయ్యారు. ఈ క్రమంలో వారికిమెమోలు ఇవ్వాలని ఏసీపీలను సీపీ బాగ్చి ఆదేశించారు. అనంతరం బ్లూకోల్ట్స్, పెట్రోలింగ్ వాహనాలు, రాత్రి సమయంలో విధులలో ఉన్న సిబ్బందితో మాట్లాడారు.రాత్రి సమయంలో విధుల్లో మరింత శ్రద్ధగా పనిచేయాలని, తద్వారా అక్రమ రావణాలు, వివిధ రకాల అసాంఘిక కార్యకలాపాలను అణిచివేయవచ్చన్నారు. రాత్రి సమయంలో పనిచేసే ఉద్యోగులు, మహిళలు, ఇతరులు ఎటువంటి ఇబ్బందులు పడకుండా చూసుకోవాలన్నారు. అత్యవసర సహాయం కోసం వచ్చే ఫోన్ కాల్స్‌కు తక్షణమే స్పందించి, బాధితులకు సత్వర న్యాయం అందించాలన్నారు.

# హైదరాబాద్ టు అరకు వెన్నెల సాహస సైకిల్ యాత్ర

## ఒంటరిగా 44 రోజులు - 1300 కిలోమీటర్ల సైకిల్ యాత్ర -అరకులో నేచర్స్ నెస్ట్, చట్టు మోహన్ ఘన స్వాగతం - వసతి సౌకర్యం కల్పించిన నేచర్ నెస్ట్ రిసార్ట్

అరకులోయ, జులై 28, ప్రభాతవార్త

నేటి సమాజంలో పట్టుదల ఉంటే మహిళలు దేనినైనా సాధించవచ్చని నిరూపించింది 19 ఏళ్ల వెన్నెల. హైదరాబాద్ మాచారెడ్డి ప్రాంతానికి చెందిన వెన్నెల అనే యువతి మహిళా సాధికారతే లక్ష్యంగా, మహిళలు దేనిలోను తీసుపోరు అని నిరూపించేందుకై గత 44 రోజుల క్రితం హైదరాబాద్‌లో ఒంటరిగా సైకిల్ సాహస యాత్రను ప్రారంభించింది. 13 వందల 8వ పేజీలో



# వైద్య మోసం కాదు.. బిడ్డల అక్రమ రవాణా

## సృష్టి ఫెర్టిలిటీ అరాచకాలు -రూ.90 వేలకు కొనుగోలు చేసి రూ.40 లక్షలకు శిశువు అమ్మకం -రాజస్థాన్ దంపతుల ఫిర్యాదుతో మోసాలు బట్టబయలు -ఇతరుల వీర్యాలతో గర్భాలు -డా. నమ్రతతో పాటు 8 మందిని అరెస్ట్ -దర్యాప్తులో సంచలన విషయాలు -విశాఖలో నిర్వహించిన తనిఖీల్లో కీలక ఆధారాలు లభ్యం -2023లోనే లైసెన్సులు ముగిసిన యథేచ్ఛగా నిర్వహణ -డా.నమ్రతకు నమ్మిన బంటుగా విశాఖ మేనేజర్ కళ్యాణి -పేద మహిళలకు డబ్బు ఆశ చూపించడంలో కీలకమైన నెట్ వర్క్ -లోతుగా దర్యాప్తు చేస్తున్న పోలీసులు



8లో

## హైదరాబాద్ టు అరకు ..

7వ తరువాయి ..

కిలోమీటర్ల సుదూర ప్రయాణం తరువాత వెన్నెల ఆదివారం రాత్రి అరకు లోయకు చేరుకుంది. సైకిల్ యాత్రలో ఒడిదిడుకులను ఎదుర్కొంటూ అరకులోయకు చేరుకున్న వెన్నెల కు నేచర్స్ నెస్ట్, ఏ ఎస్ పి చట్టు మోహన్, జనసేన పార్టీ నాయకుడు చిరంజీవి నేతృత్వంలో స్వామి, నరేష్, తరుణ్‌లు ఘన స్వాగతం పలికారు. అలాగే నేచర్ నెస్ట్ యాజమాన్యం నియాజ్ , వినోద్, హుస్సేన్, బుజ్జిలు వెన్నెలకు వసతి, భోజన సదుపాయాలను కల్పించి తన మానవతాదృక్పథాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా తనను కలిసిన విలేకరులతో వెన్నెల మాట్లాడుతూ హైదరాబాద్ టు అరకు సైకిల్ యాత్ర తనలో పట్టుదలను పెంచిందన్నారు. మహిళా సాధికారతపై దృష్టి పెట్టి సైకిల్ యాత్రను ప్రారంభించినట్లు తెలిపింది. తన యాత్ర పాడేరు మీదుగా హైదరాబాద్ చేరుకుంటుందని, అడుగడుగున తనకు సహాయ సహకారాలు అందాయని, పెట్రోల్ బంక్ నిర్వాహకులు ఎంతగానో సహకరించారని తెలియజేసింది. 44 రోజుల సైకిల్ యాత్రలో తిరుపతి , అందాల అరకు ప్రాంతాలు తన ఎంతగానో ఆకట్టుకున్నాయని ఈ సందర్భంగా వెన్నెల తెలిపింది. వాహన చోదకులు హెల్మెట్ ను తప్పనిసరిగా వినియోగించాలని, మందు సేవించి వాహనాలు నడపరాదని వెన్నెల విజ్ఞప్తి చేసింది. కాగా భారతదేశం మొత్తం సైకిల్ యాత్ర చేపట్టాలని, ప్రపంచంలో ఉన్న ఎత్తైన ఏడు పర్వతాలను అధిరోహించాలన్నదే తన కళ ని వెన్నెల తెలిపింది. ఇంతటి విజయానికి తన కుటుంబ సభ్యులు అందించిన ప్రోత్సాహం మరువలేనిదని, ఇది మహిళా స్ఫూర్తి, పట్టుదలకు ఆదర్శంగా నిలుస్తుందని భావిస్తున్నట్లు వెన్నెల చెప్పింది.

## ప్రతీ కార్యకర్తను పార్టీ గుండెల్లో పెట్టుకుంటుంది..

విశాఖపట్నం ప్రతినిధి, జూలై 28, ప్రభాతవార్త

ప్రతి కార్యకర్తను జనసేన పార్టీ గుండెల్లో పెట్టుకుని చూసుకుంటుందని జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్సీ నాగబాబు అన్నారు. సోమవారం జనసేన పార్టీ విశాఖ నగర అధ్యక్షులు, దక్షిణ నియోజకవర్గం శాసనసభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్ ఆధ్వర్యంలో సీతంపేట పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనసేన పార్టీ కార్యకర్తలు వైసీపీ పార్టీ అరాచకాలపై పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. మరో 20 సంవత్సరాలు వైసిపికి అవకాశం లేదని తెలిపారు. కూటమి సమన్వయంతో సమర్థవంతంగా పరిపాలిస్తుందని, చిన్న లోపాలు ఉంటే వాటిని సమన్వయ కమిటీ పరిష్కరిస్తుందని తెలిపారు. తాను ఎటువంటి పదవి మీద ఆశ లేదని కార్యకర్తగా పనిచేయడం ఇష్టం అని తెలిపారు. అదేవిధంగా ఉత్తరాంధ్రలోనే ఉంటూ నెలలో ఐదు నుంచి పది రోజులు ఉత్తరాంధ్ర జనసేన కార్యకర్తలతో అందుబాటులో ఉంటానని తెలిపారు. జనసేనకు దామాషా ప్రకారం నామినేట్ పదవులు వస్తాయని మరి కొద్ది రోజుల్లో జనసేన సభ్యత్వ నమోదు కూడా ప్రారంభం చేస్తామని తెలిపారు. కూటమి సమన్వయంతో ప్రతి ఒక్కరికి మేలు జరుగుతుందని తెలిపారు. అంతకుముందు ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ ఇంకా ఐదు సంవత్సరాలు ఎమ్మెల్సీ పదవి మిగిలి ఉండగానే జనసేన పార్టీలోకి రావడానికి ముఖ్య కారణం నాగబాబు అని, ఆయన వలనే ఈరోజు నేను ఎమ్మెల్యేగా అత్యధిక మెజార్టీతో గెలిచానని తెలిపారు. జనసేన పార్టీకి, పవన్ కళ్యాణ్‌కి రుణపడి ఉంటానని తెలిపారు. కార్యక్రమంలో రూరల్ అధ్యక్షులు పెందుర్తి శాసనసభ్యులు రమేష్ బాబు, వివిధ హోదాల్లో ఉన్న జనసేన పార్టీ శ్రేణులు, జన సైనికులు, వీర మహిళలు, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## రిజిస్ట్రేషన్ ప్రక్రియలోనే ఆస్తి పన్నుల పేరు మార్పు

### ఆగస్టు 1 నుంచి ప్రక్రియ ప్రారంభం -ఆస్తి పన్ను పేరు మార్పుకై జీవీఎంసీకి దరఖాస్తులు అవసరం లేదు -జీవీఎంసీ అదనపు కమిషనర్ డి.వి.రమణమూర్తి



విశాఖపట్నం జూలై 28 ప్రభాతవార్త

రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో ఆస్తులు రిజిస్ట్రేషన్ జరిగే ప్రక్రియలోనే ఆస్తి పన్నుల పేరు మార్పు జరిపే విధానాన్ని ప్రజల సౌకర్యార్థం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కల్పించిందని జీవీఎంసీ అదనపు కమిషనర్ డి.వి. రమణమూర్తి పేర్కొన్నారు. సోమవారం ఆయన జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ ఆదేశాల మేరకు జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలోని సమావేశ మందిరంలో రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లోనే ఇకపై ఆస్తి పన్నులు పేరు మార్పు జరిగే విధి విధానాలపై రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ డిఐజి జి.బాలకృష్ణ, జీవీఎంసీ డిసిఆర్ ఎస్. శ్రీనివాసరావు, లతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జీవీఎంసీ అదనపు కమిషనర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ పరిధిలో భూములు, భవనములు , అపార్ట్మెంట్లు కొనుగోలు ప్రక్రియలో భాగంగా ఇకపై సంబంధిత రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లోని జీవీఎంసీ అసెస్మెంట్ కలిగిన ఆస్తులకు ఆస్తి పన్నుల పేరు మార్పు ఆటోమేటిక్ గా జరిపే అవకాశాన్ని ప్రభుత్వం ప్రజల సౌకర్యార్థం కల్పించిందని ఆయన అన్నారు. సంబంధిత ఆస్తులు రిజిస్ట్రేషన్ జరిగిన అనంతరం ఇకపై జీవీఎంసీ కార్యాలయానికి రాకుండానే ఎటువంటి దరఖాస్తు, దస్తావేజులు ఇవ్వకుండానే ఇంటి పన్నుల పేరు మార్పు చేసుకునే అవకాశం కల్పించిందని తెలిపారు. ఈ ప్రక్రియ ఆగస్టు 1, 2025 నుండి జీవీఎంసీ పరిధిలో అమలవుతుందన్నారు. ఆస్తులు కొనుగోలు సమయంలో కొనుగోలుదారులు రిజిస్ట్రేషన్ సమయంలోనే సంబంధిత సబ్ - రిజిస్టర్ కార్యాలయంలో ఆస్తి పన్ను పేరు మార్పుకు సంబంధించి జీవీఎంసీ కి చెల్లించవలసిన మ్యుటేషన్ చార్జీలు చెల్లించవలసి ఉంటుందన్నారు. రిజిస్ట్రేషన్ పూర్తయిన వెంటనే జీవీఎంసీ రికార్డులలో ఆటోమేటిక్‌గా ఆస్తి యజమాని పేరున ఆస్తి పన్ను పేరు మార్పు జరుగుతుందన్నారు. అసెస్మెంట్ నెంబర్ కలిగి రిజిస్ట్రేషన్ జరిగిన ఆస్తులకు, ప్లాట్లకు ఈ విధానం వర్తిస్తుందన్నారు. ఈ విధానం ద్వారా నగర ప్రజలు అత్యంత విలువైన సమయం ఆదాతో పాటు జీవీఎంసీ లేదా జోనల్ కార్యాలయాల వద్దకు వెళ్లవలసిన అవసరం ఉండదని, కావున నగర ప్రజలు ఈ అద్భుత సౌలభ్యం గమనించేలా జీవీఎంసీ రెవెన్యూ విభాగం, రిజిస్ట్రేషన్ కార్యాలయాల అధికారులు, ఉద్యోగులు అందరికీ అవగాహన కల్పించాలని అదనపు కమిషనర్ తెలిపారు. అనంతరం రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ డిఐజి జి.బాలకృష్ణ, డిప్యూటీ కమిషనర్ రెవెన్యూ ఎస్.శ్రీనివాసరావు మాట్లాడుతూ రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో జరగబోయే రిజిస్ట్రేషన్ కు సంబంధించి ఆస్తిపన్నుల పేర్లు మార్పు జరిగే ప్రక్రియపై రిజిస్ట్రేషన్ కార్యాలయాలకు వచ్చిన వారికి, అలాగే జీవీఎంసీ పరిధిలో గల ఆస్తి పన్నుదారులకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ ప్రక్రియ పై అవగాహన కల్పించాలని సబ్ రిజిస్ట్రర్లకు ,జీవీఎంసీ రెవెన్యూ అధికారులకు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో విశాఖపట్నం జిల్లా రిజిస్ట్రార్ ఉపేంద్ర రావు, అనకాపల్లి జిల్లా రిజిస్ట్రార్ మన్మధరావు జివిఎంసి రెవెన్యూ ఆఫీసర్లు, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు, జీవీఎంసీ పరిధిలోని సబ్ - రిజిస్టర్లు పాల్గొన్నారు.

## వ్యవసాయ ఉత్పత్తులకు మార్కెటింగ్ ప్రధాన లక్ష్యం

### ప్రకృతి వైపరీత్యాలపై రైతులకు ముందస్తు సమాచారం ఇవ్వాలి -రైతు సదస్సులు ఏర్పాట్లు వేగవంతం చేయండి: జిల్లా కలెక్టర్ ఎ.ఎస్.దినేష్ కుమార్



పాడేరు,జూలై29, ప్రభాతవార్త

వ్యవసాయ ఉత్పత్తులకు మార్కెటింగ్ ప్రధాన లక్ష్యమని, ప్రకృతి వైపరీత్యాలపై రైతులకు ముందుగా సమాచారం అందజేయాలని జిల్లా కలెక్టర్ ఎ.ఎస్. దినేష్ కుమార్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అగ్రి స్టాక్ పై జిల్లా స్థాయి కమిటీ నిర్వహణకు సంబంధించి మార్కెటింగ్, మార్క్ ఫెడ్, మత్స్య, ఉద్యాన, సెరీకల్చర్, ఇరిగేషన్, ఇన్సూరెన్స్ తదితర సంబంధిత శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. సమావేశంలో మార్కెటింగ్, మార్క్ ఫెడ్, మత్స్య, ఉద్యాన, సెరీకల్చర్, ఇరిగేషన్, ఇన్సూరెన్స్ శాఖల అధికారులు శాఖా పరంగా చేపడుతున్న టెక్నాలజీ వివరించారు. జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ డ్రోన్, మార్కెటింగ్ విలేజ్ మ్యాపింగ్, జియో ట్యాగింగ్ భవిష్యత్తులో తీసుకోబోయే టెక్నాలజీ పై ఆరాతీశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు కిసాన్ క్రెడిట్ కార్డులపై ఆరాతీశారు. క్రెడిట్ కార్డు ట్రాంజక్షన్స్ జరిగేలా చర్యలు చేపట్టాలన్నారు. పోర్టబుల్ సెన్సార్ సోయిల్ మిషన్ ద్వారా మంచి ఫలితాలు వస్తాయన్నారు. రైతుకు అందుబాటులో సులభతరమైన టెక్నాలజీని అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు. ప్రకృతి వ్యవసాయం పై అవగాహన కల్పించాలని, రైతులను తిప్పకుండా మంచి టెక్నాలజీ సౌకర్యాలు అందించేలా చూడాలన్నారు. సంజీవినీ ఎన్జిఓ దేవుళ్ళు మాట్లాడుతూ డేటా బేస్ సరిలేక ఇంకా ఈ క్రాప్ పూర్తి స్థాయిలో జరగటం లేదని అందుకోసం అన్ని శాఖల సమన్వయంతో ఒక ప్రత్యేక డ్రైవ్ చేపడితే మంచి ఫలితాలు రావడానికి అవకాశం ఉందన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ ఫీడర్స్ ఉపయోగించితే ఫలితాలు వస్తాయన్నారు. కొత్త కొత్త టెక్నాలజీ ద్వారా అభివృద్ధి ఉందన్నారు. కాఫీ బోర్డు యాప్ లో రిజిస్టర్ అయినవారికి సమయానికి సమాచారం వాయిస్ మెసేజ్ అందించాలన్నారు. మార్కుఫెడ్, ఇన్సూరెన్స్ నిర్వహణలపై సమీక్షించారు. రైతు సదస్సులు నిర్వహణకు ఏర్పాట్లు వేగవంతం చేయాలని అందుకు కావలసిన ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. అధిక స్థాయిలో రైతులు రైతు సదస్సులకు హాజరైయేలా చూడాలన్నారు. ఈ సమావేశానికి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జాయింట్ కలెక్టర్ డా. ఎం.జె. అభిషేక్ గౌడ, చింతూరు ప్రాజెక్ట్ అధికారి అపూర్వ భరత్, రంపచోడవరం ప్రాజెక్ట్ అధికారి కె. సింహాచలం పాల్గొన్నారు. సమావేశంలో సిపిఓ పివిఎల్ ప్రసాద్, ఉద్యాన అధికారి కె.వి.ప్రకాష్ బాబు, జిల్లా వ్యవసాయాధికారి ఎస్.బి.ఎస్. నంద్, మత్స్య శాఖ అధికారి పి. శ్రీనివాస రావు వివిధ శాఖల అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ప్రజలకు అవగాహన కల్పించి స్మార్ట్ మీటర్లు బిగించండి..

7వ తరువాయి ..

తర్వాతే వాటిని అమర్చాలని సంబంధిత అధికారులను రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆదేశించారు. ప్రజల్లో అపోహలను తొలగించి సంపూర్ణ అవగాహన కల్పించాలని సూచించారు. ఉత్తరాంధ్ర పర్యటనలో భాగంగా సోమవారం సాయంత్రం ఈపీడీసీఎల్ పరిధిలోని విద్యుత్ శాఖ అధికారులతో విశాఖ పట్టణంలోని నోవాటెల్ హోటల్లో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. స్మార్ట్ మీటర్ల వినియోగం, ప్రయోజనాలు తదితర అంశాలపై సమీక్షించారు. ప్రణాళికాయుత కార్యక్రమాలు, ప్రత్యేక క్యాంపెయిన్లు నిర్వహించటం ద్వారా స్మార్ట్ మీటర్ల వినియోగంపై ప్రజల్లో సానుకూల దృక్పథాన్ని కల్పించాలని సూచించారు. సోషల్ మీడియాలో జరిగే దుష్ప్రచారాలపై తగిన విధంగా స్పందించాలని హితవు పలికారు. ప్రజల సందేహాలను పూర్తిగా నివృత్తి చేసిన తర్వాతే మీటర్ల బిగింపు ప్రక్రియ చేపట్టాలని చెప్పారు. అలాగే రాష్ట్రంలో వ్యవసాయ కనెక్షన్లకు స్మార్ట్ మీటర్లు అమర్చటం లేదని ఈ సందర్భంగా మంత్రి స్పష్టం చేశారు. కేవలం పరిశ్రమలు, వాణిజ్య వినియోగదారులకు మాత్రమే అమలు చేస్తున్నట్లు తెలిపారు. స్మార్ట్ మీటర్ల విధానాన్ని వివరించేందుకు, ప్రజల్లో ఉన్న అపోహలను తొలగించేందుకు డిస్కమ్‌లు ముందుకు రావాలని ఆదేశించారు. గృహ వినియోగదారులకు స్మార్ట్ మీటర్లు బిగించే ముందు చెక్ మీటర్లతో ప్రజల సందేహాలు నివృతి చేయాలని మంత్రి సూచించారు. ఈపీడీసీఎల్ సీఎండీతో కలిసి వివిధ అంశాలపై సమీక్షించిన ఆయన తాజా నివేదికలపై స్పందించారు. వాటి ప్రకారం డిమాండ్కు అనుగుణంగా విద్యుత్ సరఫరాకు సజావుగా జరుగుతోందని, వ్యవసాయ ప్రాధాన్యత గల 11 జిల్లాల్లో రైతులకు నిరంతరాయంగా 9 గంటల పాటు విద్యుత్ సరఫరా సమర్థంగా కొనసాగుతోందని గుర్తు చేశారు. ఉమ్మడి విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల్లో లోవోల్టేజీ సమస్యను అధిగమించాలని అధికారులను ఆదేశించారు.

### మౌలిక సదుపాయాలను మెరుగుపరచాలి... సూర్యఘర్‌కు ప్రాధాన్యత ఇవ్వాలి

విద్యుత్ మౌలిక సదుపాయాలను మరింతగా మెరుగుపరచాలని మంత్రి సూచించారు. సరఫరాలో అంతరాయాలు, తక్కువ వోల్టేజ్ సమస్యలను అధికారులు గమనించి వెంటనే పరిష్కరించాలన్నారు. ఆర్డీఎస్-ఎస్ పనుల పురోగతిపై ఆరా తీసిన ఆయన పలు ప్రాజెక్టుల అమలును వేగవంతం చేయాలని సూచించారు. స్థానిక కాంట్రాక్టర్ల సేవలు వినియోగించుకోవాలన్నారు. ఆర్డీఎస్ఎస్ మొదటి దశ పనులు విజయవంతంగా పూర్తయ్యిన తరువాతే రెండో దశకు కేంద్ర నిధులు విడుదలవుతాయని అధికారులకు గుర్తు చేశారు. ప్రధాన మంత్రి సూర్యఘర్ పథకం అమలులో ఏలూరు, విశాఖ, పశ్చిమ, తూర్పు గోదావరి జిల్లాలు వరుస క్రమంలో ఉన్నాయని, మరింత ప్రణాళికాయుతంగా ఆ ప్రాంతాల్లో చర్యలు చేపట్టాల్సి ఉందని పేర్కొన్నారు. ముఖ్య మంత్రి ఆదేశాల మేరకు ప్రతి నియోజకవర్గంలో కనీసం 10 వేల సూర్య ఘర్ సోలార్ కనెక్షన్లు అమర్చాలని ఈ సందర్భంగా అధికారులను ఆదేశించారు. సమావేశంలో విప్, ఎంఎల్సీ వేపాడ చిరంజీవి, ఏపీఈపీడీసీఎల్ సీఎండీ ఇమ్మడి పృథ్వీతేజ్, సంస్థ డైరెక్టర్లు, సీజీఎంలు, ఇతర సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

## వైద్య మోసం కాదు..




(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

సృష్టి టెస్ట్ ట్యూబ్ బేబీ సెంటర్ అరాచకాలు, మోసాలు అన్నీ ఇన్నీ కావు.. ఒక్కొక్కటిగా వెలుగుచూస్తున్నాయి.. ఐవీఎఫ్ పద్ధతిలో పిల్లలు పుట్టించకుండా.. బయటి పిల్లలను అద్దె గర్భం ద్వారా పుట్టించామని నమ్మించి రూ.40 లక్షలు వసూలు చేసినట్టు పోలీసులు తేల్చడంతో బిడ్డల అక్రమ రవాణాగా నిర్ధారణ అయ్యింది.. రాజ స్థాన్ దంపతుల ఫిర్యాదుతో ఈ విషయం బయ టపడింది. ఇప్పటికే డాక్టర్ నమ్రతతో పాటు 8 మందిని అరెస్ట్ చేశారు. సికింద్రాబాద్‌లోని సృష్టి ఆసుపత్రికి అలాగే విశాఖలో ఉన్న ఆసుపత్రికి కూడా అనుమతులు లేవని అధికారులు తెలిపారు.

### రాజస్థాన్ దంపతులను మోసగించిన తీరు..

రాజస్థాన్‌కు చెందిన ఒక దంపతులు ఆన్‌లైన్‌లో సృష్టి టెస్ట్ ట్యూబ్ సెంటర్ గురించి తెలుసుకుని డాక్టర్ నమ్రతను సంప్రదించారు. సరోగసి (అద్దె గర్భం) పద్ధతిలో పిల్లలు పుట్టించడానికి రూ.30 లక్షలు అవుతుం దని నమ్రత వారికి చెప్పింది. దీంతో దంపతులు విజయవాడ వెళ్లి, అక్కడ తమ శాంపిల్స్ ఇచ్చారు. సరోగసి కోసం అద్దె గర్భం మోసే మహిళ దొరికిందని డాక్టర్ వారికి నమ్మబలికింది.కొన్ని నెలల తర్వాత బాబు పుట్టాడని ఆ జంటకు డాక్టర్ నమ్రత చెప్పింది. సిజేరియన్ ద్వారా డెలివరీ అయిందని అబద్ధం చెప్పి.. అదనంగా మరో రూ.10 లక్షలు వసూలు చేసింది. దీంతో మొత్తం రూ.40 లక్షలు దంపతుల నుంచి లాగే సింది. అయితే.. కొన్ని నెలల తర్వాత ఆ బాబు పోలికలు ఆ దంపతులకు అనుమానాస్పదంగా అనిపిం చాయి. దీంతో వారు డీఎన్ఏ టెస్ట్ చేయాలని డాక్టర్‌ను కోరారు. ఇందుకు నమ్రత అస్సలు ఒప్పుకోలేదు. దాంతో దంపతులు ఢిల్లీలో డీఎన్ఏ టెస్ట్ చేయించారు. ఆ పరీక్షలో ఆ బిడ్డ తమకు చెందినది కాదని.. మరొకరి డీఎన్ఏగా తేలడంతో దంపతులు డాక్టర్ నమ్రతను నిలదీశారు. దీంతో బాధితులు పోలీసులను ఆశ్రయించారు.. ఈ మేరకు సృష్టి టెస్ట్ ట్యూబ్ సెంటర్‌కు సరైన అనుమతులు లేవని, ఆ ఆస్పత్రి రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్లకు 2021లోనే గడువు తీరిందని పోలీసులు కనుగొన్నారు. 2020లోనే వారి అనుమతులు ముగిశాయని, ఆసుపత్రి మూసేస్తున్నామని వారు చెప్పారని.. క్లోజింగ్ సర్టిఫికెట్ కూడా ఇచ్చామని, అయినా అక్రమంగా టెస్ట్ ట్యూబ్ బేబీ సెంటర్‌ను నడుపుతున్నారని డిఎమ్ అండ్ హెచ్ఓ అధికారులు స్పష్టం చేసారు. సెంటర్‌లో థియేటర్, అనస్థీషియా ల్యాబ్, బెడ్స్, 7 రకాల అనాలసిస్ చేసే ఎక్విప్‌మెంట్ ఉన్నాయని, డస్ట్ బిన్ చెక్ చేస్తే రెగ్యులర్ ప్రాసెస్ చేస్తున్నట్లు ఆధారాలను పోలీసులు సేకరించారు. డాక్టర్ నమ్రతపై రెండు రాష్ట్రాల్లో 10కి పైగా కేసులు ఉన్నాయని, ఐవీఎఫ్ ఫెయిల్యూర్, సరోగసిలో అక్రమాలు వంటి కేసులు ఉన్నా యని పోలీసులు పేర్కొన్నారు. ఈ కేసులో ఇంకా చాలా మందికి పాత్ర ఉందని పోలీసులు అనుమానాలు వ్యక్తం చేసారు. డా.నమ్రత చేసింది నిజానికి సరోగసి కాదనీ ,వేరే మహిళకు పుట్టిన బిడ్డను తీసుకొచ్చి, సరోగసి ద్వారా మీకు పుట్టిన బిడ్డ అని రాజస్థాన్ దంపతులను నమ్మించిందనీ, ఢిల్లీకి చెందిన ఒక గర్భిణిని ఫ్లైట్‌లో వైజాగ్ తీసుకొచ్చి, అక్కడ డెలివరీ చేసి, ఆమెకు పుట్టిన బిడ్డను ఆ రాజస్థాన్ దంపతులకు ఇచ్చినట్టు, ఆ బిడ్డను వద్దనుకున్న ఆ మహిళకు రూ.90 వేలు చెల్లించినట్లు పోలీసులు గుర్తించామన్నారు.

### విశాఖలో కూడా సృష్టి ఫెర్టిలిటీ సెంటర్లో అనేక మోసాలు

సికింద్రాబాద్ సృష్టి ఫెర్టిలిటీ సెంటర్‌లోనే కాదు విశాఖలో మహారాణిపేట పీఎస్ పరిధిలోని ఉన్న సృష్టి ఫెర్టిలిటీ సెంటర్లో కూడా అనేక అరాచకాలు మోసాలు జరిగినట్టు పోలీసుల దర్యాప్తు ఒక్కొక్కటిగా వెలుగు చూస్తున్నాయి. విశాఖలోనూ మహారాణిపేట పీఎస్ పరిధిలోని సెంటర్లో అధికారులు తనిఖీలు నిర్వహించారు. 2023లోనే వీటి లైసెన్సు ముగిశాయి. అయినా కూడా రెండు ఫ్లోర్లలో అనధికార సెంటర్లు నడుపుతున్నట్లు గుర్తించారు. అక్కడి మేనేజర్ కళ్యాణిని అదుపులోకి తీసుకుని కీలక రికార్డులు స్వాధీనపర్చుకున్నారు.ఇక్కడా ఇతర డాక్టర్ల లైసెన్సు మీద నమ్రత నడిపిస్తున్న దందా బయటపడింది. విశాఖ సృష్టి ఫెర్టిలిటీ సెంటర్లో మేనేజర్గా పని చేసిన కల్యాణి అరాచకాలు ఇప్పుడు వెలుగులోకి వచ్చాయి. పేద మహిళలకు డబ్బు ఆశ చూప డంలో కల్యాణి నెట్‌వర్క్ కీలకమని, వాళ్లకు బ్రెయిన్వాష్ చేయడంలో కల్యాణి సిద్ధహస్తురాలిగా మారిందని పోలీసులు గుర్తించారు. 2020 నుంచి నమ్రతతో కలిసి పని చేస్తున్న కల్యాణి.. గతంలో ఓ ఆసుపత్రిలో నర్సు గా పనిచేసింది. ఈ ఐదేళ్లలో నర్సు నుంచి ఏకంగా ఓ యూనిట్ మేనేజర్‌గా ఆమె ఎదిగడం కొసమెరుపు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు దుర్మరణం



(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

ఆనందపురం పోలీస్ స్టేషన్ పరిధిలో రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు మృతి చెందాడు.. గిడిజాల సమీపంలో సోమవారం మధ్యాహ్నం జరిగిన రోడ్డు ప్రమాద వివరాలు ఇలా ఉన్నాయి, పెందుర్తి మండలం వేపగుంటలోని ముత్యమాంబ కాలనీకి చెందిన మామిడి ప్రదీప్ అలియాస్ పండు (26) మోటార్ సైకిల్‌పై పద్మనాభం నుండి నేలకుండిల వైపు వస్తుండగా, గిడిజాల వద్ద అతని వాహనం అదుపుతప్పి చెట్టును ఢీకొంది. ఈ ఘటనలో ప్రదీప్ తలకు తీవ్ర గాయాలు కావడంతో సంఘటన స్థలంలోనే మరణించాడు. ప్రదీప్ మద్దిలపాలెం ఆర్టీసీ డిపోలో కాంట్రాక్ట్ బేసిస్‌పై మెకానిక్‌గా పనిచేస్తున్నాడు. ప్రమాద సమాచారం అందుకున్న ఆనందపురం సీఐ వాసునాయుడు ఆదేశాల మేరకు ఎస్ఐ శివ సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. మృతుడు తండ్రి శ్రీను ఇచ్చిన ఫిర్యాదు మేరకు మృతదేహాన్ని భీమిలి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

## తనడ్కెసన్ బ్యూటీ అంబాసిడర్ దీపికపదుకొనే

విశాఖపట్నం, జూల్కై 28, ప్రభాతవార్త

గ్లోబల్ టెక్నాలజీ కంపెనీ డ్కెసన్ తన డ్కెసన్ బ్యూటీ అంబాసిడర్ దీపికా పదుకొనేతో కలిసి తన కొత్త ది డిఫరెన్స్ ఈజ్ డ్కెసన్ క్యాంపెయిన్‌ను ప్రారంభించామని ప్రకటించింది. అన్ని జట్టు రకాల వ్యక్తులను ప్రత్యేకమైన సెల్ఫ్ ఎక్స్‌ప్రెషన్ ప్రభావాన్ని ఆస్వాదించమని జట్టును సాధించమని డ్కెసన్ ఆహ్వానిస్తోంది మేనేజింగ్ డ్కెరెక్టర్ అంకిత్ జ్కెన్ మాట్లాడుతూ ది డిఫరెన్స్ ఈజ్ డ్కెసన్ అనేది వ్యక్తిత్వాన్ని స్వీకరిస్తూ ఉన్నతీకరించే క్యాంపెయిన్ ఆవిష్కరణ బలోపేతం చేస్తుంది. అనుబంధం కలిగిన ఏకైక మల్టీ స్టైలర్ డ్కెసన్ ఎయిర్‌వ్రాస్ టిఎం స్ట్రెయిట్‌నర్ స్కాల్ఫ్ హెల్త్ కోసం సూపర్ సోనిక్ న్యూరల్ ఈ క్యాంపెయిన్ దేశవ్యాప్తంగా వివిధ మీడియా ప్లాట్‌ఫామ్ లలో అందుబాటులో ఉంది. శిరోజాలకు నష్టం వాటిల్లని ఆరోగ్యకరమైన స్టైలింగ్ కోసం కొత్త కొలమానాలను నిర్ధేశిస్తుంది.

## విశాఖ సిపి పిజిఆర్‌ఎస్‌కు118 ఫిర్యాదులు



(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

విశాఖ నగర పోలీస్ కమిషనర్ ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమానికి 118 ఫిర్యాదులు అందాయి.. సోమవారం సిపి ప్రత్యక్షముగా పోలీసు కాన్ఫరెన్స్ హాల్లో నగర సబ్-డివిజన్ ఏ.సి.పి లు మరియు పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్లు, ఎస్సైలు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొనీ, ఫిర్యాదులు స్వీకరించారు. ఫిర్యాదులను పరిశీలించి ఫిర్యాదిదారులతో స్వయంగా మాట్లాడారు. పోలీసు అధికారులతో తక్షణమే వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడి, సమస్యకు సంబంధించి, చట్టపరంగా తగిన చర్యలు తీసుకోవాలని, ఫిర్యాదిదారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించవలసినదిగా ఆదేశాలు ఇచ్చారు.ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి జి ఆర్ ఎస్) కార్యక్రమంలో ఫిర్యాదుదారులు ఇచ్చిన ఫిర్యాదులలో కుటుంబ కలహాలు, భూ వివాదాలు, భార్య భర్తల గొడవలు, మోసానికి సంబంధించినవి మరియు సివిల్ కేసుల విషయం సంబంధించిన ఫిర్యాదులు ఉన్నాయి.

## 25లక్షల మందికి అదనంగా తల్లికి వందనం

### భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు



విశాఖపట్నం, జూలై28, ప్రభాతవార్త

రాష్ట్రంలో 25లక్షల మంది విద్యార్థులకు అదనంగా తల్లికి వందనం పథకం అందించామని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు చెప్పారు. ఇంటికి ఒక్కరు చొప్పున వైసీపీ ప్రభుత్వం 42లక్షలమందికి అమ్మ ఒడి ఇవ్వగా కూటమి ప్రభుత్వం ఇంట్లో ఎంతమంది పిల్లలుంటే అంతమందికి తల్లికి వందనం ఇవ్వాలనే సత్సంకల్పంతో 67లక్షల మందికి అందించడం జరిగిందని వివరించారు. పద్మనాభం మండలం తుని వలస గ్రామంలో సోమవారం ఇంటింటికి వెళ్లి సుపరిపాలనలో తొలి అడుగు ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మట్లాడుతూ ఏపీ కంటే ధనిక రాష్ట్రాల్కెన మహారాష్ట్ర, గుజరాత్ తమిళనాడు, తెలంగాణ రూ. 700నుంచి రూ.2వేల పెన్షన్ మాత్రమే ఇస్తుండగా పేదల కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు రూ.4వేల నుంచి రూ. 15వే లచొప్పున ఫెన్సన్స్ అందిస్తుండడం ఒక చరిత్రగా అభివర్ణించారు. ఆగస్టు 15నుంచి మహిళలు ఆర్టీసీ బస్సుల్లో రాష్ట్రంలో ఎక్కడినుంచి ఎక్కడికైనా ఉచితంగా ప్రయాణించే సౌలభ్యం కల్పిస్తున్నామని పేర్కొన్నారు. 2014 19 లో ఎమ్మెల్యేగా మంత్రిగా రూ.4,700కోట్లతో భీమిలిలో చేసిన అభివృద్ధి మళ్లీ కావాలని కోరుకుని ప్రజలు 93వేల భారీ మెజారిటీ ఇచ్చారని నియెఆజకవర్గాన్ని అనిన రకాలుగా అభివృద్ధి చేసి తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని అన్నారు. ఏడాదిలో 80శాతం హామీలను నెరవేర్చని ధ్కెర్యంతో అధికారంలోకి వచ్చిన మెఉదటి సంవత్సరమే ఇంటింటికి వెళ్లగలుగుతున్నామని చెప్పారు. గ్రామ ప్రజలు ఇళ్ల స్థలాల కోసం 7ఎకరాలను సేకరించామని రోడ్లు డ్రెయున్లు నిర్మిస్తామని హామీ ఇచ్చారు. అర్హుల్కెన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం పథకాలు అందిస్తామని తెలిపారు. గ్రామంలో రూ. 15లక్షలతో ప్రతిపాదించిన రోడ్డు డ్రెయిన్ కు ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు శంకుస్థాపన చేశారు. అనంతరం వృద్ధులకు 5కేజీల చొప్పున ఉచిత బియ్యాన్ని అందజేశారు. ఈకార్యక్రమంలో తునివలస సర్పంచ్ ఆర్ ఎస్ ఎ ఎన్ మూర్తి, మండల టీడీపీ నాయకులు కోరాడ రమణ కసిరెడ్డి దామెఆదరరావు, కాళ్ల నగేష్ కుమార్ కంటుభుక్త వెంకటలక్ష్మీ ఎం నందీశ్వరరావు, మహేష్:, కురుమిన లీలావతి, నందిని , కాళ్ళ సత్యనారాయణ, పాపని , ఆవాల గంగరాజు, గాడు వెంకటప్పడు తాట్రాజు అప్పారావు, మెఉకర అప్పలనాయుడు, ఎంపి డి ఓ విజయ్‌కుమార్, ఎమ్మార్వో ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

### ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాల అభివృద్ధిపై

## ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్‌కి వినతిపత్రం అందజేత



విశాఖపట్నం, జూలై 28, ప్రభాతవార్త

పాత జ్కెల్ రోడ్డు వద్ద గల ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్, సిబ్బంది స్థానిక ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్‌ని కాలేజీ అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై వినతి పత్రాన్ని అందజేశారు. కాలేజీలో 1900 మంది విద్యార్థులు ఉండడంవల్ల అదనపు తరగతుల భవనం నిర్మాణంతో పాటు పీజీ కోర్స్ నిమిత్తం సైన్స్ ల్యాబ్, ఎక్విప్మెంట్, త్వరలో కళాశాలలో నిర్వహించే గోల్డెన్ జూబ్లీ సెలబ్రేషన్ సంబందించిన అంశాలపై ఎమ్మెల్యే తో చర్చించడం జరిగింది. అదేవిధంగా కళాశాల అభివృద్ధికి ప్రభుత్వ సహకారంతో గాని, సిఎస్ఆర్ ఫండ్స్ ద్వారా గాని అదనపు భవనం నిర్మాణంతో పాటు ల్యాబ్ ఎక్విప్మెంట్ ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ కి తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ తాను విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తానని త్వరలో కాలేజీలో పర్యటించి సమస్య తెలుసుకొని పరిస్కరించే దిశగా అడుగులు వేస్తానని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ మంజుల లెక్చరర్ అచ్చుతరావు, రమేష్, మురళి తదితరులు పాల్గొన్నారు.

### టీటీడీ మాజీ చ్కెర్మన్ వై వి సుబ్బారెడ్డి దంపతులకు

## వివాహ ఆహ్వాన పత్రిక అందజేసిన ముత్తంశెట్టి



విశాఖపట్నం, జూలై 28, ప్రభాతవార్త

మాజీ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు కుమార్డు ముత్తంశెట్టి శివనందీష్‌బాబు వివాహానికి ఆహ్వానపత్రికను టీటీడీ మాజీ చ్కెర్మన్ వై వి సుబ్బారెడ్డి దంపతులకు అందజేశారు. వివాహానికి కుటుంబ సమేతంగా హాజరవ్వాలని సుబ్బారెడ్డి దంపతులను ఆయన గృహంలో వివాహ ఆహ్వాన పత్రిక అందజేశారు. అనంతరం సుబ్బారెడ్డి దంపతులు నందీష్ కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముత్తంశెట్టి జ్ఞానేశ్వరి, శ్రావణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## దాడి కేసులో నిందితుల అరెస్ట్

### -రౌడీయిజాన్ని సహించేది లేదు -సౌత్ ఏసీపీ శ్రీనివాసరావు హెచ్చరిక

గాజువాక, జులై 28, ప్రభాతవార్త



బిసి గేట్ లారీ యార్డ్ సమీపం లో న్యూ పోర్ట్ పోలీస్టేషన్ పరిధిలో ఈనెల 25వ తేదీ ఒక వ్యక్తిపై మరికొందరు వ్యక్తులు దాడి చేసి హత్యాయత్నం చేసిన సంఘటనలో నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. సోమవారం స్టీల్ ప్లాంట్ పోలీస్ స్టేషన్‌లో సౌత్ ఏసిపి వై. శ్రీనివాసరావు మీడియా సమావేశం ఏర్పాటు చేసి రౌడీ షీటర్లకు హెచ్చరికలు చేశారు. బాబి గ్రూప్, రవి గ్రూప్ మధ్య ఆధిపత్యం కోసం వైరం కొనసాగుతోందని, మొల్లి సంతోష్ అనే రౌడీషీటర్ పై రవితో పాటు మరి కొంత మంది కలిసి తీవ్రంగా దాడి చేసి గాయపరిచారని ఆయన తెలిపారు. దాడి చేసిన వ్యక్తులు మొల్లి శివ, మీసాల రవి జాతీయ స్థాయి బాక్సర్‌లని వీరితోపాటు మరో పదిమంది దాడి చేసినట్లు వెల్లడించారు. సమాజంలో అసాంఘిక కార్యక్రమాలు నిర్వహిస్తే, శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే గనుక కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ముఖ్యంగా యువత నడవడికపై తల్లిదండ్రులు నిశితంగా గమనించాలని సూచించారు. దాడికి పాల్పడిన వారిని పట్టుకున్న స్టీల్ ప్లాంట్ సీఐ ఇ కేశవరావుతోపాటు, ఎస్సై రవికుమార్, శ్రీనివాస్ ఇతర సిబ్బందిని అభినందించారు. నిందితులు ఆరుగురిని రిమాండ్‌కు తరలించారు.

## ఏపీ బాక్సింగ్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీగా పూజారి మధుసూదనరావు



మాధవధార, జూలై 28, ప్రభాతవార్త

ఏపీ బాక్సింగ్ అసోసియేషన్ జనరల్ బాడీ సమావేశం, ఫెడరేషన్ ఎన్నికలు ఆదివారం విశాఖలో నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర బాక్సింగ్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీగా పూజారి మధుసూదనరావును ఎన్నుకున్నారు. మధుసూదనరావు మాట్లాడుతూ రాష్ట్రంలో బాక్సింగ్ క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ పోటీలలో పాల్గొనేందుకు పాటు పడతామన్నారు. క్రీడాకారుల సమస్యలపై చర్చించి వారికి అన్ని సదుపాయాలు కల్పిస్తామన్నారు. ప్రపంచ స్థాయిలో ఆంధ్రప్రదేశ్ బాక్సింగ్ క్రీడాకారులకు గుర్తింపు ఉందని,వాటిని కొనసాగిస్తామని, ఎప్పటికప్పుడు క్రీడా పోటీలు నిర్వహించి క్రీడాకారుల్లో ప్రతిభను వెలికి తీసి ఉన్నత స్థాయికి చేరుకునేలా కృషి చేస్తామన్నారు. అయితే పూజారి మధుసూదనరావు విద్యార్థి దశ నుంచే బాక్సింగ్ క్రీడలో ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి బాక్సర్‌గా ఎన్నో పతకాలు సాధించి, క్రీడాకారునిగా ఒక మంచి గుర్తింపు పొంది ఉన్నారు. అతను పుట్టిన గ్రామం అయినటువంటి మాధవధార గ్రామంలో ఇందిరా గాంధీ మెమోరియల్ బాక్సింగ్ క్లబ్ పేరిట ఎన్నో ఏళ్లగా ఉచితంగా బాక్సింగ్ క్రీడను నేర్పిస్తూ క్రీడాకారులను జాతీయ, అంతర్జాతీయ పోటీలలో పాల్గొని విజయం సాధించేలా శిక్షణ ఇచ్చి,రాష్ట్ర,కేంద్ర ప్రభుత్వ రంగాలలో స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగంలో చేరి స్థిరపడేలా చేశారు.పూజారి మధుసూదన్ రావు ముగ్గురు కుమారులు కూడా అంతర్జాతీయ బాక్సింగ్ క్రీడా పోటీలలో పాల్గొని పతకాలు సాధించారు.

## జాతీయ విద్యా విధానాన్ని అందుబాట్లోకి తెచ్చిన కేంద్రం

### -నన్నయ్య విశ్వవిద్యాలయం మాజీ వీసీ ఆచార్య నిరూపరాణి




జగదాంబ, జూలై 28, ప్రభాతవార్త

యువత భవిష్యత్‌కు కేంద్ర ప్రభుత్వం అందుబాట్లోకి తెచ్చిన 'నేషనల్ ఎడ్యుకేషనల్ పాలసీ-2020' దిక్సూచిగా నిలుస్తుందని ఆదికవి నన్నయ్య విశ్వవిద్యాల యం మాజీ వీసీ ఆచార్య నిరూపరాణి పేర్కొన్నారు. ఎంవీపీ కాలనీ లోని ఇంటిగ్రెల్ ఇన్సిట్యూట్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ మేనేజ్ మెంట్ (ఐఐఏఎం) ఆధ్వర్యంలో అకడమిక్ లీడర్‌షిప్ ఇన్ ఎన్ఈపీ-2020అంశంపై సోమవారం సదస్సు నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశంలోని యువత భవిష్యత్ అవసరాలకు, నైపుణ్యాభివృద్ధికి కేంద్రం ఈ పాలసీని అందుబాట్లోకి తెచ్చిందన్నారు. ఐఐఏఎం డైరెక్టర్ డాక్టర్ సుంకరి రవీంద్ర, డైరెక్టర్ జనరల్ ఆచార్య కృష్ణమోహన్ తదితరులు 'ఎన్ఈపీ-2020 విశిష్టతను, భవిష్యత్ మార్గదర్శకాల్ని విద్యార్థులకు వివరించారు. అనంతరం ఆచార్య నిరూపరాణి అతిథుల్ని సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఆచార్య లలితా భాస్కరి, ఆచార్య బాలప్రసాద్, కుమార్ రాజా తదితరులు పాల్గొన్నారు.

## బివిపి స్థాపకులు డా.సూరజ్ ప్రకాశ్ చిరస్మరణీయులు

జగదాంబ, జూలై 28, ప్రభాతవార్త



అక్కయ్యపాలెం వాగ్దేవి పాఠశాలలో భారత్ వికాస్ పరిషత్(బివిపి) విశాఖపట్నం శాఖ కమిటీ ఆధ్వర్యంలో భారత్ వికాస్ పరిషత్ స్థాపించిన దివంగత డాక్టర్ సూరజ్ ప్రకాష్ జి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సూరజ్ ప్రకాశ్ చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన వ్యాపారవేత్త రమేష్ చంద్ జైన్ ప్రసంగిస్తూ విద్యార్థులకు దేశభక్తిని కలిగించేందుకు ఎంతో కృషి చేసారన్నారు. గౌరవఅతిథిగా వాగ్దేవి పాఠశాల ప్రిన్సిపల్ ఎంవివి సత్యనారాయణ, ప్రత్యేక ఆహ్వానితులుగా ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త ఎంవి రాజశేఖర్, విశిష్ట అతిథిగా ఎమ్ ఎస్ ఎల్ శైలజ పాల్గొని ప్రసంగించారు. కార్యక్రమంలో భారత్ వికాస్ పరిషత్ విశాఖపట్నం శాఖ అధ్యక్షులు సిహెచ్ వి సత్యనారాయణ సంస్థ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## విజయానందపురం, కొయ్యపేట గ్రామాలలో భక్తి శ్రద్ధలతో సత్యసాయి గ్రామ సేవలు

పద్మనాభం, జూలై 28, ప్రభాతవార్త



మండలంలో విజయానందపురం, కొయ్యపేట గ్రామా లలో ఆదివారం రాత్రి సత్యసాయి 100వ జయంతి కార్యక్రమంలో బాగంగా రెడ్డిపల్లి సత్యసాయి భజన మండలి ఆధ్వర్యంలో భక్తులు గ్రామ సేవా కార్యక్రమా లను భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. సత్యసాయి ప్రభాతను చేసారు. అనంతరం గ్రామంలో ఊరేగింపు కార్యక్రమును నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రా ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరంలో 50 మందికి కంటి పరీ క్షలు చేసారు. ముందుగా సాయంత్రం గ్రామంలో మొక్కలను నాటారు.

## ఉత్తరాంధ్ర సమగ్రాభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

### -ఏపీ టీడీపీ అధ్యక్షులు, గాజువాక ఎమ్మెల్యే పల్లా

గాజువాక,జూలై 28 ప్రభాతవార్త



గత వైసీపీ పాలకుల నిర్లక్ష్యానికి అన్ని విధాలా నష్టపోయిన ఉత్తరాంధ్ర అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు అన్నారు. సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమం జీవీఎంసీ 73 వ వార్డు పైడిమాంబ కోలనీలో సోమవారం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లా మాట్లాడుతూ గత ప్రభుత్వంలో దోచుకోవడం,దాచుకోవడమే లక్ష్యంగా పాలన సాగిందని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టుకోవాలనుకున్నా గాను చంద్రబాబు సింగపూర్ పర్యటనకు వెళ్తే వైసీపీలోని కొందరు సింగపూర్ దిగ్గజ కంపెనీలు రాకుండా అడ్డుకుంటున్నారని మండిపడ్డారు.టీసీఎస్,గూగుల్,కాగ్నిజెంట్ వంటి కంపెనీలు రాష్ట్రానికి వస్తుంటే, వాటిని అడ్డుకునేందుకు తప్పుడు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. పిల్ల సైకోలు దుష్ప్రచారం ప్రతి ఇంటిని ముంచుతోందని అన్నారు. ఇలా కుంభకోణాల భాగోతాలు కప్పిపుచ్చుకోవడం కోసం వైసీపీ నేతలు కూటమి ప్రభుత్వంపై బురద చల్లే కార్యక్రమం చేపట్టారని పల్లా ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలు ఎన్నికల్లో గుణపాఠం చెప్పినా వీళ్ల బుద్ధి మారడం లేదని,రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి-సంక్షేమం చూసి ఓర్వలేకపోతున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్,టీడీపీ నాయకులు,కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మావోయిస్టు ప్రజా వ్యతిరేక విధానాల వల్ల ప్రజల్లో వ్యతిరేకత పెరిగింది

### చింతపల్లి ఏఎస్పీ నవ జ్యోతి మిశ్రా




చింతపల్లి జూలై 28 ప్రభాతవార్త

మావోయిస్టుల ప్రజా వ్యతిరేక విధానాల వల్ల ప్రజల్లో వ్యతిరేకత పెరిగి చైతన్యవంతులయ్యారని చింతపల్లి నవజ్యోతి మిశ్రా అన్నారు. సిపిఐ మావోయిస్టుల అమరుల వారోత్సవాల నేపథ్యంలో సోమవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. మావోయిస్టులను ఆదివాసీలు విశ్వసించడం లేదని మావోయిస్టుల సిద్ధాంతాలకు కాలం చెల్లిపోయిందని అన్నారు. మావోయిస్టుల వల్ల గిరిజన ప్రాంతాల అభివృద్ధి కుంటి పడిపోతుందని ప్రస్తుతం ఆదివాసీలు అభివృద్ధి కోరుకుంటున్నారని ఆయన అన్నారు మావోయిస్టుల ప్రజా వ్యతిరేక విధానాల వల్ల ప్రజల సహితం పెరిగింది అన్నారు జిల్లా సరిహద్దు ప్రాంతాల్లో మావోయిస్టుల కదలికలు పెద్దగా లేవన్నారు. తాజాగా మావోయిస్టుగణేశలు ఎదురుకాల్పుల్లో మృతి చెందారన్నారు. మావోయిస్టులు స్వతంత్రంగా లొంగిపోయి ప్రజా జీవితంలో కలవాలన్నారు. మావోయిస్టులను నియంత్రించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందన్నారు. ఆదివాసి యువతకు ఉపాధి కల్పించడం ద్వారా గ్రామానికి రహదారి నిర్మించడం ఆదివాసీలకు మౌలిక సదుపాయాలు కల్పించడం చేస్తున్నామన్నారు. దీంతో యువత మావోయిస్టు సిద్ధాంతాల ఉద్యమానికి దూరంగా ఉంటూ పార్టీలో చేరేందుకు విముఖత చూపుతున్నారు అన్నారు. విద్యార్థులు విద్యపై మక్కువ పెంచుకుంటున్నారని ఆ విద్య ద్వారానే ఉన్నత స్థితికి చేరాలని ఆకాంక్షిస్తున్నారన్నారు. గిరిజన ఏ విద్యార్థులకు పోలీస్ శాఖ ప్రోత్సాహం అందిస్తుంది అన్నారు. మావోయిస్టు వారోత్సవాల్లో భాగంగా ఎక్కడ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసు శాఖ చర్యలు తీసుకుంటుందన్నారు. ఏజెన్సీ సరిహద్దు ప్రాంతాల్లో ముమ్మరంగా గాలింపు చర్యలు చేపడుతూ తనిఖీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ ఆస్తులకు పూర్తి రక్షణ కల్పిస్తు, మావోయిస్టు హిట్ లిస్టులో ఉన్న వారందరికీ సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని సూచించడం జరిగిందన్నారు. ప్రజలు భయపడాల్సిన అవసరం లేదని పోలీస్ శాఖ ప్రజలకు పూర్తి భద్రత కల్పిస్తుందని ఏఎస్పీ తెలిపారు.

## నా భూమిని నాకు ఇప్పించండి

గాజువాక,జూలై 28 ప్రభాతవార్త



తన 51 సెంట్ల స్థలాన్ని కబ్జా చేశారంటూ దువ్వాడకు చెందిన శ్రీనివాస రావు విశాఖ కలెక్టరేట్లో సోమవారం జరిగిన పబ్లిక్ గ్రీవెన్స్ లో వినతి పత్రాన్ని అందజేశారు. తన తండ్రి నుంచి వచ్చిన భూమిని వెంకట రమణ, సత్య నారాయణ అనే ఇద్దరు వ్యక్తులు నకిలీ డాక్యుమెంట్లు సృష్టించి ఆక్రమించుకున్నారని ఆవేదన చెందారు. అనారోగ్యంతో ఉన్న ఆయన ఆక్సిజన్ సిలిండర్ పెట్టుకుని వచ్చి తన సమస్యను విన్నవించుకున్నారు. అధికారులు తనకు న్యాయం కబ్జా దారుల నుంచి తన భూమిని తనకు ఇప్పించాలని మంత్రి ని కలెక్టర్ ని వేడుకున్నారు.

## పదో వార్డులో బాబు షూరిటీ - మోసం గ్యారెంటీ కార్యక్రమం



ఆరిలోవ జూలై 28 ప్రభాతవార్త

స్థానిక పదో వార్డు రాజీవ్ నగర్, వెటర్నరీ కాలనీలో సోమవారం వైఎస్సార్ తూర్పు నియోజకవర్గం సమన్వయ కర్త మొల్లి అప్పారావు నాయకత్వంలో వార్డు అధ్యక్షులు పతివాడ కనకరాజు ఆధ్వర్యంలో బాబు షూరిటీ - మోసం గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ప్రతి గడపకు వెళ్లి చంద్రబాబు చేసిన మోసాన్ని పొంది పరిచిన కరపత్రాన్ని అందజేసి ఈ ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి కూడా నెరవేర్చలేదని త్వరలోనే ప్రజలు బుద్ధి చెప్పే రోజులు దగ్గరలో ఉన్నాయని తెలిపారు. వైకాపా నాయకులు కెఆర్ పాత్రుడు, గుడిపాటి విక్టర్, వైదా నారాయణరావు, కంట్రెడ్డి కన్నబాబు, కంటుబోతు తులసీరామ్, పతివాడ వెంకటలక్ష్మి తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## ఎలక్ట్రిక్ బస్సులలో స్లీపర్ సదుపాయం

ఆరిలోవ, జూలై 28, ప్రభాతవార్త

జూన్ నెలలో ఫ్రెష్ బస్ విశాఖపట్నం విజయవాడ - గుంటూరు - మధ్యన సిట్టింగ్ సౌకర్యంతో ఎలక్ట్రిక్ వాహనాలు ప్రవేశపెట్టారు. ప్రయాణికుల సదుపాయాలను దృష్టిలో ఉంచుకొని ఫ్రెష్ బస్ వారు ఎలక్ట్రిక్ వాహనాలను స్లీపర్ సదుపాయం ఆవిష్కరించారు. ఈ ఇంటర్సిటీ ఫ్రెష్ బస్ ఆవిష్కరణ ప్రయాణికుల ఆలోచనలకు అనుగుణంగా వారికి నిరంతరం సేవలు అందించుటను విశాఖపట్నం విజయవాడ - గుంటూరు మధ్యన ఎలక్ట్రిక్ స్లీపర్ బస్సులో ప్రవేశపెట్టడం తమకు చాలా సంతోషంగా ఉందని వ్యవస్థాపకులు, సీఈఓ సుధాకర్ చిర్రా తెలిపారు. ఈ ఫ్రెష్ బస్ స్లీపర్ ప్రయాణం అత్యంత పరిశుభ్రతను కలిగి ఉంటుందని, రాజమండ్రిలో ఆగినప్పుడు ప్రయాణికులకు తాజా వేడి భోజనం రుచి చూడడమే కాక కాస్త విశ్రాంతి కూడా తీసుకోవచ్చునని తెలిపారు. ఇది ఒక ప్రయాణంలో కాక చక్కని విహారయాత్ర అనుభూతి కలిగిస్తుందని ఆనందం వ్యక్తం చేశారు.

## వృద్ధుల ఆరోగ్య బీమాలో కీలకమైన కొరత ఉంది : లాన్సెట్ వెల్లడి

ఆరిలోవ, జూలై 28, ప్రభాతవార్త



వృద్ధుల ఆరోగ్య బీమాలో కీలకమైన కొరత ఉందని ప్రపంచ ప్రఖ్యాత వైద్య పత్రిక లాన్సెట్ తెలిపింది. ఈ అధ్యాయనం ప్రధాన రచయిత ఎల్వి ప్రసాద్ నేత్ర వైద్యశాల కన్సల్టెంట్ నేత్ర వైద్యులు డా.బ్రిజేష్ టక్కర్ ఇటీవల నిర్వహించిన సర్వే ద్వారా భారతదేశంలో శాస్త్ర చికిత్స చేయించుకున్న ప్రతి 20 మంది వృద్ధులలో కేవలం ముగ్గురు మాత్రమే ఆరోగ్య బీమా కలిగి ఉన్నట్లు వెల్లడించినది. ఇప్పటివరకు ఉన్న బీమా విధానాలు అందుబాటులో లేనివిగా భరించలేనివి గా అప్రయోజనకరమైనవిగా వృద్ధులు భావిస్తున్నారు. ఆయుష్మాన్ వంటి ప్రభుత్వ పథకాలు ప్రవేశపెట్టడం ద్వారా బీమా ప్రాధాన్యాన్ని కొంత పెంచాయి. ప్రభుత్వ బీమా పథకాలు సార్వత్రిక ఆరోగ్య కవరేజ్ ఆర్థికంగా వెనుకబడిన వారికి ఆరోగ్య సమానత్వం సాధించుటలో కీలకమని ఈ అధ్యాయన రచయితలలో ఒకరైన డాక్టర్ రాజ్ నారాయణ పేర్కొన్నారు. తగినంత బీమా కవరేజ్ ఉంటే సకాలంలో ఆరోగ్య సంరక్షణ మెరుగైన అవకాశం ఉంటుందని ఈ అధ్యాయనం స్పష్టం చేసింది.

## రెండవ ట్రాక్ 'సజ్ నా మేరా'ను విడుదల చేసిన బూమ్ బాక్స్

విశాఖపట్నం, జూలై 28, ప్రభాతవార్త

మెలోడీ, హిప్ హాప్‌ను మిశ్రమం చేసే విలక్షణమైన ఫార్మాట్‌గా బూమ్ బాక్స్‌ను ముందుకు తీసుకువచ్చినట్టు ప్రతినిధి చెప్పారు. పెహలే జైసీ బాత్ నహీ, హుడీ, మొహబ్బత్, ఇంతిహాన్ వంటి ట్రాక్స్‌తో విజయవంతంగా నడిచిన, ఈ ప్లాట్‌ఫాం ఇప్పుడు ఈ సీజన్‌లో తమ రెండవ ఒరిజినల్ సజనా మేరాను ప్రారంభించిందన్నారు. నీతి మోహన్, పాంథర్, రావాటర్ నటించిన శక్తివంతమైన సహకారం. అత్యంత ఉత్సాహవంతమైన ఆన్-గ్రౌండ్ అనుభవాలతో గత మూడేళ్లకు పైగా వివిధ యువ కేంద్రాలు అంతటా ప్రేక్షకులను ఆకర్షించిన తరువాత, రాయల్ స్టాగ్ బూమ్ బాక్స్ తమ రెండవ సీజన్‌లో బూమ్ బాక్స్ ఒరిజినల్స్‌తో మళ్లీ వచ్చిందన్నారు. ఈ సౌండ్ ట్రాక్స్ బ్రాండ్ స్ఫూర్తి లివింగ్ ఇట్ లార్జ్‌ను సంబరం చేస్తుందని తెలిపారు.

## హిందూ దేవాలయాలపై ఎందుకంత కక్ష



గాజువాక,జూలై 28,ప్రభాతవార్త

హిందువుల ఆలయాలపై దాడులకు పాల్పడుతూ, ప్రశ్నించేవారిపై అక్రమ కేసులు బనాయిస్తున్న వారిపై చర్యలు చేపట్టాలని హిందూధర్మ రక్షా సమితి సోమవారం విశాఖ కలెక్టర్ హరీంధర ప్రసాద్కు వినతి పత్రం ఇచ్చింది. సంఘం అధ్యక్షులు కొత్తలంక భువనేశ్వరిశర్మ మాట్లాడుతూ భానుజీతోట కొండపై శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయంపై ఎమ్మార్వో కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. చర్చిల పేరుతో ఆక్రమణలు జరుగుతున్న ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. తక్షణమే వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు.

## ప్రభుత్వమే తనను ఆదుకోవాలి

విశాఖపట్నం, జూలై 29 ప్రభాతవార్త




తన అంధత్వాన్ని అడ్డుపెట్టుకుని తనమేనమామ గంప సత్యనారాయణమూర్తి తనను దారుణంగా మోసగించా డని అనకాపల్లి జిల్లా నర్సీపట్నం మండలం చెట్టుపల్లి గ్రామానికి చెందిన బొల్లాప్రగడ వెంకట రమణ మూర్తి తెలిపారు. సోమవారం విజేఎఫ్ ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో బొల్లాప్రగడ అప్పన్న మోహన రావు,చంద్ర రాజ్యలక్ష్మి తో కలిసి ఆయన మాట్లాడుతూ చెట్టుపల్లి గ్రామంలో తన పేరుమీద ఉన్న ఎకరా 54 సెంట్లు భూమిని మోసగించి ఆయన పేరుపై రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని తెలిపారు.తనకు అన్యాయం జరిగిన విషయాన్నీ గమనించిన తన సన్నిహితులు కొందరు విజయనగరం పాలకొండ సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్ లో ఈ నెల 17 న అన్ని ఆధారాలు సబ్ రిజిస్ట్రార్ కు సమర్పించి సదరు భూమి రిజిస్ట్రేషన్ రద్దు చేయించినట్లు తెలిపారు.ఇదే విషయమై అమరావతి లో ముఖ్యమంత్రి కార్యాలయానికి,ఉప ముఖ్య మంత్రి కార్యాలయానికి వినతి పత్రాలు సమర్పించినట్లు తెలిపారుస్థానిక .జనసేన నాయకుడు అద్దేపల్లి గణేష్ మానవత్వంతో తనకు మద్దతుగా నిలిచారన్నారు.దీనిని జీర్ణించుకోలేని గంప సత్యనారాయణమూర్తి రాజాన సూర్యచంద్ర,పూడి చక్రవర్తి అనే వ్యక్తులతో కలిసి తమ కుటుంబంపై,అద్దేపల్లి గణేశ్ లపై అసత్య ప్రచారాలు చేస్తూ విశాఖలో ప్రెస్ మీట్ పెట్టారన్నారు.ఎన్ని సార్లు హెచ్చరించినా తన ప్రవర్తన మార్చుకోకపోవటంతో తాను అనకాపల్లి జిల్లా ఎస్పీ గారికి పిర్యాదు చేసానని,తన ఫిర్యాదుపై నర్సీపట్నం పోలీసు స్టేషన్లో సదరు వ్యక్తులపై ఎఫ్ఐఆర్ నమోదు చేశారన్నారు.అప్పటి నుంచి నర్సీపట్నం పోలీసులకు దొరకకుండా గంప సత్యనారాయణమూర్తి తప్పించుకు తిరుగుతున్నాడని తెలిపారు.దగ్గరి బంధువు అని నమ్మి చేరదీస్తే తనను, తన అన్న కుటుంబాన్ని కూడా దారుణంగా మోసగించినట్లు తెలిపారు.గతంలో తమకు చెందిన వేరే ఆస్తిని విక్రయించగా వచ్చినా అరవై లక్షల రూపాయలను కూడా తమకు ఇవ్వకుండా కాజేసాడని తెలిపారు. ఇప్పటికైనా అధికారులు,మీడియా నిజ నిజాలు పరిశీలించి అంధుడనైన తనకు న్యాయం చెయ్యాలని,తమను ఎన్నో ఇబ్బందులకు గురిచేస్తున్న మోసగాడు గంప సత్యనారాయణమూర్తి పై కఠిన చర్యలు తీసుకుని తనకు,తన కుటుంబానికి,ఉపశమనం కలిగించాలని బొల్లాప్రగడ వెంకట రమణ మూర్తి కోరారు.

## మావోయిస్టు వారోత్సవాల నేపథ్యంలో ఏ.వో.బి.లో పోలీసుల హై అలర్ట్..

### ముమ్మరంగా వాహనాలను తనిఖీ చేస్తున్న పోలీసులు..అనుమానిత వ్యక్తులపై ఆరా..

ముంచంగిపుట్టు, జూలై 28, ప్రభాతవార్త



ఈనెల జూలై 28 నుంచి వచ్చేనెల ఆగష్టు 3వ తేది వరకు మావోయిస్ట్ అమరవీరుల వారోత్సవాల నేపథ్యంలో అల్లూరి జిల్లా పోలీసు శాఖ అలర్ట్ అయ్యారు. ఏజెన్సీ ప్రాంతాలలో పోలీసులు ఎక్కడికక్కడ కూంబింగ్ ఆపరేషన్ నిర్వహిస్తున్నారు. ప్రధానంగా ఏవోబి సరిహద్దుల్లో వాహన తనిఖీలను ముమ్మరం చేస్తూ అనుమానిత వ్యక్తులపై ఆరా తీస్తున్నారు.చెక్ పోస్టు ఏర్పాటు చేసి, ప్రదాన కూడలిలో వాహనాల తనికీలు చేస్తున్నారు. సమస్యాత్మక ప్రాంతాల్లో ఏరియా డామినేషన్ చేస్తున్నారు. అటు అనుమానిత వ్యక్తులను క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నారు. గ్రామాల్లోని మావోయిస్టు సానుభూతిపరులపై స్పెషల్ ఫోకస్ పెట్టారు. ప్రధానంగా ఏవోబి సరిహద్దు ప్రాంతమైన ముంచింగిపుట్టు మండల కేంద్రంలో స్థానిక ఎస్సై జె రామకృష్ణ ఆదేశాల మేరకు స్థానిక పోలీసు యంత్రాంగం అప్రమత్తమై ప్రధాన కూడలి వద్ద వాహన తనిఖీలను ముమ్మరం చేశారు. ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలిస్తూ విడిచిపెడుతున్నారు. అనుమానిత వ్యక్తుల పూర్తి వివరాలను సేకరిస్తూ వారిపై దృష్టి సారిస్తున్నారు. ముందస్తు చర్యలో భాగంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా జోలా పుట్టు, దోడి పుట్టు నైట్ హాల్ట్ బస్సులను సైతం రద్దు చేస్తూ మండల కేంద్రానికి బస్సులను పరిమితం చేశారు.మావోయిస్టులకు ఎవ్వరు సహకరించవద్దని, ఆదివాసి గ్రామాల్లో పోలీసులు ఈ సందర్బంగా తెలియజేస్తూ, ఏమైనా అనుమానస్పద వ్యక్తులు కనిపించిన, అనుమానాస్పద కార్యకలాపాలు గమనించినట్లనయితే పోలీసులకు వెంటనే సమాచారం తెలియజేయాలని వారు కోరారు.

## 28వ వార్డులో భూగర్భ డ్రైనేజీ పనులకు నగర మేయర్ శంకుస్థాపన



విశాఖపట్నం జూలై 28 ప్రభాతవార్త

ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పనే కూటమి ప్రభుత్వం లక్ష్యమని నగర మేయర్ పీలా శ్రీనివాసరావు పేర్కొన్నారు . సోమవారం ఆయన జీవీఎంసీ 3వ జోన్ 28వ వార్డు పరిధిలోని రామ్ నగర్‌లో భూగర్భ డ్రైనేజీ మ్యాన్ హెూల్స్ మరమ్మత్తులు, నిర్మాణ పనులకు తూర్పు నియోజకవర్గం శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణబాబు, వార్డ్ కార్పొరేటర్ పల్లా అప్పలకొండతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం విశాఖ నగరాభివృద్దే ధ్యేయంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతుందని పేర్కొన్నారు. నగరంలో భూగర్భ డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరిచేందుకు జీవీఎంసీ అన్ని చర్యలు చేపడుతుందని తెలిపారు. 28వ వార్డులో జీవీఎంసీ నిధులతో రామ్ నగర్ లోని నెహ్రూ నగర్ సచివాలయం, దుర్గా మల్లేశ్వరి గుడి తదితర ప్రాంతాలలో సుమారు రూ. 39.72 లక్షల వ్యయంతో భూగర్భ డ్రైనేజీ, మ్యాన్ హెూల్స్ మరమ్మత్తులు, నూతనంగా నిర్మించేందుకు శాసనసభ్యులతో కలిసి భూమి పూజ చేసామన్నారు. అనంతరం తూర్పు నియోజకవర్గం శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి విశాఖను ఆర్థిక రాజధానిగా ప్రకటించి అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారని, ముఖ్యంగా నగరంలో ప్రజలకు అవసరమయ్యే మౌలిక వసతులు, తాగునీరు, విద్యుత్తు, రోడ్లు, కాలువలు, పారిశుధ్యం, భూగర్భ మురుగునీటి వ్యవస్థ మొదలైనవి అభివృద్ధి చేస్తే విశాఖకు అధిక శాతం పెట్టుబడి వస్తుంది అని పేర్కొన్నారు. ఈ క్రమంలోనే 28వ వార్డులో సుమారు రూ.40 లక్షలు జీవీఎంసీ నిధులతో భూగర్భ డ్రైనేజీ పనులు మేయర్ తో కలిసి భూమి పూజ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ వార్డు అధ్యక్షులు నక్కా కనకరాజు, అన్నపూర్ణ, పల్లా దుర్గ, శ్యామల, ఉరుకూటి పైడిరాజు, ధిల్లేశ్వరి, జీవీఎంసీ సహాయక ఇంజనీరు విల్సన్, వార్డు సచివాలయం కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ కమిషనరేట్ పిజిఆర్ఎస్ వద్ద వ్యక్తి హల్చల్

### ఒంటిపై పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యాయత్నం -వారించిన పోలీసులు.. శాంతించిన బాధితుడు

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

సైబర్ సెక్యూరిటీ సెల్లో ఉద్యోగం ఇప్పిస్తానని తన మోసగించారని తనకు న్యాయం జరగలేదని వేపాడ పవన్ కుమార్ అనే వ్యక్తి సోమవారం విశాఖ పోలీస్ కమిషనరేట్ కాన్ఫరెన్స్ హాల్ వద్ద ఒంటిపై పెట్రోల్ పోసుకొని హల్చల్ చేసాడు. దీంతో సిబ్బంది ఆందోళన చెంది ఆయన్ను వారించారు. ఒంటిపై పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యాయత్నం చేసుకోబోతే అక్కడి పోలీస్ సిబ్బంది వారించి ఫోర్త్ టౌన్ పోలీస్ స్టేషన్కు తరలించారు.సైబర్ సెక్యూరిటీ సెల్లో ఉద్యోగం ఇప్పిస్తానని పవన్ కుమార్ను సంజయ్ రెడ్డి అనే వ్యక్తి నమ్మించాడు. రూ. 7 లక్షలకు పైగా వసూలు చేసి ఆపై మొహం చాటేశాడు. దీంతో తనకు న్యాయం చేయాలంటూ పవన్ పోలీసుల్ని ఆశ్రయించాడు.విచారించిన పోలీసులు సంజయ్ నుంచి కొంత మొత్తాన్ని పవన్ కు ఇప్పటికే ఇప్పించారు. మిగతా మొత్తాన్ని త్వరలోనే తిరిగి ఇచ్చేస్తానని సంజయ్ హామీ ఇచ్చాడు. అయితే ఇన్నాళ్లవుతున్నా తనకు సొమ్ము తిరిగి ఇవ్వలేదంటూ పవన్ బలవన్మరణానికి ప్రయత్నించాడు. ఈ క్రమంలో పోలీసులు వారించి, త్వరలోనే సొమ్ము ఇప్పిస్తామని చెప్పడంతో బాధితుడు శాంతించాడు. .. ఈ ఘటనతో ఒక్కరిసారిగా అందరూ హడలిపోయారు.

## జివిఎంసి "ప్రజా సమస్యల పరిష్కార వేదిక"లో 174 వినతులు

### - నగర మేయర్ పీలా శ్రీనివాసరావు



విశాఖపట్నం జూలై 28 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమంలో జీవీఎంసీ లో అన్ని విభాగాలకు కలిపి 174 వినతులు వచ్చాయని నగర మేయర్ పీలా శ్రీనివాసరావు పేర్కొన్నారు. సోమవారం ఆయన జివిఎంసి ప్రధాన కార్యాలయం లోని పాత సమావేశ మందిరం లో జీవీఎంసీ కమీషనరు కేతన్ గార్గ్ తో కలసి ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న"ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమానికి జివిఎంసికి సంబంధించి 174 అర్జీలు/ఫిర్యాదులు స్వీకరించడం జరిగిందని తెలిపారు. అందులో ముఖ్యంగా 1వ జోన్ కు 02, 2వ జోన్ కు 19, 3వ జోన్ కు 28, 4వ జోన్ కు 09, 5వ జోన్ కు 30, 6వ జోనుకు 45, 8వ జోన్ కు 15, జివిఎంసి ప్రధాన కార్యాలయానికి 26 ఫిర్యాదులు అందాయని తెలిపారు. అలాగే జివిఎంసి అడ్మినిస్ట్రేషన్ %ఽ% అకౌంట్సు విభాగమునకు 04, రెవెన్యూ విభాగమునకు 17, ప్రజారోగ్య విభాగమునకు 12, పట్టణ ప్రణాళిక విభాగమునకు 84, ఇంజినీరింగు విభాగమునకు 47, మొక్కల విభాగమునకు 01, యుసిడి విభాగమునకు 09 కలిపి మొత్తంగా 174 ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు. అనంతరం కమీషనరు మాట్లాడుతూ ఫిర్యాదులకు సంబంధించిన విభాగాధిపతులు ప్రజలు పెట్టుకున్న అర్జీలను/ ఫిర్యాదులను అదే రోజు వెంటనే పరిశీలిస్తూ, సంబంధిత ఫిర్యాదు దారులతో సంప్రదించి నిర్ణీత సమయంలో పరిష్కరించాలని, వచ్చిన అర్జీలపై అధికారులు వెంటనే స్పందించి కార్యాచరణ అదే రోజు చేపట్టాలని, ప్రతివారం అదే ఫిర్యాదులు తిరిగి ప్రజలు సమర్పించకుండా ఆయా సమస్యలను నిర్ణీత సమయం లో పరిష్కరించాలని జివిఎంసి అధికారులను, జోనల్ కమీషనర్లను కమిషనర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కమీషనర్లు డి.వి.రమణమూర్తి, ఎస్.ఎస్.వర్మ, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఇ.ఎన్.వి నరేష్ కుమార్, ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ సి. వాసుదేవ రెడ్డి, ఫైనాన్సర్ అడ్వైజర్ మల్లికాంబ, సిసిపి ఏ.ప్రభాకర రావు డీసీఆర్ ఎస్. శ్రీనివాసరావు, పర్యవేక్షక ఇంజనీర్లు పి.వి.వి. సత్యనారాయణ రాజు, కె.వి.ఎన్ రవి, కె.శ్రీనివాసరావు, గోవిందరావు, సంపత్ కుమార్, కృష్ణారావు, డిడిహెచ్ ఎం. దామోదర రావు, ప్రాజెక్ట్ ఆఫీసర్లు డి. లక్ష్మి, పి.ప్రసన్న వాణి, డిపిఓ విజయశంకర్, శాంతి కుమారి, సివిఓ డాక్టర్ ఎన్. కిషోర్, డీసీపీలు హరిదాసు, రామ్మోహన్, ఏసీపీ లు తిరుపతిరావు, రామలింగేశ్వర రెడ్డి, వెంకటరావు, స్పోర్ట్స్ డైరెక్టర్ అప్పలరాజు, బయాలజిస్ట్ సాంబమూర్తి, ఎస్టేట్ ఆఫీసరు పి.సన్యాసినాయుడు పాల్గొన్నారు.

## పెందుర్తి పోలీసుల వేగవంతమైన చర్యకు ప్రశంసలు

### రోడ్డుపై డీజిల్ పడిపోవడంతో ప్రమాదం జరగకుండా శుభ్రం చేయించిన వైనం

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



పెందుర్తి పోలీసుల వేగవంతమైన చర్యకు ప్రజల నుండి ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. సోమవారం సుమారు 10 గంటల సమయంలో పెందుర్తి రైతుబజార్ సమీపంలోని రోడ్డుపై డీజిల్ పడిపోయి ఆ ప్రాంతం ప్రమాదకరంగా మారింది..ఈ విషయం పెందుర్తి పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ కె.వి. సతీష్ కుమార్ కి సమాచారం అందింది.వెంటనే స్పందించిన ఆయన భాస్కరరావు ఎస్ఐ ని ఆ ప్రాంతానికి పంపించారు. ఎస్ఐ ఘటనాస్థలికి చేరుకొని డీజిల్ పడిన ప్రాంతాన్ని పరిశీలించి, ప్రజలకు ఎలాంటి ప్రమాదం జరగకుండా చర్యలు చేపట్టారు. వెంటనే అక్కడ ఇసుకను జల్లించి, వాహనదారుల సురక్షిత ప్రయాణానికి మార్గాన్ని శుభ్రముగా తయారు చేశారు.

## ఇంజనీరింగ్ పనులు వేగవంతం చేయండి

### బర్త్ వెయిటింగ్ హెూమ్ నిర్మాణాలు పనులు త్వరితగతిన పూర్తి చేయాలి : జిల్లా కలెక్టర్ ఎం.ఎస్.దినేష్ కుమార్

పాడేరు,జూలై28, ప్రభాతవార్త:



రహదారులు, భవన నిర్మాణాలు పనులు వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ విసి హాలు నుండి గిరిజన సంక్షేమ శాఖ, రహదారులు భవనాల శాఖల ఇంజనీరింగ్ అధికారులతో వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. ఇప్పటికి వరకూ జరిగిన ప్లాన్ వర్క్స్ ప్రపోజల్స్ పై అరా తీసారు. ముందస్తు అనుమతులు తీసుకోని పనులు నిర్వహిస్తే ఎటువంటి అభ్యంతరాలు ఉండవన్నారు. రంపచోడవరం ఇఇ మాట్లాడుతూ పేజ్ 1, పేజ్ 2 లో చేపట్టిన పనులు టార్గెట్లు అచీవ్ మెంట్ కలెక్టర్ కు వివరించారు. సెప్టెంబర్ మాసాంతానికి పనులు పూర్తి చేస్తామన్నారు. పిఎం జన్మన్ పనుల పురోగతి వివరించారు. ఏకలవ్య మోడల్ రెసిడెన్సియల్ పాఠశాలలు, అంగన్వాడీ భవనాలు, పి ఎం జన్మన్ పథకంలో మంజూరు చేసిన పనులు, సిసిడిపిలో చేపట్టిన పనుల పురోగతి రహదారులు భవనాల శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన పనులపై కలెక్టర్ సమీక్షించారు. సిసి రోడ్ల పురోగతిపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. వై రామారం నాలుగు బర్త్ వెయిటింగ్ హెూమ్ నిర్మాణాలు చేపట్టాల్సి ఉండగా నేటికి మూడు భవనాలు పూర్తి అయ్యాయని, సెప్టెంబర్ నెలాఖరు నాటికి మిగిలిన ఒక్కటి పూర్తీ చేస్తామని తెలిపారు. పిఎంజన్మన్ లో 32 అంగన్వాడి పనులు వివిధ స్థాయిలో ఉన్నాయన్నారు. ఎంజిఎన్ఆర్ఐ నేటికి చేపట్టిన పనులు ఫోటోలు పరిశిలించారు. 55 పనులకు 31 పనులు పూర్తీ అయ్యాయని, మిగిలిన 24 ప్రోగ్రస్ లో ఉన్నాయని వివరించారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రారంభంకాని పనులు ప్రారంభించేలా చర్యలు చేపట్టాలన్నారు. రంపచోడవరంలో పనుల పురోగతికి కావలసిన స్థలాన్ని గుర్తించవలసినదిగా ప్రాజెక్ట్ అధికారికి సూచించారు. గ్రౌండింగ్ చేయవలసిన పనులపై ప్రత్యేక దృష్టి సారించి పనులు వేగవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. గోకులం షెడ్డులు నిర్మాణాలు పూర్తి చేసి డైరీని అభివృద్ధి చేయాలని స్పష్టం చేసారు. ప్రాజెక్ట్ అధికారులు సంబంధిత అధికారులతో సమావేశాలు చేపట్టి పనుల పురోగతి వేగవంతం చేయాలన్నారు. బ్లాక్ పబ్లిక్ యూనిట్ వినియోగం పై ప్రాజెక్ట్ అధికారులు పరిశీలించాలన్నారు. లేబరేటరీ సక్రమంగా వినియోగంలో ఉంది లేనిది చూడాలని సూచించారు. బర్త్ వెయిటింగ్ హాలు పనుల్లో పురోగతి లేదని నిర్మాణాలు ప్రారంభం కాని భవనాలు గ్రౌండింగ్ అయ్యేలా సత్వర చర్యలు చేపట్టాలన్నారు. జాయింట్ కలెక్టర్ పాడేరు ఐటిడి ఏ ఇంచార్జి పిఓ డా. ఎం.జె. అభిషేక్ గౌడ, రంపచోడవరం పిఓ కె. సింహచలం, అసిస్టెంట్ కలెక్టర్ సాహిత్, పాడేరు డిఇఇ పిఆర్ఐ జి.నరేంద్రకుమార్, పాడేరు డిఇఇ పిఐయు పి.మధు , అరుకు టి.డబ్ల్యు ఇఇ కెవేణుగోపాల్, పాడేరు పిఆర్ఐ ఇఇ టి.కొండయ్య, అరుకు పిఆర్ డిఇఇ ఆర్.రామం, డిఇఇ పిఐయు బి.రవికుమార్, పశు సంవర్ధక శాఖ అధికారులు, డిఇలు, ఎఇలు తదితరులు పాల్గొన్నారు.

Main tab page 7_2_Main tab page 7_2.qxd 7/28/2025 11:11 PM Page 1






# దద్దరిల్లిన తాసిల్దార్ కార్యాలయం..

- ప్యాకేజీ పెంచే వరకు పోరాడుతాం: నిర్వాసితులు స్పష్టీకరణ... తాసిల్దార్ కార్యాలయం వద్ద వంటా వార్పు !







**నక్కపల్లి, ప్రభాతవార్త**

నక్కపల్లి మండలం లో వైజాగ్ చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్ నిర్వాసితులు ఇల్లులు కోల్పోతున్న కుటుంబాలలో పద్దెనిమిది సంవత్సరాలు నిండిన ప్రతీ ఒక్కరికీ ఇరవై ఐదు లక్షలు ప్యాకేజీ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సోమవారం నక్కపల్లి తహశీల్దార్ కార్యాలయం వద్ద నిర్వాసితులు వంటావార్పు కార్యక్రమంతో తాసిల్దార్ కార్యాలయం దద్దరిల్లింది.! నిర్వాసిత గ్రామాల నుంచి తరలివచ్చిన రైతు కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా రాష్ట్ర కాపు కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ వీసం రామకృష్ణ, సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎం. అప్పలరాజు, పిఎసిఎస్ మాజీ అధ్యక్షులు ఐనంపూడి బంగార్రాజు ,మాజీ సర్పంచ్ సూరకాసులు గోవిందు తదితరులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఎనిమిది లక్షల తొంబై ఎనిమిది వేలు రూపాయలు నిర్మాణ సామాగ్రి ధరలు పెరిగిన నేపథ్యంలో కనీసం పునాది కట్టడానికి కూడా సరిపోదని ఆవేదన వ్యక్తం చేశారు . ఇటువంటి నేపథ్యంలో ప్రభుత్వం ఇస్తామన్న ప్యాకేజీ నిర్వాసితుల అంగీకరించే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు. ఇరవై ఐదు లక్షలు ప్యాకేజీ ఇవ్వవలసిందేనని డిమాండ్ చేశారు.గతంలో అధికారులు ఇచ్చిన హామీ మేరకు వివాహం అయిన ఆడపిల్లలకు ప్యాకేజీ ఇవ్వాలి,2013 భూ సేకరణ చట్టం ప్రకారం నివాసాలు కోల్పోతున్న కుటుంబాలలో పద్దెనిమిది సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరి కి ఇరవై ఐదు లక్షలు ప్యాకేజీ ఇవ్వాలని చట్టం తెలియజేస్తున్న ఇక్కడ అధికారులు చట్టాలను, కోర్టు తీర్పులను పరిగణనలోకి తీసుకోకుండా నిర్వాసితులకు తీవ్రంగా అన్యాయం చేస్తున్నారని తెలిపారు.ప్రతీ నిర్వాసిత కుటుంబానికి ఆర్ కార్డు ఇవ్వాలని, ఏర్పాటు చేసే పరిశ్రమలలో శాస్వత ప్రాతిపదికన ఉద్యోగాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పరిశ్రమలు, అభివృద్ధి కి భూములు, ఇల్లులు త్యాగం చేస్తున్న నిర్వాసితులను ఆదుకోవడం లో ప్రభుత్వం మొండిగా ఉండి సంవత్సరాల తరబడి కార్యాలయాలు చుట్టూ తిప్పడం, ఆందోళన చేస్తున్న ప్రభుత్వం స్పందించకపోవడం అత్యంత దుర్మార్గమని తెలిపారు. భూములు, ఇల్లులు ను తొందరగా ఖాళీ చేయించి పరిశ్రమలకు అప్పగించాలనే ఆత్రుత తప్ప నిర్వాసితులను ఆదుకోవాలనే ధ్యాస లేదని అన్నారు .అభివృద్ధి అంటే రైతుల దగ్గర భూములను తీసుకుని రైతులను రోడ్డు పాలు చేయడమా అని అధికారులను అధికార పార్టీ ప్రజాప్రతినిధులను ప్రశ్నించారు. చట్ట ప్రకారం జిల్లా సంప్రదింపుల కమిటీ వేసి అధికారులు నిర్వాసితులతో చర్చలు జరిపి ప్యాకేజీ నిర్ణయించాలని డిమాండ్ చేశారు. కానీ జిల్లా అధికారులు నిర్వాసితులతో ఏమాత్రం చర్చలు జరపకుండా ఏక పక్షంగా నిర్ణయాలు తీసుకుని కాలయాపన చేస్తున్నారని తెలిపారు.సర్వం కోల్పోయిన నిర్వాసితులను విధంగా ప్రభుత్వం మోసగించడం భావ్యం కాదని ఇది ఎంతవరకు న్యాయమని ప్రశ్నించారు. నిర్వాసితులకు న్యాయం జరిగే వరకూ పోరాడుతామని తెలిపారు. అనంతరం వీసం రామకృష్ణ తో పాటు సిపిఎం జిల్లా కార్యదర్శి సభ్యులు ఏం. అప్పలరాజు లు నిర్వాసితుల సమస్యలను తాసిల్దార్ ఆర్. నరసింహమూర్తికి వంటావార్పు ఇంత పెద్ద ఎత్తున చేపట్టడానికి గల కారణం నిర్వాసితులు ఎంత ఇబ్బందుల్లో ఉన్నారనేది వివరించారు. నిర్వాసితులకు న్యాయం చేయకపోతే ఈ ఉద్యమాలను దశల వారీగా చేపడుతామని తెలియజేశారు. అనంతరం నిర్వాసితులకు న్యాయం చేయాలని ప్యాకేజీ పెంచాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. బల్క్ డ్రగ్స్ ప్రజాభిప్రాయ సేకరణ రద్దు చేయాలని రద్దు చేయకపోతే ఉద్యమం చేపడుతామని హెచ్చరించారు. ఈ ఆందోళన కార్యక్రమంలో సిపిఎం కార్యదర్శి రాజేష్, నాయకులు, తళ్ళ భార్గవ్, గంటా తిరుపతి రావు, ఈశ్వరరావు, గొర్ల గోవిందరావు, వై.అప్పారావు,చిన్నమ్మలు, రోహిణి రాణి, చరణ్, ముసలి నాయుడు, గోవిందరావు, చిన్ని, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి సోషల్ మీడియా నియోజకవర్గ ఇన్చార్జిగా శ్రీరామ మూర్తి

**చోడవరం, జులై 28, ప్రభాతవార్త**



చోడవరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సోషల్ మీడియా ఇన్చార్జిగా బుచ్చయ్య పేట మండలం వడ్డాదికి చెందిన టిడిపి యువజన విభాగం నాయకుడు శిరిగిరిశెట్టి శ్రీరామ మూర్తి నియమితులయ్యారు. ఈ సందర్భంగా సోమవారం ఆయన్ని స్థానిక ఎమ్మెల్యే కేఎస్ఎన్ఎస్ రాజు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో విశాఖ డైరీ డైరెక్టర్ గేదెల సత్యనారాయణ, వడ్డాది టిడిపి సీనియర్ నాయకులు గిరి , బుచ్చయ్యపేట మండల టిడిపి సీనియర్ నాయకులు అప్పలనాయుడు కూడా పాల్గొని అభినందించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ వైయస్సార్ ఫేక్ ప్రచారాలను తిప్పి కొట్టాలనీ పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వంపై వైసిపి చేస్తున్న అసత్య ప్రచారాలు ఫేక్ ప్రచారాలను సోషల్ మీడియా ద్వారా సమర్థవంతంగా తిప్పి కొట్టాలని ఎమ్మెల్యే సూచించారు. ప్రతిపక్షంలో టిడిపి ఉన్న సమయంలో శ్రీరామమ్మూర్తి తెలుగుదేశం పార్టీకి అందించిన సేవలను ఎమ్మెల్యే ఈ సందర్భంగా గుర్తు చేస్తూ అభినందిస్తూ సోషల్ మీడియా బాధ్యత సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు.

## హాస్పటల్ శానిటేషన్ కార్మికులకి 16 వేల వేతనం చెల్లించాలి

**చోడవరం, జూలై 28, ప్రభాతవార్త**



ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులకు ప్రభుత్వం ఇచ్చినజి ఓ 138 ప్రకారం పిఎఫ్ ఈఎస్ఐ కటింగ్ ఫోను 16,000 జీతం ఇవ్వాలని బకాయి జీతాలు చెల్లించాలని సిఐటియు చోడవరం మండల కమిటీ డిమాండ్ చేస్తున్నది. సోమవారం సిఐటియు ప్రతినిధి వరలక్ష్మీ తదితరులు మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో నిత్యం రోగాల నడుమ ఆసుపత్రిని శుభ్రం చేస్తూ తమ ప్రాణాలను సైతం ఫణంగా పెట్టి పనిచేస్తున్న ఈ కార్మికులకు కనీస వేతనాలు అమలు కావడం లేదన్నారు.రూ..9 వేలు నుండి 10 వేలు రూపాయలు మాత్రమే చెల్లిస్తున్నారని ఇప్పటికే రెండు నెలలు జీతం బకాయిలు ఉన్నాయన్నారు. కాంట్రాక్టర్ పిఎఫ్ ఈఎస్ఐ సక్రమంగా చెల్లించడం లేదని కార్మికులు పోరాటం ఫలితంగా ప్రభుత్వం జీవ ఇచ్చిందన్నారు. ఈ జీఓ ప్రకారం 16,000 జీతం ఇవ్వాలని ఇవన్నీ ఎక్కడ అమలు కావడం లేదని కావున వెంటనే అమలు చేయాలని సిఐటియు నాయకులు డిమాండ్ చేశారు.

## శభాష్ హిమబిందు.!

**నక్కపల్లి, ప్రభాతవార్త**



ఎలమంచిలి పట్టణంలో నిర్వహించిన జిల్లా స్థాయి సబ్ జూనియర్ టైక్వాండో పోటీల్లో విజేతగా నిలిచి, గోల్డ్ మెడల్ సాధించిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెదగుమ్ములూరు 6వ తరగతి విద్యార్థిని కిల్లాడ హిమ బిందును పాఠశాల ప్రధానోపాధ్యాయుని సుధా మాధురి ఉపాధ్యాయ బృందం అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రధానోపాధ్యాయిని సుధా మాధురి మాట్లాడుతూ టైక్వాండో కేవలం యుద్ధకళ మాత్రమే కాదు బాలికలు చిన్న వయసులో నుండి టైక్వాండో నేర్చుకోవడం ద్వారా విద్యార్థులలో స్వీయ క్రమశిక్షణ, సమాయస్ఫూర్తి , స్వీయ రక్షణ, శరీరం మరియు మనసు మధ్య సమతుల్యతను సాధించగలమని, తైక్వాండో ఒక స్వీయ రక్షణ సాధనంగా ఉపయోగపడుతుందని తెలియజేశారు. 2000 సంవత్సరం నుండి టైక్వాండో అధికారికంగా ఒలింపిక్ క్రీడగా మారిందని విద్యార్థులకు తెలియజేశారు. హిమ బిందును ప్రోత్సహించి విజయం సాధించేలా సహకరించిన హిమబిందు తండ్రి సతీష్ ను పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## దళిత రైతుల డి.పట్టా భూములను సరిజేయాలి

**మాకవరపాలెం జూలై 28 ప్రభాతవార్త**



జి కోడూరు రెవెన్యూ పరిధిలో దళిత రైతులు సాగు చేస్తున్న డి.పట్టా భూములను సరిచేయాలని తాసిల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ మేరకు సోమవారం మండలంలోని జి.వెంకటాపురం గ్రామానికి చెందిన గతంలో డి.పట్టాలు పొందిన దళిత రైతులు సాగు చేస్తున్న భూములను సరిచేయాలని నర్సీపట్నం వ్యవసాయ మార్కెట్ యార్డ్ డైరెక్టర్, టిడిపి సీనియర్ నాయకులు యర్రంశెట్టి వెంకటరమణ ఆధ్వర్యంలో భూసమస్యలను తాసిల్దార్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా దళిత రైతుల తరుపున వెంకటరమణ తాసిల్దార్ కు సమస్యను వివరిస్తూ గతంలో ప్రభుత్వం డి. పట్టాలు మంజూరు చేసిందని, పట్టాలు పొందిన రైతులు ఒకరు భూమిలో ఒకరు సాగు చేసుకుంటున్నట్లుగా గుర్తించడం జరిగిందన్నారు. రెవెన్యూ అధికారులు స్పందించి దళిత రైతులు సాగు చేస్తున్న భూమి లకు డి.పట్టాలు సరిచేయాలని వెంకటరమణ తాసిల్దారుని కోరారు. గత కొన్ని సంవత్సరాలుగా పట్టాల పొందిన తమ భూములను సదులు చేసి మొక్క నాటి తోటలు పెంచామని, దీనికి సరైన రికార్డు లేకపోవడం వలన ఇబ్బంది కడుతుందని దళిత రైతులు తాసిల్దార్ కు మొరపెట్టుకున్నారు. దీనిపై స్పందించిన తహసీల్దార్ వెంకటరమణ స్పందిస్తూ దళిత రైతులకు చెందిన భూములను సర్వే చేయించి అనుభవంలో ఉన్న రైతులను సాగుదారులుగా గుర్తించడం జరుగుతుందన్నారు. గ్రామ రెవెన్యూ అధికారి,సర్వే అధికారులను సమక్షంలో సాగు భూమిని గుర్తించి జాబితా తయారు చేయడం జరుగుతుందని తాసిల్దార్ తెలిపారు. కార్యక్రమంలో డి. పట్టాలు పొందిన జి.వెంకటాపురం గ్రామానికి చెందిన దళితరైతులు మహిళా రైతులు పాల్గొన్నారు.

## విద్యుత్ వినియోగదారుల పిల్లలకు సీట్లు భర్తీకై నేడు కౌన్సెలింగ్

**కసింకోట, జూలై 28, ప్రభాతవార్త**

ది అనకాపల్లి గ్రామీణ విద్యుత్ సహకార సంస్థ వినియోగదారుల పిల్లల కొరకు రాజీవ్ గాంధీ ఆర్. ఇ.సి.ఎస్ పాలిటెక్నిక్ కళాశాలలో కేటాయించిన 50 శాతం అడ్మిషన్లు పూరించడానికి ప్రత్యేక కౌన్సెలింగ్ ను నేడు అనగా మంగళవారం 29న నిర్వహిస్తున్నట్లు కాలేజీ ప్రిన్సిపాల్ బి ఉమాశంకర్ సోమవారం తెలిపారు.కౌన్సిలింగ్‌కు అనకాపల్లి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ నీ కౌన్సిలింగ్ అధికారిగా నియమించారని చెప్పారు. పదవ తరగతి పూర్తి చేసుకుని పాలిసెట్ 2025లో ర్యాంకులు పొంది కళాశాలలో అడ్మిషన్ కొరకు ఆసక్తి ఉన్న విద్యార్థులు మంగళవారం ఉదయం 9 గంటలకు, వారి సర్టిఫికెట్లతో కళాశాలకు హాజరు కావాలని తెలియచేశారు. లక్ష రూపాయలలోపు ఆదాయం కలిగినటువంటి, బీసీ విద్యార్థులకు, రెండు లక్షల రూపాయల లోపు ఆదాయం కలిగిన ఎస్సీ, ఎస్టీ, విద్యార్థులకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ పథకం అమలు అవుతుందని చెప్పారు. విద్యార్థులు ఆదాయ ధ్రువీకరణ పత్రం, తెల్ల రేషన్ కార్డును తీసుకుని రావలెను అని ప్రిన్సిపల్ డాక్టర్ బి ఉమా శంకర్ తెలిపారు. ర్యాంకు లేని విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్ పథకం వర్తించదు అని, వార్షిక ఫీజులు వారే చెల్లించాల్సి వుంటుంది అని తెలియచేశారు.

## నక్కపల్లి పోలీస్ స్టేషన్‌కు శిక్షణ ఎస్ఐ ఎంపిక

**నక్కపల్లి, ప్రభాతవార్త**



నక్కపల్లి పోలీస్ స్టేషన్ కు శిక్షణ నిమిత్తం ఎస్సైగా సాహెబ్అంజుమ్ సోమవారం బాధ్యత లు చేపట్టారు. అనకాపల్లి జిల్లాలో సబ్ ఇన్స్పెక్టర్లుగా ఇటీవల నియమితులైన 15 మంది ఎస్సైల్లో నక్కపల్లి కి మహిళా ఎస్సై సాహెబ్ అంజుమ్ ను కేటాయించారు. ఈ మేరకు ఎస్సై నక్కపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ కే. కుమార్ స్వామిని కలిశారు. ఈ మేరకు కుమార్ స్వామి రికార్డుల నిర్వహణ, కేసులు పూర్తిస్థాయి వివరాలను ఆమెకు వివరించారు. ఐదు నెలల పాటు నక్కపల్లిలో ఆమె శిక్షణ పొందనున్నారు.

## అశోక్‌కు గవర్నర్ పదవి ఉత్తరాంధ్రకు గర్వకారణం

**అనకాపల్లి, జూలై 28, ప్రభాతవార్త**



నీతి నిజాయితీ నైతిక విలువలకు నిలువుటద్దం అశోక్ గజపతిరాజు అని వారికి గవర్నర్ పదవి రావడం ఉత్తరాంధ్ర ప్రజలకు గర్వకారణం అని మాజీ శాసన మండల సభ్యులు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బుద్ధ నాగ జగదీశ్వరరావు అన్నారు. సోమవారం పార్లమెంట్ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. వెనుకబడిన ఉత్తరాంధ్ర నుండి అశోక్ గజపతిరాజుతోపాటు కేంద్ర విమానయాన శాఖ మంత్రిగా కింజరపు రామ్మోహన్ నాయుడు ని సామాన్య కుటుంబం నుండి వచ్చిన సాధారణ కార్యకర్త కలిశెట్టి అప్పలనాయుడు ను పార్లమెంటు సభ్యుడిగా చేయడం తెలుగుదేశం పార్టీకే సాధ్యమని చంద్రబాబు పాలనలోనే మనకు అవకాశాలు వస్తున్నాయని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కి ఈ సందర్భంగా కృతజ్ఞతలు నాగ జగదీష్ తెలియజేశారు. చంద్రబాబు సారథ్యంలో ఉత్తరాంధ్ర అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని ప్రపంచ ప్రఖ్యాత కంపెనీలు టిసిఎస్, కాగ్నిజెంట్, గూగుల్ డేటా, విశాఖకు త్వరలో రానున్నాయని, విశాఖలో ఐటీ సెజ్, ఎన్టిపిసి గ్రీన్ ఎనర్జీ, భోగాపురం గ్రీన్ ఎయిర్ పోర్ట్, విశాఖ రైల్వే జోన్ డిపిఆర్ ఆమోదం, పోలవరం ఎడమ కాలువ, బాబు జగ్జీవన్ రామ్ సుజల స్రవంతి ఉత్తరాంధ్రకు ఒక ఏడాదిలోనే సాధించిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కిందని నాగ జగదీష్ అన్నారు. నాడు జగన్ రెడ్డి పాలనలో నీతి నిజాయితీ నీతి నిజాయితీకి నిలువుటద్దంగా ఉన్న అశోక్ గజపతిరాజును అక్రమ కేసులు పెట్టి వేధించడంతోపాటు, వెధవ యూస్ లెస్ ఫెలో అని అవమానించారని, నాటి పాలనలో పరిశ్రమలను తరిమివేయడం, ఉత్తరాంధ్రను దోచుకోవడమే తప్ప ఇక్కడ నాయకులకు గౌరవం ఇవ్వలేదని సామంత రాజులను నియమించి వైసిపి నాయకులు మంత్రులు శాసనసభ్యులు జేబులు నింపుకున్నారని, ప్రభుత్వ ఆస్తులను తాకట్టు పెట్టడంలో, భూములు కాచేయడంలో పంచభూతాలను సైతం వదిలి పెట్టలేదని, ఇంకా వైసీపీ నాయకులు సిగ్గు శరం వదిలిపెట్టి, మాట్లాడ్డం చూస్తుంటే దెయ్యాలు వేదాల వల్లించిన చందంగా ఉందని నాగ జగదీశ్ ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో కోట్ని రామకృష్ణ బోడి వెంకటరావు మల్ల గణేష్ పిళ్ళా తారకేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ రాష్ట్రకార్యదర్శిగా నియమితులైన చిక్కాలకు మహిళా విభాగం ప్రతినిధుల అభినందనలు

**పాయకరావుపేట, జూలై 28, ప్రభాతవార్త**



వైఎస్ఆర్సీపీ రాష్ట్ర కార్య దర్శిగా నియమితులైన జిల్లా వ్యవసాయ సలహా మండలి మాజీ చైర్మన్,మండల వైసిపి అధ్యక్షులు చిక్కాల రామరావును వైసీపీ మహిళా విభాగం ప్రతినిధులు పలువురు పుష్పగుచ్ఛాలతో అభినందిం చారు. మండలంలోని పెంట కోటలో తన స్వగృహం వద్ద సోమవారం కలిసిన ఏపీ రాష్ట్ర మహిళా విభాగం కార్యదర్శి కోచార సుందరీ లత, ఆ పార్టీ జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు లోచల సుజాత,సింహాచలం శ్రీ వరాహ లక్ష్మి నృసింహ స్వామి వారి దేవస్థానం ట్రస్ట్ బోర్డు మాజీ ఆహ్వానిత సభ్యురాలు, నక్కపల్లి మండల వైసీపీ మహిళా విభాగం నాయకులు జనపరెడ్డి శేషారత్నం,అడపా శ్రావణి లు అభిమాన నేత చిక్కాలకు పుష్ప గుచ్చాలు అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. రాష్ట్ర వైసిపి నే తచిక్కాల రామారావును అభినందించిన వారిలో ఆ పార్టీ శ్రేణులు పలువురు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి తైక్వాండో పోటీలలో ఉమ్మడి విశాఖ జిల్లా కు బంగారు పతకాలు

**చోడవరం, జూలై 28, ప్రభాతవార్త**

ఈ నెల 25 నుండి 28 వరకు విజయవాడ మున్సిపల్ ఇండోర్ స్టేడియంలో జరిగి న10 వ ఓపెన్ జాతీయ స్థాయి తైక్వాండో క్యొరుగి, పూమ్ సే పోటీలలో ఉమ్మడి విశాఖ జిల్లా క్రీడాకారులు బంగారు ,రజతం, కాంస్య పతకాలు సాధించారు. విశాఖపట్నం జిల్లా చోడవరం కు చెందిన క్రీడాకారులు చుక్కల లాస్య 1 బంగారు,1రజతం , యమ్ రవి చంద్ర బంగారు ,రజతం యమ్ శరణ్య 2 రజతం పతకాలు, జి వి శశి వర్ధన్ కుమార్, యన్ రిషితాంజాలి,బి పర్నిక అరోహి 2 కాంస్య , యన్ కేశవర్ధన్,వి ఇషిత శారదా,షేక్ సబీన ఆజ్మీ లు కాంస్య పతకాలు సాధించారు.ఆరిలోవ సహస్ర స్పోర్ట్స్ అకాడమీ విద్యార్థులు కొల్లిపార తన్విత్ ఉదయ్ 3 బంగారు పతకాలు , గండి కారుణ్య సందీప్ 2 బంగారు పతకాలు, ఎ ధనుష్ 1 బంగారు, 2 రజతం,డి దక్షిత రెడ్డి ,డి రుద్రాక్ష రెడ్డి,బి రాఘవ లు బంగారు పతకాలు సాధించగా,అనకాపల్లి చెందిన విద్యార్థులు జి భరద్వాజ్, బి కార్తీక, జి జాహ్నవి జయశ్రీ లు కాంస్య పతకాలు సాధించారు. క్యొరుగి, పూమ్ సే లో పతకాలు సాధించిన క్రీడాకారుల ను, సీనియర్ కోచ్ కె ప్రదీప్ కుమార్, కోచ్ గండి శేఖర్ బాబు, రీఫరీ, జిల్లా అసోసియేషన్ ట్రెజరర్ చవల చంద్ర శేఖర్ ల ను తైక్వాండో ఫేడరేషన్ ఆఫ్ ఇండియా వైస్ ప్రెసిడెంట్,ఆంధ్ర ప్రదేశ్ తైక్వాండో అసోసియేషన్ అధ్యక్షులు టి హర్ష వర్ధన్ ప్రసాద్ అభినందనలు తెలియజేశారని ఉమ్మడి విశాఖ జిల్లా తైక్వాండో అసోసియేషన్ ఉపాధ్యక్షుడు పల్లం మురళీకృష్ణ తెలిపారు.




## నేడు పాలిటెక్నిక్ కళాశాల అడ్మిషన్లకు ప్రత్యేక కౌన్సిలింగ్

**అనకాపల్లి, జూలై 28, ప్రభాతవార్త**



ది అనకాపల్లి గ్రామీణ విద్యుత్ సహకార సంస్థ వినియోగదారుల పిల్లల కొరకు రాజీవ్ గాంధీ ఆర్. ఇ.సి.ఎస్ పాలిటెక్నిక్ కళాశాలలో కేటాయించిన 50 శాతం అడ్మిషన్లు పూరించడానికి ప్రత్యేక కౌన్సెలింగ్ మంగళవారం నిర్వహిస్తున్నట్లు అని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి. ఉమాశంకర్ తెలిపారు. సదరు కౌన్సిలింగ్కు అనకాపల్లి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ ని కౌన్సిలింగ్ అధికారిగా నియమించారని, పదవ తరగతి పూర్తి చేసుకుని పాలిసెట్ 2025లో ర్యాంకులు పొంది కళాశాలలో అడ్మిషన్ కొరకు ఆసక్తి ఉన్న విద్యార్థులు మంగళవారం ఉదయం 9 గంటలకు, వారి సర్టిఫికెట్లతో కళాశాలకు హాజరు కావాలని ఆయన కోరారు. రూ.1,00,000/ ల లోపు ఆదాయం కలిగిన ఓసీ, బీసీ విద్యార్థులకు, రూ.2,00,000/ లోపు ఆదాయం కలిగిన ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఫీజు రీయింబర్స్మెంట్ మరియు స్కాలర్షిప్ పథకం అమలు పరచబడునని తెలిపారు, విద్యార్థులు ఆదాయ ధ్రువీకరణ పత్రం మరియు తెల్ల రేషన్ కార్డును తీసుకు రావలెను అని ప్రిన్సిపల్ డాక్టర్ బి ఉమా శంకర్ తెలిపారు. ర్యాంకు లేని విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్ పథకం వర్తించదు అని, వార్షిక ఫీజులు వారే చెల్లించాల్సి వుంటుంది అని అన్నారు .

## టిడిఆర్ బాండ్లుపై నిరశపది కిలోమీటర్లు పాదయాత్ర చేసిన నిర్వాసితులు

**అనకాపల్లి, జూలై 28, ప్రభాతవార్త**




అనకాపల్లి నుండి అచ్చుతాపురం రోడ్డు విస్తరణలో ఇల్లు, భూములు, షాపులు కోల్పోతున్న రోడ్ నిర్వాసితులు వినూత్న రీతిలో నిరశన కార్యక్రమం చేపట్టారు. టిడిఆర్ బాండ్లు వద్దు....నగదు చెల్లింపులు జరపాలంటూ సోమవారం అనకాపల్లి అచ్చుతాపురం రోడ్డు నిర్వాసిత బాధితుల సంఘం ఆధ్వర్యంలో హరిపాలెం నుంచి అనకాపల్లి వరకూ సుమారు పది కిలోమీటర్లు పాదయాత్ర నిర్వహించారు. అనకాపల్లి ఆర్డీవో కార్యాలయానికి చేరుకుని అక్కడ ధర్నా చేశారు. అనంతరం ఆర్డిఓ ఆయేషాకి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ టిడిఆర్ బాండ్లు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం అని మా చేతుల్లో ఏమీ లేదని అన్నారు. దీనికి నిర్వాసితులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. డిడిఆర్ బాండ్లు ఇస్తే ఒక్క అంగుళం భూమి కూడా ఇవ్వమని స్పష్టం చేశారు.రోడ్డు నిర్వాసితులకు టిడిఆర్ బాండ్లు ఇవ్వవద్దని నగదు మాత్రమే చెల్లింపులు చేయాలని చిన్న, సన్నకారు రైతులు భూములు,ఇల్లు కోల్పోతున్న బాధితులు టిడిఆర్ బాండ్ల వలన ఉపయోగం ఉండదని, నగదు చెల్లిస్తే వారి అవసరాలకు ఉపయోగపడతాయని అన్నారు. నిర్వాసితులు కుటుంబ అవసరాలు ఇల్లు కట్టుకోవాలన్న పెళ్లిళ్లు చేయాలన్న టిడిపి బాండ్లు నగదు రాదని అవి అవసరం ఉన్నవారే కొనుక్కుంటారని అన్నారు. గత ప్రభుత్వం నగదు చెల్లింపులు చేస్తానంటేనే భూములు ఇవ్వడానికి రైతులు సిద్ధపడ్డారని, రైతులందరూ రోడ్డు విస్తరణ చేయడానికి అనుకూలంగానే ఉన్నారని, నగదు మాత్రమే చెల్లింపులు చేయాలని కోరుతున్నారని అన్నారు. మార్కెట్ విలువ ప్రకారం భూములకు విలువ కట్టాలని, 2013 భూ సేకరణ చట్టం అమలు చేయాలని, ఈ కార్యక్రమంలో కో జడ్పిటిసి నర్మల కుమార్, రోడ్ నిర్వాసిత సంఘం కన్వీనర్ ఆర్.రాము, కో కన్వీనర్ కె.రామ సదాశివరావు, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కర్రి అప్పారావు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గని శెట్టి సత్యనారాయణ, వి వి శ్రీనివాసరావు, మునగపాక నాయకులు ఎస్ బ్రహ్మాజీ, ఎస్ కన్నుంనాయుడు, బుద్ధ రంగారావు, బొడ్డేడ రామ్ కుమార్, కుంద్రపు సోమనాయుడు, గండి నాయన బాబు,కె .బాబురావు, దేవా, బొడ్డేడ సూర్య కృష్ణ, కడారి అప్పారావు నిర్వాసితులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి కబడ్డీ పోటీలకు శ్రీప్రకాష్ విద్యార్థులు ఎంపి

**పాయకరావుపేట,జూలై 28 ప్రభాతవార్త**



తెలంగాణా రాష్ట్రం కరీంనగర్ లో గల వివేకానంద రెసిడెన్షియల్ స్కూల్లో సిబిఎస్ఈ 7 వక్లస్టర్ అండర్ 14,19 విభాగాలలో ఈ నెల 25 నుండి 27 వరకు జరిగిన కబడ్డీ పోటీలలో శ్రీ ప్రకాష్ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ప్రథమ స్థానంలో నిలిచినట్లు ఆ విద్యా సంస్థల సంయుక్త కార్యదర్శి విజయ్ ప్రకాష్ తెలిపారు.ఇందులో విజేతలు బంగారు పతకాలతోపాటు ఒక్కొక్క జట్టు 10 వేల రూపాయల నగదు బహుమతిని కూడా అందజేసినట్లు తెలిపారు. ఈ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులు బీహార్ రాష్ట్రంలోని జముహార్ లో గ లనారాయణ వరల్డ్ స్కూల్ లో సెప్టెంబర్ 13 తేదీ నుండి 16 వరకు జరిగే జాతీయ స్థాయి కబడ్డీ పోటీలలో పాల్గొనడానికి అర్హత సాధించారన్నారు. ఈ సందర్భంగా విద్యా సంస్థల సంయుక్త కార్యదర్శి విజయ్ ప్రకాష్ మాట్లా డుతూ గత మూడు సంవత్సరాలుగా సిబిఎస్ఈ 7వ క్లస్టర్ అండర్ 19 విభాగంలో జరిగిన కబడ్డీ పోటీలలో శ్రీ ప్రకాష్ విద్యార్థులు బంగారు పతకాలు సాధించి ప్రథమ స్థానంలో నిలుస్తున్నట్లు ఆ విద్యా సంస్థల సంయుక్త కార్యదర్శి విజయ్ ప్రకాష్ తెలిపారు.ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఆ విద్యా సంస్థల అధినేత సిహెచ్.వికె. నరసింహారావు, సీనియర్ ప్రిన్సిపల్ ఎమ్ పివిఎస్ మూర్తి,వైస్ ప్రిన్సిపల్ ఎమ్.అపర్ణ, కోచ్ లక్ష్మణ్,చినరాజు, సహ విద్యార్థులు, తల్లిదండ్రులు అభినందించారు.

## నేడు మండల పరిషత్ సమావేశం

**నక్కపల్లి, ప్రభాతవార్త**



నక్కపల్లి మండల పరిషత్ ప్రత్యేక సమావేశం ఎంపీపీ ఏనుగుపల్లి రత్నం అధ్యక్షతన మంగళవారం జరుగుతుందని ఎంపీడీవో దెందుకూరు సీతారామరాజు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి మండల పరిషత్ సభ్యులతోపాటు సర్పంచులు ఆయా శాఖలకు సంబంధించిన అధికారులు పాల్గొవాలని ఆ ప్రకటనలో కోరారు.

Main tab page 62_Main tab page 62.qxd 7/28/2025 11:11 PM Page 1






## సారా పట్టీలపై దాడి.. 150 లీటర్లు సారా స్వాధీనం

- 6000 లీటర్ల పులుపు ధ్వంసం సిఐ. సన్యాసి నాయుడు

**హుకుంపేట, జూలై 28, ప్రభాతవార్త**



మండలంలోని ఒల్లా పంచాయతీ పూసలగురువు, ఉప్ప మండలు పరిసర ప్రాంతాల్లో మత్స్య పురం పంచాయతీ పరిధిలో గల పూసలగురువు,ఉప్ప గ్రామాల్లో నేడు స్థానిక సీఐ సన్యాసినాయుడు ఆధ్వర్యంలో పాడేరు ఎక్సైజ్ శాఖ వారితో ముకుముడిగా సారా బట్టీలపై దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా హుకుంపేట సీఐ సన్యాసి నాయుడు విలేకరులతో మాట్లాడుతూ జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ మరియు డీఎస్పీ సహబాజ్ అహ్మద్ పిలుపుమేరకు ముందస్తు సమాచారంతో నేడు ఒల్లా పంచాయతీ పరిధిలో గల పరిసర సారా బట్టీలపై దాడి చేపట్టడం జరిగిందని ఈ దాడుల్లో సారా తయారీకి సిద్ధం చేసిన 6000 లీటర్ల పులుపు గుర్తించి ధ్వంసం చేయడం జరిగిందని అలాగే సారా తయారీకి వాడే నల్ల బెల్లం దిమ్మలను 150 లీటర్లు నిల్వ సారాను స్వాధీన పరుచుకోవడం జరిగిందని తెలిపారు. ముఖ్యమైన విషయం ఏమిటంటే ఈ పరిసర ప్రాంతాల్లో కొన్ని గ్రామాల్లో గ్రామస్తులు కొంతమంది ఎక్కువ ముకుముడిగా వ్యాపారం చేస్తున్నారని, గతంలో పోలీసులు పట్టుకునేందుకు ఆ గ్రామాలకు వెళ్ళినప్పుడు సారా వ్యాపారులు పోలీసులను చూడగానే ఇల్లు విడిచి పారిపోతున్నారని, వారి ఇళ్లల్లో సారా పట్టుకున్న వారి వివరాలు చెప్పండి అని గ్రామస్తులు అడిగితే మాకు తెలియదు అంటూ సమాధానం ఇవ్వడంతో నేడు స్థానిక వీఆర్ఓ వీఆర్వో సంబంధిత అధికారులు ద్వారా పరారైన వారి వివరాలు సేకరించామని పరారైన వారిని వేగవంతంగా అదుపులోకి తీసుకొని చట్టపరమైన కేసులు నమోదు చేయడం జరుగుతుందని చెప్పారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ సీఐ టీవీవిఎస్ఎస్ ఆచార్య, స్థానిక ఎస్సై సూర్యనారాయణ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## సీతపల్లి అమ్మవారి ఆలయ కమిటీలో ఇరువురుకి మెంబర్లు నియామకం

**రాజవొమ్మంగి, జూలై 28, ప్రభాతవార్త**




రంపచోడవరం మండలం సీతపల్లి గ్రామంలో గల శ్రీశ్రీశ్రీ గిడి బాపనమ్మ అమ్మవారి దేవస్థాన నూతన ధర్మకర్తల మండలిలో మెంబర్లు గా మండలానికి చెందిన ఇద్దరికి ప్రాధాన్యతను ఇచ్చారు. రాజవొమ్మంగి గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నాయకుడు, సేవకుడు కొరవాడ బాబూరావు, జడ్డంగి గ్రామ టిడిపి సీనియర్ నాయకులు, మదేరు అనకట్ల నీటి సంఘం చైర్మన్ కాళ్ళకూరి సుందరం లకు ధర్మకర్తల మండలి మెంబర్లు సోమవారం నియమించడంతో ప్రకటించారు. వీరిద్దరికి అవకాశం కల్పించిన ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు మఠం విజయ్ భాస్కర్ లకు మండల టిడిపి అధ్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు, ప్రధాన కార్యదర్శి ముప్పన కేశవ్, కూటమి నాయకులు ధన్యవాదములు తెలిపారు. నూతన మెంబర్లు సుందరం, బాబూరావులకు అభినందనలు తెలియజేశారు.

## సి.ఐగా గౌరీశంకర్ బాధ్యతలు స్వీకరణ

**రాజవొమ్మంగి, జూలై 28, ప్రభాతవార్త**



రాజవొమ్మంగి పోలీస్ సర్కిల్ ఇన్ స్పెక్టర్ గా ఎస్. గౌరీశంకర్ సోమవారం విధుల్లోకి చేరారు. ఇప్పటివరకూ సి.ఐ.గా పనిచేసిన సన్యాసినాయుడు రంపచోడవరం బదిలీ కావడం జరిగింది. నూతన సి. ఐ గౌరీశంకర్ ను రాజవొమ్మంగి, జడ్డంగి ఎస్. ఐ లు నరసింహామూర్తి, చిన్నబాబు, ఎస్. బి. హెడ్ కానిస్టేబుల్ దుర్గారావు, సిబ్బంది పుష్పగుచ్ఛాలను ఇచ్చి ఆహ్వానించారు. రాజవొమ్మంగి పోలీస్ సర్కిల్ ఏర్పడినప్పటి నుండి ఇప్పటి వరకూ 14 మంది సి. ఐ లుగా విధులను నిర్వహించారు. పాత్రికేయులతో సి. ఐ. గౌరీశంకర్ మాట్లాడుతూ కాకినాడ,3 టౌన్, ఏలేశ్వరం పోలీస్ స్టేషన్ లలో ఎస్. ఐ. గా పని చేయడం జరిగిందన్నారు. అడ్డతీగల, జంగారెడ్డిగూడెం, కాకినాడ ఎస్పీ కార్యాలయాల్లో సి. ఐ గా విధులను నిర్వహించానని అన్నారు. కాకినాడ ఎస్పీ కార్యాలయ గ్రీవెన్స్ లో పనిచేస్తు రాజవొమ్మంగి బదిలీపై వచ్చినట్లు వివరించారు. ఈకార్యక్రమంలో ఎస్. ఐ. లు నరసింహామూర్తి, చిన్నబాబు, ఎస్. బి. హెడ్ కానిస్టేబుల్ దుర్గారావు, సిబ్బంది పాల్గొన్నారు.

## రెండోసారి కొత్త నిబంధనలుతో పి.4 సర్వే: ఎంపిడిఓ

**రాజవొమ్మంగి, జూలై 28, ప్రభాతవార్త**



రాజవొమ్మంగి మండలంలో గల 16 సచివాలయాల్లో 4,304 కుటుంబాలు బంగారు కుటుంబాలను గుర్తించిన విషయం తెలిసిందే. ఇప్పుడు మరలా కొత్త నిబంధనలతో సర్వే మరలా చేస్తున్నట్లు సోమవారం ఎంపిడిఓ లోకుల యాదగిరేశ్వరరావు తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి. గ్యాస్ సౌకర్యం ఉండ కూడదని అన్నారు. నాలుగు చక్రాలు వాహనం, 5 ఎకరాలు మెరక, 2 ఎకరాలు పల్లపు భూమి ఉండకూడదన్నారు. ప్రభుత్వ ఉద్యోగి, ఆదాయపు పన్ను చెల్లించరాదని అన్నారు. ఈ నిభందనలు ప్రకారం ఉన్నవారిని బంగారు కుటుంబాలుగా గుర్తించి వారిని అధికారులు దత్తత తీసుకోవడం జరుగుతుందని ఎంపిడిఓ యాదగిరేశ్వరరావు వెల్లడించారు.

## సచివాలయ నూతన ఉద్యోగులను సత్కరించిన పెద్దలు

**రాజవొమ్మంగి, జూలై 28, ప్రభాతవార్త**



వంచంగి సచివాలయంలో నూతనంగా విధుల్లోకి చేరిన డిజిటల్ అసిస్టెంట్ పవన్, వెల్ఫేర్ అసిస్టెంట్ అప్పలరాజు లను సోమవారం సర్పంచ్ కొర్రాలు పద్మావతి, వైస్సార్సీపీ నాయకులు కుంచ్చు అర్జున్, ఎంపిటిసి చిన్నా మ్మ పార్టీ నాయకులు పుష్ప గుచ్ఛాలు ఇచ్చి ఆహ్వానించారు. గ్రామస్థాయిలో సమస్యలు పరిష్కారానికి తమ సహకారం ఉద్యోగులకు ఎప్పుడూ ఉంటుందని అర్జున్ అన్నారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ పద్మావతి, ఎంపిటిసి కొసూరి చిన్నాలమ్మ, చవల జయబాబు, బీత్తరి జయబాబు, గోము అక్కమ్మ, వార్డు మెంబర్లు జె. రాజేశ్వరి, జె. సావిత్రి, వి. వెంకట్రావు, కె. ధర్మరాజు, యం. నల్లబ్బాయి, బి. చిన్నబాబు, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## షరతులు లేకుండా అందరికీ పెన్షన్ అందించాలి

- ఆదివాసీ గిరిజన సంఘం డిమాండ్

**హుకుంపేట, జూలై 28, ప్రభాతవార్త**



హుకుంపేట మండలంలోని ముళియాపుట్టు గ్రామ నివాసి బందంగి పావని (18) విశాఖ విమెన్స్ కాలేజీ లోని ఇంటర్ మీడియట్ రెండవ సంవత్సరంలో చదువుకుంటూఎం.వి.పి మహిళ గిరిజన సంక్షేమ హాస్టల్ లో చదువుతూ సికిల్ సెల్ ఎనీమియా వ్యాధితో చికిత్స పొందుతూ ఈనెల 27, దిన కేజీహెచ్ లో మరణించిన పావని కుటుంబానికి 5 లక్షలు పరిహారం అందించాలని గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిల్లో సురేంద్ర డిమాండ్ చేశారు.సికిల్ సెల్ ఎనీమియా మృతి చెందిన పావని కుటుంబాన్ని తమ బృందంతో పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఈ వ్యాధితో ఏజెన్సీలో 2300మంది బాధపడుతున్నారని అందులో 1300 మందికే మాత్రం పెన్షన్ ఇస్తున్నారని మిగత 1000 మందికి పెన్షన్ ఇవ్వడంలేదని అన్నారు. వారందరికీ ఎటువంటి షరతులు లేకుండా పెన్షన్ అందించాలని ఆయన డిమాండ్ చేశారు.ప్రభుత్వం వ్యాధి గ్రస్తులకు ఉచితంగా రక్తం పోష్టికాహారం అందించాలని డిమాండ్ చేశారు. వ్యాధి జన్యు సంబంధ పరమైన వ్యాధి కనుక పాడేరు మెడికల్ కాలేజీ అధ్వర్యంలో పరిశోధన కేంద్రం ఏర్పాటు చెయ్యాలని కోరారు. రాష్ట్రంలో అన్ని జిల్లాలకన్నా అల్లూరి సీతారామరాజు జిల్లా లోనే అత్యధికంగా సుమారు 4,30000 మందికి ప్రభుత్వం పరీక్షలు జరిపితే 2300 మందికి సికిల్ సెల్ ఎనీమియా వ్యాధి ఉన్నట్లు నిర్ధారించడం ప్రభుత్వం నమోదు చేసినట్లు వారు తెలియజేశారు. ప్రభుత్వం తక్షణమే పాడేరు ఏజెన్సీలో శాశ్వత సికిల్ సెల్ ఎనీమియా వ్యాధి నివారణకు ప్రత్యేక పరిశోధన కేంద్రం ఏర్పాటు చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో మహిళా సంఘం జిల్లా కార్యదర్శి ఎస్ హైమావతి మండల కార్యదర్శి టి కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

# బంగారు కుటుంబాలను దత్తతకు మార్గదర్శులు ముందుకు రావాలి..

- అల్లూరి జిల్లాలో 92,683 బంగారు కుటుంబాలు
- 3లక్షల13వేల41 మంది కుటుంబ సభ్యులుగా గుర్తించాం
- జిల్లా కలెక్టర్ ఎ.ఎస్. దినేష్ కుమార్

**పాడేరు,జూలై28, ప్రభాతవార్త**



బంగారు కుటుంబాలను దత్తతకు, మార్గదర్శులు స్వచ్ఛందంగా ముందుకు రావాలిలని జిల్లా కలెక్టర్ ఎ.ఎస్. దినేష్ కుమార్ పిలుపు నిచ్చారు. సోమవారం జిల్లా కలెక్టరెట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా పాత్రికేయులతో సమావేశం కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్బంగా కలెక్టర్ దినేష్ కుమార్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పి4 (పబ్లిక్, ప్రవేట్, పీపుల్, పాట్నర్ షిప్) వినూత్న కార్యాక్రమాన్ని మార్చిలో ప్రారంభించడం జరిగింద న్నారు. ఈ ఏడాది మార్చి 9 నుండి 25వ తేదీ వరకు సర్వేఅయన నిర్వహించామని వివరించారు. జిల్లాలో ఉన్న 352 సచివాల యాల్లో 144 సచివాలయాల్లో 92,683 బంగారు కుటుంబాలలో 3,13,041 కుటుంబ సభ్యులను గుర్తించడం జరిగిందని కలెక్టర్ వెల్లడించారు. గుర్తించిన కుటుంబాలకు ఆర్ధికంగా, సామజికంగా అందుకోవడానికి దాతలు ముందుకు రావాలని కలెక్టర్ పిలుపు నిచ్చారు.దత్తత కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ ఒక కుటుం బాన్ని దత్తత చేసుకున్నారు. పాడేరు మండలం ఐనాడ గ్రామానికి చెందిన రైతు కూలీ అయిన మానస తండ్రి సాంబశివ కుటుంబాన్ని దత్తత తీసుకున్నారు. మానస నీట్ పరీక్షలు వ్రాసినా ర్యాంకు రాక పోవడం తో తన తండ్రి చదివించలేడని నిరాశకు గురైంది. వారి కుటుంబ ఆర్ధిక పరిస్థితులు గమనించిన జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ దత్తత తీసుకున్నారు. ఈ సందర్బంగా మానస మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ మా కుటుంబానికి బంగారు కుటుంబంగా దత్తత తీసుకోవడం సంతోషంగా ఉందని సంతోషం వ్యక్తం చేశారు. మళ్ళీ నీట్ లాంగ్ టెర్మ్ శిక్షణ పొంది విజయం సాధించి సమాజానికి సేవచేయాలన్నదే తన లక్ష్యమని మానస అన్నారు. డాక్టర్ గా మా ప్రాంతానికి సేవ చేయాలనే దృక్పథంతో ఉన్నానన్నారు. మంచి భవిష్యత్ దొరిన వెంటనే నేను ఒక మార్గదర్శిగా మారుతారన్నారు. దత్తత చేసుకున్న వారికీ మార్గదర్శకులు నెలవారి ఆర్ధికంగా ఏమి సహాయ చేయవలసిన అవసరం లేదు అన్నారు. పి4 ముఖ్య ఉదేశ్యం పేదరికం నుండి అభివృద్ధి పదంలో తీసుకువెళ్లడమేనని కలెక్టర్ దినేష్ కుమార్ తెలిపారు. సహాయం అందించిన వారు మార్గదర్శులు అన్నారు. దత్తతకు అర్హత కలిగిన బంగారు కుటుంబాల వివరాలు ఆన్లైన్లో పొందుపరచడం జరిగిందని, పోర్టల్ లో దేశంలో ఎవరైనా బంగారు కుటుంబాలకు దత్తత తీసుకోవచ్చునని అయన సూచించారు. పోర్టల్లో పేరులేని వారు దగ్గరలో ఉన్న సచివాలయానికి వెళ్లి తమ పేరును నమోదు చేసుకోవాలని కలక్టర్ కోరారు. బంగారు కుటుంబాల దత్తత కార్యక్రమానికి ప్రత్యేక అధికారులను నియమించామని కలెక్టర్ తెలిపారు. గతంలో జిల్లాను సందర్శించిన జిల్లా ఇంచార్జ్ మంత్రి గుమ్మడి సంధ్యారాణి పి4 పై పలు సూచనలు అందించారని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లా యంత్రాంగం మార్గదర్శులకు ఎప్పుడు అందుబాటులో ఉంటుందన్నారు. పి 4 ద్వారా గిరిజనులకు సహాయ సహకారాలు అందజేయడానికి ముందుకు రావాలనీ కలెక్టర్ పిలుపు నిచ్చారు. జిల్లా జాయింట్ కలెక్టర్ డా. ఎం.జె.అభిషేక్ గౌడ మాట్లాడుతూ మార్గదర్శకులు స్వచ్ఛందంగా ముందుకురావాలన్నారు. తాను గుత్తులపుట్టు నుండి ఒక కుటుంబానికి దత్తత తీసుకోవడం జరిగిందని, ఈ దత్తత 10మంది మార్గదర్శులు ముందుకి తీసుకోని ముందుకు రావడానికి ఉయోగపడుతుందన్నారు. పాడేరు సబ్ కలెక్టర్ సౌర్య మాన్ పటేల్ పాతిమా కుటుంబానికి దత్తత తీసుకున్నారని కలెక్టర్ గుర్తు చేశారు. ఈ మీడియా సమావేశంలో ట్రైని కలెక్టర్ సాహిత్, ఉప కలెక్టర్ ఎం.ఎస్. లోకేశ్వరరావు, సిపిఓ పివిఎల్ ప్రసాద్,డీఎల్పిఓ పీఎస్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## నాలుగు పంచాయితీలలో బాబు షూరిటీ మోసాం గ్యారంటీ కార్యక్రమం

**డుంబ్రిగుడరూరల్, జూలై 28, ప్రభాతవార్త**



మండలంలోని సొవ్వా, గసభ పంచాయితీలలో ఎంపీపీ బాకా ఈశ్వరి, జడ్పీటీసీ సిహెచ్ జానకమ్మ, గుంటసీమ, రంగిలిసింగి పంచాయితీలలో పార్టీ అధ్యక్షుడు పి పరశు రామ్, వైస్ ఎంపీపీ శెట్టి ఆనందావు ఆధ్వర్యంలో సోమవారం బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమని నిర్వహించారు. ఈసందర్భంగా ఆయా పంచాయితీలలో వారు మాట్లాడుతూ పార్టీ బలోపేతం కోసం సమిష్టిగా కృషి చేయాలని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీలు అన్ని స్థానాలు గెలుపే లక్ష్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. అనంతరం గ్రామలలో గడపగడప తిరుగుతూ కూటమి ప్రభుత్వం చేస్తున్న మోసాలను వివరించారు. చంద్రబాబు మోసాలకై క్యూర్కోడ్ స్కాన్ చేయించి కూటమి ప్రభత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో భాగంగా వారికి ఏడాది మొత్తంలో జరిగిన నష్టాన్ని వివరించారు. ఆయా కార్యక్రమంలో పార్టీ ఉపాధ్యక్ష, కార్యదర్శులు గణపతి, మఠం శంకర్రావు, గుంటసీమ సర్పంచ్ గుమ్మా నాగేశ్వరరావు, ఎంపీటీసీ రామరావు, పార్టీ సినియర్ నాయకులు సింహాచలం,కమిడి. విజయదశమి, ఆశోక్ కుమార్, భబిత, నరసింగరావు,రాంప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## అతివేగంగా వాహనాలను నడిపితే ఉపేక్షించేది లేదు

- ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు: చింతపల్లి సీఐ ఎం.వినోద్ బాబు

**చింతపల్లి జూలై 28 ప్రభాతవార్త**



వాహనాలను అధిక వేగంతో నడుపుతూ ప్రమాదాలకు కారణమవుతున్న వారిని ఉపేక్షించేది లేదని చింతపల్లి సీఐ ఎం వినోద్ బాబు అన్నారు. సోమవారం ఆయన కార్యాలయంలో విలేకరులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం వర్షాకాలం కావడంతో రోడ్లు తడిసి ఉండటం వల్ల ఎక్కువగా ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు. అలాగే యువత అత్యంత వేగంతో వెళ్లడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని, దీనివలన కన్న తల్లిదండ్రులకు కడుపుకోత మిగిలిస్తున్నారని అన్నారు. ఎవరైనా పరిమితికి మించి వాహనాన్ని అధిక వేగంతో నడిపితే చర్యలు తీసుకుంటామన్నారు. అలాగే ప్రతి ఒక్కరూ విధిగా హెల్మెట్ ధరించాలన్నారు. శాంతిభద్రత కు విఘాతం కలిగించే ప్రదేశాలను డ్రోన్ల సహాయంతో గుర్తించి తగు చర్యలు తీసుకుంటామన్నారు. గంజాయి కి సంబంధించి పలుమార్లు కేసులు నమోదైతే కచ్చితంగా శిక్ష పడేటట్లు చర్యలు తీసుకుంటామన్నారు. అలాగే బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించిన, పర్యావరణ పరిరక్షణకు విఘాతం కలిగించిన వారిపై చర్యలు తప్పవు అన్నారు. లైసెన్స్ లేకుండా వాహనాలు నడపరాదని, అలా నడిపిన వారిపై కేసులు నమోదు చేయడంతో పాటు తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ నిర్వహిస్తామన్నారు. ఈనెల 28 నుండి ఆగస్టు రెండు వరకు మావోయిస్టు వారొత్సవాలు సందర్భంగా వారోత్సవాలు ముగిసే వరకు ప్రజాప్రతినిధులు సురక్షిత ప్రాంతాల్లో ఉండాలని నోటీసులు జారీ చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై. వెంకటరమణ పాల్గొన్నారు.

## పీఎం జన్మన్ గృహాల నిర్మాణ పనులు వేగవంతం చేయాలి

- ఎంపీడీవో సిహెచ్. మహాలక్ష్మి: ఏ.ఈ.కే.రమణ బాబు

**చింతపల్లి, ప్రభాతవార్త**




చింతపల్లి మండలంలో పిఎం జన్మన్ గృహాల నిర్మాణ పనులు వేగంగా మొదలు పెట్టాలని ఎంపీడీవో సిహెచ్ మహాలక్ష్మి అన్నారు. సోమవారం ఎంపీడీవో కార్యాలయంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా గృహ నిర్మాణ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ రమణబాబు మాట్లాడుతూ పీవీ టీజీ గృహాలకు ప్రభుత్వం ఆర్థిక సాయం పెంచినందున నిర్మాణాలను వేగవంతం చేయాలని అన్నారు. మండలంలో 146 గృహాలకు పూర్తిగా పనులు మొదలు పెట్టకుండా ఉన్నాయని వాటిని తొందరగా పనులు మొదలు పెట్టాలని ఐటిడిఏ పిఓ సూచించారు అన్నారు. బేస్మెంట్ లెవెల్ 1215, రూఫ్ లెవెల్ 1267, స్లాబ్ లెవెల్ 358 ఉన్నాయన్నారు. అలాగే పిఎం ఏవై 20 212022 సంవత్సరకాలంలోని స్కీంలో 57 మంది లో బేస్మెంట్ కి 5000 రూపాయలు అడ్వాన్సు గృహాల లబ్ధిదారులకు జమ చేయడం జరిగిందన్నారు. ఈ గృహాలు కూడా పూర్తి అవలేదని బేస్మెంట్ లెవెల్ 506, రూఫు లెవెల్ 482, స్లాబ్ లెవెల్ 61,కాంప్లెక్షన్ చేసినవి 346 ఉన్నాయని ఇవి కూడా తొందరగా గృహ నిర్మాణాలు జరిగేలా చర్యలు చేపట్టాలని సూచించారు. బాత్రూం నిర్మాణ పనులు కూడా జరిగేలా చర్యలు చేపట్టాలని ఎంపీడీవో సిహెచ్ మహాలక్ష్మి సూచించారు. ఈ కార్యక్రమంలో వర్క్ ఇన్స్పెక్టర్ ఎస్ రాజారావు ,ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, ఎనర్జీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ బాలికల ఆశ్రమ బాలికల వసతి గృహంలో మెడికల్ క్యాంపు

**చింతపల్లి జూలై 28 ప్రభాతవార్త**



జీకే వీధి మండలం, రింతాడ ప్రభుత్వ ఆశ్రమ బాలికల వసతి గృహంలో సోమవారం మెడికల్ క్యాంపును నిర్వహించారు. జీకే వీధి పీహెచ్సీ డాక్టర్ అచ్యుత్ ఆదేశాల మేరకు మెడికల్ క్యాంపు ను నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బంది మాట్లాడుతూ 10 మంది జ్వరంతో బాధపడుతున్న వారిని గుర్తించి వారికి ఆర్ డి టి మలేరియా పరీక్షలు , రక్త పరీక్షలు చేసి మందులు ఇవ్వడం జరిగింది అన్నారు. ఏ ఒక్కరికి మలేరియా నిర్ధారణ కాలేదన్నారు. వాతావరణం లో వచ్చిన మార్పుల కారణంగా వైరల్ ఫీవర్స్ వస్తాయని మందులు వాడితే క్రమంగా జ్వరాలు తగ్గుతాయి అన్నారు. వేడి నీళ్లు త్రాగడం ఆహారం వేడిగా ఉన్నప్పుడే తినడం దోమతెరలు వాడటం పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా వ్యాధులు రాకుండా మందస్తు జాగ్రత్తలు తీసుకోవచ్చు అన్నారు. 26 మంది పిల్లలకు సికిల్ సెల్ పరీక్షలు చేసి వారిలో ఒకరికి సికిల్ సెల్‌గా గుర్తించి మరో మారు పాడేరు తీసుకువెళ్లి నిర్ధారణ చేయాలని పాఠశాల సిబ్బందికి తెలియజేశామన్నారు. మరి రక్తహీనత పరీక్షలు చేసి విద్యార్థులందరికీ ప్రతి గురువారం ఐరన్ మాత్రలు వేసుకోవాలని సూచించడం జరిగింది అన్నారు.కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుమిత్ర, ఎం ఎల్ హెచ్ పి నిర్మల, హెల్త్ అసిస్టెంట్ సత్యనారాయణ, ఏఎన్ఎం యోగిత, సచివాలయం ఏఎన్ఎం పద్మ, ఆశా వర్కర్లు ,పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## అరకు వ్యాలీలో 30న మెగా జాబ్ మేళా

**పాడేరు,జూలై 28, ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యభివృద్ధి సంస్థ అర్ఐటిఐ కాలేజ్ అరకు వ్యాలీ లో ఈనెల 30 తేదీన (బుధవారం) ఉదయం 10గం.ల నుండి సాయంత్రం 3గం.ల వరకు 10 కంపెనీలతో మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా నైపుణ్యభివృద్ధి అధికారి డా. పి.రోహిణి సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఈ జాబ్ మేళా అపోలో ఫార్మసీ, నవత రోడ్ ట్రన్స్పోర్ట్, కేర్ ఫర్ యు, ఇతర ప్రముఖ కంపనీలు పాల్గొంటున్నాయన్నారు.ఇంటర్మీడియట్,డిప్లొమా ,డిగ్రీ , బి.టెక్ మరియు ఆపై చదువు పూర్తిచేసిన నిరుద్యోగ యువతీ యువకులు ఇంటర్వ్యూ కు పాన్ కార్డు ,ఆధార్ కార్డు మరియు సర్టిఫికెట్స్ జిరాక్స్ కాపీలతో హాజరు కావాలని ఆమె తెలిపారు. ఇంటర్వ్యూ లో ఎంపిక కాబడిన అభ్యర్థులకు నెలకు జీతం రూ/10 వేల నుండి 20 వేల వరకు ఇవ్వటంజరుగుతున్నారు. ఈ సదవకాశాన్ని జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగ పరుచుకోవాలని రోహిణీ కోరారు.మరిన్ని వివరములకు కే.మధు సెల్ 9491057527 సంప్రదించాలని జిల్లా నైపుణ్యభివృద్ధి అధికారి డా. పి.రోహిణి సూచించారు.

## కిసాన్ డ్రోన్లను రైతులు సద్వినియోగం చేసుకోవాలి: కలెక్టర్

**పాడేరు,జూలై28, ప్రభాతవార్త**



కిసాన్ డ్రోన్లను రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎ.ఎస్. దినేష్ కుమార్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ కార్యాలయ ఆవరణలో వై. రామవరం మండలం దాలిపాడు గ్రామానికి చెందిన శ్రీ దుర్గా భవానీ గ్రూప్ సభ్యులు డ్రోన్ పైలెట్ వెంకట శివ సాయికి రూ. 9,80,000 విలువ చేసే డ్రోన్ ను 80శాతం రాయితీతో జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్దినేష్ కుమార్ మాట్లాడుతూ సిహెచ్‌సి ద్వారా ఎరువులు, పురుగు మందులు ద్రవరూపంలో ఉన్న వాటిపై ఈ డ్రోన్ పిచికారి చేస్తుందని, రైతుకు సమయం, వ్యయం కలసి వస్తుందని కలెక్టర్ వివరించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ డా. ఎం.జె.అభిషేక్ గౌడ, జిల్లావ్య వసాయాధికారి ఎస్.బి.ఎస్.నంద్ తదితరులు పాల్గొన్నారు.

## చంపాపట్టి వంతెనకు రూ.5కోట్లు

**డుంబ్రిగుడ రూరల్, జూలై 28, ప్రభాతవార్త**



కూటమి ప్రభుత్వం చొరవతో చంపాపట్టి గెడ్డలో వంతెన నిర్మాణానికి రూ.5కోట్లు మంజూరయ్యాయని తెదేపా నేతలు సుబ్బారావు, దన్నెరావు, స్వామి, భాస్కరరావు అన్నారు. చంపాపట్టి గెడ్డలో వంతెన నిర్మాణాన్ని పరిశీలించారు. హుద్దుద్ తుపాను ప్రభావంతో కాజ్వే కొట్టుకుపోయిందన్నారు. వైకాపా ప్రభుత్వం శిలాఫలాకాన్ని ఆవిష్కరించి నిధులు మంజూరు చేయడంలో నిర్లక్ష్యం చేసిందన్నారు. గెడ్డను దాటే క్రమంలో అవతలి గ్రామాల గిరిజనులు ప్రాణాలు పోగొట్టుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందన్నారు. వంతెన మంజూరుకు సీఎం చంద్రబాబు, గిరిజన మంత్రి సంధ్యారాణి, జీసీసీ చైర్మన్ శ్రావన్కుమార్, ఆర్టీసీ రీజియన్ చైర్మన్ దొన్నుదొర కృషిపై కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ కమిటీ అధ్యక్షుడు బీమరాజు, రవి, అప్పలస్వామి తదితరులు పాల్గొన్నారు.

## మెగా డీఏస్సి నుండి ఏజెన్సీ ప్రాంత టీచర్స్ పోస్టులు మినహాయింపు ఇవ్వాలి

- ఆదివాసీ గిరిజన సంఘం జాతీయ కార్యవర్గ సభ్యులు పి. అప్పల నరస డిమాండ్

**పాడేరు,జూలై28, ప్రభాతవార్త**




మెగా డిఎస్సీ నుండి ఏజెన్సీ ప్రాంత టీచర్స్ పోస్ట్ మినహాయింపు కై గిరిజన సలహా మండలి (టి.ఏ.సి) లో తీర్మానం చేయాలనీ ఆదివాసీ గిరిజన సంఘం జాతీయ కార్యవర్గ సభ్యులు పి. అప్పల నరస డిమాండ్ చేశారు. పాడేరు శ్రీ మోదకొండమ్మ అమ్మవారి ఆడిటోరియం వద్ద ఆదివాసీ డిఎస్సి సాధన కమిటీ మరియు ఆదివాసీ నిరుద్యోగుల సంఘం అధ్వర్యంలో రాష్ట్ర సదస్సు సోమవారం నిర్వహించారు. ఈ సదస్సులో ఆదివాసి నిరుద్యోగుల సంఘం జిల్లా కన్వీనర్ ఎస్ సత్యనారాయణ అధ్యక్షత జరిగింది. ఈ సందర్భంగా ఆదివాసీ గిరిజన సంఘం జాతీయ కార్యవర్గ సభ్యులు పి.అప్పల నరస మాట్లాడుతూ ఏజెన్సీలో స్థానిక ఆదివాసులకే ఉపాధ్యాయ, ఉద్యోగాలు ఇస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఇచ్చిన హామీ అమలుకు గిరిజన సలహా మండలి (టి. ఏ. సి) లో తీర్మానం చేయాలనీ రాష్ట్ర ప్రభుత్వానికి అయన డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇచ్చిన హామీ ఆచరణ లో జాప్యం కావడం వల్ల వేలాది మంది ఆదివాసి నిరుద్యోగులకు తీవ్రమైన అన్యాయం జరుగుతుందన్నారు. స్థానిక ఎస్టి అభ్యర్థులతో భర్తీ చేయాలనీ, ఉద్యోగ నియామకాల చట్టం చేయాలన్న ఆదివాసుల కోరిక నెరవేర్చిన తరువాతనే ఏజెన్సీ ప్రాంత టీచర్స్ పోస్టులు భర్తీ చేయాలనీ అయన కోరారు. డానికి అనుగుణంగా మెగా డీస్సి నోటిఫికేషన్ లో పేరకున్న ఏజెన్సీ ప్రాంత టీచర్స్ పోస్టులు మినహాయింపు ఇవ్వాలని తదనంతరం ఆదివాసి స్పెషల్ డిఎస్సి నోటిఫికేషన్ జారీ చేయాలని కోరారు. గత నాలుగున్నర ఏళ్లుగా ఆదివాసీ స్పెషల్ డిఎస్సీ సాధన కమిటీ నూరు శాతం రిజర్వేషన్ సాధనకై పోరాడుతుందని, రాష్ట్ర గిరిజన మంత్రి, సి. ఎం. ఓ ఆఫీస్ తో నిర్వహించిన చర్చలు అనంతరం నూరు శాతం ఉద్యోగ, ఉపాధ్యాయ రిజర్వేషన్ కల్పిస్తామని సి. ఎం ప్రకటించారాని, కానీ మెగా డిఎస్సీ లో అమలుకు ఉత్తర్వులు జారీ చేయకపోవడం వల్ల వేలాది మంది టీచర్స్ ఉద్యోగ కోల్పోయి నిరుద్యోగులగా మిగిలిపోతారని అయన ఆవేదన వ్యక్తం చేశారు. రాజ్యాంగ విరుద్ధంగా ప్రభుత్వం చర్యలు ఉంటే మాత్రం తీవ్ర ప్రతిఘటన ఉంటుందని అప్పల నరస హెచ్చరించారు. ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పి.బాల్ దేవ్, ఆదివాసీ స్పెషల్ డిఎస్సీ సాధన కమిటీ జిల్లా కన్వీనర్ ఎస్. ధర్మన్న పడాల్ కోకన్వీనర్ కూడ రాధాకృష్ణ మాట్లాడుతూ షెడ్యూల్ ప్రాంతంలో జనాభా ఆధారిత రిజర్వేషన్లకు తావులేదని, చట్టపరంగా ప్రమాదకరమైనదిగా పరిణమించి, సామాజిక అశాంతిని, రాజ్యాంగపరమైన సమస్యలు పుట్టిస్తాయని, ఆదివాసేతరుల వలసలను ప్రోత్సహించి, ఆదివాసుల భూముల దుర్వినియోగం, రాజకీయ దోపిడీ జరగడానికి అవకాశం కల్పిస్తుందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి నిరుద్యోగుల సంఘం జిల్లా కన్వీనర్ సాగిన సత్యనారాయణ ఆదివాసి స్పెషల్ డిఎస్సి సాధన కమిటీ జిల్లా కన్వీనర్ సాగిన ధర్మన్న పడాల్ కోకన్వీనర్ రాధాకృష్ణ డీఎస్సీ అభ్యర్థులు ఎం. భవాని,రాణి,కృష్ణం పాడల్, శంకర్ రాజం నాయుడు, రాజు ప్రవీణ్, విష్ణుమూర్తి. వినయ్, చలపతి తదితరులు పాల్గొన్నారు.

విజయనగరం పార్వతీపురం మన్యం వార్త 25 Glorious years




## గరివిడి గత వైభవమే విశ్వ భారత ట్రస్ట్ ధ్యేయం
### నిరుద్యోగులకు ఉపాధి, ఉద్యోగావకాశాలు కల్పన

గరివిడి జూలై,28 ప్రభాతవార్త

గరివిడి గత వైభవాన్ని సంతరింప జేయడమే ధ్యేయంగా విశ్వ భారత్ ట్రస్ట్ పనిచేస్తుందని ట్రస్ట్ వ్యవస్థాపక చైర్మన్ బలివాడ రమేష్ పేర్కొన్నారు. గరివిడి సర్వోతో ముఖాభివృద్ధికి అకుంఠిత దీక్షతో పనిచేసి జన్మభూమి రుణం తీర్చుకుంటానని ఆయన స్పష్టం చేశారు. రీ యూనియన్ ఆఫ్ గరివిడి భవిష్యత్ ప్రణాళిక సమావేశం జరిగింది. ఆయన మాట్లాడుతూ గరివిడిలో ఆటస్థలం లేని స్థితికి రావడం దయనీయమని,స్థలం లీజుకు తీసు కొని ఆటస్థలం ఏర్పాటుకి చర్యలు తీసుకుంటామని తెలిపారు. గరివిడిలో నాలుగు ప్రాంతాల్లో కార్యాలయాలు ఏర్పాటు చేస్తామన్నారు. ఫేకర్ కార్మిక నాయకులు ముదునూరు జగన్నాధరాజు, ఎస్‌డిఎస్ స్వయం ప్రతిపత్తి కళాశాల పూర్వ ప్రిన్సిపాల్ జి ఏ ఎన్ రాజు, జాతీయ స్థాయి నాటిక పోటీల్లో ఉత్తమ నటుడు అవార్డు గ్రహీత, టెలివిజన్ సీరియల్ దర్శకుడు కంబాల శివ, కళాకారులు సయ్యద్ గఫార్, గర్భాపు రఘు, విశ్రాంతి ప్రధానోపాధ్యాయులు కళ్యాణం పాపారావు, తెలుగు అధ్యాపకులు రాంభట్ల సుబ్బారావు, ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత ఆలమూరు సత్య శ్రీనివాస్, మేధరమెట్ల వెంకటేశ్వర రావు, పాల్గొన్నారు. కమిటీ ఏర్పాట బాధ్యతలను జీఏఎన్ రాజు, ఎం.జగన్నాధ రాజు,గర్భాపు రఘులకు అప్పగించారు.

## వైకాపాది కాకుల గోల.. కూటమిది హంసల పాలన.. ఎమ్మెల్యే కళా వెంకట్రావు..

చీపురుపల్లి జూలై 28 ప్రభాతవార్త



అధికారం కోల్పోవడంతో గ్రామాల వారీగా పర్యటిస్తూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కాకులు మాదిరిగా గోల చేస్తున్నారని, దీనికి భిన్నంగా కూటమి ప్రభుత్వం ఇంటింటా పర్యటిస్తూ హంసల మాదిరిగా జరిపిన అభివృద్ధిని ప్రజలకు వివరిస్తుందని చీపురుపల్లి శాసనసభ్యులు కిమిడి కళా వెంకట్రావు అన్నారు. చీపురుపల్లి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. గడిచిన ఐదేళ్ల పాలనలో జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని సంక్షోభంలోకి నెట్టి విధ్వంస పాలన జరిపాలన్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమమే ప్రధాన ధ్యేయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సారాధ్యంలో సంక్షేమ పథకాలను అందజేస్తుందన్నారు. తెలుగుదేశం పార్టీ నాయకులు కే త్రిమూర్తుల రాజు, మండల పార్టీ అధ్యక్షులు రౌతు కామనాయుడు, మాజీ ఆర్ఎస్ఎస్ చైర్మన్ దన్నాన రామచంద్రుడు, ఆలయ కమిటీ చైర్మన్ గవిడి నాగరాజు, రౌతు నారాయణరావు, పాల్గొన్నారు.



## విద్యుత్ పరికరాలు వితరణ..

చీపురుపల్లి జూలై 28 ప్రభాతవార్త

చీపురుపల్లి చెందిన కిల్లం శెట్టి సన్యాసిరావు తన తండ్రి జ్ఞాపకార్థం శ్రీకాకుళం జిల్లా రణస్థలం మండలంలోని కమ్మసిడం గ్రామంలో వెలసిన శ్రీ శ్రీ మహాలక్ష్మి తల్లి అమ్మవారి ఆలయానికి విద్యుత్ దీపాలను వితరణగా అందజేశారు. జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రచార అధ్యక్షులు వలి రెడ్డి శ్రీనివాస్ నాయుడు చేతుల మీదుగా సోమవారం నాడు ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారి ఆలయం నకు 10 ఎల్. ఈ. డి. ట్యూబ్ లైట్స్, 10 బల్బులు, ఆలయ నిర్వహకులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పిఆర్టియు అధ్యక్షులు వలి రెడ్డి రవీంద్ర నాయుడు ప్రభాత్, మన్నే చిన్న తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ప్రదర్శనగా ఆదికవి నన్నయ్య భట్టు

గరివిడి జూలై,28 ప్రభాతవార్త



తిరుపతి అభినయ ఆర్ట్స్ హనుమ అవార్డ్స్ రజతోత్సవాలు సందర్భంగా తిరుపతిలో ఈ నెల 22న నిర్వహించిన జాతీయ స్థాయి పద్య నాటక పోటీల్లో శ్యామలాంబ ఫైన్ ఆర్ట్స్ అసోసియేషన్ నాటక సంస్థ కళాకారులు ప్రదర్శించిన ఆది కవి నన్నయ్య భట్టు నాటకానికి ఉత్తమ ప్రదర్శన అవార్డు లభించింది. ఉత్తమ నటుడుగా ఆది కవి నన్నయ్య భట్టు పాత్రధారి సూర్యనారాయణకు లభించింది. ఉత్తమ నటిగా గోవిందమ్మ పాత్ర దారి కెవి పద్మావతి అవార్డు లభించగా, ఉత్తమ రచయితగా శారదా ప్రసన్నకు అవార్డు లభించింది. ఉత్తమ ప్రదర్శనకుగాను 50 వేలు నగదు జ్ఞాపిక నిర్వాహకులు బహూకరించారు.



## ఎస్టీ బాలికల హస్టల్ ప్రహరీని నిర్మించాలి..

శృంగవరపుకోట,జూలై28,ప్రభాతవార్త.

ఎస్.కోటలోని పుణ్యగిరి వెళ్ళే రహదారిలో ఏర్పాటు చేసిన ఎస్టీ బాలికల హస్టల్ కు సంభందించి ప్రహరీని నిర్మించాలని కోరుతూ భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఎస్. కోట మండల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ముందుగా హస్టల్ నుంచి తహశీల్దార్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు. తహశీల్దార్ శ్రీను వాసరావుకు ఒక వినతిపత్రం అందజేశారు. దేవిబొమ్మ జంక్షన్ వద్ద విద్యార్థులు ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు వి.చిన్నబాబు మాట్లాడుతూ 2019లో గర్ల్స్ హాస్టల్ ప్రారంభించడం జరిగిందని అప్పటి నుంచి ఇప్పటి వరకు హాస్టల్లో ఉన్న సమస్యల గురించి వినతి పత్రాలు ఇవ్వడం జరుగుతుందని కానీ ఇప్పటి వరకు ఎటువంటి సమస్యలు పరిష్కారం కాలేదన్నారు.వెంటనే ప్రహరీని నిర్మించాలని అలాగే హస్టల్లో ఉన్న చాలా సమస్యలను పరిష్కారించాలని డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు పి.రమేష్ జిల్లా కమిటీ సభ్యులు వి.భారతి, పి.రత్న హాస్టల్ కమిటీ అనిత, శీలా, వసంత, మేఘన హస్టల్ విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

పార్వతీపురం, జూలై28, ప్రభాతవార్త



గ్రీవెన్స్‌కు ప్రజలు వివిధ రకాల సమస్యలపై వినతులు అందిస్తారని, అటువంటి సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించే విధంగా మున్సిపల్ అధికారులు పనిచేయాలని స్థానిక ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర అన్నారు. ప్రజాదర్బార్‌లో ఎమ్మెల్యే కు మున్సిపాలిటీలోని సమస్యలపై వినతులు అందాయి. ఈ విషయంపై స్పందించిన ఆయన స్థానిక మున్సిపల్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆయనతోపాటు పట్టణ టిడిపి కార్యదర్శి మజ్జి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు సారథ్యంలో ఉత్తరాంధ్రకు అత్యున్నత గౌరవం : ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి

కురుపాం,జూలై 28 ప్రభాతవార్త



చంద్రబాబు సారథ్యంలో ఉత్తరాంధ్రకు అత్యున్నత గౌరవం లభిస్తుందని కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఉత్తరాంధ్రకు దక్కిన అత్యున్నత పదవులే అందుకు నిదర్శనమని ప్రభుత్వ విప్, కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి అన్నారు. సోమవారం ఆమె క్యాంప్ కార్యాలయంలో మాట్లాడుతూ ఉత్తరాంధ్రకు గౌరవం, నాయకులకు గుర్తింపు కల్పించడంలో తెలుగుదేశం పార్టీ ఎప్పుడు ముందుంటుందని, తాజాగా జరిగిన రాజకీయ పరిణామాలు దీన్ని మరింత బలపరిచాయని ఆమె అన్నారు. వెనుకబడిన ఉత్తరాంధ్ర ప్రాంతానికి చెందిన పూసపాటి అశోక్ గజపతిరాజుకి గోవా గవర్నర్ పదవి రావడం ఎంతో గర్వకారణం అని, ఆయన నీతి, నిజాయితీలకు నిలువుటద్దంలా నిలిచిన నాయకుడని, ఆయనపై గత వైసీపీ ప్రభుత్వం పెట్టిన కుట్రలు, అవమానాలు ప్రజలే గమనించారన్నారు. ఉత్తరాంధ్ర సుజల స్రవంతి వంటి ప్రాజెక్టులకు నిధులు కేటాయించడం ద్వారా ఇక్కడి సాగునీటి అవసరాలను తీర్చే దిశగా ముందుకు వెళ్తున్నామని ఇది చంద్రబాబు నాయుడు ఉత్తరాంధ్రకు ఇచ్చిన వరం అని జగదీశ్వరి అన్నారు.

## సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన సదస్సు : ఎస్సై నారాయణరావు

కురుపాం,జూలై 28 ప్రభాతవార్త



సైబర్ నేరాలు అధికంగా జరుగుతున్నాయని దీనిపై ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై పి.నారాయణ రావు అన్నారు. సోమవారం మండల కేంద్రం గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నతపాఠశాలలో విద్యార్థులకు పలు చట్టాలపై అవగాహన కల్పించారు. విద్యార్థి దశ నుండే చట్టాల కోసం తెలుసుకోవాలని ఆయన అన్నారు. షేపాడు, రంగపురం, గ్రామాల్లో అధికంగా సైబర్ నేరాలు జరుగుతున్నా యని, వాహనాలు నడిపేటప్పుడు రోడ్డు భద్రతలు తీసుకోవాలని అలాగే గ్రామాలలో మత్తు పదార్థాలను నిషేధించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు ట్రైనీ ఎస్ఐలు సిబ్బంది పాల్గొన్నారు.

## దళితులు సాగుచేసిన భూములకు పట్టాలు ఇవ్వాలి

రామభద్రపురం, జూలై 28 ప్రభాతవార్త



మండల పరిధిలోని కొటక్కి గ్రామంలో గత 30 సంవత్సరాలుగా సాగుచేస్తున్న డిపట్టా భూములకు పట్టాలు ఇవ్వాలని లబ్ధిదారులు సోమవారం తహసీల్దార్ అజా రఫీ జాన్ కోరారు. సోమవారం సర్పంచ్ ప్రతినిధి తాడ్డి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో వినతిపత్రం అందించారు. సర్వే నెంబరు 254లో సుమారు 85 ఎకరాల డీపట్టా భూమి ఎన్నో ఏళ్లుగా సాగుచేసుకుంటున్నారని, ఇప్పటివరకు పట్టాలు లేక ఇబ్బందులు పడుతున్నారని, దీనివల్ల ప్రభుత్వం నుంచి ఎటువంటి లబ్ది పొందలేక పోతున్నారని తెలిపారు. ఈ మేరకు స్పందించి సాగుచేసుకుంటున్న భూములకు పట్టాలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘం నాయకులు మల్లారపు నాగమణి, పట్నాన ఆనంద్, దవ ఎరిగాని రామ తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు మేధాశక్తితో రాష్ట్ర అభివృద్ధికి కృషి : విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి

భోగాపురం, జూలై 28, ప్రభాతవార్త



వైసీపీ ప్రభుత్వ అసమర్థ పాలన కారణంగా అస్తవ్యస్తంగా మారిన రాష్ట్ర ఆర్థిక పరిస్థితులను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తన మేధో శక్తితో సరిదిద్దే చర్యలు చేపడుతున్నారని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. మండలంలోని పోలిపల్లి గ్రామంలో ఏపీ మార్క్‌ఫెడ్ చైర్మన్ కర్రోతు బంగార్రాజు, కర్రోతు సత్యనారాయణ ఆధ్వర్యంలో జరిగిన సుపరిపాలనకు తొలి అడుగు కార్యక్రమానికి మంత్రి గొట్టిపాటి రవికుమార్, మరో మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అతిథులుగా హాజరయ్యారు. గ్రామంలో ఎన్టీఆర్ నిలువెత్తు విగ్రహానికి మంత్రులు తొలిత పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పైడితల్లి అమ్మవారి ఆలయానికి వెళ్లి దర్శనం చేసుకొని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. పార్టీ నాయకులు మహంతి చిన్నమనాయుడు, కర్రోతు సత్యనారాయణ,సువ్వాడ రవి శేఖర్, గేదెల రాజారావు, కడగల ఆనంద్ కుమార్, పతివాడ తమ్మి నాయుడు, మైలపల్లి సింహాచలం, కొండపల్లి భాస్కర్ నాయుడు, ఆకిరి ప్రసాదరావు, అవనాపు సత్యనారాయణ,పతివాడ విద్యాసాగర్ నాయుడు పాల్గొన్నారు.

## "సుపరిపాలనలో తొలి అడుగు" కార్యక్రమంలో పాల్గొన్న బొబ్బిలి ఎమ్మెల్యే బేబీ నాయన



రామభద్రపురం, జూలై,28 ప్రభాతవార్త

బొబ్బిలి నియోజకవర్గం, రామభద్రపురం మండలం, ఇట్లా మామిడిపల్లి గ్రామంలో ఎమ్మెల్యే ఆర్.వీ.ఎస్.కే.కే.రంగారావు (బేబీ నాయన) సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొని ఇంటింటికీ వెళ్లి కూటమి ప్రభుత్వం గడిచిన ఏడాది కాలంలో చేసిన అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలను గురించి ప్రజలకు వివరించారు. టీడీపీ జిల్లా ఉపాధ్యక్షులు మడక తిరుపతి రావు, రామభద్రపురం మండలం టీడీపీ అధ్యక్షులు కరణం భాస్కరరావు, వసంతుల సన్యాసినాయుడు, పలు గ్రామాల సర్పంచులు, గ్రామ ఇంచార్జులు, క్లస్టర్ ఇం చార్జులు, యూనిట్ ఇంచార్జులు, బూత్ ఇంచార్జులు, కెఎస్ఎస్‌లు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## కార్యకర్తలను పరామర్శించిన ప్రభుత్వ విప్ జగదేశ్వరి

కురుపాం, జూలై 28 ప్రభాతవార్త

కురుపాం మండలంలో మామిడిమానుగూడ, కోసింగ్ గూడ గ్రామాల్లో ఆరోగ్యం బాగోలేక బాధపడుతున్న టీడీపీ కార్యకర్తలు బిడ్డిక అప్పారావు, మండంగి ఈశ్వరరావు లను ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి ఆదివారం వారి స్వగృహాలకు వెళ్లి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. తొందరగా కోలుకోని పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొవాలని ఆకాంక్షించారు. పార్టీ అండగా ఉంటుందని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. ఎమ్మెల్యే వెంట మండల పార్టీ అధ్యక్షులు కొండయ్య, మాజీ ఏఎంసి చైర్మన్ కోలా రంజిత్ కుమార్, నాయకులు శంకరరావు, మాజీ కో ఆప్షన్ సభ్యులు రంజిత్ కుమార్ నాయక్, చందక రామకృష్ణ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గున్నారు.



## విద్యార్థులు ర్యాగింగ్ చేస్తే ... కెరీర్ క్లోజ్!.. రిజిస్ట్రార్ డా. పెదిరెడ్ల పల్లవి

నెల్లిమర్ల, జూలై 28, ప్రభాతవార్త

నూతన విద్యా సంవత్సరంలో అడిగిడుతున్న తరుణంలో సీనియర్లు నూతన విద్యార్థులకు స్నేహ పూర్వక వాతావరణం కల్పించాలని రిజిస్ట్రార్ డాక్టర్ పి.పల్లవి పిలుపునిచ్చారు. ఒకవేళ ఎవరైనా ర్యాగింగ్‌కు పాల్పడితే వారి కెరీర్ ముగుస్తుందని హెచ్చరించారు. సోమవారం సాయంత్రం సెంచూరియన్ విశ్వ విద్యాలయంలో విద్యార్థులకు ర్యాగింగ్ వల్ల సంభవించే అనర్థాల గురించి ఆమె వివరించారు. ర్యాగింగ్ వల్ల ఎదురయ్యే దుష్పరిణామాలపై అవగాహన లేకపోవడం వల్ల విద్యార్థులు తెలియకుండానే దాని వల్ల చాలా ఇబ్బందికరమైనా పరిస్థితులను ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. విద్యార్థులు చట్టాలను దృష్టిలో పెట్టుకొని మెలగాలన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

## తెర్లాం, సుందరాడ ఎరువుల దుకాణాల్లో 18.8మెట్రిక్ టన్నుల ఎరువులు సీజ్

తెర్లాం జూలై 28, ప్రభాతవార్త



మండల పరిధిలోని తెర్లాం సుందరాడ తదితర గ్రామాల్లో ఏర్పాటు అయిన ఎ రువులు దుకాణాల్లో స్టాక్ నిల్వలుపై జిల్లా వ్యవసాయ అధికారి వీటి రామారావు సోమవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. తెర్లాం ఎరువుల దుకాణాల్లో రికార్డులు పరిశీలించి ఎరువులు కొనుగోలు అమ్మకాలు సంబంధించి లావాదేవీలు సరిగ్గా లేదని ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. అదే సందర్భంగా తెర్లాం జైశ్రీరామ్ ట్రేడర్స్ యూరియా ఎరువులు దుకాణంలో 10.3 తన ఎరువులు అదేవిధంగా సుందరాడ సూరి చంద్ర ట్రేడర్స్ లో 8.5 టన్నులు ఎరువులు అమ్మకాల్లో తేడాలు ఉండడం వల్ల మొత్తం 18.8 మెట్రిక్ టన్నుల యూరియాను సీజ్ చేసినట్టు జిల్లా వ్యవసాయ అధికారి వీటి రామారావు ప్రకటించారు. మండల వ్యవసాయ అధికారి బొత్స శ్రీనివాసరావు అగ్రికల్చర్ అసిస్టెంట్లు ఎరువులు డీలర్లు పాల్గొన్నారు.

## సహకార బ్యాంకులు బలోపేతమే లక్ష్యం : డీసీసీబీ చైర్మన్ కిమిడి నాగార్జున



గరివిడి జూలై,28 ప్రభాతవార్త

జిల్లాలో సహకార కేంద్ర బ్యాంకుల బలోపేతమే లక్ష్యంగా పురోగమిస్తున్నామని డీసీసీబీ చైర్మన్, జిల్లా టీడీపీ అధ్యక్షుడు కిమిడి నాగార్జున అన్నారు. సోమవారం గరివిడి డీసీసీబీ బ్రాంచి కార్యాలయాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జాతీయ, కార్పొరేట్ స్థాయి బ్యాంకులకు దీటుగా తీర్చిదిద్దేందుకు అవసరమైన చర్యలు చేపడుతున్నామన్నారు. వ్యవసాయ రంగానికి, గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన బ్యాంకింగ్ సేవలు అందించాల్సిన అవసరం ఉందన్నారు. డిపాజిట్లను మరింత పెంచడం ద్వారా రైతులకు వడ్డీ తగ్గించేందుకు అవకాశం ఉందని ఆయన స్పష్టం చేశారు. బ్రాంచ్ మేనేజర్ గొలగాన భారతి, బ్యాంకు ఉద్యోగులు ఇందిర, సుమ, వందన పాల్గొన్నారు.

## జంట హత్యల కేసులో నిందితుడికి యావజ్జీవ కఠిన కారాగార శిక్ష

మక్కువ, జూలై 28, ప్రభాతవార్త

పార్వతీపురం మన్యం జిల్లా, మక్కువ పోలీస్ స్టేషనులో 2018లో నమోదైన జంట హత్యల (డబల్ మర్డర్) నేరం కేసులో మక్కువ మండలం పాలికివలస గ్రామానికి చెందిన గిన్నిపల్లి సింహాద్రి రెండవ అదనపు జిల్లా కోర్ట్ జడ్జి ఎస్.దామోదర రావు యావజ్జీవ కఠిన కారాగార జైలు శిక్షతో పాటు రూ.1,000 జరిమానా విధిస్తూ సోమవారం తీర్పు వెల్లడించినట్లు పార్వతీపురం మన్యం జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి తెలిపారు. మక్కువ మండలం, పాలికివలస గ్రామానికి చెందిన ఫిర్యాది ఒమ్మి పైడిరాజు 18.06.2018.న సాయంత్రం 6 గంటల సమయంలో మక్కువ పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు చేశారు. ఫిర్యాదుదారుడు అదే గ్రామానికి చెందిన గిన్నిపల్లి సింహాద్రి గ్రామస్తులతో భూ వివాదంలో చిక్కుకున్నాడని, దీనిని ఫిర్యాదుదారుడి తండ్రి, గ్రామ పెద్దలు పరిష్కరించుకున్నారని ఫిర్యాదుదారుడు ఒమ్మి పైడిరాజు నివేదించారు. ఈ ఒప్పందంతో అసంతృప్తి చెందిన నిందితుడు వారిని చంపేస్తానని బెదిరించాడని, ఫిర్యాదుదారుడి తల్లిదండ్రులు ఒమ్మి సోములు (55), ఒమ్మి నారాయణమ్మ (50) తమ పొలంలో మేకలను మేపుతుండగా, నిందితుడు వారిపై దాడి చేసి, వారి తలలను కొట్టి, గొంతు కోసివేయడంతో తక్షణమే మరణించారు. ఫిర్యాదుదారుడు మక్కువ పోలీస్ స్టేషన్‌లో లిఖితపూర్వక ఫిర్యాదు చేయగా,కేసు నమోదు చేశారు. నేరారోపణలు రుజువు కావడంతో నిందితుడుకి యావజ్జీవ కఠిన కారాగార శిక్షతో రూ.వెయ్యి జరిమానా, జరిమానా చెల్లించకపోతే ఒక నెల సాధారణ జైలు శిక్ష విధిస్తూ పార్వతీపురం రెండవ అదనపు జిల్లా కోర్ట్ జడ్జి ఎస్.దామోదర రావు తీర్పును వెల్లడించారు.



## మోసపూరిత మాటలు నమ్మొద్దు..
### పాచి పెంటలో మంత్రి సంధ్యారాణి బ్రహ్మరథం పట్టిన నారీమణులు

పాచిపెంట, జూలై 28, ప్రభాతవార్త

గత ప్రభుత్వం చేసిన అరాచకాలు,అక్రమాలు కారణంగా రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా అభివృద్ధి ఆగలేదని అపర చాణిక్యుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రాష్ట్రాన్ని ప్రగతి పదములో నడిపిస్తున్నారని గిరిజన సంక్షేమ శాఖ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి ముఖ్యమంత్రిని కొనియాడారు. సోమవారం మండల కేంద్రమైన పాచిపెంట గ్రామంలో ప్రభుత్వం నిర్వహించిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమానికి ముఖ్య అధితిగా విచ్చేసిన మంత్రి సంధ్యారాణికి ప్రజలు బ్రహ్మ రథం పట్టారు. పాచిపెంట అంబేద్కర్ విగ్రహం నుండి గాంధీ బొమ్మ వరకుమెయిన్ రోడ్డు గుండా టాప్ లెస్ జీప్ లో ఊరేగిస్తూ అడుగడుగునా పువ్వుల వాన కురిపిస్తూ హారతులు,సన్మాన, సత్కారాలు గావిస్తూ మంత్రికి మహిళలు నీరాజనాలు పలికారు. వారి ఆదరణ అభిమానానికి సంధ్యారాణి మంత్రముగ్ధులయ్యారు. ఊహించని విధంగా ఆమెకు దారి పొడుగునా హారతులు పట్టడం చూసి ఇంతవరకు తాను పాచిపెంట మండలంలో భారీ ఎత్తున మహిళలు హాజరు కావడం ఇదే మొదటి సారి అనిఅన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో ఆమె ప్రసంగిస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు మనమంతా కృతజ్ఞతలు తెలపాలని కోరారు. సాలూరు మార్కెట్ కమిటీ చైర్మన్ ముఖి సూర్యనారాయణ . ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి కృషిచేసిన మండల పార్టీ అధ్యక్షులు యుగంధర్,స్థానిక నాయకులు ఎంపీటీసీ పల్లేడ ఉమా మహేశ్వరరావు, సాలూరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ నర్సింగరావు, మండల పార్టీ యూత్ అధ్యక్షులు కనక బాబు,పార్టీ సీనియర్ నాయకులు మతల బలరాం, పార్టీ ఉపాధ్యక్షుడు పోలినాయుడు, మెహర్ బాబా, మజ్జరావు ఎంపీడీవో బీజే పాత్రో. తహసిల్దార్ రవి కేశవ టిడిపి గ్రామ అధ్యక్షుడు ఏ శ్రీనివాస్ కార్యదర్శి పంటల భాస్కర్ రావు కార్యకర్తలు పలువురు పాల్గొన్నారు.



## ఎరువులు అధిక ధరలకు అమ్మితే చర్యలు

దత్తిరాజేరు, జులై 28 ప్రభాతవార్త

రైతులకు ఎరువులు అధిక ధరలకు అమ్మిన ఎరువులు కొన్ని రైతులకు బిల్లులు ఇవ్వకపోయినా డీలర్లపై చర్యలు తీసుకుంటామని మండల ప్రత్యేక అధికారి ఐసిడిఎస్ పిడి టి.విమల రాణి అన్నారు. మండల వ్యవసాయ అధికారి అనురాధతో కలిసి చినకాద దత్తిరాజేరు పోరలి మానాపురం సంతోట షాపుల్లో ఉన్న ఎరువులు నిల్వలను సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎమ్మార్పీ ధర కన్నా ఎక్కువ ధరలకు విక్రయించిన లైసెన్స్ లేకుండా ఎరువులు అమ్మిన బిల్లు ఇవ్వకుండా ఎరువుల అమ్మిన చర్యలు తప్పవని హెచ్చరించారు యూరియా 45 కేజీలు ఉండాలని యూరియా నిల్వలు 36 ఎంటీలు ఉన్నాయని రైతులకు సరిపడిన యూరియా అందుబాటులో ఉంచామని రైతులెవరు ఆందోళన చెందవద్దని తెలిపారు.



## మూగజీవులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

వేపాడ, జూలై28, ప్రభాతవార్త

పశు వైద్య సిబ్బంది, ఏహెచ్ఏలు మూగజీవులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని మండల పశువైద్యాధికారిణి డాక్టర్ కోరాడ గాయత్రి కోరారు. స్థానిక పశు వైద్య కేంద్రంలో సోమవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ ఇప్పటి వరకు ఏ విధంగా జరిగిందో తనకు తెలియదని, తాను బాధ్యతలు తీసుకున్న తర్వాత, సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ మెరుగైన సేవలు అందించాలని సూచించారు. విధి నిర్వహణలో ఎవరైనా నిర్లక్ష్యం వహిస్తే తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. రైతు సేవా కేంద్రాలకు పూర్తిస్థాయిలో ఏహెచ్ఏలు లేనందున ఇన్చార్జీలు వేయడం జరిగిందని ఆయా కేంద్రాల్లో కూడా సిబ్బంది అందుబాటులో ఉంటూ సేవలు అందించాలని ఆదేశించారు. విఏ కనకరాజు, ఏహెచ్ఏలు, గోపాల మిత్రులు పాల్గొన్నారు.

## సంక్షేమం, అభివృద్ధిలో రాష్ట్రం అగ్రగామిగా నిలుస్తోంది



గరివిడి జూలై,28 ప్రభాతవార్త

అభివృద్ధి, సంక్షేమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అగ్రగామిగా నిలుస్తోందని, మరే ఇతర రాష్ట్రాల్లో లేని సంక్షేమం ఒక్క ఏపీలో నిరుపేద అభాగ్యులకు అందిస్తున్నామని చీపురుపల్లి శాసనసభ్యులు కిమిడి కళా వెంకట రావు అన్నారు. చంద్రబాబు నాయుడు రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి నిర్విరామంగా శ్రమిస్తున్నారన్నారు. కూటమి సర్కారు ఏడాది పాలన లో చేసిన అభివృద్ధి, సంక్షేమం ప్రజలకు వివరించే క్రమంలో భాగంగా సుపరిపాలన లో తొలి అడుగు ..ఇంటి ఇంటికి టిడిపి కార్యక్రమం మండలం లోని ఐతంవలస గ్రామంలో సోమవారం సాయంత్రం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రజలకు ప్రభుత్వం చేపట్టిన పథకాలు వివరించారు. కరపత్రాలు పంచిపెట్టి వారితో మమేకమయ్యారు. పేద ప్రజల ఉజ్వల భవిష్యత్తు కోసం నిరంతరం తపించే వ్యక్తి చంద్రబాబు నాయుడు అన్నారు. పి.4 కార్యక్రమం తో పేదరిక నిర్మూలనకు ముఖ్యమంత్రి నిరంతరం పాటుపడుతున్నారన్నారు. ఐతంవలస గ్రామ ప్రజలు నుండి సానుకూల స్పందన లభించింది. ప్రజలు కళాకు ఘనంగా స్వాగతం పలికారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే గద్దే బాబూరావు,మాజీ ఎంపిపి పైల బలరాం, మండల టిడిపి అధ్యక్షుడు సారేపాక సురేష్, టిడిపి నాయకులు యజ్జిపురపు సత్యం, డి.రమేష్, చీపురుపల్లి ఏఎంసి చైర్మన్ రేగాన రామారావు తదితరులు పాల్గొన్నారు.

## పేదల పాలిట పెన్నిధి " సీఎం సహాయ నిధి " : మంత్రి

సాలూరు, జూలై 28 ప్రభాతవార్త



పేద ప్రజలకు అండగా ఉంటు సకాలంలో సీఎం రిలీఫ్ ఫండ్ ( సీఎంఆర్ఎఫ్) ద్వారా వారికి ఆర్థిక సహాయం అందిస్తూ వారి కష్ట కాలంలో అదుకుంటున్నందుకు సంతోషంగా ఉందని మంత్రి. సంధ్యరాణి అన్నారు. మంత్రి క్యాంప్ కార్యలయం వద్ద సంధ్యారాణి చేతులు మీదుగా సాలూరు మండలం మరిపల్లి గ్రామానికి చెందిన వేమూరి సురేష్‌కు 2 లక్షల 2 వేల 199 రూపాయల చెక్కును అందజేశారు.ఆమె మాట్లాడుతు కూటమి ప్రభుత్వం ఎప్పుడూ పేదల కష్టాలలో భరోషా కల్పిస్తుందని అలాగే వారికిఅండగా ఉంటుందన్నారు. ఈ సంధర్భంగా కష్టకాలంలో ఆదుకున్నందుకు ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఇంకా మంత్రి సంధ్యారాణికి సీఎం సహాయనిధి ద్వారా చెక్కును అందుకున్న లబ్ధిదారుడు కృతజ్ఞతలు తెలియజేశారు. మండల అధ్యక్షుడు ఆముదాల.పరమేష్, వెంకట రమణ, చంద్ర,అశోక్, పెద్దింటి శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

## ఖాతాదారులు సేవలో వాణిజ్య బ్యాంకులతో పోటీపడాలి : డిసిసిబి చైర్మన్ కిమిడి నాగార్జున



చీపురుపల్లి జూలై 28 ప్రభాతవార్త

ఖాతాదారులకు సేవలు అందించటంలో వాణిజ్య బ్యాంకుల తో పోటీ పడాలని చీపురుపల్లి కోపరేటివ్ బ్యాంక్ ఉద్యోగులకు డిసిసిబి చైర్మన్, టిడిపి జిల్లా అధ్యక్షులు కిమిడి నాగార్జున సూచించారు. చీపురుపల్లి బ్యాంకును ఆయన సోమవారం ఆకస్మిక తనిఖీ చేశారు. బ్యాంక్ పరిసరాలను పరిశీలించారు. నాగార్జున మాట్లాడుతూ బ్యాంకు వ్యాపారం రూ.150 కోట్లకు పెంచాలని, డిపాజిట్లను అధికం చేయాలని సూచించారు. డ్వాక్రా సంఘాలకు సంబంధించి బ్యాంక్ ఖాతాలను కోపరేటివ్ బ్యాంకులో తెరిచి వ్యాపారాన్ని పెంచాలన్నారు. బ్యాంక్ అందించే సేవలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. బ్యాంకు పరిసరాలను శుభ్రం చెయ్యాలిని సూచించారు.

## చందలూరు పొలిమేరల్లో గుర్తు తెలియని శవం

లక్కవరపుకోట, జూలై 28, ప్రభాతవార్త

మండలంలోని చందులూరు గ్రామం పొలిమేర గ్రామం లోకి వెళ్లే ప్రధాన రహదారిదేవి గుడికి దగ్గరలో దారి ప్రక్కన సోమవారం గుర్తు తెలియని శవం గ్రామస్తులకు కనిపించడంతో ఈ సమాచారం చందులూరు ఎంపీటీసీ గ్రామ సర్పంచ్ కుమారుడు అయినా యడ్ల కిషోర్ పోలీసులకు తెలియజేయడంతో ఎస్ఐ నవీన్ పడాల్ సిబ్బందితో ముందుగా వచ్చి బాడీని ఐడెంటిఫై చేసే ప్రయత్నం చేశారు. సిఐ అప్పలనాయుడు అక్కడికి చేరుకొని సాక్ష్య దారాలు సేకరణపై దృష్టి సారించారు. మృతుడి ఒంటిపై గాయాలు ఉండడంతో ఇది హత్యగా పోలీసులు భావిస్తున్నారు. అనుమానస్పద మృతిగా కేసు నమోదు చేసి బాడీని పోస్ట్ మార్టం నిమిత్తం ఎస్ కోట ప్రభుత్వ హాస్పిటల్‌కి తరలించారు. చుట్టూ ప్రక్కల గ్రామం వారు ఎవరైనా మిస్ అయి ఉంటే ఎల్ కోట పోలీసులను సంప్రదించండి అని మృతుడు పూర్తి నలుపు రంగు నీలం టి షర్ట్ లుంగీతో వున్నాడని వయసు 50 ఏళ్ళు లోపు ఉంటుందని సిఐ అప్పలనాయుడు తెలిపారు.

## ఎరువుల దుకాణంను తనిఖీ చేసిన స్పెషల్ ఆఫీసర్

లక్కవరపుకోట జూలై 28, ప్రభాతవార్త



మండలంలోని ఎల్.కోటలో గల ఓం పేరుతో గల ఎరువుల దుకాణంని ఎల్ కోట మండల ప్రత్యేక అధికారి యూఎం నాయుడు సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. రైతులకు అమ్మే ఎరువుల స్టాక్ రేజిస్టర్‌ని తనిఖీ చేసి షాప్ యజమానికి పలు సూచనలు చేశారు. ప్రభుత్వ నిబంధనలు మేరకు ఎరువులు క్రిమి సంహారక మందులు అమ్మాలని నిబంధనలు ఉల్లంగిస్తే షాప్ రేజిస్ట్రేషన్ రద్దు చేస్తాను అని హెచ్చరించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాను సారం ఈ తనికీలు నిర్వహిస్తున్నట్లు స్పెషల్ ఆఫీసర్ తెలిపారు. ఈ తనిఖీలలో మండల వ్యవసాయ అధికారి డాక్టర్ వి.హరికృష్ణ సిబ్బంది పాల్గొన్నారు.

## జయ ధ్వని ట్రస్ట్ ద్వారా బట్టలు పంపిణీ

బొబ్బిలి, జూలై 28, ప్రభాతవార్త



స్థానిక గిరిజన గ్రామాలలో జయ ధ్వని ట్రస్ట్ అధ్యక్షుడు సూర్యనారాయణ ఆధ్వర్యంలో బట్టలు ఆహార పదార్థాలు పంపిణీ చేశారు. గిరిజన గ్రామాల్లో తన వంతు చిరు సహాయంగా గిరిజన స్త్రీలకు పిల్లలకు బట్టలు పంపిణీ చేయడం నాకు చాలా ఆనందంగా ఉందని ప్రతినిధి తెలియజేశారు. సీయోను వలస. తదితర గ్రామాలలో పంపిణీ చేశామని ఆయన తెలిపారు.


**VIZIANAGARAM MUNICIPAL CORPORATION**

e-Proc. Short NIT No.2181/2022/F3/01/2025-26, Dt.28-07-2025

Supply and delievery of Plastic Tubs, Hand Gloves and other Conservancy Items, 60 Ltrs & 25 Ltrs Capacity Sanitary Tubs, Aprons, Bleaching Power, Lime, Tools & Plants for Horticulture etc., under General funds. Est Cost. Rs. 88.76 Lakhs.

| | |
|---|---|
| Download start date & time | Dt.29-07-2025 from 3.30 P.M. |
| Download end date & time | Dt.06-08-2025 upto 3.30 P.M. |
| Bid Submission Closing Date&Time | Dt.06-08-2025 upto 4.00 P.M. |
| Bid opening date & time | Dt.06-08-2025 after 4.30 P.M. |

Contact Nos. 9849907018, 9849908121.
Further details can be seen at www.apeprocurement.gov.in
For COMMISSIONER



**SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

బొబ్బిలి మెయిన్ బ్రాంచ్ (00820), బొబ్బిలి, విజయనగరం జిల్లా.
ఫోన్ : 08944 - 254497, ఇ-మెయిల్ : sbi.00820@sbi.co.in

(రూల్ 8(1) ప్రకారం) **స్వాధీనతా ప్రకటన** (చర/స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్సియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారము **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, బొబ్బిలి బ్రాంచ్ (00820), బొబ్బిలి, విజయనగరం జిల్లా** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 నందలి సెక్షన్ 13(12)కు అనుబంధమైన రూలు 3 ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీత: మెస్సర్స్ కెవిఆర్ ఇండస్ట్రీస్, ప్రొప్రయిటర్ : శ్రీ కోరాడ శ్యామ్ సుందరరావు,** ఎస్.నెం. 81/6, 7పి, మెయిన్ రోడ్డు, ముచ్చర్ల వలస గ్రామం, సిటీ : రామభద్రాపురం మండలం, జిల్లా : రామభద్రాపురం మండలం, రాష్ట్రం: ఆంధ్రప్రదేశ్ - 535579. **హామీదారులు: 1. శ్రీ కోరాడ శ్యామ్ సుందరరావు,** తండ్రి : వెంకటరావు, బూసయవలస గ్రామం, రామభద్రాపురం మండలం, విజయనగరం జిల్లా. **2. శ్రీ కోరాడ మహేశ్వరరావు,** తండ్రి : వెంకటరావు, బూసయవలస గ్రామం, రామభద్రాపురం మండలం, విజయనగరం జిల్లా. **(Account Numbers: CC: 33706075302; GECL-1: 40662612208; WCTL: 38803934131)** వారు **తేది.09-04-2025** నాటికి చెల్లించవలసిన బకాయి **రూ.17,60,113/-** (అక్షరాల పదిహేడు లక్షల అరవై వేల నూట పదమూడు రూపాయలు మాత్రమే) + **తేది.09.04.2025** నుండి ఒప్పంద రేటు ప్రకారం భవిష్య వడ్డీ మరియు సంభవనీయ ఖర్చులు, కాస్ట్స్, ఛార్జీలు, మొ॥ వాటితో కలిపి నోటీసు తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **తేది.09-04-2025న** రిజిష్టర్డు పోస్ట్ ద్వారా డిమాండ్ నోటీసు జారీ చేయబడినది. సదరు నోటీసు ఆమోదించబడినది.

ఋణగ్రహీత/హామీదారులు బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టములోని సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (4)కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్,2002 నందలి రూలు 6 &8 ల ప్రకారము దిగువ పేర్కొన్న ఆస్తిని **తేది.23-07-2025న నిర్మాణాత్మక స్వాధీనత** తీసుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీతలు/హామీదారులు మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా **తేది.09-04-2025** నాటికి చెల్లించవలసిన బకాయి **రూ.17,60,113/-** (అక్షరాల పదిహేడు లక్షల అరవై వేల నూట పదమూడు రూపాయలు మాత్రమే) + **తేది.09.04.2025** నుండి వడ్డీ, సంభవనీయ ఖర్చులు, కాస్ట్స్, ఛార్జీలు, మొ॥నవి **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, బొబ్బిలి బ్రాంచ్ (00820), బొబ్బిలి, విజయనగరం జిల్లా** వారి ఛార్జీకి లోబడి వుండునని ప్రత్యేకించి ఋణగ్రహీత/హామీదారులు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.

*చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనల ప్రకారం ఋణగ్రహీతల తమ తనఖా ఆస్తులను విడిపించుకోవడానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించడముకై శ్రద్ధ వహించవలెను.*

**హైపోథికేషన్‌లో ఉన్న స్టాక్స్, బుక్ డెట్స్, రావలసిన బకాయిలు, కంజుమబుల్ స్టోర్స్ మరియు స్పేర్స్ మరియు ప్లాంట్ & మెషినరీ మొ॥ వాటి వివరములు**

స్టాక్స్ & రావలసిన బకాయిలు.

**స్థిరాస్తి వివరములు**

విజయనగరం జిల్లా - 535579 (రూరల్), రామభద్రాపురం మండలం, ముచ్చర్లవలస గ్రామం, నారాయణ కోల్డ్ స్టోరేజ్ దగ్గర, మెయిన్ రోడ్డు వద్ద సర్వే నెం.81/6, 81/7 పార్ట్ లో గల ఫ్యాక్టరీ భూమి & భవనముల యావత్తు ఆస్తి. మొత్తం వైశాల్యం విస్తీర్ణం : **2299 చ॥గ॥లు.,** ఈ ఆస్తి ఆంధ్రప్రదేశ్, గజపతినగరం వద్ద తేది. డిసెంబరు 24, 2012న రిజిష్టరు కాబడిన టైటిల్ డీడ్ నెం.5429/2012 ప్రకారం ప్రొప్రయిటర్ అయిన కోరాడ శ్యామ్ సుందరరావు గారికి చెందినది. **హద్దులు: తూర్పు:** బొడ్డు సాంబశివరావు గారి భూమి, **దక్షిణం :** కిర్ల బాల రాజ్యలక్ష్మి కాంతామణి గారి భూమి, **పడమర :** కిర్ల బాల రాజ్యలక్ష్మి కాంతామణి గారి భూమి, **ఉత్తరం :** ఆర్ & బి రోడ్డు.

తేది : 23-07-2025 సం/- అధీకృత అధికారి
ప్రదేశం : బొబ్బిలి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, బొబ్బిలి బ్రాంచ్ (00820), బొబ్బిలి

29-7P□g7exHMNWJQE.qxd:29-7P□g7exHMNWJQE.qxd 1/1/02 7:12 AM Page 1



# బిఆర్ఎస్ ప్రభుత్వ తప్పులను సరిచేస్తున్నాం

## గిరిజన సంక్షేమ సలహా మండలి సమావేశంలో పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క



**హైదరాబాద్, జూలై 28, ప్రభాతవార్త:** పదేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన తప్పులను సరిదిద్దు తున్నామని పంచాయతీరాజ్, మహిళా,శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అన్నారు. సోమ వారం మాసబ్ ట్యాంక్‌లోని దామోదర సంజీ వయ్య సంక్షేమ భవన్‌లో 7వ గిరిజన సంక్షేమ సలహా మండలి సమా వేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సమావేశంలో మంత్రి సీతక్క మాట్లా డుతూ..గత ప్రభుత్వం ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను పక్కదారి పట్టించిందని ఆరోపించారు. ఆదివాసి గిరిజన ప్రాంతాలకు రోడ్లు, వంతెనలు అవసం ⁀మని అన్నారు. కానీ గతంలో నిధులు పక్కదారి పట్టించడంతో చాలామంది గర్భిణులు ప్రసవ వేదనను అనుభవించారన్నారు. ఏ ప్రభుత్వ మైనా నిధులను పక్కదారి పట్టించవద్దని అన్నారు. ఎస్టీలకు కేటాయించిన నిధులను వారికి మాత్రమే ఖర్చు చేయాలన్నారు. సబ్‌ప్లాన్ నిధులను పక్కదారిపట్టిస్తే ఏజెన్సీ ఏరియాలు వెనకబాటుతో మగ్గిపోతాయని, అందుకే ఎస్టీలకు కేటాయించిన ప్రతి పైసా వారి అభివృద్ధికే ఖర్చు చేయాలన్నారు. గిరిజనుల్లో అనేక మందికి ఉండేందుకు ఇళ్లు కూడా లేవని అందుకే వారి ఇండ్ల నిర్మాణం కోసం బడ్జెట్‌లో నిధులు పెంచే అంశాన్ని కూడా పరిశీలిస్తున్నట్లు తెలిపారు. ఈ అంశాన్ని సిఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే ప్రయత్నం చేస్తామన్నారు. అనంతరం గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ మాట్లా డుతూ.. రాష్ట్రంలో గిరిజన సంక్షేమం విష యంలో లోపాలు ఉన్నాయని, ఐదేళ్ల తర్వాత గిరిజన సలహా మండలి సమావేశాన్ని ఏర్పాటు చేస్తామని గత ప్రభుత్వం చెప్పి ఈ సమావేశాన్ని పూరిగా విస్మరిం చిందన్నారు. ఎస్టీల కష్టసుఖాలన చర్చించడానికి ఈ సమావేశాన్ని నిర్వహిసు_న్నామన్నారు. గిరిజనుల సంక్షేమానికి అందరూ తమ సలహాలు,సూచనలు ఇవ్వాలని కోరారు. అన్నింటిని సిఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసు కెళతామన్నారు. ఎస్సీ సబ్ ప్లాన్ నిధులను వారికి మాత్రమే ఖర్చు చేయాలని, గిరిజన ప్రాంతాలో అభివృది కోసం చేసే పనులకు బిల్లులను సకాలంలో చెల్లిస్తామన్నారు. గత ప్రభుత్వ తప్పి దాలను ఎట్టి పరిస్థితుల్లో పునరావృతం కాని వ్వమని ఆయన స్పష్టం చేశారు.ఈ సమావేశంలో డిప్యూటీ స్పీకర్ రామ చంద్రూనాయక్, ఎంపీ గోడెం నగేష్, ఆదివాసి గిరిజన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ట్రైకార్ చైర్మన్ బెల్లయ్య నాయక్,స్పెషల్ సీఎస్ వికాస్ రాజ్, గిరిజన శాఖ కార్యదర్శి శరత్, గిరిజన సంక్షేమ శాఖ ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 29, 30న ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు పర్యటన

**హైదరాబాద్, జూలై 28, ప్రభాతవార్త:** బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రాంచందర్ రావు ఈనెల 29, 30 తేదీల్లో ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్ (మానుకోట) జిల్లాల్లో పర్యటించనున్నారని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి తెలిపారు. జూలై 29వ తేది (మంగళ వారం) ఉదయం ఖమ్మం జిల్లా నుంచిపర్యటన ప్రారంభించనున్నారని తెలి పారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటున్న ప్రజా వ్యతిరేక నిర్ణయాలు, హామీల అమలులో తీవ్ర వైఫల్యం, పాలనలో కనపడుతున్న అసమర్థత వల్ల ప్రజల్లో తీవ్రనిరాశ, ఆగ్రహం పెరిగి పోయిం దని, ఈ పరిస్థితుల్లో బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రాంచందర్ రావు ప్రజలకు భరోసా కల్పించేలా నేరుగా ముఖాముఖీగా భేటీ అయ్యి, వారి సమస్యలు, జీవన స్థితిగతులను అడిగి తెలుసుకోనున్నారని ప్రేమేందర్‌రెడ్డి తెలిపారు. ఇదే సమయంలో పార్టీ కార్యకర్తల సమ్మేళనాలు, స్థానిక ప్రముఖులతో సమావేశాలు నిర్వహించనున్న ఆయన, బూత్ స్థాయిలో పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్సాహాన్ని నింపేలా దిశానిర్దేశం చేయనున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల దృష్ట్యా బిజెపి శ్రేణులను సమాయత్తం చేయనున్నారు. ఈ సందర్భంగా బిజెపి రథసారధి ఎన్.రాంచందర్‌రావు పర్యటనను దిగ్విజయం చేయాలని కోరుతున్నామని ఆయన అన్నారు.

# కులగణనతో దేశానికి ఐకాన్‌గా తెలంగాణ

## రామగుండం ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్

**హైదరాబాద్, జూలై 28, ప్రభాతవార్త:** కులగణనతో దేశానికి తెలంగాణ ఐకాన్‌గా మారిందని రామగుండం ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ అన్నారు. గాంధీభవన్‌లో సోమవారం విలేఖరులతో మాట్లడుతూ ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు వివరించే మంచి కార్యక్రమం పాదయాత్ర శ్రమదానం అని ఆయన తెలిపారు. .పాదయాత్ర, రాత్రులు బస, శ్రమదానం, ముఖ్య నేతల సమావేశాలు నిర్వహించాలని టిపిసిసి నిర్ణయం తీసుకుంది.ఈ యాత్రలో మీనాక్షి నటరాజన్, టిపిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ పాల్గొంటారు..గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసినా,ఇచ్చిన హామీ లు అమలు చేస్తున్నామని అన్నారు. మీనాక్షి నటరాజన్ వెంట పాదయాత్రశ్రమదానంలో తొలి ఆరు రోజులు అవకాశం కల్పించడం నాకు గొప్ప అదృష్టమని ఆయన అన్నారు.

# తెలుగుజాతి కీర్తిపతాక బాలమురళీకృష్ణ



సంగీత విద్వాంసులను ఘనంగా సత్కరిస్తున్న ఎంపి ఈటల రాజేందర్, రమణాచారి, జస్టిస్ రాధారాణి, చెన్నారావు తదితరులు

## 95వ జయంతి ఉత్సవంలో శ్లాఘించిన ఎంపి ఈటల

## బాలమురళి వ్యక్తి కాదు దివ్యశక్తి : డా. కె.వి.రమణాచారి

**హైదరాబాద్ (నాంపల్లి), జూలై 28, ప్రభాతవార్త :** బాల మురళీకృష్ణ తెలుగుబిడ్డగా ఇక్కడ పుట్టి మన ఖ్యాతిని, భారతదేశ, తెలుగుజాతి కీర్తిని తన కీర్తినలు, పాటలు, సంగీత కచేరిల ద్వారా ఆకాశానికి ఎగురవేసి విశ్వవ్యాప్తం కావించిన బహుముఖ ప్రజ్ఞాశాలి, బహుభాషా కోవిదుడు, బహురంగాల్లో నిష్ణాతుడని పార్లమెంటు సభ్యుడు, తెలంగాణ రాష్ట్ర మాజీమంత్రి ఈటల రాజేందర్ అన్నారు. ప్రపంచవ్యాప్తంగా దేశవిదేశాల్లో 25వేలకుపైగా కచేరీలుచేసి భారతదేశం, తెలుగుజాతి వైశిష్ట్యాన్ని దశదిశలా చాటిచెప్పారని కొనియాడారు. అలనాటి సినిమాలు మానవ సమాజానికి గొప్ప సందేశాత్మకంగా, కుటుంబ బంధాలకు సందేశం అందిస్తూ కుటుంబ సమేతంగా కలసి చూసేవిధంగా ఉండేవని, నేడు ఆపరిస్థితేలేదని వాపోయారు. ఈనాటి పిల్లలకు సెల్‌ఫోన్లతో మరేవిటితో సంబంధం లేకుండా పోయిందన్నారు. సాంకేతికత పెరిగిందని సంతోషపడే సమయంలో ఎంతగా మానవ సంబంధాలు, జీవితంలో ఎంతో విధ్వంసంచేసి అసలు మనం మనుషులమేనా అనే ఆలోచన రేకెత్తిస్తుందని చెప్పారు. ఏదో కలియుగమంటే ఇట్లవుంటరి అనుకోలే... పరాకాష్టగా ఉందని ఆవేదన వ్యక్తపరిచారు. చివరిగా ఓల్డ్ ఈజ్ గోల్డ్ అంటూ చరిత్ర లేకుండా వర్తమానంలేదు, వర్తమానం లేకుండా భవిష్యత్తులేదని, దాచేస్తే దాగని సత్యాలను వెలికితీసే పనిలో నిమగ్నం బతికించుకోవాలని పిలుపునిచ్చారు. ప్రముఖ సాంస్కృతిక సంస్థ జాతీయ సంగీత కళాకారుల సంఘం ఆధ్వర్యంలో తెలుగు విశ్వవిద్యాలయం కళావేదికలో సంస్థ అధ్యక్షుడు ఎల్.వి.చెన్నారావు నిర్వహణలో, తెలంగాణ ప్రభుత్వ పూర్వ సలహాదారు డా. కె.వి.రమణాచారి సభాధ్యక్షతన జరిగిన పద్మవిభూషణ్ డా. మంగళంపల్లి బాలమురళీకృష్ణ 95వ జయంతి మహోత్సవానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన పార్లమెంటు సభ్యుడు, తెలంగాణ రాష్ట్ర మాజీమంత్రి ఈటల రాజేందర్ విశిష్ట అతిథి తెలంగాణ హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ జి.రాధారాణి తదితరులు పాల్గొని ప్రఖ్యాత సంగీత గురువులు కళారత్న డి.వి.మోహనకృష్ణ, మైథిలి కిడాంబి, జి.తిరుపతిరావు, హైదరాబాద్ బ్రదర్స్ దరూరి రాఘవాచారి, హైదరాబాద్ సిస్టర్స్ హరిప్రియలను తదితరులను ఘనంగా సత్కరించి శుభాభినందనలు తెలిపారు. డా. కె.వి.రమణాచారి అధ్యక్షోపన్యాసంలో బాలమురళీకృష్ణ ఒక వ్యక్తికాదు దివ్యశక్తిఅన్నారు. ఆయన సంగీతఝరి అనంతం, అద్భుతం, అనితరసాధ్యమన్నారు. కళ భగవత్‌దత్తం... గాంధర్వ అంశముంటేతప్ప కళ అబ్బదు... బాలమురళీకృష్ణతోపాటు నేటి సంగీత విద్వాంసులంతా ఆ కళామతల్లి ముద్దుబిడ్డలేనని, బాలమురళీకృష్ణ శిష్యుడైన మోహనకృష్ణ అపర బాలమురళీకృష్ణ అంటూ ప్రశంసించారు. చివరిగా బాలమురళీకృష్ణతో తనకున్న అనుబంధాన్ని సవివరపరిచారు. జస్టిస్ రాధారాణి బాలమురళీకృష్ణ ఆలపించిన కీర్తనలు, పాటలు, కొత్తరాగాల సృష్టి, చేసిన సంగీత కచేరీలు ఎన్నటికీ మరువలేనివన్నారు. సభకుముందు, సభానంతరం డి.వి.మోహనకృష్ణ, బృందంచే కచేరి; మైథిలీ కిడాంబి, మహతి వీణా విద్యాలయ శిష్యబృందంతో వీణావాయిద్య కచేరీ, జి.తిరుపతిరావు, బృందంచే నాదస్వర కచేరీలు ఆహుతులకు వీనులవిందుతో తన్మయుల్నిచేసి సంగీతలోకంలో విహరింపజేశాయి.



సమావేశంలో ఆర్టీసీ ఇడి మునిశేఖర్, బిఐఎస్ జాయింట్ డైరెక్టర్ రాకేశ్ తన్నీరు తదితరులు

# తెలంగాణ ఆర్టీసీ బస్సు సేవల్లో 'భారతీయ ప్రమాణాల'పై చర్చ

**హైదరాబాద్, జూలై 28, ప్రభాతవార్త:** ఆర్టీసీ బస్సులు, బస్ స్టేషన్ల నిర్వహణ, నిబంధనలపై బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ రూపొందించిన భారతీయ ప్రమాణాలపై 'మానక్ మంథన్ పేరిట టీజీఎస్ఆర్టీసీ, బీఐఎస్ (హైదరా బాద్) శాఖలు సంయుక్తంగా చర్చ చేపట్టింది. సోమవారం హైదరాబాద్‌లోని బస్‌భవన్‌లో జరిగిన కార్యక్రమంలో ఆర్టీసీ ఇడి మునిశేఖర్, బీఐఎస్ జాయింట్ డైరెక్టర్ రాకేశ్ తన్నీరుతో పాటు బృందం పాల్గొన్నారు. ముఖ్యంగా ఫీడర్ సర్వీసులు, టెర్మినల్స్ వద్ద పార్కింగ్ ఏర్పాట్లు, ఇంటెలిజెంట్ ట్రాన్స్ పోర్ట్ సిస్టమ్స్, వినియోగం, ఇతర మాస్ ట్రాన్స్‌పోర్ట్ విధానాల సమీకరణ, ఈబస్సుల నిర్వహణ, స్థిరమైన పట్టణ రవాణాను ప్రోత్సహించే అంశాలు ప్రస్తావించారు. ఇక ఈబస్సుల నిర్వహణకు ప్రత్యేక ప్రమాణాలు డ్రైవర్లు, సిబ్బంది శిక్షణలను వివరించారు.ఈ క్రమంలో భారతీయ ప్రమాణాల అమ లులో మెరుగు, లోపాలపై ఆర్టీసీ ఉన్నతాధికారులు పలు సలహా,సూచనలు చేశారు. మెంబర్ సెక్రటరీ శివం సోని, ఎస్పీజ అభిసాయి, టీజీఎస్ఆర్టీసీ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# రూ.1,200 కోట్ల ఎంజిఎన్ఆర్ఇజిఎస్ నిధులను తక్షణమే విడుదల చేయాలి

## మాజీ సర్పంచ్‌ల జెఎసి అధ్యక్షుడు సుర్వి యాదయ్యగౌడ్

**హైదరాబాద్, జూలై 28, ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన ఎంజిఎన్ఆర్ ఈజిఎస్(మహాత్మాగాంధీ నేషనల్ రూరల్ ఎంప్లాయిమెంట్ గ్యారంటీ స్కీమ్) నిధులు రూ, 1200 కోట్లను రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు ఇవ్వకుండా నెలరోజుల నుంచి ఆపిందని, వాటిని వెంటనే విడుదల చేయాలని మాజీ సర్పంచ్‌ల జేఏసీ అధ్యక్షుడు సుర్వి యాదయ్యగౌడ్ డిమాం డ్ చేశారు. సోమవారం ఆయన ఈ మేరకు రాష్ట్ర ఉపాధిహామీ జాయింట్ కమిషనర్ ఎం. శేషు కుమార్,రాష్ట్ర పంచాయతీరాజ్ కమిషనర్‌ను కలిసి వినతి పత్రం అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఇందుకు సంబంధించిన నిధులను నెల రోజుల క్రితమే విడుదల చేసిందని,వీటిని రెండు, మూడు రోజుల్లో గ్రామ పంచాయతీలకు జమ చేసేలా చూడాలన్నారు. అంతే కాకుండా సోమవారం జరగనున్న క్యాబినెట్ మీటింగ్‌లో సర్పంచ్‌ల పెండింగ్ బిల్లుల అంశాన్ని కూడా చర్చించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఏర్పాటై 21 నెలలు అవుతున్నా, సర్పంచులు పదవి కాలం అయిపోయి 19 నెలలు అవుతున్నా పెండింగ్ బిల్లులు మాత్రం అంతే ఉన్నాయనన్నారు.స్థానిక సంస్థలు ఎన్నికలు నిర్వహించే ముందు పెండింగ్ బిల్లులు చెల్లించి,సర్పంచ్‌ల ఆత్మహత్యలు నివారించాలన్నారు. వెంటనే తాజా మాజీ సర్పంచుల పెండింగ్ బిల్లులు చెల్లించి న్యాయం చేయాలన్నారు. కమిషనర్‌ను కలిసిన వారిలో జేఏసీ నాయకులు శ్రీనివాస్ గౌడ్, వెంకటేష్ తదితరులు ఉన్నారు.

# పాలిసెట్ ఫైనల్ ఫేజ్‌లో 18,267 సీట్ల కేటాయింపు

## 115 కాలేజీల్లో 62 శాతం కేటాయింపు..

## 30లోపు సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాలి

**హైదరాబాద్, జూలై 28, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాలిటెక్నిక్ కాలేజీల్లో ఇంజి నీరింగ్ డిప్లమా కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన పాలీసెట్-2025 ఫైనల్ ఫేజ్ సీట్ల కేటాయింపు సోమవారం చేశారు. ఫైనల్ ఫేజ్‌లో 18,267 మందికి సీట్ల కేటాయింపు చేసినట్టు సాంకేతిక విద్య శాఖ కమిషనర్ శ్రీదేవసేన ప్రకట నలో తెలిపారు. సీట్లు పొందిన విద్యార్థులు ఈ నెల 29 వరకు ట్యూషన్ ఫీజు చెల్లించి.. 30లోగా సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాలని సూచిం చారు. అయితే ఫైనల్ ఫేజ్‌లో మొదటి విడతలో కంటే తక్కువ సీట్ల కేటాయింపు చేశారు. మొదటి విడతలో 18,984 సీట్ల కేటాయింపు చేయగా.. ఫైనల్ ఫేజ్‌లో 18,267 సీట్లను కేటాయించారు. మొదటి విడత కంటే 717 సీట్ల తక్కువ కేటాయింపు చేశారు. మొత్తం సీట్లలో కేవలం 62 శాతం సీట్లు మాత్రమే కేటాయిం చారు. ఈ నెల 23 నుంచి ఫైనల్ ఫేజ్ కౌన్సె లింగ్‌ను చేపట్టగా.. 23న స్లాట్ బుక్ చేసుకోవడానికి అవకాశం కల్పించారు.

ఈ నెల 24న సర్టిఫికెట్ వెరిఫి కేషన్‌ను నిర్వహించగా.. 24, 25 తేదిల్లో వెబ్ ఆప్షన్లకి అవకాశమిచ్చారు. సోమవారం సీట్ల కేటాయింపు చేశారు. పాలిసెట్-2025 కౌన్సెలింగ్ ఫైనల్ ఫేజ్‌లో 18,267 మందికి సీట్ల కేటా యింపు చేశారు. పాలీ సెట్-2025లో 80,949 మంది అర్హత సాధించగా వారిలో మొదటి విడతలో 20,811 మంది వెబ్ ఆప్షన్లను ఇచ్చారు.. ఫైనల్ ఫేజ్‌లో 9828 ఆప్షన్లు ఇచ్చారు. 18,267 మంది (62శాతం)కి సీట్లను కేటాయించగా మరో 11,182 సీట్లు ఖాళీగా ఉన్నాయి. రాష్ట్రంలో 115 ప్రభుత్వ, ప్రైవేట్ డిప్లమా కాలేజీల్లో 29,449 సీట్లు అందుబాటులో ఉన్నాయి. మొత్తం సీట్లలో మొదటి విడతలో 62 శాతం సీట్లు కేటాయించారు.

59 ప్రభుత్వ కాలేజీల్లో 14,209 సీట్లు అందుబాటులో ఉంటే వాటిలో 11,455 సీట్లను (82శాతం) కేటాయిం చారు. 56 ప్రైవేటు పాలిటెక్నిక్ కాలేజీల్లో 15,240 సీట్లు అందు బాటులో ఉంటే .. వాటిలో 7188 సీట్లను(47.1 శాతం) కేటాయిం చారు. ఈడబ్ల్యూఎస్ కోటాలో 728 సీట్లను కేటాయించారు. ఫైనల్ ఫేజ్ కౌన్సెలింగ్‌లో భాగంగా సీటు పొందిన విద్యార్థులు సెల్ఫ్ రిపోర్టింగ్ ఇవ్వడానికి ఈ నెల 30వరకు అవకాశం కల్పించారు.

# బిసిల సాంస్కృతిక ఉద్యమాన్ని బలోపేతం చేస్తాం

## బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్

**హైదరాబాద్, జూలై 28, ప్రభాతవార్త:** ప్రపంచ చరిత్రలో సాంస్కృతిక ఉద్యమం లేకుండా ఏఉద్యమం విజయవంతం కాలేదని, నాటి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం నుండి నేటి తెలంగాణ స్వరాష్ట్ర ఉద్యమం వరకు కవులు కళాకారులు రచయితలు సాంస్కృతిక సేనగా ఏర్పడి ఉద్యమిస్తేనే ఉద్యమాలు విజయం సాధించాయని, ఇప్పుడు తెలంగాణలో జరిగే బీసీల రాజకీయ పోరాటానికి సాంస్కృతిక ఉద్యమం తోడు అయితే ఇక వచ్చేది బీసీల రాజ్యమేనని ఇది ఎవరు ఆపలేరని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఈమేరకు సోమవారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో "బీసీ కళాకారుల ఆత్మీయ కలయిక "పేరుతో విస్తృతస్థాయి సమావేశాన్ని నిర్వహించారు, ఈ ఈ సమావేశానికి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రముఖ కవులు కళాకారులు తరలివచ్చి ..బిసి కల్చరల్ ఫోరం.. వేదికను ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి జాజుల శ్రీనివాస్ గౌడ్‌తో పాటు మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ఈరావత్ అనిల్, మహాత్మ జ్యోతిబాపూలే జయంతి ఉత్సవాల కమిటీ చైర్మన్ చిన్న శ్రీశైలం యాదవులు పాల్గొన్నారు. సందర్భంగా జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ఇప్పటివరకు రాష్ట్రంలోని బిసి కళాకారులు కవులు సామాజిక దోపిడీ అసమాన తలపై, అలాగే ప్రాంతీయ వివక్ష పై తమ కలం ద్వారా, గలం ద్వారా పోరాడారని దీనితో తెలంగాణలో సామాజిక రాజకీయ చైతన్యంతో పాటు ప్రత్యేక రాష్ట్ర సాధన కూడా జరిగిందని, ఇప్పుడు తెలంగాణలో బీసీలకు జరుగుతున్న అన్యాయంపై, అలాగే బీసీలకు రాజకీయ అధికారంకి కవులు కళాకారులు తమ కళాలను గలాలను ఓటు ఓటు చైతన్యంతో బీసీలను రాజకీయ చైతన్యంగా మార్చి రేపటి బీసీల రాజకీయ అధికారానికి బాటలు వేయాలని ఆయన పిలుపునిచ్చారు. కార్పొరేషన్ చైర్మన్ ఈరావత్ అనిల్ కుమార్ మాట్లాడుతూ బీసీ కళాకారులు ఏకం కావడం చాలా అభినందనీ య మని, దేశ వ్యాప్తంగా కూడా బీసీల వాణి బలంగా వినపడుతున్న ఈ క్రమంలో దీనికి తోడు బీసీ కళాకారులు ఒక్కటే తమ రచనల ద్వారా పాటల ద్వారా ధూంధాంల ద్వారా బీసీల రాజకీయ చైత న్యాన్ని రగిలించాలని పిలుపునిచ్చారు.

# గిరిజనుల మనోభావాలను దెబ్బతీసే ప్రయత్నాలు మానుకోవాలి

## మాజీ ఎంపి సీతారాంనాయక్

**హైదరాబాద్, జూలై 28, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత గిరిజన తెగల సంఖ్య 34 కాగా, అందులో 32 తెగలు తెలంగాణలో ఉన్నాయని, కెసిఆర్ ప్రభుత్వం చేసిన ఇంటింటి కుటుంబ సర్వేలో గిరిజనుల జనాభా 10శాతంగా గుర్తించబడిందని కానీ ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గిరిజనుల జనాభాను 11శాతంగా ప్రకటించడం ఒక ఆస్కార్ స్థాయి రాజకీయ డ్రామా అని మాజీ ఎంపి సీతారాం నాయక్ అన్నారు. సోమవారం బిజెపి రాష్ట్ర కార్యాల యంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడారు. తెలంగాణలోని గిరిజన తెగల జనాభాను రాజ్యాంగ ప్రాతిపదికన గుర్తించి, వారికి రావలసిన హక్కులు పూర్తిగా కల్పించాలని, కేంద్ర ప్రభుత్వం మేము చెప్పే అంశాలపై స్పందిస్తుందన్నారు. మేడారం సమ్మక్క సారలమ్మ జాతరను జాతీయ పండుగగా గుర్తించాలన్న మా డిమాండ్‌పై కేంద్రం సానుకూలంగా స్పందిం చిందని, తాజాగా రాజకీయ కుట్రల్లో భాగంగా లంబాడీలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలన్న దుష్ప్రచారం ప్రారంభమైందన్నారు.



రాహుల్‌గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహిస్తున్న మాజీ ఎంపి వి.హనుమంతరావు

# బిసిల సంక్షేమానికి ఆరాటపడుతున్న రాహుల్‌గాంధీ అభినవ పూలే

## మాజీ ఎంపి వి.హనుమంతరావు

**హైదరాబాద్, జూలై 28, ప్రభాతవార్త:** బిసిల సంక్షేమం కోసం ఆరాటపడే రాహుల్ గాంధీ అభినవ పూలే అని పిసిసి మాజీ అధ్యక్షుడు, మాజీ ఎంపి సీనియర్ కాంగ్రెస్ నాయకుడు వి.హనుమంతరావు పేర్కొన్నారు. జ్యోతిరావు బాపూలే అడుగుజాడల్లో నడుస్తున్న రాహుల్ గాంధీ 21 శతాబ్దపు అభినవ పూలే అని కొనియాడుతూ సోమవారం హైదరాబాద్ అంబర్‌పేట ఆలీకేఫ్ చౌరస్తాలోని జ్యోతిరావు పూలే విగ్రహం ప్రాంగణంలో రాహుల్ గాంధీ ఫ్లెక్సీకి 21 శతాబ్దపు అభినవ పూలే అంటూ 21 బిందెలతో పాలాభిషేకం చేశారు. రాహుల్ గాంధీ ఆలోచన విధానంతో సీఎం రేవంత్ రెడ్డి 42 శాతం బీసీ రిజర్వేషన్ల అమలు కృషి చేశాడని, రాష్ట్రంలో కులగణన చేపట్టి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కోసం అసెంబ్లీలో బిల్లు ప్రవేశపెట్టి ఆమోదం పొందడంపై ఆయన సంతోషం వ్యక్తం చేశారు.

# రాష్ట్రంలో వందేళ్ల విధ్వంసం పదేళ్లకే!

## చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**హైదరాబాద్, జూలై 28, ప్రభాతవార్త:** బిఆర్ఎస్ పదేళ్లలో చేయని అరాచకాలు లేవు, అనేకమంది జీవితాలతో ఆడుకున్నారు. వందేళ్ల విధ్వంసాన్ని కేవలం పదేళ్లలోనే సృష్టించారని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆరోపిం చారు. సోమవారం సిఎల్‌పిలో మాట్లాడుతూ బిఆర్ఎస్‌తోనే బిసిలకు న్యా యం జరుగుతుందని కెసిఆర్ బొంకుతున్నారని విమర్శించారు. 10 యేళ్ల పాటు అధికారంలో ఉన్న కెసిఆర్ ఏనాడైనా బిసిల గురించి మాట్లాడాడా చేపలు, గొర్రెల గురించి తప్ప బిసి రిజర్వేషన్ల గురించి నోరువిప్పాడా? అని నిలదీశారు. రేవంత్‌రెడ్డి బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు తీసుకువస్తుంటే కెటిఆర్ తట్టుకోలేకపోతున్నాడని విమర్శించారు. రేవంత్‌రెడ్డి వెంట బిసిలు నడుస్తారన్న భయంతో కెటిఆర్ నోటికొచ్చిన అబద్ధాలు చెబుతున్నాడని విమర్శించారు. బిసి ల గురించి అంత చిత్తశుద్ధి ఉంటే 42 శాతం రిజర్వేషన్ల అమలు కోసం కేంద్ర ప్రభుత్వం పైన ఎందుకు పోరాటం చేయడం లేదు?కేంద్రాన్ని నిలదీయడానికి మాతో కలిసి ఎందుకు రావడం లేదు? అని నిలదీశారు. సంక్షేమ హాస్టళ్లపైన బిఆర్ఎస్ నాయకులు హరీశ్‌రావు, కెటిఆర్ ముసలి కన్నీరు కారుస్తున్నారని ఆరోపించారు. మెరుగైన సౌకర్యాలు కల్పించడానికి అన్ని ప్రయత్నాలు చేస్తున్నామని అన్నారు.డైట్ చార్జీలు, కాస్మోటిక్ ఛార్జీలు పెంచామని తెలిపారు.

# కుటుంబ వివాదాలతో అత్తను హత్యచేసిన అల్లుడు, అతని తమ్ముడు

## మద్దూరు పోలీస్‌స్టేషన్‌లో లొంగిపోయిన నిందితులు

**చేర్యాల (మద్దూరు),జూలై 28,ప్రభాతవార్త:** కుటుంబవివాదాల కారణంగా అత్తను అల్లుడు అతని తమ్ముడు కత్తులతో పొడిచి చంపిన దారుణమైన సం ఘటన మర్మాముల శివారులోని బంజరలో చోటుచేసుకుంది. స్థానికుల వివ రాల ప్రకారం.. మద్దూరు మండలం మర్మాముల గ్రామ శివారు బంజరకు చెందిన జంగిలి వజ్రమ్మ(55) కూతురు భవానిని ఇదే మండలం ధర్మారం గ్రామానికి చెందిన జక్కుల మహేష్‌కు పది సంవత్సరాల క్రితం ఇచ్చి వివాహం చేయగా వారు బతుకుదెరువు కొరకు హైద్రాబాద్‌లో నివాసం ఉంటున్నారు.అయితే గత కొద్ది రోజులుగా కూతురు అల్లుడి మధ్య గొడవలు జరగుతుండటంతో సుమారు ఐదు రోజుల క్రితం మద్దూరు పోలీస్‌స్టేషన్‌లో అల్లుడిపై ఫిర్యాదు చేసి పెద్ద మనుష్యుల సమక్షంలో మాట్లాడి రాజీ కుదిర్చుకుని ఆదివారం తన అత్తగారింటికి పంపింది. సోమవారం అల్లుడు జక్కుల మహేష్ తన తమ్ముడు హరీష్‌లు ఇద్దరు బంజరులోని తన అత్తగారింటికి వచ్చి అత్త వజ్రమ్మతో గొడవపడటంతో మాటా మాట పెరిగి విషయం పెద్దదిగా దారితీసింది.దీంతో ఆవేశానికి గురైన అల్లుడు అతని తమ్ముడు కత్తులతో దాడి చేసి హత్య చేసి మద్దూరు పోలీస్‌స్టేషన్‌లో లొంగిపోయినట్లు సమాచారం.పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# కాంగ్రెస్ పాలన నిజస్వరూపాలుగా అవినీతి, డ్రగ్స్, కల్తీపదార్థాలు

## బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్

**హైదరాబాద్, జూలై 28, ప్రభాతవార్త:** తెలంగాణలో అవినీతి, డ్రగ్స్, కల్తీ పదార్థాలు కాంగ్రెస్ పాలన నిజ స్వరూపాలుగా మారాయని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు డా. ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్ అన్నారు. సోమవారం బిజెపి రాష్ట్ర కార్యాలయం లో మీడియాతో మాట్లాడారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటున్న పాలనా తీరుపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ప్రతి వారం రాష్ట్రంలో ఏదో ఒక ఆశ్రమ పాఠశాలలో వందలాది మంది విద్యార్థులు ఫుడ్ పాయిజన్‌తో ఆసుపత్రుల పాలవుతున్న దుస్థితి దారుణమన్నారు. ఫుడ్ పాయిజనింగ్ ఘటనలు పదేపదే జరుగు తున్నా యని, విద్యాశాఖ తీవ్రనిరక్ష ్యం వహిస్తుంద న్నారు. అసలు రాష్ట్రానికి ముఖ్యమంత్రి ఉన్నాడా? విద్యాశాఖ మంత్రిగా బాధ్యత వహించే వారు ఉన్నారా? అనే సందేహం ప్రజల్లో పెరుగుతుందని తెలిపారు. రాష్ట్రంలో ఔషధాల నుంచి నూనెల వరకు, ఆహార పదార్థాల నుంచి విద్యా కేంద్రాల వరకు, ప్రతి దాంట్లోనూ కల్తీ రాజ్యమేలుతుందని అన్నారు. విజిలెన్స్ శాఖ ఏం చేస్తోంది? దాని స్థితిగతులు ఎవరికీ అర్థం కావడం లేదని ప్రశ్నించారు. ప్రజల సమస్యల పరిష్కారంలో ఏ మాత్రం ఆసక్తి లేకుండా, ప్రభుత్వం మౌనం వహించడం దురదృష్టకరమని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ ప్రభుత్వం మద్యపానమే ఆదాయ వనరుగా మలు చుకుంటుందని ఆరోపించారు. గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం బెల్ట్ షాపులను తొలగిస్తామని ప్రకటిం చిందని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం శాసనసభలో బెల్ట్ షాపులే లేవని ఘనంగా ప్రకటించడం విడ్డూరమని మండిపడ్డారు. కానీ ప్రతి వైన్‌షాప్ చుట్టూ పదికి పది బెల్ట్ షాపులు ఉన్నాయన్నారు. గత ఆరు నెలల్లో ఒక వైన్ షాప్‌కు వచ్చిన ఆదాయం రెట్టింపైన విషయాన్ని ప్రస్తావిస్తూ, మద్యం అమ్మకాలే ఇందుకు కారణమని చెప్పారు. భూములు అమ్మడం, మద్యం అమ్మడం, ప్రజల జీవన విలువలను తాకట్టుపెట్టే దిశగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకెళ్తుందని తీవ్రంగా విమర్శిం చారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారంటీలు, వాగ్దానాలు అమలు కావడం లేదన్నారు. ప్రజల ఆరోగ్యం తీవ్రంగా ప్రమాదంలో పడుతుండగా, విద్యార్థుల ప్రాణాలకు కూడా రక్షణ లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటువంటి పరిస్థితుల్లో మత్తు వ్యాపారానికి, కల్తీ పాలనకు ఒకే ఒక పరిష్కారం ఉందని, అందుకు బిజెపియే విశ్వసనీయ ప్రత్యామ్నాయంగా ప్రజల ముందుకు వస్తుందని స్పష్టంగా తెలిపారు. తెలంగాణలో ఇటీవల ఫుడ్ పాయిజనింగ్ ఘటనల నేపథ్యంలో రాష్ట్రంలో పర్యవేక్షణ వ్యవస్థ పూర్తిగా విఫలమైందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యంగా హైదరాబాద్ మహానగరంలో పాలనా వ్యవస్థ నియంత్రణ కోల్పోయిందని, విజిలెన్స్ శాఖ నామమాత్రంగా మాత్రమే మిగిలిందని మండిపడ్డారు. పరిపాలన మొత్తం అవినీతిమయం అయిందని విమర్శించారు. అధికార పార్టీ నేతలతో పిచ్చాపాటి మాట్లాడినా ఢిల్లీకి కూడా కట్టాలి కద బ్బా అనే మాటలు వినిపిస్తున్నాయంటే.. పరిపాలన ఎంత కలుషితమైందో అర్థం చేసుకోవచ్చునన్నారు.

# రోస్టర్ పాయింట్లు సవరించే వరకు నోటిఫికేషన్లు నిలిపివేయాలి

## మాలమహానాడు జాతీయ అధ్యక్షుడు జి.చెన్నయ్య

**హైదరాబాద్ (సైఫాబాద్), జూలై 28, ప్రభాతవార్త:** ఎస్సీ కులాల రోస్టర్ పాయిం ట్లు సవరించేంతవరకు ఉద్యోగ నోటిఫికేషన్‌లు నిలిపివేయాలని మాల మహా నాడు జాతీయ అధ్యక్షుడు జి.చెన్నయ్య డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు సూచనలను పాటించకుండా ప్రభుత్వం చేసిన వర్గీకరణ వల్ల మాలలు విద్యా, ఉద్యోగ రంగాలలో తీరని అన్యాయం జరుగుతున్నదని ఆయన ఆరోపిం చారు. గ్రూప్-3లో మాలలతో మరో 25 కులాలకు అన్యాయం చేసేలా ప్రభుత్వం రూపొందించిన రోస్టర్ విధానాన్ని సవరించి మాలలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. రోస్టర్ పాయింట్‌ల కేటాయింపులో మాలలకు జరుగు తున్న అన్యాయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళేందుకు అన్ని జిల్లాల కలెక్టర్ కార్యాలయాల్లో వినతిపత్రాలు ఇచ్చే కార్యక్రమానికి మాల మహానాడు జాతీయ కమిటీ పిలుపునిచ్చింది. ఇందులో భాగంగా జి.చెన్నయ్య సోమ వారం హైదరాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రాన్ని అందజేసి మీడియాతో మాట్లాడుతూ మాల, మాల అనుబంధ కులాలకు 5 శాతం అవకాశాలు దక్కేలా రోస్టర్ పాయింట్‌లు సవరించేంతవరకు నోటిఫికేషన్‌లను విడుదల చేయరాదని డిమాండ్ చేశారు.

29-7 pg 9 Cheli.qxd:29-7 pg 9 Cheli.qxd 1/1/02 6:05 AM Page 1



# నాగమ్మా.. కొలిచేమమ్మా !

**అ**గ్ని పురాణం, స్కంద పురాణం, నారద పురాణం మరియు మహాభారతం వంటి భారతీయ గ్రంథాలు పాములను ఆరాధించే పాముల చరిత్ర వివరాలను తెలియజేస్తాయి. మహా భారత ఇతిహాసంలో, కురు వంశానికి చెందిన పరీక్షిత రాజు కుమారుడు జనమేజయుడు, తక్షకుడు అనే పాము కాటుతో తన తండ్రి మరణించినందుకు ప్రతీకారం తీర్చుకోవడానికి సర్ప సత్రం అని పిలువబడే పాము యాగం చేస్తున్నాడు. ఒక బలి కొరివి ప్రత్యేకంగా నిర్మించబడింది మరియు ప్రపంచంలోని అన్ని పాములను చంపడానికి అగ్ని యాగం నేర్చుకున్న ఋషుల గెలాక్సీ ద్వారా ప్రారం భించబడింది. జనమేజయుని సమక్షంలో చేసిన యాగం చాలా శక్తివంతమైనది, ఇది అన్ని పాములను యజ్ఞ కుండంలో పడేలా చేస్తుంది. పరీక్షితహితను కాటువేసి చంపిన తక్షకుడు మాత్రమే తన రక్షణకోరుతూ ఇంద్రలోకానికి పారిపోయాడని పురోహితులు గుర్తించినప్పుడు, ఋషులు తక్షకుడిని మరియు ఇంద్రుడిని కూడా యజ్ఞ అగ్నికి లాగడానికి మంత్రాలు పఠించే వేగాన్ని పెంచారు. తక్షకుడు ఇంద్రుని మంచం చుట్టూ చుట్టుకున్నాడు, అయితే యజ్ఞం యొక్క బలం చాలా శక్తివంతమైనది. తక్షకుడితో పాటు ఇంద్రుడు కూడా అగ్ని వైపుకు లాగబడ్డాడు. ఇది దేవుళ్ళను భయపెట్టింది, అప్పుడు మానసాదేవి జోక్య చేసుకుని సంక్షోభాన్ని పరిష్కరించమని విజ్ఞప్తి చేశారు. ఆ తర్వాత ఆమె తన కొడుకు ఆస్తికను యజ్ఞం జరిగే ప్రదేశానికి వెళ్లి సర్ప సత్ర యజ్ఞాన్ని ఆపమని జనమేజయుడిని కోరింది. ఆ సమయంలోనే ఆస్తికుడు జనమేజయుడిని అన్ని శాస్త్రాల జ్ఞానంతో ఆకట్టుకున్నాడు.

అతను అతనికి వరం కోరడానికి అనుమతించాడు. ఆ సమయంలోనే ఆస్తికుడు సర్ప సత్రాన్ని ఆపమని జనమేజయుడిని అభ్యర్థించాడు. రాజు బ్రాహ్మణుడికి ఇచ్చిన వరాన్ని తిరస్కరించేవాడు కానందున, యజ్ఞం చేస్తున్న ఋషులచే రక్షించబడినప్పటికీ అతను పశ్చాత్తాపం చెందాడు. అప్పుడు యజ్ఞం నిలిపివేయ బడింది. ఈ రోజు, హిందూ క్యాలెండర్ ప్రకారం, నాడివర్ధిని పంచమి వర్షాకాలంలో శ్రావణ మాసం యొక్క ప్రకాశవంతమైన పక్షం యొక్క ఐదవ రోజు మరియు అప్పటి నుండి ఈ రోజు నాగదేవత యొక్క పండుగ రోజు, ఎందుకంటే వారి జీవితం ఈ రోజున మిగిలి పోయింది. రోజు ఇంద్రుడు కూడా మానసాదేవి వద్దకు వెళ్లి పూజించాడు. గరుడ పురాణం ప్రకారం, ఈ రోజున పాములకు పూజలు చేయడం శుభప్రదం మరియు ఒకరి జీవితంలో శుభవార్తలను అంది స్తుంది. దీన్ని అనుసరించి బ్రాహ్మణులకు భోజనం పెట్టాలి. నాగపంచమి రోజున, నాగుపాము, పాములను పాలు, మిఠాయిలు, పువ్వులు, దీపాలతో పూజించయడమే కాకుండా నైవేద్యాలతో పూజిస్తారు. వెండి, రాయి, చెక్క లేదా గోడపై చిత్రించిన నాగ లేదా సర్ప దేవతలను మొదట నీటితో మరియు పాలతో స్నానం చేసి, తరువాత 'నాగ ప్రీతా భవంతి శాంతిమాప్నోతి బిల విభోధ్ సశాంతి లోక్ మా సాధ్య సత్య సత్యే' ' నాగ్ ప్రీతా భవని శాంతిమాప్నోతి బియా విభోః స శాంతి లోకా మా సాధ్యా మోదతే షష్ఠితః సుమః' అనే మంత్రాలను పఠిస్తూ పూజిస్తారు. □



# ఒక్క నిమిషం చాలు ప్రాణం కాపాడొచ్చు

**కొంచెం ముందు తీసుకొచునచంటే ప్రాణాలు కాపాడి ఉండేవాళ్లం చాలాసార్లు వైద్యుల నుంచి ఈ మాట వింటుంటాం. నిజానికి ఏదైనా ప్రమాదం జరగ్గానే ఒక్కరు తేరుకున్నా అలా ప్రాణం పోకుండా కాపాడొచ్చు. అంతటి మహాత్యత్మం కార్డియో పల్మనరీ రిససిటేషన్ (సిపిఆర్)ది. దీనిపై అవగాహన కల్పించడమే కాదు, వేలమందికి శిక్షణనిస్తున్నారు డాక్టర్ దివ్యబన్న.**




గత ఏడాది.. చార్‌ధామ్ యాత్రలో ఒకతను ఉన్నట్టుండి కుప్పకూలి పోయాడు. పక్కనే ఉన్న కొడుకు వెంటనే ఆయనకి సిపిఆర్ చేసి, ఆసుపత్రికి తరలించాడు. ఆ క్షణం అతను చేసిన ప్రయత్నం తన తండ్రిని కాపాడింది. అంతటి శక్తి సిపిఆర్‌ది. అందుకే దీనిపై అవ గాహన కల్పిస్తున్నా. దీని ద్వారా సంబంధిత వ్యక్తినే కాదు, మొత్తం కుటుంబాన్నీ రక్షించినవాళ్లం అవుతాం. పైగా రూపాయి ఖర్చుకాదు. నిజానికి యూరప్ దేశాల్లో అయిదో తరగతి విద్యార్థులకీ దీన్ని నేర్పిస్తారు. చాలా దేశాల్లో దీన్నో ప్రాథమిక నైపుణ్యంగానూ భావిస్తారు. పిల్లలే నేర్చుకున్నప్పుడు మిగతావాళ్లు నేర్చుకోవడానికే ముంది అనిపించింది. అందుకే శిక్షణనిస్తున్నా. మాది విశాఖపట్నం. పుదుచ్చేరిలో ఎంబిబిఎస్, నెల్లూరులో ఎండి చేశా. నాలుగేళ్లుగా గీతంలో ఎమర్జెన్సీ మెడిసన్ విభాగాధిపతిగా పనిచేస్తున్నా. అతనయవసర పరిస్థితుల్లో మా దగ్గరికి వచ్చే ఎంతోమందికి వైద్యం చేశా. ఎప్పుడైనా నా వాళ్లు, స్నేహితులకు అనుకోనిదేదైనా జరిగి, నేను అందుబాటులో లేకపోతే పరిస్థితేంటి అన్న ఆలోచన వచ్చింది. నిజానికి ఏ వ్యక్తియినా కుప్పకూలితే ఎమర్జెన్సీ విభాగానికి తరలించడానికి కొన్ని నిమిషాలైనా పడుతుంది. కానీ తను పడిపోయిన 5 నిమిషాల్లో మెదడు పనితీరు 70 శాతానికిపై తగ్గిపోతుంది. ఒక్కోనిమిషం గడిచేకొద్దీ కోలుకునే అవకాశం క్షీణిస్తూ పోతుంది. ఇంతవరకూ రావొద్దంటే సిపిఆర్ తెలిసుండటమే మార్గం. ప్రతి ఒక్కరికీ దీనిపై అవగాహన కల్పిస్తే ఎన్నో ప్రాణాలను కాపాడొచ్చు. దీనికి వైద్యవిద్య చదవాల్సిన అవసరమూ లేదు. రక్షించాలన్న ఉద్దేశం, సిపిఆర్ మీద అవగాహన ఉంటే చాలు.



ఆలోచన రాగానే గీతం విశ్వవిద్యాలం నుంచే మొదలుపెట్టాం. వైద్యులతోపాటు హౌస్‌కీపింగ్ స్టాఫ్, హాస్పిటాలిటీ, సెక్యూరిటీ, జూనియర్ అసిస్టెంట్లు, ల్యాబ్ సిబ్బంది. అలా 70 శాతానికిపైగా ఉద్యోగులకు శిక్షణనిచ్చా. క్యాంపస్‌లో ఎవరికైనా సిపిఆర్ అవసరమైతే నిమిషాల్లో ఎవరో ఒకరు అందుబాటులో ఉంటారని ఉద్దేశం.

అత్యవసర సమయాల్లో పనికొస్తుందని అంబులెన్స్ డ్రైవర్లకీ నేర్పించాం. గత ఏప్రిల్‌లో ఈ కార్యక్రమం ప్రారంభించాం. జిమ్ ట్రైనర్లు, పోలీసులు, సెక్యూరిటీ గార్డులు, కమ్యూనిటీ హెల్త్ వర్కర్లు.. ఇలా గత ఏడాది వెయ్యి మందికిపైగా శిక్షణనిచ్చాం. ఏటా ఆ సంఖ్య మరింత పెంచాలన్నది లక్ష్యం. నెలలో మూడు రోజులు శిక్షణకు కేటాయిస్తున్నాం ప్రొఫెసర్లు, విద్యార్థులనూ భాగస్వాములు చేయాలనుకుంటు న్నాం. కేవలం నేర్పడమే కాదు పరీక్షనీ నిర్వహిస్తాం. సరైన మార్కులు రాకపోతే మళ్లీ నేర్చుకోవాలి. ఏడాది వ్యాలిడిటీతో సర్టిఫికెట్ ఇస్తాం. గడుపు పూర్తయ్యాక తిరిగి శిక్షణ తీసుకునేలా చూస్తున్నాం. □

# అందెల రవళి





రెట్టింపు అందాన్ని తెచ్చిపెడతాయనడంలో సందేహం ఏముంది? ఇవి అమ్మాయిల మనసు దోచుకోవడమే కాదు.మగవారి గుండెల్లోనూ అలజడి రేపుతుంటాయట. అందుకే కాలి అందియలు ఘల్లుఘల్లుమన రాజహంసలా రావే..గజ్జె ఘల్లు మన్నాదిరో గుండె జల్లుమనాననదిరో అంటే సినీ కవులు పట్టాల ప్రత్యేకతను చెప్పకనే చెప్పారు. పట్టీలు, అందియలు, గజ్జెలు..అంటూ ప్రాంతానికో పేరుతో పిలిచే ఇవంటే మగువలకు ఎంతో మురిపెం ఒకప్పుడు పెద్దా, చిన్నా తేడాలేకుండా ప్రతి మహిళా వీటిని ధరించేవారు. అయితే వీటిల్లో ఎక్కువగా వెండివే కనిపిస్తుంటాయి. ఇవి నాడుల్ని ప్రేరేపితం చేసి ఆరోగ్యంగా ఉంచుతాయనేది పెద్దల నమ్మకం. బంగారాన్ని ధరించేవారు అరుదుగా ఉన్నా.. ఈ మధ్య కాలంలో అచ్చంగా పసిడిని తలపించేలా పంచలోహాలతో చేసిన పట్టీలకూ ప్రాధాన్యం పెరిగింది. పంచలోహాలంటే బంగారం, వెండి, రాగి, జింక్, ఇనుము అనే ఐదు లోహాల కలయిక. ఇవి అచ్చంగా పుత్తడిని పోలి ఉండటం, మెరుపు ఎక్కువ కాలంల నిలిచి ఉండటంతోవీటితో చేసిన అందెలకూ ఆదరణ లభిస్తోంది. □



# కీళ్ల నొప్పులకు రోజ్‌హిప్ టీ

అందం, ఆరోగ్యం కోసం.. సంప్రదాయ టీ స్థానంలోకి హెర్బల్ టీలు వచ్చాయి. వాటిల్లోనూ యాంటీఆక్సిడెంట్లు ఎక్కువగా ఉండే రోజ్‌హిప్ టీ తీసుకోవడం వల్ల అధిక ప్రయోజనాలు పొందొచ్చు అంటున్నారు పోషకాహార నిపుణులు.

◆. సాధారణ హెర్బల్ టీలతో పోలిస్తే ఇందులో యాంటీఆక్సిడెంట్లు ఎక్కువగా ఉండటం వల్ల మనలో రోగనిరోధక శక్తి పెరుగుతుంది.

◆ రక్తంలోని ట్రైగ్లిజరాయిడ్లని అదుపుచేసి.. గుండెజబ్బులు రాకుండా చేస్తుంది. బరువుని అదుపులో ఉంచుతుంది.

◆ తుంటి, కీళ్లనొప్పుల నుంచి ఉపశమనం కలిగిస్తుంది. అంతర్గత వాపుల రాకుండా చూస్తుంది.ఈ టీని నిత్యం తాగేవారికి విటమిన్ సి, విటమిన్ ఇ లు పుష్కలంగా అందుతాయి. ఈ విటమిన్లు.. చర్మంలో సాగే గుణాన్ని పెంపొందించి వయసు ఛాయలని వెనక్కి నెడతాయి. □

# చింతగింజలతో ఎన్నో లాభాలు!



చింతపండు.. రెగ్యులర్‌గా వంటల్లో వాడేస్తుంటాం. పులుసు తీసి చారుల్లో, కూరల్లో ఉపయోగించినా.. గింజల్ని మాత్రం పడేస్తుంటారు. అయితే, చింతగింజల్లోనూ అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. చింతగింజల పొడి నోటి ఆరోగ్యాన్ని కాపాడుతుంది. సాఫ్ట్ డ్రింక్స్ ఎక్కువగా తాగడం వల్ల దంతాల మీద ఒక రకమైన పొర ఏర్పడుతుంది. చింత గింజల పొడితో పళ్ల మీద రుద్దడం వల్ల ఈ పొర తొలగి పోతుంది. చిగుళ్లూ ఆరోగ్యంగా మారుతాయి. అజీర్ణాన్ని తగ్గించడంలో చింతగింజల రసం దివ్యౌషదమే! ఇందులోని డైటరీ ఫైబర్.. కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుంది. జీర్ణ వ్యవస్థను మెరుగు పరుస్తుంది. పాంక్రియాస్‌ని రక్షించే గుణం చింతగింజల్లో ఉంది. ఈ పొడి నీరు తాగితే రక్తంలో చక్కెర స్థాయులు నియంత్రణలో ఉంటాయి. ఇందులోని పొటాషియం.. అధిక రక్తపోటు, ఇతర గుండె సంబంధిత వ్యాధుల నుంచి రక్షణ కల్పిస్తుంది. చింతగింజల్లో యాంటి బ్యాక్టీరియల్ లక్షణాలు ఎక్కువ. ఇవి చర్మ సమస్యలను తగ్గిస్తాయి. అయితే, చింత గింజల పొడి ఎలా వాడాలో నిపుణుల సలహా తీసుకోవడం అవసరం. □

# సిస్టమ్‌ని తదేకంగాచూస్తే..



తదేకంగా సిస్టమ్‌ని చూస్తే.. ప్రతి గంటకోసారి కుర్చీలోంచి లేచి అలా నాలుగు అడుగులు వేయాలన్నది తెలిసిందే కదా! కానీ చాలామంది ఉద్యోగినులు రోజు మొత్తంలో మరీ అవసర మైతే తప్ప సీటులోంచి లేవడానికి ఇష్టపడటం లేదట. తదేకంగా సిస్టమ్‌ని చూసీ చూసీ సాయంత్రానికి కళ్ల లాగడం, మంటలు వగైరా! మీదీ అదే ఇబ్బందా? అయితే 20-20-20 సూత్రాన్ని పాటించేయండి.ా. అసలు కళ్లార్పుతున్నారా.. గమనించుకోండి. పని హడావుడిలో ఇవేం పట్టించుకుంటాం అంటారా? సిస్టమ్ చూసేప్పుడు సాధారణంగానే కళ్ల ఆర్పడం మార్చిపోతుంటాం. దీంతో అవి పొడిబారి నొప్పులు, మండటం లాంటివి కనిపిస్తాయి. ప్రతి 20 నిమిషాలకు ఓసారి పని పక్కన పెట్టండి. కనీసం 20 అడుగుల దూరంలో ఉన్న వస్తువును 20 సెకన్లపాటు కళ్లార్పకుండా చూడండి. ఇలా చేస్తూ ఉంటే కళ్లకూ వ్యాయామం, విశ్రాంతి దొరుకు తుంది. సమయం గుర్తుండదు అనిపిస్తే అలారం పెట్టుకున్నా సరే! తరచూ తలనొప్పి, పనిపై దృష్టి పెట్టలేక పోవడం, మెడనొప్పి.. వగైరా వచ్చినప్పుడు తెగ ఇబ్బంది పడతాం కదా! నిజానికి కళ్లు మూసుకోండి. తర్వాత నెమ్మదిగా తెరిచి, అర నిమిషంపాటు ఆపకుండా కళ్లార్చాలి. అప్పుడు తేమ అంది ఉపశమనం కలుగుతుంది. ప్రతి అరగంటకు ఓసారి సిస్టమ్ నుంచి కళ్లు మరల్చి, వేరే పనిమీద దృష్టిపెట్టండి. వీలుంటే గంటకోసారి అలా పక్కకు వెళ్లినా మంచిదే. కళ్లతోపాటు శరీరానికీ మేలు కలుగుతుంది. సమయం వృథా అనుకుంటాం కానీ, ఇలా చేయడం వల్ల మెదడూ శాంతపడుతుంది. కనీసం అయిదు నిమిషాలైనా అలా నడుస్తూ ఉండండి మరి. సిస్టమ్ నుంచి వచ్చే వెలుతురు, సన్నని అక్షరాలు కూడా కళ్లపై ప్రభావం చూపేవే ! కాబట్టి, వెలుతురు మరీ ఎక్కువ కాకుండా చూసుకోండి. అలాగే అక్షరాల సైజును పెంచుకోండి. చాలావరకూ వాటిపై భారం తగ్గుతుంది. □

బరువు తగ్గడానికి మనలో చాలామంది ఏవేవో ప్రయత్నాలు చేస్తుంటాం కదా! వాటిలో ఎక్కువమంది ఆకర్షిస్తోందీ డుకన్ డైట్. జెన్నిఫర్ లోపేజ్ కీమ్ కర్దాషియన్ సహా ఎందరో తారలు దీన్ని ప్రయత్నించడంతో మనవాళ్ల చూపూ దీనిపై పడింది. ఇతకీ ఏమిటీ డైట్?

ఎక్కువ ప్రొటీన్, తక్కువ మొత్తం కార్బోహైడ్రేట్.. ఈ డైట్ ప్రధాన సూత్రం. ఇంకా ఇది నాలుగు దశల్లోనూ సాగుతుంది. అవేంటంటే..

ఎక్కువ ప్రొటీన్, తక్కువ మొత్తం కార్బోహైడ్రేట్స్. ఈ డైట్ ప్రధాన సూత్రం,

# ఆకర్షిస్తున్న డుకన్ డైట్



ఇంకా ఇదినాలుగు దశల్లోనూ సాగుతుంది, అవేంటంటే.


**అటాక్ ఫేజ్..** ఇది వారం రోజులు ఉంటుంది. ఈ సమయంలో లీన్ ప్రొటీన్‌కే ప్రాధాన్యమివ్వాలి. అంటే స్కిన్‌లెస్ చికెన్, గుండ్లు, చేప, సోయాలతో పాటు కొవ్వులేని పాలు, పెరుగు, చీజ్ వంటివి తినొచ్చు. రోజులో నూనె స్పూనుకి మించకూడదు. కూర గాయలు,పండ్లు, కొవ్వులు, చక్కెరలను అసలు దగ్గరికి రానివ్వకూడదు. అందుకే స్పూను వరకూ ఓట్ బ్రాన్ తొనొచ్చు. వీటితోపాటు రోజూ 8 గ్లాసుల నీరు తప్పనిసరిగా తాగాలి.

**క్రూయిజ్ ఫేజ్:** ఇది 12 నెలల వరకూ ఉంటుది. ఈ సమయంలో పిండి పదార్థాలు లేని కాయగూరలు, ఆకుకూరలు, దుంపలు, మాష్రూమ్స్, ఉల్లి, బ్రకలీ, క్యాలీఫ్లవర్ వంటి వాటిని ప్రాధాన్యమివ్వాలి. ఒకరోజు లీన్ ప్రొటీన్ డైట్ తీసుకుంటే మరోరోజు కాయగూరలను తీసుకోవాలి. ఓట్ బ్రాన్, రెండు స్పూన్ల నూనెనీ తీసుకోవచ్చు. పండ్లు, బంగాళదుంప, మొక్కజొన్న, గోధుమ, వరి, బార్లీ, మిల్లెట్లు, చక్కెర వంటివి తినకూడదు. కన్సాలిడేషన్ ఫేజ్: బరువు తగ్గడం మొదలుయ్యాక ఇది ప్రారంభమవుతుంది. అరకేజీ తగ్గిన ప్రతిసారి దీన్ని పాటించాలి. ఇది అయిదురోజులు ఉంటుంది. ఈ సమయంలో లీన్‌ప్రొటీన్లు, పిండిపదార్థాలు లేనికాయగూరలతోపాటు కార్బొహైడేట్స్ కొవ్వు ఉన్న పదార్థాలు, ఒక పండునీ తీసుకోవచ్చు. ఒకరోజు రైస్, నిచ్చున ఆహారాలు తీసుకోవచ్చు. రెండు స్పూన్ల ఓట్ బ్రాన్ రోజూ తప్పనిసరి అయితే తీపిపదార్థాలు, అరటి, ద్రాక్ష, చెర్రీస్‌కి అనుమతి ఉండదు. ఈ సమయంలో రోజూ కనీసపం 25 నిమిషాలు ఏదైనా వ్యాయామం తప్పనిసరి.

**స్టెబిలైజేషన్ ఫేజ్:** కోరుకున్నంత బరువు తగ్గగానే క్రూయిజ్ ఫేజ్‌ని పక్కన పెట్టి, ఈ దశ కొనసాగిస్తూ వెళ్లొచ్చు. ఇక్కడ మరీ నోరు కట్టుకోవాల్సిన పని ఉండదు. లీన్ ప్రొటీన్లను వారానికోసారి తీసుకోవచ్చు. వారంలో 2-3 సార్లు అన్నం, తీప పదార్థాలు, రోజూ పండ్లు, కాయగూరలు తినొచ్చు. అయితే రోజూ 3 స్పూన్ల ఓట్ బ్రాన్ తప్పనిసరి. నచ్చినవన్నీ తినమన్నారు కదాని ఇష్టానుసారం లాగిస్తే బరువు పెరుగుతారు. □

# కాల్షియం అందించే ద్రాక్ష

కాల్షియం అందించే ద్రాక్ష సీజన్‌తో సంబంధం లేకుండా దొరికే పండ్లలో ద్రాక్ష ఒకటి! పండైనా, ఎండినదైనా ఇది మనకు అందించే పోషకాలెన్నో! శారీరకంగానే కాదు.. మానసికంగానూ ఆరోగ్య ప్రయోజనాలు అందించే దీని గురించి తెలుసుకుందాం.. 1. 30 దాటాక కొందరు మహిళల్లో ఎముక బలం తగ్గుతుంది. ద్రాక్షను తరచూ తీసుకోండి. దీనిలో క్యాల్షియం పొటాషియం, మెగ్నీసియం వంటి ఖనిజాలు పుష్కలంగా ఉండి, ఎముకలను దృఢంగా చేయడంలో సాయపడ తాయి. పాలిఫినాల్ రక్తంలోని చెడుకొవ్వులనుకరిగించి గుండెను ఆరోగ్యంగా ఉంచుతుంది.



ద్రాక్షలోని మెలటోనిన్ ప్రశాంతమైన నిద్రను అందిస్తుంది. ఒత్తిడిని దూరం చేస్తుంది. దీనిలోని పోషకాలు అల్జీమర్స్‌నీ దరి చేరనీయవు.వ యాంటీఆక్సిడెంట్లు ఫ్రీరాడికల్స్, ఎండవల్ల జరిగే నష్టం నుంచి కాపాడతాయి. విటమిన్ సి చర్మం ఆరోగ్యంగా, ప్రకాశవంతంగా తయారయ్యేలా చేయడమే కాదు. రోగనిరోధకతనూ అందిస్తుంది. వ కెలోరీలు తక్కువ, నీటి శాతం ఎక్కువ. అధికచ మోతాదులో ఉండే ఫైబర్ బరువు తగ్గించటంలో సాయపడు తుంది. లుటిన్ కళ్ల ఆరోగ్యాన్ని సంరక్షిస్తుంది.

# పెంపకాన్ని బట్టి ఎదుగుతారు..



**పిల్లలకు మొదటి పాఠశాల ఇల్లే.. తల్లిదండ్రుల ప్రభావం, వారి పెంపకంలోనే వ్యక్తిత్వం తీర్చి దిద్దుకుంటారు. భవిష్యత్తులోకి అక్కడి నుంచే అడుగులేస్తారు. పెంపకానికి ఇంతటి ప్రాముఖ్యం ఉంది. అయితే దీని వెనక ఉన్న తల్లిదండ్రులు, వారు పెంచే విధానాలు పలు రకాలు. వీటిని బట్టి పిల్లలెలా ప్రభావితులు అవుతారో నిపుణులు చెబుతున్నారిలా..**

**దండించి చెబితే..** పిల్లలపట్ల తల్లిదండ్రులు నిరంకుశత్వాన్ని ప్రదర్శిస్తారు. క్రమశిక్షణ తప్పిందా.. దండిస్తారు. ప్రతి విషయం తమకు నచ్చేలా చేయాలని పిల్లలపూ ఒత్తిడి తెస్తారు. నియమనిబంధనలు పాటించేలా చేస్తారు. ఎదురు ప్రశ్నించే అవకాశాన్నివ్వరు. ఈ పెంపక ప్రభావంతో పిల్లలు యుక్త వయసుకొచ్చేసరికి నలుగురితో కలవలేకపోవడం, కుంగుబాటు లాంటి మానసిక అనారోగ్యా లకు లోనవుతారు. యూనివర్సిటీ ఆఫ్ లూవెన్ అధ్యయనంలో ఇది వెల్లడైంది కూడా. కొరవడిన ఆత్మవిశ్వాసంతో, చిన్న వైఫల్యాన్ని కూడా అంగీకరించలేని స్థితిలో ఉంటారు.

**మీరే లక్ష్యాన్ని నిర్ణయిస్తే...** ఈ రకమైన పెంపకంలో పిల్లలు తమ అభిప్రాయాలను చెప్పడానికి తల్లిదండ్రులు స్వేచ్ఛనిస్తారు. పొరపాట్లు చేస్తే వాటి నుంచి పాఠాలు నేర్చుకోవడానికి అవకాశాలన్నిస్తారు. అయితే తమ లక్ష్యాలనే పిల్లలు సాధించాలని కోరుతారు. పిల్లలకంటూ ప్రత్యేక అభిప్రాయం ఉండటం వీరికి నచ్చదు. తప్పటడుగు వేసినా, అనుకున్న ఆశయాలను వారు చేరలేకపోయినా శిక్షిస్తారు. ఇలా పెరిగిన పిల్లల్లో క్రమశిక్షణ ఉన్నా..నచ్చిన రీతిలో ఉండే స్వేచ్ఛ లేదనే వేదన ఉంటుంది. అందరికన్నా ముందు ఉండాలనీ, ఎదుటివారితో నిత్యం పోటీగా ఉంటూ.. అన్నింటిలో తామే నెగ్గాలనే ఆలోచన వీరిలో కనిపిస్తుంది.తల్లిదండ్రులకోసం నచ్చని లక్ష్యాన్ని చేరుకొని అసంతృప్తిగా జీవిస్తారు. స్నేహంగా ఉంటూ.. అరుదుగా పిల్లలను క్రమశిక్షణలో ఉంచుతారు. సంతానం నుంచి ఎక్కువగా ఆశించరు. పిల్లలతో స్నేహంగా ఉంటారు. వారి ఆశయాలు, లక్ష్యాలకు విలువనిచ్చి స్వేచ్ఛనిసానతరు. పిల్లలపట్ల బాధ్యతగా ఉంటారు తప్ప, అధికారాన్ని ప్రదర్శించరు. ఈ పెంపకంలో పిల్లలు అనుకున్నంత ఉన్నతస్థానాలు చేరుకోలేకపోయినా.. జీవితంలో ఎదురయ్యే సమస్యలను తేలికగా పరిష్కరించుకోగలుగుతారు.

**బాధ్యత లోపిస్తే...** పిల్లలపట్ల తల్లిదండ్రులు నిర్లక్ష్య ధోరణి ప్రదర్శిస్తారు. మాటామంతీ ఎక్కువ ఉండదు. కన్నందుకు బాధ్యత వహిస్తామనే ధోరణి కనిపిస్తుంది. అవసరాలన్నీ తీరుస్తారు తప్ప పిల్లల భవిష్యత్తును పరిగణనలోకి తీసుకోరు. సలహా సూచనల్వీరు. మరి కొందరైతే పిల్లల బాధ్యతను కొంచెం కూడా పట్టించుకోరు. అవసరాలు తీర్చాలనే ఆలోచనా ఉండదు. వేధింపులకూ గురి చేస్తుంటారు. ఇటువంటి తల్లిదండ్రుల వద్ద పెరిగిన పిల్లలు యుక్తవయసుకొచ్చేసరికి స్వీయ నియంత్రణ కోల్పోతారు. పెద్దగా సక్సెస్ కాలేక, కారణం ఎదుటివారే అనే భావనలో ఉంటారు. □

# మనం చేసే తప్పుల్నే చూపిస్తున్నాం



మైథలాజికల్, సస్పెన్స్, క్రైమ్, థ్రిల్లర్‌గా యముడు అనే చిత్రాన్ని జగన్నాధ పిక్చర్స్ పతాకంపై జగదీష్ ఆమంచి హీరోగా నటిస్తూ స్వీయ దర్శకత్వం వహించారు. ఈ సినిమాకు ధర్మో రక్షతి రక్షితః అనేది ఉప శీర్షిక. ఈ చిత్రంలో శ్రావణి శెట్టి హీరోయిన్‌గా నటించారు. ఇది వరకే ఈ చిత్రానికి సంబంధించిన టైటిల్, ఫస్ట్ లుక్ పోస్టర్, టీజర్ అన్నీ కూడా సినిమా మీద అంచనాల్ని పెంచేశాయి. తాజాగా యముడు ఆడియో లాంచ్ ఈవెంట్‌ను సోమ వారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో మొదటి పాటను ప్రియాంక, మల్లిక లాంచ్ చేశారు. రెండో పాటను బెక్కెం వేణు గోపాల్ రిలీజ్ చేశారు.

మూడో పాటను కే మ్యూజిక్ సీఈవో ప్రియాంక, యముడు నాలుగో పాటను మల్లిక రిలీజ్ చేశారు. అనంతరం బెక్కెం వేణుగోపాల్ మాట్లాడుతూ ప్రతీ ఏడాది వందల చిత్రాలు వస్తుంటాయి.

అందులో కొంత మందికి మాత్రమే సక్సెస్ వస్తుంది. చిన్న చిత్రాలు ఈ మధ్య వండర్లు క్రియేట్ చేస్తున్నాయి. చిన్న ప్రయత్నాలే పెద్ద విజయాల్ని సాధిస్తున్నాయి. అలా ఈ యముడు చిత్రం పెద్ద విజయం సాధిస్తుందన్న నమ్మకం ఉంది. జగదీష్ ఎన్నో కష్టాల్ని ఎదుర్కొని హీరోగా, నిర్మాతగా, దర్శకుడిగా మారి సినిమాను తీశారు. మొదటి చిత్రాన్నే ఇంత ప్రయోగాత్మకంగా తీయడం గొప్ప విషయం అని అన్నారు. జగదీష్ ఆమంచి మాట్లాడుతూ మిడిల్ క్లాస్ ఫ్యామిలీలో పుట్టి సినిమా మీద మక్కువతో ఇండస్ట్రీలోకి వచ్చి ఈ రోజు యముడు సినిమాతో ఇక్కడి వరకు వచ్చాను. ప్రస్తుతం ఎక్కడ చూసినా కుట్రలు, హత్యలు, అక్రమ సంబంధాలకు సంబంధించిన వార్తలే కనిపిస్తున్నాయి. ఆ పాయింట్‌లతోనే ఈ చిత్రాన్ని తీశాం. అందరినీ ఆకట్టుకునేలా మా చిత్రం ఉంటుంది అని అన్నారు. శ్రీ మల్లిక మాట్లాడుతూ మా యముడు సినిమా పెద్ద సక్సెస్ అవుతుందని నమ్ముతున్నాను. చాలా డిఫరెంట్ కథతో ఆడియెన్స్ ముందుకు రాబోతోంది. మా మూవీని అందరూ చూసి సక్సెస్ చేయాలని కోరుతున్నాను అని అన్నారు. శ్రావణి శెట్టి మాట్లాడుతూ మన జీవితంలో జరిగే ఘటనల్నే, చేసే తప్పుల్నే ఇందులో చూపించబోతోన్నారు. ఆకాష్ మాట్లాడుతూ జగదీష్ ఈ చిత్రానికి మెయిన్ పిల్లర్ అన్నారు. భవానీ రాకేష్, స్క్రీన్ ప్లే రైటర్ శివ, కెమెరామెన్ విష్ణు మాట్లాడారు.

# తెర


## నరసింహావతారానికి బ్రహ్మరథం



కేజీఎఫ్, కాంతారా, సలార్ వంటి భారీ హిట్. చిత్రాలను నిర్మించిన హోంబలే సంస్థ, క్లీమ్ ప్రొడక్షన్స్‌తో కలిసి తెరకెక్కించిన యానిమేషన్ చిత్రం మహావతార్ నరసింహ. మహావతార్ సినిమాటిక్ యూనివర్స్‌లో భాగంగా ప్రేక్షకుల ముందుకు వచ్చిన తొలి చిత్రం. శుక్ర వారం పలు భాషల్లో విడుదలైంది. యానిమేటెడ్ విజువల్స్‌తో ఎంతో గ్రాండ్‌గా తెరకెక్కించారు. అందరికీ తెలిసిన కథే అయినప్పటికీ.. భారతీయ సంస్కృతికి అద్దం పట్టే పురాణ గాథలను సరికొత్త సాంకేతిక సహాయంతో తెర పైకి తీసుకొచ్చే ప్రయత్నం చేశారు. యానిమేషన్ మూవీ కావడంతో పాత్రలతోనూ, ఆ భావోద్వేగాల తోనూ మరింత కనెక్ట్ అయ్యేలా దృష్టి సారించారు. అయితే ఇప్పుడీ చిత్రం విడుదలైన అన్ని భాషల్లో, అన్ని ప్రాంతాల్లో పెను సంచలనమే సృష్టిస్తోంది. ఎలాంటి హంగులు, ఆర్భాటం లేకుండా సైలెంట్‌గా హరిహరవీరమల్లు వంటి భారీ చిత్రానికి పోటీగా థియేటర్లకు వచ్చిన ఈ చిత్రం కలెక్షన్ల సునామీ సృష్టిస్తోంది. మొదటి రెండు రోజులు ఎలాంటి హంగామా, చప్పుడు లేకుండా ఉన్న ఈ సినిమాకు మూడో రోజు నుంచి అన్ని భాషల ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. చాలామంది చెప్పులు విడిచి థియేటర్లలో సినిమాలు చూస్తుండడం విశేషం. అంతేగాక మూవీ అనంతరం, మధ్యలో కొంత మంది విజిల్స్ వేస్తుండగా చాలామంది ఓ గ్రూపుగా చేరి థియేటర్లలోనే విష్ణు భజనలు, కీర్తనలు పాడుతూ మైమరిచి పోతున్నారు. ఇందుకు సంబంధించిన వీడియోలు ఇప్పుడు నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి. ఈ క్రమంలో పబ్లిక్ మౌత్ టాక్ అంతకంతకూ పెరుగుతూ వందల మంది సినిమా చూడడం కోసం క్యూ కడుతున్నారు. బుక్ మై షోలో అయితే వీరమల్లును మించి టికెట్లు బుక్ అవుతున్నాయంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. ముఖ్యంగా మూవీలో.. వారాహవతారం, భూదేవిని చూపించిన తీరు, ప్రహ్లాదుడిని ఏనుగులతో తొక్కి చంపించేందుకు చేసే ప్రయత్నాలు, హోలిక ఎపిసోడ్, నరసింహావతారంతో కూడిన పతాక సన్నివేశాలు ఈ సినిమాకు హైలెట్‌గా నిలిచాయని ఈ సినిమాను చూసిన ప్రేక్షకులు అభిప్రాయ పడుతున్నారు.


ఆయా సన్నివేశాల్లో విజువల్ గ్రాండ్నెస్ ఆకట్టుకుంటుందని, సాంకేతిక విభాగాల్లో సంగీతం మరో ఎత్తయితే, శ్యామ్ సీఎస్ నేపథ్య సంగీతం ఈ సినిమాకి ప్రాణం పోసిందని వారంటున్నారు. అశ్విన్ కుమార్ స్క్రీన్ ప్లే రచన, దర్శకత్వం మెప్పించేలా ఉందని, తెలిసిన కథే అయినా చాలా ఆసక్తికరంగా చెప్పారని ప్రేక్షకులు తమ సామాజిక మాధ్యమాల్లో పోస్టులు పెడుతున్నారు, కామెంట్లు చేస్తున్నారు. నిర్మాణంగా ఉన్నతంగా తీర్చిదిద్దడంతో పాటు చిన్నారులను సరికొత్త ప్రపంచంలోకి తీసుకెళ్ళే చిత్రంగా రూపొందించారని ఇది కుటుంబాలు కుటుంబాలు కలిసి చూడాల్సిన సినిమా అని, ప్రధానంగా పిల్లలకు ఈ మహావతార్ నరసింహ సినిమా ఎంతో నేర్పిస్తుందని అంటున్నారు.

## శాంతను కాంతను చేసి..



మలయాళ స్టార్ దుల్కర్ సల్మాన్ కొత్త ప్రాజెక్ట్ కాంత నుంచి అప్డేట్ వచ్చింది. సోమవారం ఆయన పుట్టినరోజు సందర్భంగా మూవీ టీజర్ విడుదల చేశారు. 1950 కాలం నాటి బ్యాక్ డ్రాప్ ఒక హీరో, డైరెక్టర్ మధ్య జరిగే ఘర్షణ ఇతివృత్తంగా సాగిన ఈ టీజర్ ఆకట్టుకుంటోంది. సెల్వమణి సెల్వరాజ్ దర్శకత్వం వహించిన ఈ తమిళ తెలుగు ద్విభాషా చిత్రంలో ప్రముఖ నటుడు సముద్రఖని కీలక పాత్ర పోషిస్తుండగా, దుల్కర్ సరసన భాగ్యశ్రీ బోర్సే కథానాయికగా నటిస్తోంది. స్పిరిట్ మీడియా ప్రైవేట్ లిమిటెడ్, వేఫేరర్ ఫిల్మ్స్ ప్రైవేట్ లిమిటెడ్ బ్యానర్లపై రానా దగ్గుబాటి, దుల్కర్ సల్మాన్, ప్రశాంత్ పొట్లూరి, జోమ్ వర్గీస్ ఈ చిత్రాన్ని భారీ స్థాయిలో నిర్మిస్తున్నారు. వెర్సటైల్ యాక్టర్ చంద్రన్‌కు వెటరన్ డైరెక్టర్‌గా మారిని రైటర్ డైరెక్టర్‌కు కెరీర్ ఆరంభంలో ఇద్దరి మధ్య ఆత్మీయత ఉండేది. క్రమంగా పేరు, ప్రఖ్యాతి వచ్చేకొద్దీ చీలిపోయింది. డైరెక్టర్ తన మొదటి హర్రర్ చిత్రం శాంతను శక్తివంతమైన కథానాయిక చుట్టూ రూపొందిస్తారు. స్టార్ అయిన చంద్రన్ క్రమంగా ఆ ప్రాజెక్ట్‌ను తన చేతుల్లోకి తీసుకుంటాడు. అతను తన ఇమేజ్‌కు అనుగుణంగా స్క్రిప్ట్‌ను మార్చి.. అలాగే టైటిల్‌ను కూడా కాంతగా మార్చేస్తాడు. 1950ల మద్రాస్ నేపథ్యంలో సాగే ఈ థ్రిల్లర్ ఎమోషనల్ ఇంటెన్సిటీతో కట్టిపడేసింది. సెట్స్, కాస్ట్యూమ్స్ అన్నీ అప్పటి కాలంను గుర్తు తెస్తాయి. డైరెక్టర్ సెల్వమణి సెల్వరాజ్ కథను అద్భుతంగా డిజైన్ చేశాడు. దుల్కర్ సల్మాన్ తన కమాండింగ్ స్క్రీన్ ప్రజెన్స్‌తో ఆకట్టుకున్నారు. సముద్రఖని ఒక వెటరన్ ఫిల్మ్ మేకర్‌గా ఒదిగిపోయారు. భాగ్యశ్రీ బోర్సే తనదైన ముద్ర వేసింది. డాని సాంచెజ్ లోపెజ్ అద్భుతమైన సినిమాటోగ్రఫీ, తమిళ్ ప్రభ అదనపు స్క్రీన్‌ప్లే అందించారు. లెవెలిన్ ఆంథోనీ గోన్సాల్వ్స్ ఎడిటింగ్ ఎంగేజింగ్‌గా వుంది. టీజర్ హ్యూజ్ బజ్‌ను క్రియేట్ చేసింది. సెప్టెంబర్ 12న రాబోతున్న కాంతపై అంచనాలను పెంచింది.

## ఓటీటీలో రికార్డ్..



స్టార్ హీరోలు, భారీ బడ్జెట్, హీరోకు ఎలివేషన్స్ ఉన్న సినిమాలు మాత్రమే రికార్డులు సృష్టిస్తాయనుకుంటే అనుకుంటే పొరపాటే! ఇది ఒక్కప్పటి ట్రెండ్.. ఇప్పుడు ప్రేక్షకులు సినిమా చూసే విధానం పూర్తిగా మారింది. పెద్ద సినిమా అయినా, చిన్న సినిమా అయినా కంటెంట్ ఉంటేనే ఆదరిస్తున్నారు! అలాంటి సినిమానే చౌర్య పాఠం. చిన్న సినిమాగా విడుదలైన ఈ చిత్రం థియేటర్స్ పెద్దగా సందడి చేయకపోయినా.. ఓటీటీలో మాత్రం బ్రహ్మరథం పడుతున్నారు ప్రేక్షకులు. ఇటీవలే అమెజాన్ ప్రైమ్‌లోకి వచ్చిన ఈ సినిమా రికార్డు వ్యూస్ తో అందరినీ ఆశ్చర్యపరుస్తోంది. తాజాగా 200 మిలియన్ స్ట్రీమింగ్ మినిట్స్ మైలురాయిని దాటి సరికొత్త రికార్డును సృష్టించింది. కేవలం తెలుగులోనే కాకుండా హిందీ, తమిళ్, మలయాళం, కన్నడ, హిందీ అన్ని భాషల ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది. కామెడీ, క్రైమ్ నేపథ్యంలో రూపొందిన ఈ చిత్రానికి కార్తీక్ ఘట్టమనేని కథను అందించగా.. నిఖిల్ గొల్లమారి డైరెక్ట్ చేశారు. ఇంద్రరామ్, పాయల్ రాధాకృష్ణ హీరో హీరోయిన్లుగా నటించారు. ఇందులో కొత్త నటుడు హీరో ఇంద్ర రామ్ తన నటనతో ప్రేక్షకులను మెప్పించాడు. తన పాత్రలో ఒదిగిపోయి విమర్శకుల ప్రశంసలు పొందాడు.

## ఎంత అడిగితే అంత!



రామ్ చరణ్, జాన్వీ జంటగా వస్తున్న పెద్ది మూవీపై భారీ అంచనాలు ఉన్నాయి. జాన్వీ కపూర్ పాపులారిటీ రోజురోజుకూ పెరుగుతోంది. ఆమెకు పాన్‌ఇండియా స్థాయిలో మంచి గుర్తింపు ఉంది. జాన్వీని దక్షిణాది సినిమాలో తీసుకుంటే నార్త్ ఆడియెన్స్‌ను సైతం ఆకట్టుకోవచ్చని దక్షిణాది నిర్మాతలు భావిస్తున్నారు. అందుకే దర్శక నిర్మాతలు జాన్వీ ఎంత అడిగినా చెల్లించడానికి సిద్ధంగా ఉన్నారని తెలుస్తోంది. ఇక సోషల్ మీడియాలోనూ జాన్వీ కపూర్‌కు మంచి ఫ్యాన్ ఫాలోయింగ్ ఉంది. ఇన్‌స్టాగ్రామ్‌లో ఆమెను 2.6 కోట్లకు పైగా మంది అనుసరిస్తున్నారు. ఉప్పెన మూవీతో జాతీయ అవార్డు అందుకున్న దర్శకుడు సనా బుచ్చిబాబు.. పెద్ది మూవీకి దర్శకత్వం వహిస్తున్నారు. కన్నడ సూపర్ స్టార్ శివరాజ్ కుమార్, జగపతిబాబు, మీర్జాపూర్ వెబ్ సిరీస్ ఫేమ్ దివ్యేందు తదితరులు ఇందులో ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. ఏఆర్ రెహమాన్ స్వరాలు సమకూరుస్తున్నారు. త్వరలోనే ఈ సినిమాకు సంబంధించి మరిన్ని అప్ డేట్స్ రానున్నాయి.

## పౌర్ణమి మళ్లీ వస్తోంది



టాలీవుడ్‌లో రీ రిలీజ్‌ల ట్రెండ్ రోజు రోజుకి బాగా పెరిగిపోతోంది. స్టార్ హీరోల క్లాసిక్ సినిమాలు మళ్లీ థియేటర్లకు వస్తూ, అభిమానులకు నాస్టాల్జిక్ ఫీలింగ్ కలిగిస్తున్నాయి. అయితే తాజాగా యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్ నటించిన ఓల్డ్ క్లాసిక్ మూవీ పౌర్ణమి మళ్లీ ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. సెప్టెంబర్ 19, 2025న ఈ సినిమాను రీ రిలీజ్ చేస్తున్నట్లు మేకర్స్ అనౌన్స్ చేశారు. 2006లో విడుదలైన ఈ సినిమా, అప్పట్లో భారీ అంచనాల మధ్య విడుదలై, మిక్స్‌డ్ టాక్ దక్కించుకుంది. అయినప్పటికీ, దాంట్లోని విజువల్స్, సంగీతం, కథనం ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ముఖ్యంగా ప్రభాస్ ఎనర్జిటిక్ డాన్సులు, రొమాంటిక్ పెర్ఫార్మన్స్, ట్రెడిషనల్ కాన్సెప్ట్, మాస్ క్లాస్ ఎలిమెంట్స్ ఇవన్నీ సినిమాకు హైలైట్స్‌గా నిలిచాయి. డాన్స్ మాస్టర్ ప్రభుదేవా దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రం, దేవి శ్రీ ప్రసాద్ సంగీతం, చంద్రబోస్ లిరిక్స్‌తో ప్రేక్షకులను అలరించింది. పూజా (త్రిష) శివశంకర్ (ప్రభాస్) మధ్య సాగిన కథలో మన సంప్రదాయ నృత్యానికి, కుటుంబ విలువలకు ప్రాధాన్యత ఇచ్చిన సినిమా ఇది.

## వెండి తెరపై దిగజారుతున్న తెలుగుతనం

ఒకప్పుడు తెలుగు సినిమా భాషాభివృద్ధికి తోడ్పడింది, కానీ ఇప్పుడు పాన్ ఇండియా మోజులో పడి తెలుగు టైటిల్స్‌ను నిరక్ష్యం చేస్తున్నారు. తెలుగులో విడుదల చేసే డబ్బింగ్ సినిమాలకు వాటి మాతృక పేర్లనే పెడుతుండటం విమర్శలకు దారితీస్తోంది. ఈ ధోరణి తెలుగు భాషను అవమానించడమేనని, మన మాతృభాషను అగౌరవపరచడమేనని భాషాభిమానులు అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటి నుంచైనా డబ్బింగ్ చిత్రాలకు తెలుగు పేర్లు పెట్టాలని కోరుకుంటున్నారు. సూర్య నటిస్తున్న కొత్త సినిమాకి తెలుగులో కరుప్పు అనే టైటిల్ ఫిక్స్ చేయడంతో మరోసారి ఈ అంశం చర్చకు వచ్చింది. తెలుగు భాష తియ్యదనం తెలుగు జాతి గొప్పతనం.. తెలుసుకున్నవాళ్లకి తెలుగే ఒక మూలధనం.. తల్లిదండ్రి నేర్పినట్టి మాతృభాషరా.. తెలుగు మరచిపోతే వాళ్లని నువు మరచినట్టురా.. ఇది మరువబోకురా అంటూ మన మాతృభాష గురించి మనం గొప్పగా పాడుకుంటాం. నిజానికి తెలుగు భాషాభివృద్ధిలో ఖితెలుగు సినిమా గణనీయమైన పాత్ర పోషించింది. ఒకప్పుడు తెలుగు సినిమాలు కేవలం వినోదాన్ని మాత్రమే కాదు.. తెలుగు సంస్కృతిని, సాహిత్యాన్ని, భాషా వైభవాన్ని ప్రపంచానికి చాటిచెప్పాయి. కానీ ఆధునిక పోకడల వెనుక పరుగులు తీయడం ప్రారంభించిన తర్వాత, తెలుగు సినిమాల్లో తెలుగు భాషను నిరక్ష్యం చేస్తూ వచ్చారు. తెలుగు సినిమాలకు కనీసం తెలుగు పేర్లు పెట్టడం లేదు. మరీ విడ్డూరంగా ఈ మధ్య కాలంలో డబ్బింగ్ చిత్రాలను ఒరిజినల్ వెర్షన్ టైటిల్స్‌తోనే తెలుగులో రిలీజ్ చేస్తుండటం చర్చనీయాంశంగా మారింది. తెలుగు సినిమా ప్రారంభం నుంచీ భాషాభివృద్ధికి ఎనలేని కృషి చేసింది. పద్య నాటకాలు, సాంఘిక చిత్రాలు, జానపద కథలు - ఇలా ఏది వచ్చినా తెలుగుదనం ఉట్టిపడేది. తెలుగు సినిమా కేవలం వినోదాన్ని అందించడమే కాకుండా, ఒక విద్యా సాధనంగా, తెలుగు భాషాభివృద్ధికి ఒక వాహకంగా నిలిచింది. పౌరాణిక, జానపద, సాంఘిక చిత్రాల ద్వారా పద్యాలు, సామెతలు, జాతీయాలు ప్రజల్లోకి వెళ్ళాయి. సినీ గేయ రచయితలు అందించిన అనేక పాటలు తెలుగు సాహిత్యానికి కొత్త సొబగులు అద్దాయి. ఇక అలనాటి తెలుగు సినిమా టైటిల్లు అచ్చమైన తెలుగు పదాలతో, భాషా సౌందర్యాన్ని ప్రతిబింబించేలా ఉండేవి. అద్భుతమైన కథాంశాలతోనే కాకుండా, వాటి టైటిల్స్‌తోనూ ప్రేక్షకుల హృదయాలను గెలుచుకున్నాయి. కాలం మారుతున్న కొద్దీ, సినిమా ట్రెండ్స్ కూడా మారాయి. ఒకప్పుడు ఆయా హీరోలను బట్టి, కథకు సరిపోయే అచ్చ తెలుగు టైటిల్స్ పెట్టడానికి ప్రాధాన్యత ఇచ్చిన ఫిలిం మేకర్స్.. ఇప్పుడు నేటి తరాన్ని ఆకర్షించడం కోసం వింత వింత పేర్లను పెడుతున్నారు. తెలుగు ఇంగ్లీష్ మిక్స్ చేసిన టింగ్లీష్ పదాలు.. తెలుగుహిందీ పదాల కలయికతో.. అర్థం పర్థం లేని ఇతర భాషా పదాలతో టైటిల్స్ పెట్టడం మొదలుపెట్టారు. ఇది కేవలం స్ట్రైట్ తెలుగు చిత్రాల విషయంలోనే కాదు, ఇతర భాషల నుంచి తెలుగులోకి అనువాదం చేయబడే డబ్బింగ్ సినిమాలలోనూ ఈ పోకడ విపరీతంగా పెరిగిపోయింది.

## రాక్షసులందరికీ రాజుగా...



రౌడీ స్టార్ విజయ్ దేవరకొండ లేటెస్ట్ చిత్రం కింగ్డమ్. ఈ నెల 31న గ్రాండ్ రిలీజ్‌కు రెడీ అయింది. దర్శకుడు గౌతమ్ తిన్ననూరి డైరెక్ట్ చేస్తున్న ఈ సినిమా బాక్సాఫీస్ దగ్గర సెన్సేషనల్ హిట్‌గా నిలవడం ఖాయమని చిత్ర యూనిట్ ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఈ సినిమా నుంచి రిలీజ్ అయిన ప్రమోషనల్ కంటెంట్ కూడా ఈ సినిమాపై పాజిటివ్ బజ్ క్రియేట్ చేశాయి. ఇక తాజాగా ఈ సినిమా సెన్సార్ పనులు కూడా ముగించుకుంది. ఈ చిత్రానికి సెన్సార్ బోర్డ్ యూ/ఏ సర్టిఫికెట్ జారీ చేసింది. ఈ సినిమా రన్‌టైమ్ 2 గంటల 40 నిమిషాలుగా లాక్ అయింది. అయితే, ఈ సినిమాలోని కొన్ని అభ్యంతరకర సీన్స్, డైలాగులు తొలగించాలని సెన్సార్ బోర్డు ఆదేశించడంతో 2 నిమిషాల 31 సెకన్ల సన్నివేశాలను రీప్లేస్ చేశారు. ఈ సినిమాలో విజయ్ దేవరకొండ పవర్ ప్యాక్డ్ యాక్షన్‌తో ఇరగదీశాడని.. ఆయన పర్ఫార్మెన్స్ ప్రేక్షకులను థ్రిల్ చేస్తుందని మేకర్స్ చెబుతున్నారు. అందాల భామ భాగ్యశ్రీ బోర్సె హీరోయిన్‌గా నటిస్తున్న ఈ సినిమాలో సత్యదేవ్ కీలక పాత్రలో నటిస్తున్నాడు. అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తున్న ఈ సినిమాను నాగవంశీ, సాయి సౌజన్య సంయుక్తంగా ప్రొడ్యూస్ చేస్తున్నారు. విజయ్ ఈ సినిమాలో రాయలసీమ యాసలో మాట్లాడటం సినిమాకే హైలైట్‌గా మారింది. రాక్షసులందరికీ రాజుగా అన్న డైలాగ్ ఇప్పటికే వైరల్ అవుతుండగా.. ఈ డైలాగ్‌కి ఫుల్ విజిల్ ఫెస్ట్ అని థియేటర్స్ తగలబడతాయని అభిమానులు పోస్టులు పెడుతున్నారు. ట్రైలర్‌లో కనిపించిన విజువల్స్, డైలాగ్స్, మ్యూజిక్ అన్నీ ఫ్యాన్స్‌కు గూస్బమ్స్ తెప్పించాయి. ట్రైలర్ బ్యాక్‌గ్రౌండ్ స్కోర్‌కి ఫ్యాన్స్ ఫుల్ ఖుషీ అవుతున్నారు. అనిరుధ్ మ్యూజిక్ కిల్లర్.. ట్రైలర్ సినిమా రేంజ్‌ను మరో లెవెల్‌కి తీసుకెళ్లిందని పొగడ్తలతో ముంచెత్తుతున్నారు. ఇప్పటివరకు ఫీల్‌గుడ్, ఎమోషనల్ సినిమాలు తీసి అపజయం ఎరుగని డైరెక్టర్ గౌతమ్ తిన్ననూరి టేకింగ్ అదిరిపోయిందని, అతని నుంచి ఈ తరహా సినిమా ఊహించలేదని, సితార ఎంటర్ టైన్ మెంట్స్ పెట్టిన ప్రతీ రూపాయి కనిపిస్తోందని నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు. ఈ సినిమాకు సంబంధించి క్రిటిక్, ట్రేడ్ ఎనలిస్ట్ తరన్ ఆదర్శ్ ఆసక్తికర ట్వీట్ చేశారు. బాలీవుడ్‌లో టైటిల్ గురించి తెలిపారు.

## కబడ్డీ ఆటగాడి సాహసం



విజయ రామరాజు టైటిల్ రోల్ పోషించిన స్పోర్ట్స్ డ్రామా అర్జున్ చక్రవర్తి. విక్రాంత్ రుద్ర దర్శకత్వం వహించిన ఈ సినిమాని నిర్మాత శ్రీని గుబ్బల నిర్మించారు. ఇప్పటికే ఈ సినిమాకు 46 ఇంటర్నేషనల్ ఫిల్మ్ అవార్డ్స్ వచ్చాయి. బ్లాక్ బస్టర్ డైరెక్టర్ హను రాఘవపూడి సినిమా టీజర్‌ని లాంచ్ చేశారు. ఓ కబడ్డీ ఆటగాడి నిజజీవితాన్ని ఆధారంగా తీసుకొని రూపొందిన ఈ మూవీ టీజర్ ప్రేక్షకులని కట్టిపడేసింది. సినిమాని బిగ్ స్క్రీన్‌పై చూడాలనే క్యూరియాసిటీని టీజర్ మరింతగా పెంచింది. టీజర్ లాంచ్ ఈవెంట్‌లో డైరెక్టర్ విక్రాంత్ రుద్ర మాట్లాడుతూ.. ఒక తల్లి బిడ్డకు జన్మనివ్వడానికి తొమ్మిది నెలలు మోస్తుంది. నేను కూడా ఈ సినిమాని మీకు చూపించడానికి తొమ్మిదేళ్లుగా మోశాను. నేను 12 ఏళ్ల పిల్లాడిగా ఉన్నప్పుడు ఒక పర్సన్‌ని కలిసాను. ఆ పర్సన్ పేరు అర్జున్ చక్రవర్తి. ఆయన దగ్గర నేను కబడ్డీ ట్రైనింగ్ కోసం వెళ్ళినప్పుడు ఆయన ఒక కథ చెప్పారు. అది నా మనసులో అలాగా నాటుపోయింది. ఆ కథని ఎలాగైనా ప్రపంచానికి చెప్పాలి భావించను. అలా ఈ కథ నేను డైరెక్టర్ కావడానికి డ్రైవ్ చేసింది. ఈ సినిమాని 120 లొకేషన్స్‌లో షూట్ చేశాం. హీరో విజయ్ ఈ సినిమా కోసం చాలా కష్టపడ్డారు. మైనస్ డిగ్రీల్లో షూట్ చేసాం. డిఓపి జగదీష్ ఈ సినిమా కోసం ప్రాణం పెట్టి పనిచేసాడు. మేము అనుకున్నది తీయడానికి ఎంతకైనా సాహసించారు అన్నారు. హీరో విజయ రామరాజు మాట్లాడుతూ.. నేను ఏడాదిన్నర పాటు ప్రో కబడ్డీ టీమ్స్‌తో ట్రావెల్ అయ్యి రియల్‌గా గేమ్ నేర్చుకుని ఈ సినిమా చేశాను. బాడీ ట్రాన్స్ఫర్మేషన్ కోసం సిక్స్ ప్యాక్ చేయాల్సి వచ్చింది అన్నారు. ప్రొడ్యూసర్ శ్రీని గుబ్బల మాట్లాడుతూ డైరెక్టర్ ఈ సినిమా కథ చెప్పినప్పుడు గానీ తీస్తున్నప్పుడు గానీ ఎక్కడ కూడా డ్రాప్ అయినట్లు అనిపించలేదు. హీరోయిన్ సిజ్జా రోజ్‌ను అందరూ కూడా మీ ఇంట్లో ఒక అమ్మాయిగానే భావిస్తారు అన్నారు. హీరోయిన్ సిజ్జా రోజ్ మాట్లాడుతూ... ఇది నా ఫస్ట్ తెలుగు సినిమా. చాలా ప్యాషన్‌తో పనిచేశాం అన్నారు. యాక్టర్ దుర్గేష్, మ్యూజిక్ డైరెక్టర్ విగ్నేష్ భాస్కరన్, డిఓపి జగదీష్ మాట్లాడారు.

## మాతృభూమి రక్షణ కోసం

వార్ 2 ట్రైలర్‌లో పాన్ ఇండియన్ స్టార్స్ హృతిక్ రోషన్, ఎన్టీఆర్ ఫెరోషియస్ లుక్‌లో అదరగొట్టారు. నువ్వా నేనా అన్నట్లుగా పోటీపడుతూ హృతిక్, ఎన్టీఆర్ మధ్య సాగే యాక్షన్ సీక్వెన్స్ ఈ ట్రైలర్‌కు హైలైట్‌గా నిలిచాయి. టాప్ నాచ్ విజువల్స్, బీజీఎమ్‌తో పాటు ఐ ఫీస్ట్‌గా సాగుతూ ఆడియెన్స్‌కు గూస్ బంప్స్‌ను కలిగించింది. ట్రైలర్ ఈ సినిమాపై ఉన్న అంచనాల్ని రెట్టింపు చేసింది. ఇద్దరు మెగాస్టార్స్ విశ్వరూపాన్ని సిల్వర్ స్క్రీన్‌పై చూసేందుకు ఫ్యాన్స్ ఎగ్జైటింగ్‌గా ఎదురుచూస్తున్నారు. యశ్ రాజ్ ఫిల్మ్స్ యూనివర్స్‌లో భాగంగా రూపొందుతోన్న వార్ 2 చిత్రాన్ని అయాన్ ముఖర్జీ తెరకెక్కిస్తున్నారు. నాలుగు వందల కోట్ల బడ్జెట్‌తో ప్రతిష్ఠాత్మక నిర్మాణ సంస్థ యశ్ రాజ్ ఫిల్మ్స్ పతాకంపై ఆదిత్య చోప్రా ఈ సినిమాను నిర్మిస్తున్నారు. వార్ 2 సినిమాకు శ్రీధర్ రాఘవన్ కథను అందిస్తున్నారు.

వార్ 2 ట్రైలర్‌లో దేశ రక్షణే తమ ప్రథమ కర్తవ్యం అంటూ హృతిక్ రోషన్, ఎన్టీఆర్ చేసిన ప్రమాణం ఫ్యాన్స్‌ను ఆకట్టుకుంటోంది. ఈ ఛాలెంజ్‌తోనే సినిమాలో హృతిక్ రోషన్, ఎన్టీఆర్ క్యారెక్టర్స్ ఎంత ఇంటెన్స్‌గా, పవర్‌ఫుల్‌గా ఉంటాయన్నది మేకర్స్ చూపించారు. ట్రైలర్‌లో సినిమా కథేమిటి, అసలు ఏజెంట్ ఎవరు అన్నది రివీల్ చేయకుండా ఆడియెన్స్‌లో సస్పెన్స్ క్రియేట్ చేశారు మేకర్స్. ట్రైలర్‌లో స్టోరీకి సంబంధించి ఎలాంటి హింట్ ఇవ్వకుడదనే ఐడియా ప్రొడ్యూసర్‌దేనని రైటర్ శ్రీధర్ రాఘవన్ అన్నారు. శ్రీధర్ రాఘవన్ మాట్లాడుతూ...మాతృభూమి రక్షణ కోసం డేంజరస్ కోవర్ట్ ఆపరేషన్‌లోకి ఇద్దరు ఏజెంట్స్ అడుగుపెడతారు. దేశం కోసం అవసరమైతే ప్రాణ త్యాగానికి వెనుకాడని వారి ధైర్యసాహసాలను, పోరాటాన్ని చాటిచెబుతూ స్పై యూనివర్స్ ప్రమాణం ఉంటుంది. ఈ ప్రమాణం సినిమా కథను, హీరోయిజాన్ని ఎలివేట్ చేస్తూ ఆడియెన్స్‌కు థియేటర్లలో హై ఫీల్ ఇస్తుంది. దేశం కోసం పోరాడే ఇద్దరు ఏజెంట్లు ఒకరితో మరొకరు ఎందుకు తలపడాల్సి వచ్చింది అన్నది సినిమాలో క్యూరియాసిటీని కలిగిస్తుంది. అసలు ఈ ఇద్దరిలో నిజమైన ఏజెంట్ ఎవరు? వారిద్దరి మధ్య ఉన్న లింక్ ఏమిటన్నది థ్రిల్లింగ్‌ను పంచుతుంది అని శ్రీధర్ రాఘవన్ చెప్పారు. వార్ 2 మూవీ తెలుగు హిందీ, భాషల్లో వరల్డ్ వైడ్‌గా ఆగస్ట్ 14న రిలీజ్ కాబోతుంది. ఈ స్పై యాక్షన్ మూవీలో కియారా అద్వానీ హీరోయిన్‌గా నటిస్తోంది. ఇండియన్ సినీ ఇండస్ట్రీలో ఐకానిక్ స్టార్స్ అయిన హృతిక్ రోషన్, ఎన్టీఆర్ 25 ఏళ్ల నట ప్రస్థానాన్ని ఘనంగా సెలబ్రేట్ చేసేలా వార్ 2 ఉండబోతున్నట్లు మేకర్స్ పేర్కొన్నారు.



29-7pg10.qxd:29-7pg10.qxd 1/1/02 6:07 AM Page 1



# డ్రాతో ఇంగ్లండ్‌కు షాక్

## టాప్ 2పై ఆశలు ఆవిరి

### పాయింట్లలో 4 ప్లేస్‌లో భారత్




**న్యూఢిల్లీ:** భారత్ వర్సెస్ ఇంగ్లాండ్ నాలుగో టెస్ట్ మ్యాచ్ డ్రాగా ముగిసింది. ఒక దశలో ఇంగ్లాండ్ ఈ మ్యాచ్‌ను సులభంగా గెలుస్తుందనిపించినా, టీమిండియా బ్యాట్స్‌మెన్ల పోరాటం వల్ల ఈ టెస్ట్ డ్రా అయ్యింది. భారత్ నాలుగో టెస్ట్‌ను డ్రా చేసుకోవడం ద్వారా ఇంగ్లాండ్‌కు పెద్ద షాక్ ఇచ్చింది. దీన్ని గెలిచి ఉంటే వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ (డబ్ల్యూటీసీ) 2025-27 పాయింట్ల పట్టికలో ఇంగ్లాండ్ టాప్ 2లోకి వచ్చి ఉండేది. కానీ ఇప్పుడు అది మూడో స్థానానికే పరిమితమైంది. భారత జట్టు గతంలో లాగే నాలుగో స్థానంలో ఉంది. భారత్ 4 మ్యాచ్‌లలో ఒక విజయం, ఒక డ్రా, రెండు ఓటములతో 16 పాయింట్లు ఉండగా, విజయశాతం 33.330గా ఉంది. నాలుగో టెస్ట్ డ్రా అయిన తర్వాత భారత్, ఇంగ్లాండ్ రెండూ చెరో 4 పాయింట్లు పొందాయి. టెస్ట్‌లో గెలిచిన జట్టుకు డబ్ల్యూటీసీ పాయింట్ల పట్టికలో 12 పాయింట్లు లభిస్తాయి. టెస్ట్ టై అయితే చెరో 6 పాయింట్లు, టెస్ట్ డ్రా అయితే చెరో 4 పాయింట్లు చేరతాయి. అయితే, డబ్ల్యూటీసీ పాయింట్ల పట్టికలో జట్ల స్థానాలు పాయింట్లతో కాకుండా విన్నింగ్ పర్సంటేజీతో నిర్ణయించబడతాయి. మరోవైపు ఇంగ్లాండ్ స్థానంలోనూ మార్పు చోటు చేసుకోలేదు. ఇంగ్లాండ్ మూడో స్థానంలోనే ఉంది. ఈ సైకిల్‌లో ఇంగ్లాండ్ ఇప్పటి వరకు 4 నాలుగు మ్యాచ్‌లు ఆడింది. రెండు మ్యాచ్‌ల్లో గెలవగా, ఓ మ్యాచ్‌లో ఓడిపోయింది. మరో మ్యాచ్‌ను డ్రా చేసుకుంది. ప్రస్తుతం ఆ జట్టు ఖాతాలో 26 పాయింట్లు ఉండగా విజయశాతం 54.170గా ఉంది. ఇక పట్టికలో ఆస్ట్రేలియా అగ్రస్థానంలో ఉంది. ఆడిన మూడు మ్యాచ్‌ల్లోనూ గెలిచిన ఆసీస్ ఖాతాలో 36 పాయింట్లు ఉండగా, విజయశాతం 100గా ఉంది. ఈ జాబితాలో శ్రీలంక 2వ స్థానంలో ఉంది. రెండు మ్యాచ్‌లు ఆడిన లంక ఓ మ్యాచ్‌లో గెలవగా, మరో మ్యాచ్‌ను డ్రా చేసుకోవడంతో 16 పాయింట్లతో విజయశాతం 66.670గా ఉంది. ఇక ఐదోలో బంగ్లాదేశ్, ఆరో స్థానంలో వెస్టిండీస్ జట్లు ఉన్నాయి. న్యూజిలాండ్, పాకిస్థాన్, దక్షిణాఫ్రికా జట్లు ఇంకా డబ్ల్యూటీసీ కొత్త సైకిల్‌లో మ్యాచ్‌లను ఆడలేదు.




## టేబుల్ టెన్నిస్ డబుల్స్‌లో.. రెండు రజతాలతో ముగిసిన భారత్ పోరు

**న్యూఢిల్లీ:** డబ్ల్యూటిటి కాంటెండర్ బ్యూనస్ ఎయిర్స్-2025లో భారత్ టేబుల్‌టెన్నిస్ ప్లేయర్లు అంకుర్‌పయాస్, హర్మీత్ యశస్విని రన్నరప్‌గా నిలిచారు. ఇక పురుషుల సింగిల్స్ సెమీఫైనల్లో మానవ్ థక్కర్ ఓడిపోవడంతో డబుల్స్ ఈవెంట్లలో రెండు రజత పతకాలతో ముగిసింది, చివరి రోజు సోమవారం భారత్ తృటిలో స్వర్ణాన్ని కోల్పోయింది. పురుషుల డబుల్స్ ఫైనల్లో భారత జోడీ పయాస్ జైన్-అంకుర్ భట్టాచార్జీ 1-3 తేడాతో జపాన్‌కు చెందిన కజుకి హమదా-హిరోము కొబయాషి చేతిలో ఓడిపోయారు. ఈ మ్యాచ్‌లో జపాన్ 11-5, 11-7 తేడాతో ఆధిపత్యం చెలాయించింది. మూడో గేమ్‌లో పయాస్-అంకుర్ జోడీ గట్టి పోటీని కనబరిచి, 3-6 తేడాతో ఆడి 11-9 తేడాతో ఆధిక్యాన్ని సాధించారు. అయితే, నాల్గవ మ్యాచ్‌లో ఆ ఊపును నిలబెట్టుకోలేకపోయారు. 9-9 వద్ద కీలకమైన సర్వీస్ ఫాల్ట్‌తో సహా అనవసర తప్పిదాలు జరిగాయి. దీంతో ఈ జపాన్ జంట మ్యాచ్‌ను ముగించి టైటిల్‌ను దక్కించుకుంది. మిక్స్‌డ్ డబుల్స్ ఫైనల్లో హర్మీత్ దేశాయ్-యశస్విని ఘోర్పడేలతో కూడిన భారత జట్టు కూడా రెండవ సీడ్ బ్రెజిలియన్ జంట హ్యూగో కాల్డెరానో-బ్రూనా టకాహాషి చేతిలో 0-3 తేడాతో ఓడి రజతంతో సంతృప్తి చెందింది. 15-17, 7-11, 11-13 వరుస గేమ్‌లతో ఓడిపోయినప్పటికీ దేశాయ్, ఘోర్పడే గట్టి పోటీ ఇచ్చారు. సెమీఫైనల్స్‌లో థక్కర్‌ను జపాన్‌కు చెందిన మిజుకి ఓయికావా 10-12, 5-11, 5-11 స్కోరుతో వరుస గేమ్‌లలో ఓడించాడు. ఇక మహిళల సింగిల్స్ క్వార్టర్ ఫైనల్స్‌లో, ఐహికా ముఖర్జీ హాంకాంగ్‌కు చెందిన సుత్జ్ తుంగ్ చేతిలో 1-3 తేడాతో ఓటమి పాలైంది. ఐహికా తొలి గేమ్‌ను 11-7తో కైవసం చేసుకుంది కానీ జోరును కొనసాగించలేకపోయింది, చివరికి 11-7, 11-13, 7-11, 8-11 తేడాతో ఓడిపోయింది.

## 'లెజెండ్స్'లో దక్షిణాఫ్రికా గెలుపు

### 95 పరుగుల తేడాతో ఆస్ట్రేలియా ఓటమి



**న్యూఢిల్లీ:** వరల్డ్ ఛాంపియన్‌షిప్ ఆఫ్ లెజెండ్స్-2025లో ఆస్ట్రేలియాను దక్షిణాఫ్రికా మట్టికరిపించింది. దక్షిణాఫ్రికా ఆస్ట్రేలియాను 95 పరుగుల తేడాతో ఓడించింది. 360 డిగ్రీల స్ట్రోక్‌ప్లేకు పేరుగాంచిన దక్షిణాఫ్రికా మాజీ కెప్టెన్, వరల్డ్ ఛాంపియన్‌షిప్ ఆఫ్ లెజెండ్స్ (డబ్ల్యూసిఎల్) 2025 లో వరుసగా రెండవ సెంచరీని సాధించడం ద్వారా తన సత్తాను మరోసారి నిరూపించాడు. లీడ్స్‌లో టోర్నమెంట్ ప్రారంభంలో ఇంగ్లాండ్‌పై అద్భుతమైన సెంచరీ చేసిన తర్వాత, డివిలియర్స్ ఆసీస్ పై కేవలం 46 బంతుల్లోనే 123 పరుగులు చేసి తన సంచలనాత్మక ఫామ్ ను కొనసాగించాడు. అతని ఇన్నింగ్స్ లో 15 బౌండరీలు మరియు 8 అద్భుతమైన సిక్సర్లు ఉన్నాయి. డివిలియర్స్‌కు జెజె స్మట్స్ తో కలిసి 81 బంతుల్లోనే 187 పరుగుల భారీ ఓపెనింగ్ భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు. స్మట్స్ 53 బంతుల్లో 85 పరుగులు చేసి, 10 ఫోర్లు, 3 సిక్సర్లు బాదాడు. మరోవైపు డివిలియర్స్ బాణసంచాతో రాణించాడు. ఈ జంట యొక్క విస్ఫోటన భాగస్వామ్యం దక్షిణాఫ్రికా నిర్ణీత 20 ఓవర్లలో 241/6 పరుగులు సాధించడంలో సహాయపడింది. ఆస్ట్రేలియన్ల బౌలర్లలో పీటర్ సిడిల్ 38 పరుగులకు 3 వికెట్లు పడగొట్టి బౌలింగ్ లో కీలక పాత్ర పోషించాడు. ఈ లక్ష్యాన్ని అధికమించేందుకు ఆస్ట్రేలియన్ జట్టు ఆరంభంలో తడబడి, కోలుకోలేదు, చివరికి 16.4 ఓవర్లలో కేవలం 146 పరుగులకే ఆలౌటైంది. బెన్ కటింగ్ ఒక్కడే అజేయంగా 59 పరుగులు చేశాడు, కాని మిగిలిన లైనప్ నుండి అతనికి మద్దతు లేదు. కెప్టెన్ ఆరోన్ ఫాంగిసో ముందు నుండి బంతిని నడిపించాడు, 3.4 ఓవర్లలో 4/13తో మ్యాచ్ గెలిచేలా చేశాడు. ఇమ్రాన్ తాహిర్ 3 వికెట్లు తీసి ఆసీస్ కష్టాలను మరింత పెంచాడు. ఫలితంగా దక్షిణాఫ్రికా 95 పరుగుల తేడాతో భారీ విజయాన్ని సాధించింది.




## మహిళల కబడ్డీ వరల్డ్ కప్ మళ్లీ వాయిదా

### ప్రో కబడ్డీ లీగ్ తర్వాతే జరిగే అవకాశం

**న్యూఢిల్లీ:** మహిళల కబడ్డీ ప్రపంచ కప్-2025 రెండవ ఎడిషన్ నిరవధికంగా వాయిదా పడింది. ఆగస్టు 3 నుండి 10 వరకు హైదరాబాద్‌లోని గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో ఈ ప్రపంచ కప్ జరగాల్సి ఉంది. మొదట బీహార్‌లోని రాజ్‌గిర్‌లో జరగాల్సిన ఈ టోర్నమెంట్, బీహార్ ఆతిథ్య బాధ్యతల నుండి వైదొలిగిన తర్వాత వేరే చోటికి మార్చబడింది. ఈ టోర్నమెంట్‌లో అర్జెంటీనా, బంగ్లాదేశ్, చైనీస్ తైపీ, జర్మనీ, నెదర్లాండ్స్, ఇరాన్, జపాన్, కెన్యా, నేపాల్, థాయిలాండ్, ఉగాండా, జాంజిబార్, పోలాండ్ మరియు ఆతిథ్య మరియు డిఫెండింగ్ ఛాంపియన్స్ భారతదేశంతో సహా మొత్తం 14 జట్లు పాల్గొంటాయి. ఆగస్టు 29న వైజాగ్‌లో ప్రారంభమయ్యే ప్రో కబడ్డీ లీగ్ ముగిసిన తర్వాత ఈ టోర్నమెంట్ హైదరాబాద్‌లో నిర్వహించే అవకాశం ఉందని వర్గాలు తెలిపాయి. ఈ టోర్నమెంట్‌లో పాల్గొనేందుకు బంగ్లాదేశ్ జట్టు తమ 15 మంది సభ్యుల జట్టును ప్రకటించిన గంట తర్వాత ఈ వాయిదా నిర్ణయం వచ్చింది. ఈ మేరకు దీనికి సంబంధించి అమెచ్యూర్ కబడ్డీ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా, అంతర్జాతీయ కబడ్డీ ఫెడరేషన్‌కి రాసిన లేఖలో జట్టు కంటింజెంట్ అడ్మినిస్ట్రేటివ్ వివరాలను సకాలంలో సమర్పించకపోవడం వల్ల సంబంధిత మంత్రిత్వ శాఖల నుండి అనుమతులు పొందడంలో సమస్య తలెత్తిందని పేర్కొంది. ఈ టోర్నమెంట్‌లో పాల్గొనే దేశాల జాబితాలో ఎటువంటి మార్పులు అనుమతించబడవని కబడ్డీ ఫెడరేషన్ స్పష్టం చేసిందని, ఇది సకాలంలో అనుమతుల కోసం పరిపాలనా ప్రక్రియను దెబ్బతీస్తుందని పేర్కొంది. సవరించిన తేదీలను త్వరలో ప్రకటించే అవకాశం ఉంది. టోర్నమెంట్ నిర్వహణకు పరిమిత సమయం అందుబాటులో ఉన్నందున, క్రీడ యొక్క ఉత్తమ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని, 2వ మహిళల కబడ్డీ ప్రపంచ కప్ 2025ను వాయిదా వేయాలని నిర్ణయించినట్లు తెలిపింది. సవరించిన తేదీలను త్వరలో ప్రకటిస్తారని అ లేఖలో పేర్కొంది.

## కృత్రిమ మేధను తేలిగ్గా తీసుకోవద్దు: ఏఐ పితామహుడు

**న్యూఢిల్లీ, జూలై 28:** టెక్ దిగ్గజాలు కృత్రిమమేధ ముప్పును తక్కువ అంచనా వేస్తున్నాయని ఏఐ పితామహుడు జెఫ్రీ హింటన్ వ్యాఖ్యలు చేశారు. ఏఐతో తలెత్తే ప్రమాదాలను టెక్నాలజీ కంపెనీలు పట్టించుకోవడం లేదని ఆందోళన వ్యక్తంచేశారు. ఈ మేరకు ఒక పాడ్‌కాస్ట్‌లో మాట్లాడారు. కీలక శాస్త్రవేత్తలు ఏఐ ముప్పును తక్కువ చేసి చెప్తున్నారని నా అభిప్రాయం. డెమిస్ హస్సాబిస్ (డీప్‌మైండ్ సంస్థ సీఈఓ) వంటివారు ఈ ముప్పును అర్థం చేసుకొని, దానిని ఎదుర్కొనేందుకు పని చేయాలనుకుంటున్నారు. తొలినాళ్లలో ఈ ప్రమాదాన్ని గుర్తించనందుకు చింతిస్తున్నాను అని అన్నారు. దశాబ్దం పాటు సేవలు అందించి 2023లో హింటన్ గూగుల్‌ను వీడారు. ఏఐని విస్తృతంగా వినియోగంలోకి తీసుకురావడానికి గూగుల్ చేస్తోన్న ప్రయత్నాలకు వ్యతిరేకంగా ఆయన వెళ్లిపోయారని అప్పట్లో కథనాలు వెలువడ్డాయి. అయితే అందులో వాస్తవం లేదని తాజాగా ఆయన వెల్లడించారు. శామ్ ఆల్ట్‌మన్ వార్నింగ్ అప్పటికి తన వయసు 75 ఏళ్లని, ఆశించిన మేర పనిచేయలేక పోవడం వల్లే ఆ సంస్థను వీడినట్లు చెప్పారు. అయితే ఇప్పుడు



తాను ఏఐ ముప్పు గురించి స్వేచ్ఛగా మాట్లాడగలనని వ్యాఖ్యానించారు. ఆర్టిఫీషియల్ న్యూరల్ నెట్‌వర్క్స్‌లో చేసిన కృషికిగానూ హింటన్‌కు 2024లో ఫిజిక్స్ విభాగంలో నోబెల్ వరించింది. ఆ రంగంలో దశాబ్దకాలం పాటు ఆయన చేసిన కృషి ఫలితమే ఇప్పుడు ఏఐ విప్లవానికి దోహదం చేసింది. కృత్రిమ మేధ ప్రతి రంగంలోనూ విప్లవాత్మక మార్పులు తీసుకొస్తోంది. దానిపై గూగుల్ డీప్‌మైండ్ సీఈఓ డెమిస్ హస్సాబిస్ కీలక వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే. ఏఐ వల్ల ఉద్యోగాలు కోల్పోవడం కంటే దాని దుర్వినియోగమే అత్యంత ప్రమాదకరమని అన్నారు. ఒకవేళ అలా జరిగితే వినాశకర పరిణామాలను ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. అలాంటి వ్యక్తులకు వీటి యాక్సెస్‌ను పరిమితం చేయాలని సూచించారు.

# బ్యాంకింగ్, రియాల్టీ షేర్ల అమ్మకాలు


## నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, జూలై 28:** దేశీయ మార్కెట్లు సోమవారం నష్టాలను మూటగట్టుకున్నాయి. భారత్-అమెరికా మధ్య వాణిజ్య ఒప్పందంపై అనిశ్చితి, కీలక రంగాల షేర్లలో అమ్మకాలను మార్కెట్లను కుదిపేశాయి. ముఖ్యంగా బ్యాంకింగ్, రియల్టీ రంగ సూచీలు నష్టపోవడం సూచీలను కిందకు పడేసింది. నేటి ట్రేడింగ్‌లో సెన్సెక్స్ 570 పాయింట్లకు పైగా నష్టపోయింది. నిఫ్టీ 24,700 మార్క్‌ను కోల్పోయింది. ఉదయం 81,299.97 వద్ద స్వల్ప నష్టంతో ప్రారంభమైన సెన్సెక్స్ తొలుత కాస్త కోలుకున్నట్లు కన్పించింది. కానీ, మధ్యాహ్నం తర్వాత మరింత పతనమైన సూచీ.. ఇంట్రాడేలో 80,776.44 వద్ద కనిష్ఠానికి



పడిపోయింది. చివరకు 572.07 పాయింట్లు కిందకు వెళ్లి 80,891.02 వద్ద ముగిసింది. అటు నిఫ్టీ కూడా 156.10 పాయింట్లు నష్టపోయి 24,680.90 వద్ద స్థిరపడింది. డాలర్‌తో రూపాయి మారకం విలువ 14 పైసలు తగ్గి 86.66గా ముగిసింది. ఫార్మా మినహా అన్ని రంగాల సూచీలు ఒత్తిడికి లోనయ్యాయి. రియల్టీ సూచీ ఏకంగా 4 శాతం పతనమైంది. మీడియా సూచీ దాదాపు 3శాతం, ప్రభుత్వ రంగ బ్యాంకింగ్, లోహ, టెలికాం రంగ సూచీలు 1 1.5 శాతం మేర పడిపోయాయి. నిఫ్టీలో శ్రీరామ్ ఫైనాన్స్, సిప్లా, హీరో మోటార్స్, ఎస్‌బీఐ లైఫ్, హిందుస్థాన్ యునిలివర్ షేర్లు రాణించగా.. కొటక్ మహీంద్రా బ్యాంక్, విప్రో, బజాజ్ ఫైనాన్స్, ఎయిర్‌టెల్, ఇండస్ ఇండ్‌బ్యాంక్ షేర్లు కుదేలయ్యాయి. త్రైమాసిక ఫలితాల ఎఫెక్ట్‌తో కొటక్ మహీంద్రా షేర్లు దాదాపు 7.34శాతం పతనమయ్యాయి. టీసీఎస్ షేర్లు 1.59శాతం కుంగాయి.

## 25శాతమే ఆన్‌లైన్‌లో షాపింగ్




**ముంబై, జూలై 28:** బయటకువెళ్లి వేచి చూసే పని లేకపోవడం, ఊరించే ఆఫర్లు.. ఇవన్నీ కలిసి ఆన్‌లైన్‌లో వస్తువులు కొనుగోలు చేసే వారి సంఖ్య రోజురోజుకూ పెరుగుతోంది. అయితే అమెరికా, చైనాతో పోల్చుకుంటే ఈ విషయంలో భారత్ నాలుగు అడుగులు వెనకే ఉంది. భారత్‌లో 850 మిలియన్ల (85 కోట్లు) మంది ఇంటర్నెట్ వినియోగదారులున్నప్పటికీ వారిలో 2025 శాతం మాత్రమే ఆన్‌లైన్‌లో కొనుగోళ్లు చేస్తున్నారని గ్లోబల్ కన్సల్టింగ్ సంస్థ మెకెన్సీ వెల్లడించింది. రానున్న రోజుల్లో భారత ఇ-కామర్స్ రంగం గణనీయమైన వృద్ధి సాధించడానికి అవకాశం ఉందని పేర్కొంది. అమెరికా, చైనాల్లో ఇంటర్నెట్ వినియోగదారుల్లో 85 శాతం మంది ఆన్‌లైన్‌లో షాపింగ్ చేస్తున్నారని పేర్కొంది. గత కొన్ని సంవత్సరాలుగా భారత్‌లో ఆన్‌లైన్‌లో కొనుగోలు చేసే వారి సంఖ్య భారీగా పెరిగిందని వెల్లడించింది. భారతీయులు ఈ తరహా షాపింగ్ వైపు మొగ్గుచూపడమే గాకుండా కొత్త ఆలోచనలతో ఇ-కామర్స్ రంగం వృద్ధికి దోహదం చేస్తున్నారు. నిమిషాల వ్యవధిలో వస్తువులను ఇంటికి తెచ్చిచ్చే క్విక్ కామర్స్ వేదికలు అందుకు నిదర్శనమని తెలిపింది. కాగా, 2023 నాటికి దేశ రిటైల్ అమ్మకాల్లో ఈ కామర్స్ వాటా 7 నుంచి 9 శాతంగా ఉండగా, అది 2030 నాటికి రెట్టింపు అవుతుందని అంచనాలు ఉన్నాయి.

## రూ.46 వేల కోట్లు క్షీణించిన ఎల్ఐసి పోర్టుఫోలియో!

**న్యూఢిల్లీ, జూలై 28:** ఎల్ఐసిలో పెట్టుబడుల పోర్టుఫోలియో జూలై నెలలో ఇప్పటివరకూ 46వేల కోట్లు తగ్గినట్లు తేలింది. మార్కెట్‌లోనే ఉన్న హెచ్చుతగ్గులు ఇందుకు కారణం అవుతున్నాయి. అలాగే రిలయన్స్ ఇండస్ట్రీస్ ప్రభావం కూడా ఈ కంపెనీపై ఉన్నట్లు అంచనా. మొత్తంగా పోర్టుఫోలియో విలువలు 16.10 లక్షల కోట్ల రూపాయల నుంచి 15.64 లక్షల కోట్లకు తగ్గిపోయాయి. అంటే 2.6శాతం క్షీణత నమోదుచేసింది. మొత్తం మార్కెట్లలోనే నెలకొన్న హెచ్చుతగ్గులు ఎల్ఐసి పోర్టుఫోలియో క్షీణతకు కూడా కారణం అయింది. రిలయన్స్ షేర్లు ఎల్ఐసి పోర్టుఫోలియోపై ఎక్కువ ప్రభావం చూపించాయి. మార్కెట్‌ధరలు పడిపోవడంతో మొత్తంగా కంపెనీ పోర్టుఫోలియో విలువలు కూడా తగ్గాయి. ఇన్వెస్టర్లు విత్‌డ్రాకే మొగ్గుచూపించడం వల్ల పెట్టుబడుల పోర్టుఫోలియోలో 46వేల కోట్ల రూపాయలు క్షీణత నమోదుచేసింది. ఐటి రంగంలో నాలుగు ప్రధాన కంపెనీలు టిసిఎస్, ఇన్ఫోసిస్, హెచ్‌సిఎల్ టెక్నాలజీస్, టెక్‌మహీంద్ర కంపెనీలు కూడా ఎల్ఐసి క్షీణతకు కారణం అయ్యాయి. ఈ కంపెనీల షేర్లు పైపైకి వెళ్లడం ప్రభుత్వరంగంలోని ఎల్ఐసిపై ప్రభావం చూపించింది. వీటికితోడు స్టాక్ మార్కెట్లలో నెలకొన్న ఒడుదుడుకులు కూడా మరికొంత కారణం అయ్యాయి. ఎల్ఐసి మొత్తం 322 లిస్టెడ్ కంపెనీల్లో పెట్టుబ డులు పెట్టింది. 16.10 లక్షల కోట్ల రూపాయలుగా ఉన్నాయి. అవికాస్తా 15.64 లక్షల కోట్లకు క్షీణించినట్లు మార్కెట్ నిపుణులు అంచనావేసారు. కొన్ని వారాల్లోనే 46 వేల కోట్ల తగ్గదలనమోదుచేసింది. ఈ ఏడాది ఏప్రిల్‌నుంచి చూస్తే ఎల్ఐసి మార్కెట్ పోర్టుఫోలియో 52 వారాల కనిష్టంగా ఉంది. ఎల్ఐసి పోర్టుఫోలియో ఇప్పటికీ 1.94 లక్షల కోట్లుగా కొనసాగుతోంది. అమెరికాతో భారత్ వాణిజ్య ఒప్పందం కూడా ఇందుకు కొంతకారణం అయింది. జులైలో ఇప్పటి వరకూ విదేశీ ఇన్వెస్టర్లు 20,263 కోట్లు విత్‌డ్రాచేసారు. దేశీయ సంస్థాగత ఇన్వెస్టర్లు 39,826 కోట్లవరకూ పెట్టుబడులుపెట్టారు. దీనివల్ల మార్కెట్లకు కొంత ఊరట లభించింది.

## ప్రైవేట్ బ్యాంకులపై ఆర్‌బిఐకి 'ఫాడా' ఫిర్యాదు

**ముంబై, జూలై 28:** వాహన కొనుగోలు దారులకు వడ్డీ రేట్ల కోతల ప్రయోజనాలను అందిం చడంలో ప్రైవేట్ బ్యాంకులు జాప్యం చేస్తున్నాయని ఆటో డీలర్ల సంఘం ఫాడా ఆర్‌బిఐకి ఫిర్యాదు చేసింది. ఈ మేరకు ఆర్‌బిఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రాకు లేఖ రాసింది. అందులో ఆటో-లోన్ పోర్ట్‌ఫోలియోలో ప్రైవేట్ బ్యాంకుల రెపో ఆధారిత వడ్డీ రేట్ల అమలును సమీక్షించాలని, ఆటో రుణగ్రహీలకు 100శాతం వడ్డీ రేటు ప్రయోజనాలను బదిలీ చేసేలా ఆదేశాలివ్వాలని పేర్కొంది. ఆర్థికవ్యవస్థకు పుష్ ఇచ్చేలా ఆర్‌బిఐ చరిత్రలో ఎప్పుడూ లేనంతగా కీలక రేట్లలో కోత విధించింది. 'మీ నేతృత్వంలో ఎక్కువ సమయంలో వేగంగా రేట్ల తగ్గింపు అమలైంది. కానీ వాహన పరిశ్రమలో ఆ స్థాయి ప్రయోజనాలు కనిపించడం లేదు. ప్రభుత్వ రంగ బ్యాంకులు వాహన కొనుగోలుదారులకు అనుగుణంగా వడ్డీ రేట్లు సవరించినప్పటికీ, ప్రైవేట్ బ్యాంకులు ఆ వైపుగా ఆలోచన కూడా చేయలేదు. అంతర్గత నిధుల వ్యయ అంచనాల సాకుతో వడ్డీ ప్రయోజనాలను బదిలీ చేయడంలో ఆలస్యం చేస్తున్నాయని ఫాడా వైస్-ప్రెసిడెంట్ సాయి గిరిధర్ లేఖలో పేర్కొన్నారు. ప్రైవేట్ బ్యాంకులు పాలసీ-రేటు మార్పులను అమలు చేసేలా, వడ్డీ ప్రయోజనాలను వినియోగదారులకు బదిలీ చేసేలా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.



# వాణిజ్యం

## పారిశ్రామిక ఉత్పత్తి సూచి 1.7% పెరుగుదల!

**న్యూఢిల్లీ, జూలై 28:** భారత్‌లోని ఎనిమిది కీలక రంగాల వృద్ధి జూన్‌నాటికి 1.7శాతంగా ఉన్నట్లు కేంద్రం ప్రకటించింది. వార్షిక పద్ధతిన బేరీజువేస్తే జూన్ నెలలో 1.7శాతం పెరిగిందని గడచిన మూడునెలలతో పోలిస్తే గణనీయంగా వృద్ధిని నమోదు చేస్తున్నట్లు తేలింది. మేనెలలో 1.2శాతంగా నమోదయిన పారిశ్రామిక ఉత్పత్తి సూచీ గతనెలలోనే 0.7శాతం అదనంగా వచ్చింది. గత ఏడాది జూన్‌లో ఐదుశాతంగా ఉంది. ఎనిమిది కీలక రంగాలు అయిన బొగ్గు, ముడిచమురు, సహజవాయువు, శుద్ధిచేసిన ఉత్పత్తులు, ఎరువులు, ఉక్కు, సిమెంట్, విద్యుత్‌రంగాల్లో సాధించిన వృద్ధితో దేశంలోని పారిశ్రామిక ఉత్పత్తికి ఈ ఎనిమిది రంగాల నుంచే 40శాతం నమోదయింది. అదే మే నెలలో 1.2శాతంగా అంచనా ఉంటే జూన్‌కు



మరింతగా పెరిగింది. మార్చి నెలలో మౌలిక వనరుల ఉత్పత్తి 4.5శాతంగా నమోదయింది. మౌలికవనరులపరంగా ముడిచమురు 1.2శాతంగా ఉంది. సహజవాయు ఉత్పత్తి జూన్‌లో పడిపోయింది. వార్షిక పద్ధతిలో చూస్తే 2.8శాతంగా ఉంది. మేనెలలో ఏకంగా 3.6శాతం క్షీణించింది. సిమెంట్ ఉత్పత్తి 9.2శాతంగా జూన్‌లో ఉంది. అదే మేనెలలో 9.7శాతం పెరిగింది. ఉక్కు ఉత్పత్తిపరంగా 9.3శాతం వార్షికపద్ధతిలో పెరిగింది. మే నెలలో 7.4శాతం వృద్ధిని నమోదు చేయడం గమనార్హం. ఇక ఎరువుల ఉత్పత్తి 1.2శాతం క్షీణించింది. బొగ్గు ఉత్పత్తి కూడా వార్షిక పద్ధతిన బేరీజు వేస్తే 6.8శాతంగా ఉంది. గతనెలలో చూస్తే 2.8శాతం పెరిగింది. విద్యుత్ ఉత్పత్తి కూడా అంతంతమాత్రంగానే పెరిగింది. శుద్ధి చేసిన ఉత్పత్తుల తయారీ మాత్రం 3.4శాతం పెరిగింది. గతనెలలో కూడా 1.1శాతం వృద్ధిని నమోదు చేసింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.